Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నల్లగొండ జిల్లా మాండలిక పదకోశం

DONATION

సంపాదకుడు
డా॥ ఆర్. శ్రీహరి

ప్రచురణ
పతంజలి పబ్లికేషన్స్
హైదరాబాద్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
D-7480

Forwarded free of cost and with the compliments of the Department of Education, Government of India New Delhi.

DONATION

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నల్లగొండ జిల్లా మాండలిక పదకోశం

07480

पुस्तकालय
DONATION
पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय

సంపాదకుడు

డా. ఆర్. శ్రీహరి

ఎమ్.ఎ; పిహెచ్.డి.

రీడర్ : తెలుగుశాఖ

హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం

ప్రచురణ

పతంజలి పబ్లికేషన్స్

హైదరాబాదు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"NALLAGONDA ZILLA MANDALIKAPADAKOSAM" a dialect dictionary of Nalgonda District compiled by Dr. R. Sri Hari, M. A., Ph. D., Reader in Telugu, University of Hyderabad, Hyderabad.

©

వెల : రూ 40/-

1986

ప్రతులకు :
ఆర్. అనంతలక్ష్మి
16-2-836/F/2
మాధవనగర్, సైదాబాద్
హైదరాబాద్-500 659

ము ద్ర ణ :
బి. వి. ఆర్. బాల్‌రెడ్డి అండ్ కంపెని
సికింద్రాబాద్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంకితం

సుప్రసిద్ధ కవులు

సహృదయులు

ఆచార్య సి. నారాయణరెడ్డిగారికి

నమస్కృతులతో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పద్మశ్రీ, కళాప్రపూర్ణ
ఆచార్య సి. నారాయణరెడ్డి
ఉపాధ్యక్షులు
ఆం. ప్ర. సార్వత్రిక విశ్వవిద్యాలయం

స్వీకృతి

రెక్కపాటెరుగని విమర్శకుడుగా, హృదయాన్ని విస్మరించని వ్యాకరణవిదుడుగా ప్రసిద్ధుడైన డా॥ శ్రీహరి మాండలికపదమథనం చేస్తున్నందుకు సంతోషం.

నల్లగొండజిల్లాలోని దేశ్యాలూ, అన్యదేశ్యాలు అయిన మాండలిక పదాలను సేకరించి, అవసరమైనప్పుడు వాక్యాల్లో ఉదాహరించి ఈ సంపుటిని ఆయన రూపొందించారు.

ఈ పుస్తకానికి రాసిన పీఠిక చాలా విలువైంది. యాసమాటలకు కూడా వ్యాకరణసూత్రాలను వర్తింపచేయడం బాగుంది.

ఆప్యాయంగా నాకు అంకితం చేసిన ఈ పదకోశాన్ని కృతజ్ఞతలతో స్వీకరిస్తున్నాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆచార్య బి. రామరాజు
ఆంధ్రశాఖాధ్యక్షులు (రిటైర్డ్)
ఉస్మానియా విశ్వవిద్యాలయం

ఆశీస్సు

నిరంతరాధ్యయనశీలియైన డాక్టర్ రవ్వా శ్రీహరిగారు సంస్కృతాంధ్ర సాహిత్యములలో క్షోదక్షమమైన పాండిత్యం సంపాదించినవారు. ఆయనకు వ్యాకరణం అభిమానశాస్త్రం. ఇటీవల ఆధునిక భాషాశాస్త్రంలో కూడ అభినివేశం పెంచుకొని కృతార్థులౌతున్నారు. అనేక గ్రంథాలు, పదకోశాలు రచించి లబ్ధప్రతిష్ఠులైన శ్రీహరిగారు ఇపుడు తమ సొంత జిల్లాలో వాడుకలో ఉన్న మాటలు సేకరించి అర్థాలతో, కావ్య ప్రయోగాలతో 'నల్లగొండజిల్లా మాండలిక పదకోశం' పేరుతో చక్కని గ్రంథం మనకందిస్తున్నారు. ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ, తెలుగు అకాడమీవారు తెలుగు మాండలికముల గూర్చి కొన్ని గొప్ప గ్రంథాలు ప్రకటించినారు. వాటికి శ్రీహరిగారి కృషి తోడు. ఈ కోశంలోని అధికపదాలు కొలది భేదంతో తెలంగాణం ఇతర మండలాల్లోను ప్రచారంలో ఉన్నవి. బహుశః రాయలసీమ చాళుక్యసీమల్లో కూడ ఇందులో కొన్ని పదాలుండవచ్చును. అచ్చుల భాగమంతా పరిశీలిస్తే అనారుగ, అరువందంచేయు, ఇడుస, ఎంగిలి పువ్వు, ఎజెంటి, ఎర్రపొలి, ఏశిడి, ఏకతార అనే ఎనిమిది మాటలే నాకు ఓరుగల్లు మండలంలో వినపడలేదు. ప్రతి మండలానికి ఇటువంటి కోశాలు సిద్ధమైన తరువాత తులనాత్మకంగా పరిశీలిస్తే ఆయా మండలాల సొంత మాటలు ఏవో ఖచ్చితంగా చెప్పటానికి వీలుంటుంది.

డా॥ శ్రీహరిగారి కృషి ఇతర మండలాల పరిశోధకులకు మార్గదర్శకం కావలెననీ, ఏ మండలాలవారు ఆ మండలంగూర్చిన పదాలు సేకరిస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

"విద్య యొసగును వినయంబు" అనే సూక్తికి శ్రీహరిగారు అపురూపమైన దృష్టాంతం. పరాత్పరుడు శ్రీహరిగారికి దీర్ఘాయురారోగ్యములు ప్రసాదించి ఇతోధికమైన సారస్వత సేవకు అవకాశం కల్పించవలెనని కోరుతూ శ్రీహరిగారిని అభినందిస్తున్నాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆచార్య జి. యన్. రెడ్డి
ఉపాధ్యక్షులు
శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం

అభినందన

తెలుగుభాషకున్న పదసంపద అపారం. అందులో మాండలిక పదజాలం అత్యధికం. అయితే తెలుగు పదసంపదను సమగ్రంగా కోశస్థంచేయని దారిద్ర్యం మనది.

సమగ్రాంధ్రనిఘంటు నిర్మాణావశ్యకతను గుర్తించి, అందుకు ప్రాతిపదికగా మాండలికవృత్తి పదకోశాల ప్రచురణ కార్యక్రమాన్ని రెండు శతాబ్దాలకు ముందు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ చేపట్టింది. తగిన పెట్టుబడి పెట్టని ప్రణాళిక అది. అయినా భాషావేత్తల శ్రమదానంతో అమూల్యమైన కొన్ని మాండలిక వృత్తి పదకోశ సంపుటాలను సాహిత్య అకాడమీ ప్రచురించింది.

తెలుగు మాండలిక పదజాలాన్ని శాస్త్రీయంగా సేకరించి కోశస్థం చేయడం ఒకరిద్దరు చేసేపని కాదు; ఒకటి రెండేళ్ళలో పూర్తిఅయ్యేపని కాదు. దానికొక బృహత్ప్రణాళిక అవసరం. భాషాభిమానులు, భాషావేత్తలు, నిఘంటుకారులు కలిసి, ఒక యజ్ఞంలాగ నిర్వహించవలసిన కార్యమది.

ఇటీవల భాషాప్రియులు, పరిశోధక విద్యార్థులు కొందరు తెలుగు మాండలిక పదాలమీద తమ దృష్టిని ప్రసరింపచేయడం సంతోషించదగ్గ విషయం. వారి కృషి కొంతవరకు పత్రికల్లో వ్యాసాల రూపంగాను, చిన్న పుస్తకాల రూపంలోను వెలువడింది. ఆ కోవలో డా॥ శ్రీహరి చేసిన రచన "నల్లగొండ జిల్లా మాండలిక పదకోశం." కోశకర్తకుండవలసిన శాస్త్రీయ దృష్టితో కూర్చిన మాండలిక పద కోశమిది. ఇందులోని పదసామగ్రి ప్రధానంగా నల్లగొండ జిల్లాకు పరిమితం. పీఠికలో నల్గొండ జిల్లా తెలుగుభాషా విశేషాలను డా॥ శ్రీహరి వివరించిన విధానం ప్రశంసనీయం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాండలిక పదజాలంలో కవిపండితులకు, భాషాశాస్త్రజ్ఞులకు ఆసక్తికర మైన పదాలు అనేకం వుండడం గమనించదగ్గ విషయం. నల్లగొండ జిల్లాకు చెందిన పదాల్లోను, పదబంధాల్లోను ఆసక్తిదాయకమైనవి చాల వున్నాయి.

ఉదారహణకు : "పొద్దు" అనే మాటకు సూర్యుడు, పగలు, వేళ అనేవి సాధారణార్థాలు. కోశకర్త శ్రీహరి ఈ పదకోశంలో "పొద్దుపూర్వకమైన" పద బంధాల్ని ఇరవై దాక గ్రంథస్థం చేసినారు. (చూడండి పుటలు 136, 137)

బహువచన ప్రత్యయమైన-లు చేరిన రూపానికి (పొద్దులు) 'ప్రసవ దినాలు' అనే అర్థం; 'పొద్దులుపడు' అనే శబ్దపల్లవానికి 'ప్రసవదినాలు సమీపించు' అనే అర్థం నల్గొండ మాండలికంలో కన్పించడం విశేషం.

తెలుగులో కొన్ని నామవాచకాలకు-లు ప్రత్యయం చేరినపుడు బహువచ నార్థానికి భిన్నమైన అర్థవిశేషంలో ప్రయోగముండడం గమనార్హం. ఉదాహరణకి నొప్పి = బాధ; నొప్పులు = ప్రసవవేదన. చిత్తూరు మాండలికంలో దినాలు అనే బహువచన రూపానికి పెద్దకర్మ అనే అర్థం వుంది. ఇదే అర్థంలో నల్గొండ మాండలికంలో వున్న పదబంధం దినవారాలు. చిత్తూరు మాండలికంలో దీర్గాలు తీయడం అంటే ఏడవడం; ఇదే పదబంధానికి నల్గొండ మాండలికంలో కోప్పడు; తిట్టు అని ప్రయోగం. ఇటువంటి ఆసక్తికరమైన ఆరోపాలు ఈ నిఘంటువులో చాలావున్నాయి. చూడండి: పనిమంతుడు; దశమంతుడు; భువనేశ్వరం; లావటోడు, నెలపొడుపు (చిత్తూరు మాండలికంలో నెలచొరప) నీసు, దివానాగాడు మొదలైనవి.

తెలంగాణా ప్రాంతానికి చెందిన నల్గొండ మాండలికంలో అన్యదేశ్యాలు-ముఖ్యంగా, అరబిక్, పర్షియన్, ఉర్దూ మూలకాలైనవి- అనేకం వున్నాయి. పదాదిలో జ,ట,డ వర్ణాలుగలవి చాలవరకు అన్యదేశ్యాలు లేదా తద్భవాలు. ఈ పదకోశంలో పై అక్షరాల క్రింద ఇచ్చిన ఆరోపాల్ని చూడండి.

కొన్ని పదాలకు, ముఖ్యంగా చెట్టూచేమల్ని, పశుపక్ష్యాదుల్ని తెలిపే పదాలకు అర్థవివరణ ఇవ్వడం సులభం కాదు. అటువంటి పదాలకు నిఘంటుకారులు వృక్ష విశేషం, జంతువిశేషం, పక్షివిశేషం అని చెప్పి తప్పించుకుంటారు. ఈ పద కోశంలో కూడా ఆ పద్ధతి కన్పిస్తుంది. ఒకరకం చేప, ఒకరకం పక్షి అనే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వివరణతో వున్న ఆరోపాలు చాలా వున్నాయి. ఆధునికులు ఇట్టి పద్ధతిని అభినందించరు.

పాతపడిన మాటలుగా కావ్యప్రయోగాలుగా నిఘంటువులు గుర్తించిన కొన్ని పదాలు ఈనాటికీ తెలుగునాట కొన్ని మాండలికాల్లో వ్యవహారంలో నిలిచి వుండడం ఆసక్తికరమైన విషయం. అట్టిపదాలు ఈ పదకోశంలో గ్రంథస్థమై వున్నాయి. వాటిని గుర్తించి ప్రాచీన కావ్యప్రయోగాల్ని కోశకర్త శ్రీహరి ఉదాహరించడం అభినందనీయం ఉదాహరణకి బుట్టి; దిడ్డి; మలుపు; దవితి మొదలైనవి. తెలుగుభాషా పరిణామదృష్ట్యా ఇట్టి పదాలు చాల విలువైన పదాలు.

డా॥ శ్రీహరి ఈ పదకోశ నిర్మాణంలో శ్రమ, శ్రద్ధ, శాస్త్రపద్ధతి- ఈ మూడింటిని సమపాళ్ళలో ప్రదర్శించినారు. తెలుగు భాషకు, తెలుగు భాషా ప్రియులకు ఇదొక అమూల్యమైన పదకోశం.

నిన్నమొన్నటివరకు మండలం అంటే జిల్లా. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాల్ని మండలాలుగా విభజించారు. ప్రతి జిల్లాలో కొన్ని మండలాలున్నాయి. ఒక జిల్లాకు చెందిన మాండలిక వ్యవహారంలో కూడా వైవిధ్యం వుంటుంది. మాండలిక భాషా పరిశీలనకు ఒక జిల్లాను యూనిట్‌గా గ్రహించడం కూడా శాస్త్రీయం కాదు. ప్రస్తుతం ఏర్పరిచిన ఒక్కొక్క మండలాన్ని మాండలికభాషా పరిశీలనకు ఒక యూనిట్‌గా గ్రహించడం అత్యంత ప్రయోజనకారి. అపుడు భాషా విశేషాల సరిహద్దుల్ని శాస్త్రీయంగా నిర్ణయించగలం. అట్టి పరిశీలన అవసరం. డా॥ శ్రీహరి పాటించిన మాండలికపదకోశ నిర్మాణవిధానంపై పేర్కొన్న మాండలికభాషాపరిశీలనకు మార్గదర్శి కాగలదని నా నమ్మకం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆచార్య జి. వి. సుబ్రహ్మణ్యం
అధ్యక్షులు, తెలుగుశాఖ
హైదరాబాదు విశ్వవిద్యాలయం

అభినందనలు

డాక్టర్ రవ్వా శ్రీహరిగారు నాకు చిరకాల పరిచితులు. ఇద్దరమూ కలిసి కొన్నేళ్ళు ఉస్మానియా విశ్వవిద్యాలయంలోనూ ఇప్పుడు హైదరాబాదు కేంద్ర విశ్వ విద్యాలయంలోనూ పనిచేస్తున్నాం. డా. శ్రీహరిగారు ఎంత పండితులో అంత వినయవంతులు. నిరంతరం అధ్యయనం చేయటం, పరిశోధనలో నిమగ్నులై యుండటం వారి స్వభావం. వారిది బహుముఖప్రజ్ఞ. అటు సంస్కృత సాహిత్యం లోనూ, ఇటు ఆంధ్ర సాహిత్యంలోనూ దిట్టలు. సంస్కృత వ్యాకరణంలో ఏదైనా అనుమానం వస్తే తీర్చుకోవటానికి మన రాష్ట్రంలో ఉన్న కొద్దిమంది పండితుల్లో డా॥ శ్రీహరిగారు ఒకరు. ఈ మాట నేనంటున్నదే కాదు. ఎందరో పండితులనగా విన్నాను. మా విద్యాలయానికి డా॥ శ్రీహరి ఒక అలంకారమని నేను గర్విస్తూ ఉంటాను.

వ్యాసంగానీ, పరిశోధన గ్రంథంగానీ, నిఘంటువుగానీ, పదకోశంగానీ ఏది చేపట్టినా శాస్త్రీయమైన పద్ధతిలో, శ్రద్ధతో, జాగరూకతతో, ప్రామాణికంగా నిర్వహించటం డా॥ శ్రీహరిగారి స్వభావం. 'నల్లగొండజిల్లా మాండలిక పదకోశం' వారి పుట్టిన మండలానికి చేస్తున్న వాఙ్మయార్చనం. వృత్తి పదకోశాలు వచ్చాయి కాని, వృత్తిపదాల కంటె విశేషించి వాడుకలో ఉన్న ఎన్నో మాండలిక పదాలు నిఘంటువులకు ఎక్కకుండానే మిగిలిపోయాయి. వాటిని జిల్లాల వారీగా సేకరించి, వర్గీకరించి, సంపుటీకరించటం ఆధునికభాషా వేత్తలు చేయవలసిన పని. డా॥ శ్రీహరిగారు ఈ మార్గంలో మంచి ప్రయత్నం చేశారు. ఇలాగే అన్ని జిల్లాల మాండలిక పదకోశాలూ వారి సంపాదకత్వంలో త్వరలో వెలువడాలని ఆశిస్తున్నాను. భగవంతుడు వారికటువంటి అవకాశాన్ని కల్పించాలని కోరు కుంటున్నాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆచార్య చేకూరి రామారావు
భాషాశాస్త్రశాఖ
ఉస్మానియా విశ్వవిద్యాలయం

అకాడమీలు చెయ్యాల్సిన పని

తెలుగు నిఘంటు రచనలో వృత్తి పదకోశాలు ఒక పెద్ద మలుపు. మాండలిక పదాల సేకరణ చాలాకాలం నుంచి జరుగుతున్నా ఒక ప్రణాళికాబద్ధ సేకరణ అప్పుడే ప్రారంభమయింది. అయితే వృత్తిపదకోశాలు వృత్తిపదాలకే పరిమితం కావటం వల్ల ఏ వృత్తులకు పరిమితంకాని పదజాలం అట్లాగే ఉండిపోయింది. ఈ పద సంచయానికి శ్రీహరిగారు పూనుకోవటం ఈ లోప పూరణకే. ముందు నల్లగొండ జిల్లాతో ప్రారంభించి క్రమక్రమంగా మిగతా తెలంగాణా జిల్లాలకు విస్తరించాలని వీరి సంకల్పం. మరుగునపడ్డ తెలంగాణా వ్యవహారంలోని పదాలను అర్థ విశేషాలతో గ్రంథస్థం చేయటం చాలా ప్రయాసతో కూడిన పని. అయితే అందుకు తగిన పట్టుదల, ఓర్పు, పాండిత్యం, వయస్సు శ్రీహరి గారికి ఉన్నాయి. ఆయన సంకల్పం నెరవేరుతుందని నా ఆశాభావం.

శ్రీహరిగారి ఈ పదకోశంలో ఏ పేజీ తీసినా నాకు తెలియని ఒక కొత్త మాటో, తెలిసిన మాటైనా కొత్త రూపమో లేక అర్థమో కనిపిస్తున్నది. ఉదాహరణకు 96 వ పేజీ తీస్తే తాకులాట = పోట్లాట అనే అర్థంలో కనిపించింది. తాకు = ముట్టడించు అనే అర్థంలో ప్రాచీన భాషలో ఉంది. "అర్జున సుతుదయ్యెడ్డ్వురను దాఁకె సురలు నుతింపన్" అనేది తిక్కనగారి ప్రయోగం. తాఁకులాడు అనే క్రియగూడ ఉంది. దాని నుంచి నిష్పన్నమైన తాకులాట ఈ అర్థంలో యింకా నల్లగొండ జిల్లాలో ఉండటం సంతోష సంభ్రమాశ్చర్యాలతో గమనించాను. అట్లాగే తాడ = దగ్గర అనే మాట కనిపించింది ఇది తోడకు రూప భేదం కావచ్చు.

శ్రీహరిగారు ఈ నిఘంటువులో కొన్నిటికి ప్రాచీన ప్రయోగాలు ఇచ్చారు. మరి కొన్నిటికి సోదర భాషలనుంచి సరూప పదాలను కూర్చారు. మరికొన్నిటికి ప్రయోగ పరిమితులను సూచించారు. నిఘంటుకారుడు చేయాల్సిన పనులన్నీ చేస్తున్నారు సమగ్ర నిఘంటు రచనకు తన దారిన తాను తోడ్పడుతున్నారు. శ్రీహరిగారి పదకోశాన్ని చూసి రాయలసీమ, తీరాంధ్ర కళింగాంధ్రాలలో సమర్థ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లైనవారు ఈ పదసేకరణ ప్రారంభిస్తే సమగ్రాంధ్ర పదకోశానికి మార్గం సుగమమవుతుంది.

'వ్యాకరణమొక త్రోవ మహాకవులొక త్రోవ' అని కవిలోకంలో ఒక వాడుక ఉంది. కాని వ్యాకరణమూ, నిఘంటువూ ఒకే తోవలో పోతుంటాయనేది అసలు నిజం. ఇక్కడ వ్యాకరణమంటే భాషా లక్షణమే. వ్యాకరణంలో భాగమే నిఘంటువు సూత్రబద్ధం చెయ్యలేని అనేక వ్యాకరణాంశాలను సూచించాల్సింది నిఘంటువే. వ్యాకరణమూ, కోశమూ పరస్పరాశ్రితాలు మాత్రమే కాదు. ఒకే నిర్మాణంలోని (అవినా)భాగాలు. ఆ విషయం తెలిసిన శ్రీహరిగారు పదకోశ నిర్మాణంతో ఊరుకోరు. పైగా ఆయనకు సంస్కృతాంధ్ర వ్యాకరణాలు అభిమాన విషయాలు. నల్లగొండ జిల్లా భాషాంశాలను వివరిస్తూ వ్యాకరణం లాంటి పీఠిక రచించారు. ప్రాచీన భాషతోనూ, ప్రామాణిక వ్యవహారంతోనూ పోల్చి నల్లగొండజిల్లా భాషా విశేషాలను వెల్లడించారు. ఇట్లాంటి వ్యాకరణశకలాలు తయారయితే తెలుగుభాషా స్వరూపం యింకాస్త బాగా అర్థమవుతుంది.

శ్రీహరిగారి ఈ పీఠికా వ్యాకరణాన్నిబట్టి ఒక విషయం గ్రహించవచ్చు. తెలుగులో స్వరసమీకరణం తెలంగాణాలో పరిమితంగా ఉండి తీరాంధ్రంలో కొంచెం వ్యాపించి రాయలసీమలో ఎక్కువ విస్తారమయింది. తెలంగాణంలో 'చదువాలె' అనే రూపంలో సమీకరణ జరిగింది. కాని మిగతా ప్రాంతాల్లో చదవాలి/చదవాల అనే విధంగా సమీకరణ జరగలేదు. కోస్తాలో అడుగుతాడు అనే రూపానికి రాయలసీమలో అడగతాడు అని సమీకరణ జరిగిన రూపం కనిపిస్తున్నది. ఇట్లా వివిధ వ్యాకరణాంశాల వ్యాప్తిని నిరూపించటానికి మాండలిక వ్యాకరణాల అవసరం ఎంతో ఉంది. శ్రీహరిగారు ఆ పని కూడా చేస్తుండటం భాషాప్రియులు హర్షించదగిన విషయం.

ఒక అకాడమీ చెయ్యదగినంత పనిని శ్రీహరిగారు తమ నెత్తికెత్తుకున్నారు. భాషాభిమానుల ప్రోత్సాహంతో ఈ పనిని పరిపూర్ణంగా నిర్వహిస్తారని ఆశిస్తాను. నమ్ముతాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆచార్య నాయని కృష్ణకుమారి
తెలుగు శాఖ
ఉస్మానియా విశ్వవిద్యాలయం

ఒంటిచేతి మీద

ఈ పుస్తకం భాషాపరిశోధకులకు చాలా అవసరమైన పుస్తకం. నిఘంటువు అనగానే ఇప్పటికీ మన దృష్టిలో ఏ శబ్దరత్నాకరమో, బ్రౌణ్యమో, సూర్యరాయాంధ్రనిఘంటువో మెదులుతుంది. కాని, మాండలికపదకోశాలూ, వృత్తిపదకోశాలూ మన స్మరణకు రావు. అందుకు కారణం సమగ్రమైన ఏతాదృశకోశనిర్మాణకార్యక్రమం ఇంతవరకూ మనం పూర్తిచేయకపోవడం, చేసినవి కొన్ని కోశాలయినా జనులలోకి చొచ్చుకొనిపోయి ప్రకాస్తిని పొందలేకపోవడం. అందుకు ఒక సంజాయిషీని మనం ఊహించవచ్చు. తెలుగుకు సంబంధించినంతవరకు సాహిత్యం, భాష అనే పదాలను అంచనా వేయవలసివస్తే జనుల దృష్టి ప్రాచీన సాహిత్యంమీదికి, కావ్యభాషమీదికి ప్రసరిస్తున్నదేకాని, వ్యవహార ప్రసిద్ధమైన మాండలికభాషావైవిధ్యం మీదికి పోవడం ఇంకా మనకు అలవాటు కాలేదు. అందువల్ల కావ్యభాషా నిఘంటువులు మనసు ఆకర్షించినంతగా మాండలిక నిఘంటువుల ఉపయోగం మన మనసులకెక్కడం లేదు.

నిజానికి కావ్య నిఘంటువులుగా పేరుపొందిన శ.ర లోకాని, సూ రా.లోకాని వివరణ స్పష్టంగా తెలీని పదాలు "వృక్షవిశేషము, పుష్పవిశేషము, ఒకానొక పరికరము" వంటి ఉట్టంకింపులతో, మనకు ఎన్నో కనిపిస్తుంటాయి. క్షేత్రకార్యజ్ఞుల సమాచార వివరాలవలన కూర్చబడిన మాండలిక, వృత్తిపదకోశాలలో అటువంటి స్పష్టమైన వివరణం మనకు దొరకడానికి అవకాశం వుంది.

భాషకు సమగ్రరూపాన్ని అందించే ఇటువంటి కోశనిర్మాణాలను ప్రభుత్వమో, సంస్థలో చేపట్టవలసిన అవసరం ఎంతో వుంది. చాలినంత ధనం, ఉత్సాహపూర్ణమైన మేధాబలం, చేపట్టిన ప్రణాళికను చివరివరకూ కొనసాగించే పట్టుదల ఇటువంటి బృహత్కార్య నిర్వహణకు చాలా అవసరం. కేవలం ఏ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒక్క వ్యక్తో, తనలో పొంగిపొరలే ఉత్సాహాన్ని ఆధారంగా చేసుకొని ఇటువంటి ప్రణాళికను చేపట్టవచ్చు కాని, ఆ ప్రణాళిక, ఆ వ్యక్తికి గల, సీమితమైన వనరుల వల్ల, పరిపూర్ణంగా రూపొందడం సులువైన పనికాదు. కాని వ్యక్తిగతమైన ఈ సాహిత్యనిష్ఠ, ఇటువంటి బృహత్కార్య వహనదీక్ష ప్రభుత్వాన్నికానీ, సంస్థలను కానీ ప్రేరేపించగలవన్నది నిర్వివాదవిషయం.

డాక్టర్ శ్రీహరిగారు, ఈ పుస్తకాన్ని ప్రచురించడంవలన ఒక ప్రేరకుడుగా వ్యవహరిస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు. ఒకప్పుడు బహుజనపల్లి సీతారామాచార్యులవారు ఒంటిచేతిమీదుగా శబ్దరత్నాకరనిర్మాణం కావించినట్లుగానే ఇప్పుడు శ్రీహరిగారు ఈ నిఘంటు నిర్మాణానికి పూనుకొన్నారు. ఇక్కడ ఇద్దరినీ పోల్చడం నా ఉద్దేశ్యం కాదు గాని, ఆ యిద్దరిలో ఉన్న భాషావిషయకజిజ్ఞాసను తైపారువేసుకోవడంమాత్రం అవును.

మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలలోని భాషను, ఏవో స్వల్పభేదాలను మినహాయిస్తే, ఒకే మాండలికంగా నిర్ధారించవచ్చును. అనగా నల్లగొండజిల్లాలోని భాషను, పైన పేర్కొన్న మూడు జిల్లాలలోని భాషను దృష్టిలో ఉంచుకొని చూస్తే, సమాన లక్షణాలు చాలా కనిపిస్తాయి. అందుకే నల్లగొండజిల్లా మాండలికపదకోశం అన్న పేరుగల ఈ నిఘంటువులో తెలంగాణా లోని చాలా భాగానికి చెందిన పదాలూ, కారకమూ, పలుకుబడులూ, వాక్యరచనా కనిపించడం సాధ్యమవుతున్నది. నిజానికి ఒక భాషకు సంబంధించిన మాండలిక విశ్లేషణ చేసేటప్పుడు రాజకీయ విభాగాలయిన జిల్లా, తాలూకా, మండలం వంటి కొలతబద్దల్ని తీసుకోవడం శాస్త్రీయమైన పద్ధతి అని చెప్పలేము. సహజ భౌగోళిక పరిస్థితులలో తేడాలను గమనించినప్పుడు మాత్రమే, ఒక ప్రాంతాన్ని, దానికి దూరంగా నిలిచిపోయిన మరొక ప్రాంతాన్ని, భాషాలక్షణాలనూ, అందులో కలిగే భేదాలనూ అధ్యయనం చేయడానికి పరిశీలించవలసి ఉంటుంది అప్పుడే మాండలిక స్వరూపం చక్కగా అవగతం కాగలదు. ఉదాహరణకు నల్లగొండనూ, గుంటూరు సీమనూ వేరుచేసే కొండలు, ఖమ్మం జిల్లానూ తూర్పు గోదావరినీ వేరుచేసే నదులు ప్రకృతిసహజ అవరోధాలకు చక్కని ఉదాహరణలు. ఇటువంటి అవరోధాలు నల్లగొండకూ, మిగిలిన తెలంగాణాప్రాంతానికీ మధ్య చెప్పుకోదగినంతగా లేవు. అందువలన ఈ నిఘంటుభాషను కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరుల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాషతో తై పారువేసి చూస్తే మాండలిక స్వరూపం స్పష్టంగా అవగతం కాగలదు. అంటే ఉత్తరాంధ్ర, మధ్యాంధ్ర దేశాల తెలుగుభాషలో మాండలిక లక్షణం ఉన్న దని నిర్ధారించవచ్చు.

శ్రీహరిగారు పీఠికలో చెప్పినట్లుగా ప్రతిజిల్లానూ దృష్టిలో ఉంచుకొని సమగ్రనిఘంటునిర్మాణం చేయించడం జరిగితే, మొత్తం తెలంగాణాభాషలో ఉండే భేదకలక్షణాలు, అవి ఎంత స్వల్పంగా ఉన్నాసరే— లభిస్తాయి.

ఒంటిచేతిమీద జరిగిన ఈ నిఘంటునిర్మాణం సంస్థలకూ, విశ్వవిద్యాలయ ప్రణాళికలకూ స్ఫూర్తినిచ్చేదిగా ఖ్యాతి తెచ్చుకోవాలని నేను మనఃపూర్తిగా కోరుతున్నాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆచార్య ఎమ్. కులశేఖరరావు
ఆంధ్రశాఖాధ్యక్షులు
ఉస్మానియా విశ్వవిద్యాలయం

ఆమోదం

ఆంధ్రదేశచరిత్రలో, సంస్కృతిలో తెలంగాణాప్రాంతానికి చాలా ప్రాధాన్యం ఉన్నది. చరిత్రలో మొదట మనకు తెలిసిన తెలుగురాజులు శాతవాహనులు, ఇక్ష్వాకులు. వీరి రాజ్యం సమగ్రాంధ్రదేశంతోపాటు తెలంగాణంలోను విస్తరించి ఉండినట్లుగా చారిత్రకులు నిరూపించినారు. కొండాపురం, పొట్లచెరువు మొదలైన ప్రాంతాల్లో ఆనాటి బౌద్ధ జైనశిల్పాలు, శిథిలాలు, ఇప్పటికి కనిపిస్తూనేఉన్నాయి. నాగార్జునకొండ విజయపురి తెలంగాణమును అనుకొనేఉన్నాయి అందుచేత అచటి వాతావరణంకూడ సాంస్కృతికంగా తెలంగాణంలో వ్యాపించింది

ఇక కాకతీయులకాలంలో సాంస్కృతికంగా, రాజకీయంగా తెలంగాణా చాల జాగృతంగా ఉండేది. శైవవైష్ణవ మతాల వ్యాప్తి, జైనసంప్రదాయాల ప్రచారం ఇక్కడ చాల చక్కగా జరిగింది. సమగ్రాంధ్రదేశం కాకతీయుల పాలనలో ఉండేది. అందుచేత సాంస్కృతికంగాకూడ కాకతీయులు పూర్తిదేశంలో ఒకే ఐక్యతను సాధించినట్లుగా మనం భావించవచ్చు. రెడ్డిరాజులు, విజయనగరప్రభువులు, ఆ తరువాత ముసల్మానుభూపతులు తెలంగాణంపై రాజకీయమైన ముద్ర వేస్తూనే ఉండినారు. ఈ చరిత్ర అంతా తెలుసుకోవడానికి మనకు శాసనాలు, కావ్యాలు మొదలైనవి ఆధారాలవుతున్నాయి.

ఈ రెండువేల సంవత్సరాలుగా జరిగిన సాంస్కృతికచరిత్రకు శాసనాధారాలు సరిపోవు. ఆ చరిత్రను తెలిసికోవాలంటే ప్రజలదగ్గరికే వెళ్లవలె. వారు మాట్లాడేభాషను వినవలె. వారి ఆచారవ్యవహారాలు పరికించవలె. అప్పుడే మన సంస్కృతినిగురించి, దాని చరిత్రనుగురించి ఒక అవగాహన ఏర్పడుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డాక్టర్ శ్రీహరిగారు నల్లగొండజిల్లా మాండలికపదకోశం సంతరించినారు. వారు భాషాదృష్టితో-వారు భాషాశాస్త్రంలో పండితులు కాబట్టి-దాన్ని రచించినట్టు కనిపిస్తుంది. వారి దృష్టి ఇదే అయినా, దీనివలన మరికొన్ని ప్రయోజనాలు నెరవేరినాయి. ఇది కేవలం నల్లగొండ మాండలికపదకోశం కాదు. పూర్తితెలంగాణాకు సరిపోయేది. దీనిలోని మాటలన్ని, తెలంగాణాలోని అన్నిజిల్లాల్లో స్వల్పభేదంతో ప్రచలితంగా ఉన్నాయి. ఇక ఈ పదాలవలన ప్రాచీనసంస్కృతికి సంబంధించిన విశేషాలు అనేకం స్ఫురిస్తున్నాయి. అంటే ఈ పదాలు మన విస్మృతసంస్కృతిని గురించి వెల్లడిస్తున్నాయన్నమాట.

తెలంగాణమంతట ప్రచారంలో ఉండి, సాంస్కృతికంగా ప్రాముఖ్యం కలిగిన కొన్నిపదాలను చూడండి:

ఎతిరాజ్ : అభ్యంతరం, ఆక్షేపణ అని నిత్యవ్యవహారార్థం. ఈ పదానికి 'ఎతరాజ్' అనే ఉర్దూపదంతో సన్నిహితమైన సంబంధం ఉన్నది. 17, 18 శతాబ్దుల్లో మన దేశాన్ని ముసల్మానురాజులు పరిపాలించినప్పుడు అనేక ఉర్దూపదాలు మన భాషలో చేరినాయి. పరిపాలనాసంబంధమైన పదాలు ఎన్ని వచ్చినాయో మనం లెక్కపెట్టడమే సాధ్యంకాదు. ఈ పదం కూడ ఉర్దూసంపర్కంతో వచ్చినట్టిదే.

కమ్మ: ఈ పదానికి తాటి లేక ఈతఆకు అని అర్థం వ్రాసినారు. మనకు కాగితాలు, కలాలు లేనికాలంలో తాటికమ్మలే మన వ్రాతకు సాధనం. ఆ కమ్మ అనేమాట ఇప్పటికి నిలిచిపోయింది– కాగితాలు వచ్చినతరువాతకూడ. బంగారం, వెండితో చేసిన కర్ణాభరణాలనుకూడ కమ్మలు అంటారు. బహుశా ప్రాచీనకాలంలో ఈ ఆభరణాలు తాటాకులచేత, చక్కగా పూవుల్లాగా కత్తిరించి తయారుచేసికొని అలంకరించుకునేవారు కాబోలు మన స్త్రీలు.

బతుకమ్మ పండుగ : ఈ పండుగ ఎప్పుడు చేస్తారో, ఎందుకు చేస్తారో వివరంగా గ్రంథకర్త వ్రాసినారు. బ్రతుకు అంటే జీవితం. ఈ దేశంలో నివసించే ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, క్షేమంగా ఉండాలని దుర్గాదేవిని ప్రార్థిస్తూ ఈ పండుగ చేస్తారు. బ్రతుకు ప్రసాదిస్తుంది కాబట్టి ఈమె బతుకమ్మ అయింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మోరు: అంటే కల్లు అని అర్థం ఈ ప్రాంతంలో ఉన్నమాట యథార్థమే. కాని తమిళంలో మోరు అంటే మజ్జిగ అని అర్థం. స్వరూపంలో రెండు దాదాపు ఒకవిధంగానే ఉండడంచేత, తమిళపదం తెలుగులో అర్థాంతరంగా చేరిందను కొంటాను. రహస్యార్థంలో దీన్ని గ్రహించిఉంటారు.

శొండెలు : సెనగగుగ్గిళ్లు అనే అర్థం ఉన్నదని వ్రాసినారు. ఇదికూడ తమిళపదమే. విశిష్టాద్వైతంతోపాటు మన దేశంలో, మన భాషలో ప్రవేశించింది. పెరుమాళ్లకు శొండెలు ఆరగింపు చేయడం అందరివైష్ణవులకు తెలుసు.

సాహిత్యం: అనే మాటకు తెలంగాణంలో ఉన్న అర్థం మరొకచోట ఉన్నదో లేదో. బ్రాహ్మణులకు ఇచ్చే భోజనపదార్థాలను సాహిత్యం అంటారు. ఇది నిజానికి సంపన్నులు పేదవారికి ఇచ్చే దానమే. బహుశా ఈ దానానికి గౌరవం కలిగించాలని సాహిత్యం అని పేరు పెట్టుకొని ఉంటారు.

ఇటువంటిమాటలు అనేకం ఉన్నాయి. కొన్ని చరిత్రను, కొన్ని మన సంస్కృతిని, కొన్ని మన భాషకు ఇతరభాషలతో కలిగిన సంపర్కాన్ని తెలియ చేస్తున్నాయి.

ఈ గ్రంథం భాషావిశేషాలతోపాటు ఇటువంటి ప్రయోజనాన్ని కూడ నిర్వహించినందుకు, ఇంత మంచిగ్రంథం రచించినందుకు డాక్టరు శ్రీహరిగారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Prof. G. APPA RAO
**Head, Dept. of Telugu
University of Madras**

APPRECIATION

In the three regions of Andhra Pradesh namely, Rayalaseema, Telangana and Coastal Andhra people speak three varieties of Telugu. Telugu spoken in Telangana is traditional Telugu widely influenced by Urdu. Rayalaseema Telugu is mostly akin to written version of Telugu. Coastal Andhra Telugu to some extent varies district wise. Telugu spoken in northern coastal districts that is Vijayanagaram and Visakhapatnam, is identical while in Srikakulam it is influenced by Oriya language. Even in Krishna and Guntur districts differences are not wanting. It is not gain - saying that all the varieties of Telugu spoken in Andhra Pradesh should evolve into a language at once intelligible, acceptable and serviceable to people. Linguists and scholars should work to achive this goal.

The government of Andhra Pradesh has already appointed an official language commission and has taken steps to introduce Telugu in the administration of lower levels. The initiation of the government should be supplemented by relevant contributions from regional varieties and a standard variety of Telugu should emerge.

A knowledge of Telugu spoken district wise should reflect the idiom used by people who follow different trades

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

and professions In this connection 'Vritti Pada Kosam' edited by Prof. Bhadriraju Krishna Murthy has proved a valuable guide.

The primary function of research is to realize what lies behind the apparent. Mutual understanding leads to right understanding which is the quintessence of culture. unless we understand the language habits and custom of people, we may not get at their unexpressed thoughts.

Nalgonda district in Telangana has a long and memorable history. Even in the twentieth century the district has been a centre for the growth of socialistic movements which have their impact on the thinking of the people and so on the language they speak.

This book 'Nallagonda Zilla Mandalika Pada Kosamu' is written by Dr. R. Sri Hari who is noted for his scholarship both in Sanskrit and Telugu Grammars. He is also a linguist who has a good ear for sounds of language. The anthor's preface to the dictionary is comprehensive.

One hope that Dr. Sri Hari will have to say more about the varieties of Telugu spoken in other districts of Telangana as well.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భూమిక

నేటి నల్లగొండజిల్లా 14240 చ. కి. మీ. వైశాల్యంలో విస్తరించి ఉన్నది. ఈ జిల్లాకు ఉత్తరంలో వరంగల్ మెదక్ జిల్లాలు, తూర్పున ఖమ్మం కృష్ణా జిల్లాలు, దక్షిణంలో గుంటూరు మహబూబ్‌నగర్ జిల్లాలు, పశ్చిమంలో హైదరాబాద్ మహబూబ్ నగర్ జిల్లాలు ఎల్లలుగా ఉన్నాయి. కృష్ణానది, మూసీనది, పెద్దవాగు, డిండి ఈ జిల్లాలో ప్రవహించే ముఖ్యనదులు. కృష్ణానది దేవరకొండ తాలూకాకు చెందిన ఏలేశ్వరం దగ్గర ఈ జిల్లాలో ప్రవేశిస్తుంది. ఒకప్పుడు ఊసర క్షేత్రంగా ఉన్న ఈ జిల్లాలోని కొంతభాగం కృష్ణానదిపై నిర్మించిన నాగార్జున సాగరం ఎడమకాలువవల్ల సస్యశ్యామలమైనది.

విజయవాడకు పోయే రైలుమార్గం, రోడ్డుమార్గం ఈ జిల్లానుండే పోతాయి. కొత్తగా తలపెట్టిన బీబీనగర్—నడికుడి రైల్వేమార్గం ప్రస్తుతం నల్లగొండ వరకు పూర్తిఐనది.

నల్లగొండ, దేవరకొండ, రాచకొండ, భువనగిరి, పానగల్లు—ఈ జిల్లాలోని చారిత్రక ప్రాముఖ్యం కలిగిన పట్టణాలు. నల్లగొండ పట్టణానికి మూడు కి. మీ. దూరంలో ఉన్న పానగల్లు నేడొక చిన్నగ్రామమే ఐనా ఒకనాడు గొప్ప రాజధానిగా విలసిల్లిన మహానగరం.

ఆచార్య వినోబాభావే ప్రారంభించిన భూదానోద్యమానికి ఓంకారం పలికి యావద్భారతదేశంలో గుర్తింపు పొందిన పోచంపల్లి గ్రామం నల్లగొండ జిల్లాలోనిదే. పట్టుచీరెల తయారీకి ఈ గ్రామం ప్రసిద్ధిపొందిన విషయం అందరికీ తెలిసిందే.

నల్లగొండజిల్లా చారిత్రకంగా ఎంతో ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతాన్ని వరుసగా శాతవాహనులు, ఇక్ష్వాకులు, విష్ణుకుండినులు, పశ్చిమ చాళుక్యులు, కాకతీయులు, పద్మనాయకులు, గోలకొండ నవాబులు పరిపాలించినారు. నల్లగొండ, దేవరకొండ, భువనగిరి, రాచకొండ, పానగల్లు మొదలైనవి చారిత్రకప్రసిద్ధి గల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాంతాలు. ఒకనాడు అపూర్వమైన శోభతో విలసిల్లిన ప్రాచీన నగరాలెన్నో నేడు ఈ ప్రాంతపు గతవైభవాన్ని మూగనోళ్ళతో చాటుతున్నాయి.

రామన్నపేట తాలూకాలోని వలిగొండకు సమీపాన మూసీనది ఒడ్డున విష్ణుకుండినుల రాజధానీనగరమైన ఇంద్రపాలనగరం విలసిల్లి ఉండినదని ఇటీవల బి. ఎన్. శాస్త్రిగారి పరిశోధనవల్ల తెలియవచ్చింది.

ప్రాచీనకాలంలో ఈ జిల్లాలో జైన బౌద్ధమతాలు రాజాశ్రయం పొంది వర్ధిల్లినాయి. ఇందుకు ఇంద్రపాల నగరం, ఫణిగిరి, గాజులబండ, సిరికొండ మొ॥ ప్రాంతాల్లోని శిథిల జైనవసదులు, బౌద్ధారామ విహారాలు సాక్ష్యాలు. పిల్లలమర్రి, పానగల్లు, నాగులపాడు, గణపవరం, వా(ఓ)డపల్లి మొ॥ ప్రాంతాల్లోని శైవ వైష్ణవ దేవాలయాలు ఇక్కడ వ్యాపించిన శైవవైష్ణవ మతాలకు ప్రతీకలు.

నల్లగొండ జిల్లాలోని పానగల్లు, పిల్లలమర్రి, నాగులపాడు గ్రామాల్లో కాకతీయులు నిర్మించిన దేవాలయాల్లోని శిల్పవైభవం చూపరులను ముగ్ధులను చేస్తుంది. పానగల్లులోని ఛాయాసోమేశ్వరాలయంలో నడుములోతు నీటిలో మునిగి ఉన్న శివలింగంమీద అన్నివేళలా నీడ ఆవహించి సూర్యోదయంనుండి సూర్యాస్తమయం దాకా ఏమాత్రమూ చలించకుండా ఉండడం, గర్భాలయానికి ఎదురుగా నిలబడినప్పుడు ఎదురుగా గోడపై మూడేసి ఛాయలో, ఐదేసి ఛాయలో కనిపించడం ఆశ్చర్యాన్ని కలిగించే విషయాలు.

ఈ జిల్లాలో కొలనుపాక (జైనమందిరం), యాదగిరిగుట్ట (శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయం), మూసీ కృష్ణానదుల సంగమమైన వా(ఓ)డపల్లి (అగస్త్యేశ్వరాలయం, నృసింహస్వామి ఆలయం), జీడికల్లు (రామాలయం) ముఖ్యమైన పుణ్యక్షేత్రాలు.

నాగార్జున సాగర్ ఆనకట్ట ఈ జిల్లాలోని ముఖ్యమైన ఆకర్షణ.

వ్యవసాయం ఈ జిల్లా ప్రజల ముఖ్యవృత్తి. తరువాత పేర్కొదగినది నేత వృత్తి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు కవితా క్షేత్రాన్ని సుసంపన్నం చేసిన ఆసూరి మరింగంటి కవులు దేవరకొండ తాలూకా కనగల్లు వాసులు.

ఈ జిల్లాలో ప్రధానంగా మాట్లాడేభాష తెలుగు. దీనితో పాటు లంబాడీ, ఉర్దూ మాండలికాలు కూడా వాడుకలో ఉన్నాయి.

ప్రజల వాడుకలో ఉన్న భాష ఎప్పుడూ మారుతూనే ఉంటుంది. నన్నయ కాలంనాటి తెలుగుకూ, నేటి తెలుగుకూ ఉన్న భేదం మనకు తెలిసిందే. భిన్న కాలాల్లో ఉన్న భాషలోనే కాక ఏకకాలంలో ఉన్న భాషలోకూడా ఈ భేదం కనిపిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాల ప్రజలు మాట్లాడేది తెలుగు భాషే ఐనా అది అంతటా ఒకేరూపంలో వినిపించదు. ఒకే భాషలో ప్రజల వ్యవహారంలో పదాల్లోనూ, ఉచ్చారణలోనూ, పదాల అర్థాల్లోనూ, ప్రత్యయాల్లోనూ తేడాలు ఉంటాయి. ఒకే భాషకు చెందిన ఈ భేదాలను మాండలికాలు అని అంటారు. ప్రాంతాన్నిబట్టి, కులాన్నిబట్టి, వృత్తిని బట్టి, విద్యార్హతలను బట్టి వేరువేరు మాండలికాలు ఏర్పడతాయి మహాభాష్యకారుడైన భగవత్పతంజలి మహాభాష్యంలో నాటి సంస్కృత భాషలోని మాండలికాలను గుర్తించినట్లు కింది వాక్యాలవల్ల తెలుసుకోవచ్చు.

"శవతిర్గతికర్మా కంబోజేష్వేవ భాషితో భవతి, వికారమే ఏవైనమార్యా భాషంతే శవ ఇతి" (పస్పశాహ్నికం)

స్థల మాండలికాలు, కులమాండలికాలు మొదలైనవి మాండలికాల్లోని భేదాలు.

ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తిగారు వృత్తి పదపరిశీలన ఆధారంగా తెలుగుదేశాన్ని నాలుగు భాషామండలాలుగా విభజించవచ్చునని నిరూపించినారు. అవి. 1. పూర్వమండలం (శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలు) 2. దక్షిణ మండలం (రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు) 3. ఉత్తరమండలం (తెలంగాణా మహబూబ్‌నగర్, ఖమ్మంజిల్లాల్లో కోస్తా, రాయలసీమలను ఆనుకున్న తాలూకాలు ఆయా భాషా మండలాల్లో కలుస్తాయి) 4. మధ్యమండలం (ఉభయ గోదావరులు, కృష్ణా గుంటూరు జిల్లాలు). ఈ విభజన ప్రకారం నల్లగొండజిల్లా ఒక ప్రత్యేక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మైన భాషామండలం కాదు. ఈ జిల్లాలో వాడుకలో ఉన్న మాండలిక పదాలు చాలావరకు తెలంగాణా జిల్లాలన్నింటిలో కనిపించినా కొన్నిపదాలు న. జి. వ్యవహారంలో మాత్రమే ఉన్నాయి. ఐతే తెలంగాణంలోని ప్రతిజిల్లా వాడుకభాషకు మాండలిక పదకోశాలు సిద్ధమైనప్పుడు ఏయే పదాలు న. జి. వాడుకలో మాత్రమే పరిమితమైనాయో స్పష్టంగా చెప్పడానికి వీలౌతుంది. అందువల్ల ఈ పదకోశంలో కూర్చబడ్డ పదాలను న. జి. వ్యవహారంలోనివిగా పేర్కొన్నంత మాత్రాన అవి తక్కిన తెలంగాణా జిల్లాల్లో వాడుకలో లేవని భావించరాదు.

ఇక ఈ నిఘంటువులో సేకరింపబడిన మాండలికపదాల ఆధారంగా న జి. వాడుకలో ఉన్న తెలుగు భాషలోని వ్యాకరణవిశేషాలను వివరంగా పరిశీలిద్దాం.

ధ్వనుల మార్పులు

న.జి. వాడుకలో ధ్వనుల విషయంలో కనబడే ప్రత్యేకతలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. ఉదాహరణలుగా చూపబడ్డ పదాలు విద్యావంతులైన శిష్టుల వ్యవహారంనుండే కాక జానపదుల వ్యవహారంనుండి కూడా గ్రహింపబడ్డాయి.

అచ్చుల్లో పర్యాయరూపత

a) పదాది అచ్చుల్లో

i అ - ఎ

దశమానుడు దెశమానుడు

ii అ - ఒ

మగ్గం మొగ్గం

iii ఆ - అ

కాని కని

iv ఆ - ఈ

సారి - సీరి

v ఇ - ఉ

ఇసుక ఉసుక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

vi ఇ - ఒ

పిల్ల	పొల్ల

vii ఎ - ఒ

రెండు	రొండు

viii ఒ/ఓ - అ

పొంది / పోంది	పాంది
పోరాదు	పారాదు

b) పదమధ్య అచ్చుల్లో

i అ - ఆ

దినం	దినాం (ప్రతిదినం)

ii అ - ఇ

తడక	తడికె

iii అ - ఉ

తగరం	తగురం

iv ఉ - ఇ

బాడుగ	బాడిగె

c) పదాంత అచ్చుల్లో

అ - ఎ

i	ఓపిక	ఓపికె
	బాడుగ	బాడిగె
	మడిగ	మడిగె
	సకినం	సకినెం
	తడక	తడికె
	జలగ	జలిగె
	ఈగ	ఈగె
	పదిలం	పదిలెం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

	దూడ	దూడె
		దుడ్డె
	బిడ్డ	బిడ్డె
	అటిక	అటికె
ii	దీర్ఘం – హ్రస్వం	
	బాగా	బాగ
	అట్లా	అట్ల
	ఇట్లా	ఇట్ల

హల్లుల్లో పర్యాయరూపత

a) పదాది హల్లుల్లో

i	జ - ద	
	జడుసుకొను	దడుసుకొను
	జంట	దంట
ii	త - ట	
	తొంబై	టొంబై
iii	ద - డ	
	దొలుపు	డొలుపు
	దొప్ప	డొప్ప
	దేకిలి	డేకిలి
	దోకా	డోకా
iv	న - ల	
	నుక్సాన్	లుక్సాన్
	నోటు	లోటు
v	మ - న	
	మిర్పకాయ	నిర్పకాయ
	మిరుపొరుగు	నిరుపొరుగు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

b) అపదాదిహల్లుల్లో

i క - గ

ఇక ఇగ

ఒకడు ఒగడు

ii గ - య

కాగితం కాయిదం

iii జ - ద

సజ్జ సద్ద

iv ద - జ

బుదారం బుజారం

అందాద అందాజ

v ప - వ

బాపనాయన బావనాయన

vi బ - వ

గాబర గావర

నిలబడు నిలవడు

vii బ - మ

బంటి (దఫ్నార్థకం) | మంటి

viii య - ల

అన్యాయం అన్యాలం

ix ర - న

రాత్రి నాత్రి

x ర - ల

ఒకరు ఒగలు

ఎవరు ఎవలు

జుర్మాన జుల్మాన

ఆదరబాదర ఆదలబాదల

దుర్ధ (దురద) దుల్ధ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

xi ల - న

చాల	చాన
తొలుకు	తొనుకు
జలగ	జెనిగె
కందిలి	కందిని

xii ల - ర

తొల్చూలు	తొల్చూరు

xiii వ - గ

పిల్లవాడు	పిల్లగాడు

xiv వ - య

అవి	అయి
ఇవి	ఇయి
బావి	బాయి
వావి	వాయి
కావించు	కాయించు

xv ళ్లు — ండ్లు

వాళ్ళు	వాండ్లు
ముళ్ళు	ముండ్లు
రెళ్ళు	రెండ్లు
ఇళ్ళు	ఇండ్లు
పేళ్లు (పేను)	పేండ్లు

xvi త్య — చ్చ

నిత్యం	నిచ్చెం, నిచ్చె
సత్యం	సచ్చెం

వర్ణలోపం

a పదాద్యక్షరలోపం

వెల్లిగడ్డ	ఎల్లిగడ్డ
వ్యవసాయం	ఎవుసం
స్వంతం	సంతం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

b పదమధ్య వర్ణలోపం

ఊరికె	ఊఀకె
వెదల్పు	ఎల్పు
మామిడికాయ	మాడికాయ
ఊరుకో	ఊఀకో
తావున	తాన
లేకపోతె	లేపోతె
బాగనే	బానే
ఖతిమిలాడు	ఖతిలాడు

c ద్విత్వలోపం

పిల్లగాడు	పిలగాడు

d అపదాది హ్రస్వాచ్చుల లోపం

అపదాది హ్రస్వాచ్చులు లోపించడం న.జి. వాడుకలో ఎక్కువగా కనిపిస్తుంది. ఇది తెలంగాణ మంతటా కనిపించే లక్షణంగా భావించవచ్చు. కింద పేర్కొన్న హల్లుల మధ్య ఉన్న హ్రస్వాలు లోపిస్తున్నట్లుగ ఉదాహరణల వల్ల తెలుస్తుంది.

i	క-ప :	చెయ్యకపోతె	చెయ్యక్పోతె
	క-ర :	ఎందుకు రాడు ?	ఎదుక్రాడు
	క-వ :	ఎక్కువ	ఎక్వ
ii	గ-త :	జరుగుతది	జరుగ్తది
iii	ట-క :	అటుకులు	అట్కులు
	ట-న :	ముట్టినయ్	ముట్నయ్
	ట-వ :	అటువంటి	అట్వంటి
iv	డ-క :	ఉడుకు	ఉడ్కు
		ఇక్కడికంటె	ఇక్కడ్కంటె
	డ-ద :	ఆడిదాంక	అడ్దాంక
		ఆడది	అడ్డి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

	డ-ప :	కడప	కడ్ప
		గడప	గడ్ప
	డ-వ :	నడువాలె	నడ్వాలె
	డ-గ :	పండుగ	పండ్గ
v	త-క :	బతికిండు	బత్కిండు
vi	ద-క :	ఎందుకంటె	ఎంద్కంటె
	ద-స :	ఏందిసార్	ఏంద్సార్
vii	న-గ :	అ(ణ)నగదొక్కు	అన్గదొక్కు
	న-ద :	వానిదగ్గర	వాన్దగ్గర
	న-మ :	మనుమరాలు	మన్మరాలు
	న-ర :	మననురమ్మన్నరు	మన్రమ్మన్నరు
		ఇన్నిరోజులు	ఇన్రోజులు
viii	ప-క :	పెంపకం	పెంప్కం
		రూపకం	రూప్కం
	ప-త :	నింపుతరు	నింప్తరు
ix	య-న:	పోయినం	పోయ్నం
	ర-ణ :	కారణం	కార్ణం
x	ర-ప :	మిరపకాయ	మిర్పకాయ
xi	ల-బ :	నలబై	నల్బై
	ల-వ :	అలవాటు	అల్వాటు
xii	స-న :	చేసినంక	చేస్నంక
	స-క :	మసక	మస్క

వర్ణాగమం

త్రికంలోని ఆ, ఈ అనే సర్వనామ శబ్దాలతో ఏర్పడే అప్పుడు, ఇప్పుడు, అక్కడ, ఇక్కడ, ఆమె, ఈమె మొదలైన పదాలకు ముందు గకారం ఆగమంగా చేరడం న.జి భాషలో - ముఖ్యంగా జానపదుల భాషలో కనిపిస్తుంది. ఈ లక్షణం తెలంగాణమంతటా ఉన్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అప్పుడు	గప్పుడు;	ఆయన	గాయన
ఇక్కడ	గిక్కడ;	ఈడ	గీడ
ఆ పుస్తకం	గా పుస్తకం;	ఈ పుస్తకం;	గీ పుస్తకం

'ఏ' అనే ప్రతికానికి మాత్రం ఈ ఆగమం రాదు. అందువల్ల గెక్కడ, గెప్పుడు, గెవరు మొదలైన రూపాలు ఉండవు.

నామవిభక్తులు

ద్వితీయా విభక్తి :- కొన్ని బహు వచనాంత పదాలమీద ద్వితీయా విభక్తి ప్రత్యయానికి లోపం కనిపిస్తుంది.

ఎడ్ల మేపుకొని వచ్చిండు. (ఎడ్లను)

మమ్ముల రమ్మన్నరు. (మమ్ములను)

మేకల దోలుకొని పోయిండు. (మేకలను)

వాండ్లను, పిండ్లను మొ॥ శబ్దాల్లో మాత్రం ఈ లోపం రాదు.

కోస్తా ప్రాంతంలో కొన్ని రూపాల్లో ఇకారం మీదే కాక ఇతర అచ్చులపై కూడా ద్వితీయా విభక్తి (ను) 'ని'గా మారుతుంది.

ఉదా :- మనని, మనల్ని, వాళ్లని, గోతని మొ॥ న.జి. లోమాత్రం 'ను' ని గా మారిన ఈ పదాలు వాడుకలో లేవు.

తృతీయా విభక్తి :- 'తో' అనే విభక్తి ప్రత్యయంతోపాటు తోని, తోటి అనేవి కూడా వ్యవహారంలో ఉన్నాయి.

పెన్నుతోని	పెన్నుతోటి
ఆయనతోని	ఆయనతోటి

చతుర్థీ విభక్తి :- కొఱకు అనే అర్థంలో వాడబడే 'కోసం' కోసానికి, కొసానికి అనే షష్ఠ్యంత రూపాల్లో కూడా వాడబడుతుంది.

ఆయన కోసానికి   ఆయన కొసానికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పంచమీ విభక్తి :-

i) కాలవాచక పదాలపై 'నుండి' అనే పంచమీ విభక్త్యర్థంలో 'సంది' అనే ప్రత్యయం వాడుకలో ఉన్నది.

అప్పటి సంది　　నిన్నటి సంది
రేపటి సంది　　ఏడాది సంది

ii) ప్రాచీన కావ్యభాషలో కాల–అధ్వ వాచకాలపై పంచమ్యర్థంలో 'కోలెన్' ప్రత్యయం కనిపిస్తుంది. ఉదా: పిన్న నాటంగోలె, నాటంగోలె మొ॥ న జి. భాషలో ఈ ప్రాచీన ప్రత్యయం నేటికీ వాడుకలో ఉండడం గమనించ దగ్గ అంశం.

ఏడాదిగోలె (ఏడాది నుండి)　　ఇన్ని దినాలగోలె (ఇన్ని దినాలనుండి)
దీనికి గోలిగ అనే రూపాంతరం కూడా వ్యవహారంలో ఉన్నది.

ఏడాది గోలిగ　　ఇన్ని దినాలగోలిగ

ప్రాచీన భాషను వ్యాకరించిన చిన్నయసూరి కానీ, బహుజనవల్లి సీతా రామాచార్యులు కానీ ఈ 'కోలెన్' ప్రత్యయాన్ని తమ వ్యాకరణాల్లో పేర్కొలేదు.

iii) స్థల వాచకాలపై 'నుండి' అనే అర్థంలో కెల్లి, నించెల్లి అనే రూపాలు వాడుకలో ఉన్నాయి.

ఊరికెల్లి (ఊరినుండి)　　అడికెల్లి (అక్కడి నుండి)
అణ్నించెల్లి (అక్కడినుండి),　　ఈణ్నించెల్లి (ఇక్కడినుండి)

షష్ఠీ విభక్తి :-

i) ఇకారం మీది షష్ఠీ కువర్ణం 'కి' వర్ణంగా మారుతుంది. కాని కోస్తా వ్యవహారంలో ఇకారేతర అచ్చులమీది కువర్ణం కూడా 'కి' వర్ణంగా మారడం కనిపిస్తుంది ఉదా :- మనకి, వాళ్ళకి, పిల్లలకి మొ॥ ఈ రూపాలు న. జి. వ్యవహారంలో కనిపించవు.

ii) వాడు దేవుడు తమ్ముడు మొ॥ నామవాచకాల్లోని డువర్ణం షష్ఠీ విభక్తిలో 'డి' వర్ణంగా మారితే న జి. లో మాత్రం 'ని' వర్ణంగా మారడం కనిపిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న.జి.	కోస్తా
వానికి	వాడికి
దేవునికి	దేవుడికి
అల్లునికి	అల్లుడికి

సప్తమీ విభక్తి :-

i) సప్తమీ విభక్తిలోనూ, నిర్ధారణ షష్ఠిలోనూ వచ్చే 'లో' ప్రత్యయం న.జి. లో కొన్ని పదాలపై 'ల' గానూ, కొన్ని శబ్దాలపై 'లె' గానూ మారుతుంది.

ల :-	ఇంట్ల	(ఇంట్లో)	హోటల్ల	(హోటల్లో)
	బాయిల	(బావిలో)	పుస్తకంల	(పుస్తకంలో)
లె :-	కంట్లె	(కంట్లో)	గుళ్లె	(గుళ్లో)
	బళ్లె	(బళ్లో)	ఊర్లె	(ఊర్లో)

వీటి ప్రథమాబహువచనరూపాలకు 'అల్ల' అనేది చేరి సప్తమీబహు వచన రూపాలు ఏర్పడతాయి.

ఇండ్లల్ల	(ఇండ్లల్లో)	హోటళ్లల్ల	(హోటళ్లల్లో)
బావులల్ల	(బావుల్లో)	కండ్లల్ల	(కళ్లల్లో)
గుళ్లల్ల	(గుళ్లల్లో)	ఊర్లల్ల	(ఊళ్లల్లో)

'లోపల' అనే అర్థంలో 'లోపట' అనే రూపం కూడా వాడుకలో ఉన్నది. 'బయట' శబ్ద సాదృశ్యం (anology) వల్ల 'ల' కారం టకారంగా మారి ఉంటుంది.

పైన పేర్కొన్న విభక్తి ప్రత్యయాలే కాక ఆయా అర్థాల్లో కింది విభక్తి ప్రతిరూపకాలు కూడా వ్యవహారంలో ఉన్నాయి.

పొంటి/పొంట :- ఇవి వెంబడి, వైపు, దిశగా అనే అర్థాల్లో వాడ బడతాయి.

దేశాల పొంట దేశాల పొంటి	దేశాలవెంట
తొవ్వపొంట తొవ్వపొంటి	తోవవెంబడి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గుంట :- ఇది గుండా, ద్వారా అనే అర్థంలో వస్తుంది.

దిడ్డి గుంట (ఉడ్డిగుండా)
కిటికి గుంట (కిటికి గుండా)

కాడ :- 'కడ'కు వికృతిరూపమైన ఈ 'కాడ' దగ్గర, సమీపం అనే అర్థాల్లో కనిపిస్తుంది.

గుడికాడ, బడికాడ, రోడ్డుకాడ

దీనికి షష్ఠీ విభక్తిలో 'కాడికి' అనే రూపం వ్యవహారంలో ఉన్నది.

గుడికాడికి బడికాడికి రోడ్డుకాడికి

సంధి

అ) న.జి. వ్యవహారంలో చదువాలె, తినాలె మొదలైనవి విధ్యర్థక క్రియలు. వీటికి అని, ఆలె మొ॥ అజాది పదాలు పరంగా ఉప్పుడు మధ్యలో నకారం ఆగమంగా వస్తుంది. 'లె' లోని ఎకారం లోపిస్తుంది.

i) చదువాల్నని (చదవాలని) తినాల్నని (తినాలని)
పోవాల్నని (పోవాలని) రాయాల్నని (రాయాలని)

ii) చదువాల్నాయె (చదువాలాయె) పోవాల్నాయె (పోవాలాయె)

చదువాలె మొదలైన క్రియలకు మూలరూపాలైన 'చదువవలెను' మొ॥ ప్రాచీన క్రియా పదాల్లోని చివరి నకారం సంధి చేసినప్పుడు తిరిగి కనిపించడం గమనించదగ్గ అంశం. ఇట్లాగే తద్ధర్మార్థక/భవిష్యదర్థక ఉ.పు; ఏ వ. క్రియలలో కూడా సంధి చేసినప్పుడు లోపించిన నకారం తిరిగి కనిపిస్తుంది.

వస్తనని, పోతనని, తింటనని, చదువుతనని

వ్యస్తంగా ఉన్నప్పుడుమాత్రం వస్త, పోత, తింట అనే లుప్తద్రుత రూపాలకే ప్రయోగం.

ఆ) ఉత్తరపదంగా ఉన్న క్రియాపదాల తొలి పరుషవర్ణాలు గజడదబలుగా మారుతాయి. కొన్ని పదాల్లో పకారం వకారంగా కూడా మారుతుంది.

i) ఇల్లు గట్టిండు ఎవరు దొక్కిన్రు
ఏం జెయ్యాలె ఎక్కడ బడింది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ii) ఎక్కడ వోయిందు

కోస్తా, రాయలసీమ ప్రాంతాల వ్యవహారంలో కూడా ఈ లక్షణం కనిపించినా అది ద్రుతప్రకృతికాలమీద చేరిన అనుబంధక్రియల పరుషాలకు మాత్రమే పరిమితమైందిగా కనిపిస్తుంది. ఉదా:- చేయజాలడు మొ॥

ఇ) సాధారణంగా తెలుగులో పరరూపసంధి ప్రసిద్ధం. క్త్వార్థకంమీద 'ఉండు' ధాతుపు రూపాలు చేరినప్పుడు పరరూపసంధి కాక పూర్వరూపసంధి రావడం కనిపిస్తుంది.

పచ్చింటె (వచ్చి + ఉంటె) తెచ్చింటె (తెచ్చి + ఉంటె)
వచ్చిండె (వచ్చి + ఉండె) తెచ్చిండె (తెచ్చి + ఉండె)

క్రియారూపాలు

న.జి. వాడుకలోనూ, కోస్తా జిల్లాల వాడుకలోనూ ఉన్న వివిధ కాలాలకు సంబంధించిన క్రియాపదాలు దిగువ చూపబడుతున్నాయి. ఈ రెండు ప్రాంతాల్లోని క్రియాపదాలను పోల్చి చూచినప్పుడు న జి. వాడుకలో ఉన్న క్రియాపదాల విలక్షణతను స్పష్టంగా గుర్తించవచ్చు.

వర్తమానార్థకాలు

మహదర్థం

	న.జి. ఏ.వ.	న.జి. బ.వ.	కోస్తా. ఏ.వ.	కోస్తా. బ.వ.
ప్ర.పు.	వస్తున్నడు / వస్తుండు	వస్తున్నరు / వస్తుర్ను	వస్తున్నాడు	వస్తున్నారు
మ.పు.	వస్తున్నవ్	వస్తున్నరు	వస్తున్నావ్	వస్తున్నారు
ఉ.పు.	వస్తున్న	వస్తున్నం	వస్తున్నా	వస్తున్నాం

అమహదర్థం

	న.జి. ఏ.వ.	న.జి. బ.వ.	కోస్తా. ఏ.వ.	కోస్తా. బ.వ.
	వస్తున్నది / వస్తుంది	వస్తున్నయ్	వస్తుంది	వస్తున్నాయి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వర్తమానార్థక క్రియారూపాల్లో ధాతువుపై చేరిన ఉన్నానుబంధంలోని దీర్ఘం హ్రస్వం కావడం న.జి. వాడుకలో ప్రధానంగా కానవచ్చే లక్షణం. వస్తున్నాడు మొదలైన ఉన్నానుబంధం దీర్ఘాంతంగా ఉన్న రూపాలు కూడా న.జి. వాడుకలో లేకపోలేదు. ఐతే వాటికి కొన్ని నియమితమైన అర్థవిశేషాల్లో మాత్రమే ప్రయోగం కనిపిస్తుంది.

వస్తున్నాడు! ఆయన సంగతి చూస్తా.

పోతున్నాడు! ఆయనకేం గతి పడుతుందో చూడు.

పై వాక్యాల్లోని వచ్చినాడు, పోయినాడు అనే క్రియాపదాల్లో నకారం మీది ఆకారాన్ని కాకుస్వరంతో ఉచ్చరించడంవల్ల సంభావనార్థకతతో పాటు ఆయా క్రియలయందలి అనిష్టత కూడా వ్యక్తమౌతుంది.

వర్తమానార్థంలో మహత్ ప్ర. పు.; ఏ వ. లో వస్తుండు, బ. వ. లో వస్తున్రు అనే రూపాలు న.జి వాడుకలో ఉన్నాయి. ఉన్నానుబంధంలోని నకార ద్విత్వమూ, ఆకారమూ లోపించడం ఈ రూపాల్లో జరిగిన పరిణామం.

వస్తు + న్న్ + ఆడు > వస్తున్ + డు = వస్తుండు
వస్తు + న్న్ + ఆరు > వస్తున్ + రు = వస్తున్రు

వర్తమానార్థక అమహదర్థక క్రియల్లో ప్ర. పు.; ఏ. వ. లో వస్తున్నది, వస్తుంది అనే రెండు రూపాలకూ వాడుక ఉన్నా 'వస్తున్నది' కే ఎక్కువ వాడుక. కోస్తా ప్రాంతంలో 'వస్తుంది'కి తప్ప వస్తున్నదికి వాడుక లేదు.

వీటిలో 'వస్తుంది' అనే రూపం తద్ధర్మార్థంలో కూడా వాడబడుతుంది.

కాకువువల్ల అర్థవిశేషం సూచింపబడుతున్నప్పుడు అమహదర్థంలోనూ దీర్ఘాంతమైన ఉన్నానుబంధరూపాలకు వాడుక ఉన్నది.

వస్తున్నాది! వస్తున్నాయి!

భూతార్థక క్రియలు

మహదర్థం

న.జి. ఏ.వ.	న.జి. బ.వ.	కోస్తా ఏ.వ.	కోస్తా బ.వ.
వచ్చిండు	వచ్చిన్రు	వచ్చాడు	వచ్చారు
వచ్చినాడు	వచ్చినారు		
వచ్చె	వచ్చిరి		

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచ్చినవ్	వచ్చిన్రు		
వచ్చినావు	వచ్చినారు	వచ్చావు	వచ్చారు
వస్తివి	వస్తిరి		
వచ్చిన	వచ్చినం		
వచ్చినాను	వచ్చినాం	వచ్చాను	వచ్చాం
వస్తి	వస్తి(ం)మి		

అమహదర్థం

వచ్చింది	వచ్చినయ్	వచ్చింది	వచ్చాయి
వచ్చె	వచ్చినాయ్	—	—
	వచ్చినాయి		
—	—		
—	—	—	—

కోస్తాజిల్లాల్లోనూ, న.జి. లోనూ భూతార్థక మహత్ప్రథమ పురుషైకవచనంలో వాడుకలో ఉన్న వచ్చాడు, వచ్చిండు అనే రెండు రూపాలూ 'వచ్చినాడు' అనే రూపంనుండి ఏర్పడ్డవే. న. జి. వాడుకలో 'వచ్చినాడు'లోని నకారం మీది ఆకారం లోపించి 'వచ్చిండు' అనే రూపం ఏర్పడితే కోస్తా వాడుకలో నకారం లోపించి 'వచ్చాడు' అనే రూపం ఏర్పడింది.

వచ్చి + న్ + ఆడు > వచ్చి + న్ + డు = వచ్చిండు

వచ్చి + న్ + ఆడు > వచ్చి + ఆడు = వచ్చాడు

భూతార్థకమహత్క్రియలన్నింటిలోనూ కోస్తా ప్రాంత వ్యవహారంలో నకారం లోపించడం, న. జి. వ్యవహారంలో లోపించకపోవడం కనిపిస్తుంది. నకారం లోపించకపోవడమే కాక ప్ర.పు. లో నకారంమీది ఆకారం లోపించడం, మధ్యమ పురుషలోనూ, (బహువచనం తప్ప) ఉత్తమ పురుషలోనూ నకారంమీది దీర్ఘం హ్రస్వం కావడం న జి. వ్యవహారంలో కనిపించే విలక్షణతలు. వచ్చినాడు, వచ్చినారు మొదలైన భూతార్థకమహద్రూపాలు అన్ని పురుషల్లోనూ న. జి. వ్యవహారంలో కనిపిస్తాయి. ఐతే కాకువుచే అర్థవిశేషం సూచింపబడినప్పుడు మాత్రమే వీటి వాడుక కనిపిస్తుంది.

2)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచ్చినాడు ! ఏంజేస్తడో మరి !

అట్లాగే కోస్తా ప్రాంతంలో వ్యవహారంలో లేని వచ్చె, వచ్చిరి, వస్తివి, వస్తిరి, వస్తి, వస్తిమి అనే భూతార్థక క్రియలు కూడా న జి. వ్యవహారంలో ఉన్నాయి.

క్త్వార్థకంపై ఉండు ధాతువు భూతార్థకరూపాలు చేరి ఏర్పడిన భూతార్థక రూపాలు న.జి వ్యవహారంలో ఉన్నాయి. ఈ రూపాల్లో పర్యాయంగా పూర్వ రూపసంధి, నకారాగమం రావడం గమనించదగ్గ అంశాలు.

i) వచ్చిండె వచ్చిండిరి మొ॥
ii) వచ్చినుండె వచ్చినుండిరి మొ॥

శత్రర్థకంపై ఉండె, ఉండిరి మొ॥ ఉండుధాతువు భూతార్థక రూపాలు చేరి ఏర్పడిన చేస్తుండె, చేస్తుండిరి మొ॥ రూపాలు చేస్తూ ఉండినాడు, చేస్తూ ఉండేవారు మొ॥ అర్థాల్లో కూడా ప్రయోగింపబడటం న.జి లో కనిపిస్తుంది.

1. నువ్వు ముందు అడిగింటె ఉద్యోగం ఇప్పిస్తుండె
2. ముందు చెప్పింటె ఆ పని నేను చేస్తుంటి.
3. బాగ చదివింటె ఫస్టుక్లాసులో వస్తుంటివి.

నుజ్యంతమైన ధాతువుపై 'వచ్చు' అనే తద్ధర్మార్థక క్రియా రూపం చేరి ఏర్పడ్డ చెయ్యొచ్చు, పోవచ్చు, రాయొచ్చు మొదలైన రూపాలకు అనుమత్యర్థంలోనే కాక చేసి ఉండవచ్చు, పోయి ఉండవచ్చు, తిని ఉండవచ్చు అనే అర్థాల్లో వాడుక కనిపిస్తుంది.

1. ఆయన ఇప్పటికి పది పుస్తకాలు రాయొచ్చు.
(ఆయన ఇప్పటికి పది పుస్తకాలు రాసి ఉండవచ్చు.)
2. ఆయన ఇప్పటికి కోట్లు సంపాదించొచ్చు.
(ఆయన ఇప్పటికి కోట్లు సంపాదించి ఉండవచ్చు.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భవిష్యదర్థక / తద్ధర్మార్థక క్రియలు

మహదర్థం

	ఏ.వ.	బ.వ.	ఏ.వ.	బ.వ.
a)	వస్తడు	వస్తరు	వస్తాడు	వస్తారు
	వస్తాడు	వస్తారు		
	వస్తవు	వస్తరు	వస్తావు	వస్తారు
	వస్తావు	వస్తారు		
	వస్త	వస్తం	వస్తా	వస్తాం
	వస్తాను	వస్తాం		
b)	వచ్చు	వద్దురు	—	—
	వద్దువు	వద్దురు	వద్దువు	వద్దురు
	వద్దు	వద్దుం	—	—

అమహదర్థం

a)	వస్తది	వస్తయి	వస్తుంది	వస్తాయ్
	వస్తాది	వస్తయ్	—	—
	—	—	—	—
	—	—	—	—
b)	వచ్చు	—	—	—
	—	—	—	—
	—	—	—	—

తెలుగులో తద్ధర్మార్థక క్రియలే భవిష్యదర్థంలోనూ వాడబడతాయి ప్రామాణిక భాషలో ధాతువు మీద 'తా' అనే ప్రత్యయం చేరి ఈ క్రియారూపాలు ఏర్పడతాయి. ఐతే న.జి. వాడుకలో 'తా' లోని దీర్ఘం హ్రస్వమౌతుంది. ఈ మార్పు తెలంగాణమంతటా కనిపిస్తుంది. న.జి లో వస్తాడు మొ॥ హ్రస్వం రాని రూపాలకు కూడా కాకువుచే అర్థవిశేషం సూచితమైనప్పుడు ప్రయోగం ఉంది.

పైన 'బి' భాగంలో చూపబడిన క్రియలు తద్ధర్మక క్రియలే ఐనా వాటికి న.జి.లో తద్ధర్మార్థంలో కాక లృజర్థంలో వాడుక ఉండడం గమనించదగ్గ అంశం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. నిన్ననే చెప్పింటె ఆయన ఇవ్వాళ వచ్చు.
2. ముందే చెప్పింటె వాండ్లు రేపొద్దురు.
3. నిన్న చెప్పింటె ఇవ్వాళ వద్దు (ను)
4. ముందు చెప్పింటె రేపొద్దుము.

వద్దువు, వద్దుఱ-ఈ మ.పు. క్రియారూపాలకు మాత్రం భవిష్యదర్థంలో అర్థవిశేషంలో వాడుక కనిపిస్తుంది.

నువ్వు రేపొద్దువు
మీరు రేపొద్దురు

విధ్యర్థకాలు : ధాతువుపై 'అలి' అనే రూపం చేరి ఏర్పడిన విధ్యర్థకాలు కోస్తా జిల్లా వాడుకలో కనిపిస్తాయి. న. జి. వాడుకలో 'అలె' అనేది చేరుతుంది. ఈ రెండూ 'వలయును' అనే ప్రాచీన రూపానికి వికృతరూపాలే.

చదువాలె	చదవాలి
రాయాలె	రాయాలి
పోవాలె	పోవాలి
రావాలె	రావాలి

చదువు మొ॥ మూడక్షరాల ధాతురూపాల్లో ఇకారేతరాచ్చు పరమైనపుడు మధ్యాక్షరంలోని ఉకారం కోస్తా వ్యవహారంలో అకారంగా మారుతుంది. ఉదా : చదవాలె, చదవడం మొ। న.జి. వాడుకలో మాత్రం ఉకారంగానే ఉంటుంది.

చదువాలె చదువడం మొ॥

ప్రేరణార్థకాలు :- న.జి. వాడుకలో ప్రేరణార్థంలో 'ఇంచు' తో పాటు 'ఇచ్చు' కూడా కనిపిస్తుంది. ఐతే ఇది విద్యావంతులు కానివాళ్ళలోనే ఉంది.

చదివిచ్చు పెట్టిచ్చు, తినిపిచ్చు మొ॥

యకారాంత ధాతువుల్లో యకారం పకారంగా మారుతుంది.

చేపిచ్చు	(చేయించు)	రాపిచ్చు	(రాయించు)
పోపిచ్చు	(పోయించు)	కోపిచ్చు	(కోయించు)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యాపారసాతత్య క్రియలు :- ఆదేపనిగా, విడువకుండా జరిగే పనిని తెలిపే క్రియలను వ్యాపారసాతత్య క్రియలు అని వ్యవహరించవచ్చు. న. జి. భాషలో నుజ్యంతక్రియపై 'పట్టు' అనే అనుబంధక్రియ చేరిన రూపాలూ, శత్రర్థకాలపై 'చేసు' అనే అనుబంధం చేరిన రూపాలూ వాడుకలో ఉన్నాయి.

పట్టు :- చెప్పబట్టె, చేయబట్టె, రాయబట్టె.

చేసు :- తినుకుంటజేసిండు, రాసుకుంటజేసిండు, చేసుకుంటజేరిండు

సామర్థ్యబోధక క్రియలు :- అన్ని ప్రాంతాల వాడుకలోనూ సామర్థ్యార్థంలో ధాతువుపై 'కలుగు' అనే క్రియతోపాటు 'చాలు' అనే అనుబంధ క్రియ కూడా చేరుతుంది. ఐతే తక్కిన ప్రాంతాల్లో చాలు అనేది వ్యతిరేకార్థంలో మాత్రమే చేరుతుంది. ఉదా :- చేయజాలడు, రాయజాలడు మొ॥ కాని న. జి. వాడుకలో వ్యతిరేకార్థం లేని సందర్భంలో కూడా 'చాలు' అనుబంధం చేరుతుంది.

చేయజాల్తడు, రాయజాల్తడు, పోజాల్తడు.

క్రియాతిపత్తి క్రియలు : చదవాల్సి ఉండింది, తినాల్సి ఉండింది మొ॥ అర్థాల్లో నుజ్యంతక్రియలపై 'ఉండు' ధాతువు భూతార్థకరూపాలు అనుబంధంగా చేరిన రూపాలు న.జి. వాడుకలో కనిపిస్తాయి.

చదువనుండె	చదువనుండిరి
చదువనుంటివి	చదువనుంటిరి
చదువనుంటి (ని)	చదువనుంటిమి

ఈ అర్థంలో చదివేదుండె, రాసేదుండె, తినేదుండె మొ॥ క్రియా రూపాలు కూడా వాడుకలో ఉన్నాయి.

సుదూరభూత క్రియలు

సుదూరభూతార్థాన్ని తెలియజేయడానికి క్త్వార్థంపై ఉండు ధాతువు భూతార్థక రూపాలు చేరడం న.జి. వ్యవహారంలో కనిపిస్తుంది. క్త్వార్థం మీద నకారాగమం వికల్పంగా రావడం, నకారాగమం రాని పక్షంలో పూర్వరూప సంధి రావడం ఈ రూపాల్లోని విలక్షణత,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చదివినుండె	చదివినుండిరి
చదివినుంటివి	చదివినుంటిరి
చదివినుంటి(ని)	చదివినుంటిమి

నకారాగమం రాని రూపాలు

చదివిండె	చదివింౘ్రి
చదివింటివి	చదివింట్రి
చదివింటిని	చదివింటిమి

ఈ అర్థంలో చదివె, చదివిరి మొ॥ ప్రాచీన రూపాలు కూడా వాడుకలో ఉన్నాయి.

వ్యతిరేకార్థక క్రియలు

వర్తమానం	న.జి.		కోస్తా
మహదర్థం			
వస్తలేడు	వస్తలేరు	రావడంలేదు;	రావడంలేదు
వస్తలేవు	వస్తలేరు	,,	,,
వస్తలే(న్)ను	వస్తలేం	,,	,,
అమహదర్థం			
వస్తలేదు	వస్తలేవు	రావడం లేదు	రావడం లేదు
వస్తలేవు	వస్తలేరు	,,	,,
వస్తలేను	వస్తలేం	,,	,,

కోస్తాప్రాంత వ్యవహారంలో వ్యతిరేక వర్తమానార్థక క్రియలు భావార్థక కృదంత రూపాలపై 'లేదు' చేర్చడం వల్ల ఏర్పడితే న.జి. వాడుకలో శత్రర్థక రూపాలపై లేడు/లేదు మొ॥ చేర్చడం వల్ల ఏర్పడతాయి.

భూతార్థం :- వ్యతిరేక భూతార్థంలో సాధారణంగా అన్ని ప్రాంతాల్లోనూ ధాతువుకు 'లే' అనేది అనుప్రయుక్తమౌతుంది.

ఉదా: రాలేదు, చదువలేదు, తినలేదు మొ॥ అన్ని పురుషల్లోనూ ఒకేరూపం వాడబడుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న. జి. లో వ్యతిరేక తద్ధర్మ క్రియపై అగు ధాతువు భూతార్థ క్రియా, వ్యతిరేకక్త్వార్థక్రియపై పోవు ధాతువు భూతార్థకక్రియా అనుబంధాలుగా చేరి వ్యతిరేక భూతార్థక రూపాలు ఏర్పడడం కూడా కనిపిస్తుంది.

(i) చెప్పకపాయె చెప్పక పోయిరి మొ.
(ii) చెప్పడాయె చెప్పరైరి మొ.

పై భూతకాలికక్రియలు కేవలం వ్యతిరేకార్థాన్నే కాక అర్థ విశేషాన్ని కూడా సూచిస్తున్నాయి. తానెదిరి చూచిన క్రియా వ్యాపారం జరగనప్పుడే ఈ రకమైన క్రియలకు ప్రయోగం కనిపిస్తుంది. ప్రాచీనమైన ఈ క్రియా రూపాలకు నేటి వ్యవహారంలో అర్థభేదం కలిగిందన్నమాట. భారతంలో ఈ విధమైన క్రియారూపాలు ఎన్నో ఉన్నాయి.

నల్ల లేదయ్యోనేని (1-2-32)
ఏల బోధింపవైతివి (1-2-159)
దంష్ట్రిలు నాటవయ్యె (1-3-13)
నమ్మనేరనయ్యెద (1-4-30)

అసమాపకక్రియలు

క్త్వార్థకాలు :-

తెలుగుభాష వాడుకలో ఉన్న అన్ని ప్రాంతాల్లోనూ చదివి, వెళ్ళి మొ. క్త్వార్థక రూపాల్లో ఎట్టి మార్పూ కనిపించదు. అంతటా ఒకే రూపంలో ఉంటాయి. ఐతే ఆత్మనేపదార్థంలో కొనుధాతువు అనుబంధంగా చేరిన ధాతువుల్లో మాత్రం న. జి. వాడుకలో కొద్ది భేదం కనిపిస్తుంది.

(i) అనుబంధ క్రియగా చేరే 'కొను' లోని ఒకారం వికల్పంగా దీర్ఘంగా మారుతుంది.

చదువుకోని/చదువుకొని; అమ్ముకోని/అమ్ముకొని
తీసుకోని/తీసుకొని; రాసుకోని/రాసుకొని

(ii) పై క్త్వార్థక క్రియలకు పోవు, వచ్చు క్రియారూపాలు పరంగా ఉన్నప్పుడు కొని 'క' గా మారుతుంది,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పట్టుకరా	తీసుకరా
తోలుకపో	తోలుకరా

కాని 'క' గా మారిన రూపాలు ప్రాచీనభాషలో ఎన్నో కనిపిస్తాయి.

గరళంబెత్తుకఁ గ్రోలగాఁ దలచితే (భా రా.)

మడి దున్నుక బ్రతుకవచ్చు (సుమతి శతకం)

తుమున్నర్థకాలు :

ఆధునిక ప్రామాణిక భాషలో అడాంతమైన భావార్థకాల మీద 'ఆనికి' అనేది చేరి తుమున్నర్థక రూపాలు ఏర్పడతాయి. ఉదా:- తినడానికి, పోవడానికి మొ॥ న. జి. భాషలో ధాతువు మీద 'అందుకు' చేరుతుంది. ధాతువు చివర తకారం ఆగమంగా వస్తుంది.

న.జి.	కోస్తా.
వస్తందుకు	రావడానికి
పోతందుకు	పోవడానికి
తింటందుకు	తినడానికి
రాస్తందుకు	రాయడానికి

చదివే, తినే, పోయే మొ. తద్ధర్మార్థక విశేషణాల మీద 'అందుకు' చేరి తుమున్నర్థకాలు ఏర్పడడం కూడా న. జి. భాషలో కనిపిస్తుంది. అప్పుడు వీటి చివరి దీర్ఘం హ్రస్వంగా మారుతుంది. టకారం ఆగమంగా కూడా చేరుతుంది.

వచ్చెటందుకు	తినెటందుకు
పోయెటందుకు	రాసెటందుకు

ప్రాచీన భాషలో తినను/తినన్ మొ. నుజ్యంత రూపాలు తుమున్నర్థకాలు. ఆధునిక భాషలో రాను, పోను క్రియలకు తప్ప ఏ ప్రాంతంలోనూ వీటికి వ్యస్తంగా ప్రయోగం కనబడదు. కాని న. జి. లో మాత్రం క్రియారూపాలు పరంగా ఉన్నప్పుడు వీటి ప్రయోగం కనిపిస్తుంది.

(i) తినబోయిండు (తినడానికి పోయాడు)

దున్నబోయిండు (దున్నడానికి పోయాడు)

సంపాదించబోయిండు (సంపాదించడానికి పోయాడు)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పై రూపాల్లో నఙ్ఙంత రూపాల్లోని ద్రుతం నిత్యంగా లోపించింది. దీర్ఘాంత ధాతువుల మీద మాత్రం ఈ ద్రుతలోపం వైకల్పికం.

తేన్ బోయిండు తేబోయిండు	(తీసుకురావడానికి పోయాడు)
తీసుకరాన్ బోయిండు తీసుకరాబోయిండు	(తీసుకరావడానికి పోయాడు)

అనంతర్యార్థకాలు :- న. జి. భాషలో ఆనంతర్యార్థంలో భూతార్థక క్రియాజన్యవిశేణాలపై 'అంక' అనే ప్రత్యయం చేరుతుంది.

వచ్చినంక (వచ్చాక) పోయినంక (పోయాక)
తిన్నంక (తిన్నాక) రాసినంక (రాసాక)

శత్రర్థకాలు :- ప్రాచీన భాషలోని శత్రర్థక చువర్ణానికి బదులుగా ఆధునికభాషలో 'తూ' వర్ణకం వాడబడుతుంది. ఉదా:- చదువుతూ, రాస్తూ మొ॥ వీటికి 'కొను' ధాతుఘటితములైన చదువుకుంటూ, చదువుకుంటు, రాసుకుంటూ, రాసుకుంటు మొ॥ రూపాలు కూడా వ్యవహారంలో ఉన్నాయి. వీటిలో రెండో రకానికి చెందిన రూపాలే న. జి వాడుకలో ఉన్నాయి. ఐతే వీటిలో టకారం మీద ఉకారం పర్యాయంగా అకారంగానూ, హ్రస్వంగానూ మారుతుంది.

చదువుకుంటు చదువుకుంట
రాసుకుంటు రాసుకుంట

న. జి లో 'తు' వర్ణంతో కూడిన శత్రర్థక రూపాలు లేకపోలేదు. ఐతే శత్రర్థక రూపానికి ద్విరుక్తి ఉన్నప్పుడు, అవధారణార్థకం పరంగా ఉన్నప్పుడు వీటి వాడుక కనిపిస్తుంది. తువర్ణంలోని ఉకారం అకారంగానూ మారుతుంది.

(i) చదువుత చదువుత (చదువుతూ చదువుతూ)
పోత పోత (పోతూ పోతూ)
రాస్త రాస్త (రాస్తూ రాస్తూ)

(ii) పోతనే (పోతూనే) వస్తనే (వస్తూనే)
రాస్తనే (రాస్తూనే) చదువుతనే (చదువుతూనే)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేదర్థకాలు :-

ఆధునిక భాషలో చేదర్థంలో వచ్చే 'తే' న. జి భాషలో హ్రస్వాంతంగా వాడబడుతుంది.

చదివితె, అడిగితె, పోతె, ఇస్తె

ఈ రూపాలకు కాలత్రయంలోనూ వాడుక ఉన్నది. క్త్వార్థంపై ఉండు ధాతువు చేదర్థకరూపం చేరిన రూపాలుకూడా చేదర్థంలో వాడబడుతున్నాయి.

తెచ్చింటె (తెచ్చిఉంటే) చదివింటె (చదివి ఉంటే)

పీటికి భూతార్థంలోనే వాడుక.

వ్యతిరేక చేదర్థకాలు :-

వ్యతిరేక క్త్వార్థక క్రియల మీద 'పోతె' అనే పోవు ధాతువు క్త్వార్థక రూపం చేరి వ్యతిరేక చేదర్థకాలు ఏర్పడడం కోస్తా జిల్లాల్లో కనిపిస్తుంది. న. జి.లో ఈ రూపాలతో పాటు 'ఉంటె' అనే ఉండు ధాతువు చేదర్థక రూపం చేరి ఏర్పడిన రూపాలు కూడా వాడుకలో ఉన్నాయి. ఈ రెండూ హ్రస్వాంతాలే.

చదువకపోతె	చదువకుంటె
రాకపోతె	రాకుంటె
రాయకపోతె	రాయకుంటె

సతిసప్తమ్యర్థకాలు

i) కోస్తా జిల్లాల్లోనూ, న జి లోనూ శత్రర్థక రూపంపై ఉంటే అనేది చేరి సతిసప్తమ్యర్థక రూపాలు ఏర్పడడం కనిపిస్తుంది. ఐతే కోస్తా వ్యవహారంలో తూ అనే శత్రర్థక వర్ణానికీ, ఉంటే అనే అనుబంధానికీ సంధి రాదు న జి. వ్యవహారంలో మాత్రం సంధి వస్తుంది.

వస్తుంటె (వస్తూ ఉంటే); పోతుంటె (పోతూ ఉంటే)
రాస్తుంటె (రాస్తూ ఉంటే) తింటుంటె (తింటూ ఉంటే)

ii) నుజ్యంతమైన ధాతువుపై 'కన్' చేరి సతిసప్తమ్యర్థకాలు ఏర్పడడం కూడా అన్ని ప్రాంతాల్లో కనిపిస్తుంది, ఐతే కోస్తా ప్రాంతం వ్యవహర్తల్లో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధాతువుమీది ద్రుతం లోపించి 'కన్'లోని అకారం దీర్ఘంగా మారి చేయగా మొ। రూపాలు ఏర్పడుతాయి. న.జి వాడుకలో మాత్రం ధాతువుమీది ద్రుతం పూర్ణబిందువుగా మారుతుంది. 'కన్'లోని అకారం హ్రస్వంగానే ఉంటుంది.

చెప్పంగ (చెప్పగా) రాంగ (రాగా)
తినంగ (తినగా) రాయంగ (రాయగా)

ద్రుతం పూర్ణబిందువుగా మారిన ప్రాచీన గ్రాంథికరూపం నేటికీ న జి. భాషలో నిలిచి ఉన్నదన్నమాట.

iii) శత్రర్థక తువర్ణాంత ధాతురూపాలపై 'ఉండంగ' అనే రూపం చేరి సతిసప్తమ్యర్థకాలు ఏర్పడడం కూడా న.జి. వాడుకలో ఉన్నది.

చదువుతుండంగ చెపుతుండంగ
తింటుండంగ రాస్తుండంగ

యద్యప్యర్థకాలు

న.జి. లో వచ్చినా, పోయినా మొ॥ యద్యప్యర్థకాలమీద స్వార్థంలో కూడ, కాని అనేవి అనుబంధాలుగా చేరడం కనిపిస్తుంది.

i) వచ్చినాగాని, చేసినాగాని, పోయినాగాని

ii) వచ్చినాగూడ, చేసినా గూడ, పోయినాగూడ

చేదర్థక రూపాలమీద 'కూడ' అనేది చేరి ఈ రూపాలు ఏర్పడడం కూడా న.జి.లో కనిపిస్తుంది.

తీస్కుంటె గూడ, పోతె గూడ, వస్తె గూడ

పదజాలం

ధ్వని పరిణామాలు, వ్యాకరణ విశేషాలు మొదలైన అంశాల్లోనే కాక పదజాలంలోనూ మాండలికత ఉంటుంది. అన్యభాషా పదాల ప్రయోగం, ఒక ప్రాంతంలో ఒక అర్థంలో వాడే పదాన్ని మరో ప్రాంతంలో మరో అర్థంలో వాడడం, ఒక ప్రాంతంలో ఒక అర్థంలో ఒక పదాన్ని వాడితే మరో ప్రాంతంలో వేరే పదాన్ని వాడడం, ఒకే పదాన్ని భిన్న ప్రాంతాల్లో కొద్ది మార్పుతో ఉచ్చరించడం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇవన్నీ పదజాలానికి సంబంధించిన మాండలికతా విశేషాలు. న.జి. ప్రాంతంలోని పదజాలానికి సంబంధించిన మాండలికతా విశేషాలను పరిశీలిద్దాం.

అన్యదేశ్యాలు

ప్రతిభాషా తన కవసరమైన పదజాలాన్ని ఇతర భాషల నుండి గ్రహించి నప్పుడే సంపన్నం కాగలుగుతుంది అన్ని భావాలనూ వ్యక్తం చేయగలుగుతుంది. ఇతర భాషల నుండి పదజాలాన్ని గ్రహించకుండా మడిగట్టుకున్న భాష ఉండనే ఉండదన్నా అతిశయోక్తి కాదు. ఈనాడు మనం ఆంగ్ల భాషలో సమస్త సాంకేతిక శాస్త్ర విషయాలను చెప్పగలుగుతున్నామంటే అది గ్రీక్, లాటిన్ మొ॥ అనేక భాషల నుండి పదజాలాన్ని గ్రహించడం వల్లనే **bangle, verandah, carpet, pillow, kitchen, kangarco university**. మొదలైనవి ఆంగ్ల పదాలు కావు. ఆంగ్లంలో చేరిన ఇతర భాషా పదాలు. తెలుగులో సంస్కృతం, అరబిక్, పర్షియన్, ఉర్దూ, మరాఠీ, కన్నడం మొదలైన భాషల పదాలు ఎన్నో చేరినాయి. తెలుగు వ్యాకర్తలు ఆంగ్లాది పదాలను మాత్రమే అన్యదేశ్యాలుగా పరిగణించినారు కాని సంస్కృత పదాలను పరిగణించలేదు. చదువుకున్న శిష్టుల వ్యవహారంలోనూ, రచనల్లోనూ సంస్కృతపదాలు చోటుచేసుకోవడంలో అంత విశేషమేమీ లేదు. కాని న.జి. లో పామరులైన జానపదుల్లో కూడా కింద పేర్కొన్న చక్కని సంస్కృతపదాలు, పదబంధాలు కొన్ని యథాతథంగానూ, కొన్ని కొద్ది మార్పుతోనూ వాడుకలో ఉండడం గమనించదగ్గ విషయం.

సంస్కృతపదాలు/పదబంధాలు

సాంతం	రణం (వ్రణం)
రంగం	సుతి (శ్రుతి)
రక్తమండలం	గౌరత (గౌరవం)
నాశనగాలం (నాశనకాలం)	బౌగ (బహుగ)
శమధర్మం (క్షమాధర్మం)	మా (మహా)
విదాయకం (విధాయకం)	ని(ష్ఠూ)ష్టురం (నిష్ఠురం)
శాబ్ది (శపథం)	గనం (ఘనం)
సాత్కం (సార్థకం)	వతి (గ) (వత్ = వలె)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుతార్థం (కృతార్థం)	అన్యాలం (అన్యాయం)
పర్యంతరం (పర్యంతం)	తత్పరి / తద్పరి — తదుపరి
సకలం ముకలం (సకలం ముకుళమ్)	
బేస్తవారం (బృహస్పతి వారం)	

సంస్కృతపదాల మాదిరిగానే ఉర్దూ పదాలు కూడా న.జి. వ్యవహారంలో అత్యధిక సంఖ్యలో కనిపిస్తాయి. తెలంగాణా ప్రాంతం చాలాకాలం మహమ్మదీయ రాజుల అధికారంలో ఉండడమే దీనికి కారణం. ఉర్దూ భాషనుండి తెచ్చుకున్న పదాల్లో క్రియాపదాలు కొంత విలక్షణంగా ఉంటాయి. కనుక వాటిని మాత్రం దిగువ పేర్కొంటాను. ఉర్దూ ధాతువుకు 'ఆయించు' అనేది చేరి ఈ క్రియాపదాలు ఏర్పడతాయి.

ఉడాయించు	కటాయించు	కమాయించు	కులాయించు
గుజ్రాయించు	గుసాయించు	గెరాయించు	చపాయించు
చటాయించు	ఓడాయించు	చిప్కాయించు	చమ్కాయించు
చలాయించు	జమాయించు	జితాయించు	జుదాయించు
టికాయించు	డుబాయించు	ధక్లాయించు	తలాయించు
ఫకాయించు	దబాయించు	ధటాయించు	పసాయించు
బడాయించు	పస్తాయించు	పోంచాయించు	పిలాయించు
బద్లాయించు	బచాయించు	బిగ్డాయించు	బనాయించు
లట్కాయించు	మిలాయించు	రొకాయించు	లగాయించు
సుల్లాయించు	లైటుగొట్టు	సతాయించు	సమ్జాయించు
సమ్లాయించు	సుదరాయించు	సోంచాయించు	సట్కాయించు

ఈ క్రియలు చాలావరకు తెలంగాణా ప్రాంతమంతటా వ్యవహారంలో ఉన్నాయి.

అర్థాంతరంలో వాడుకునే పదాలు

ఒకే పదం వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు అర్థాల్లో వాడబడటం మాండలికతా లక్షణాల్లో ఒకటి. ఈ లక్షణం ఉన్న కొన్ని పదాలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

	న. జి.	కోస్తా
బొక్క	ఎముక	రంధ్రం
పలుకరించు	బాధలో ఉన్నవాళ్ళను పరామర్శించు	మాట్లాడించు
తీర్మానం	నిదానం, నిర్ణయం	నిర్ణయం
గడ్డం	ముఖం మీద మొలిచే వెంట్రుకలు	చిబుకం

ఒకే అర్థంలో భిన్నపదాలు వాడడం

ఒక ప్రాంతంలో ఒక అర్థంలో ఒక పదాన్ని వాడితే మరో ప్రాంతంలో ఆ అర్థంలో మరోపదం వాడడం కూడా మాండలికతా లక్షణమే. రెండు ప్రాంతాల్లోనూ ఈ లక్షణం ఉన్న పదాలను ఎన్నింటినో ఉదాహరించవచ్చు. మాసరకు కొన్ని.

	న. జి.	కోస్తా
i)	మాసర	మచ్చు
	అర్ర	గది
	అగ్గువ	చౌక
	ఆన్గపుకాయ	సొరకాయ
	అవుసలి	కంసాలి
	ఏరాలు	తోడికోడలు
	గోకరకాయ	గోరుచిక్కుడు
	గడ్డపార	గునపం
	గలుమ	గుమ్మం
	గ్యాస్‌నూనె	కిరసనాయిలు
	తంతె	మెట్టు
	తొక్కు	పచ్చడి
	దూప	దాహం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

	పుంటికూర	గోంగూర
	బ్రరె	గేదె
	మొగురంగడ్డ	రత్నపురిగడ్డ
	బొక్క	ఎముక
	మొల	మేకు
	బొంగులు	మురమ్మరాలు
	బిడ్డ	కూతురు
ii)	ఏంచు	లెక్కించు
	ఒడిసిపోవు	ఐపోవు, మిగలకుండా పోవు
	కక్కు	వాంతి చేసుకొను
	ఊకు	చిమ్ము
	ఉరుకు	పరుగెత్తు
iii)	లెక్క	వలె, మాదిరిగా

ఒకే పదాన్ని భిన్నంగా ఉచ్చరించడం

న. జి.	కోస్తా
పెండ	పేడ
అంట (కిలార్థకం)	అట
తాంబేలు	తాబేలు
మామ	మావ

ఈ విధంగా పదజాలానికి సంబంధించిన న జి. మాండలికతా విశేషాలను ఎన్నింటినో మనం గమనించవచ్చు.

ఇవార్థకాలు :- కోస్తా ప్రాంతంలో ఇవార్థంలో లా, లాగా, మాదిరిగా మొదలైన రూపాలు వాడుకలో ఉన్నాయి న. జి. లో ఓలె, ఓలిగె; లెక్క; ఓతిగ, ఓతిగె, వతిగ అనే రూపాలు కనిపిస్తాయి.

ఓలె/ఓలిగ/ఓలిగె :- ఆయనోలె, ఆయనోలి(గ)
ఓతిగ/ఓతిగె :- ఆయనోతిగ/ఆయనోతిగె
వతిగ :- ఆయనవతిగ
లెక్క :- ఆయన లెక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వీటిలో ఓలె, ఓలిగ/ఓలిగె అనేవి పోలె లేక 'వలె' అనే రూపాలకూ; ఓతిగ/వతిగ అనేవి వత్ (రామవత్, కృష్ణవత్ మొ॥) అనే సంస్కృత ఇవార్థ కానికీ వికృతులు కావచ్చు.

సమీపార్థకాలు:- న.జి. వాడుకలో దగ్గర అనే అర్థంలో 'కాడ', 'తాన' అనే రూపాలు ఉన్నాయి. వీటిలో 'కాడ' అనేది జడవాచకాలపైనా; 'తాన' అనేది మనుష్యవాచకాలపైనా చేరడం గమనించదగ్గ అంశం. కాడ అనేది 'కడ'కు, 'తాన' అనేది 'తావు' నకు వికృతరూపాలు.

కాడ:- బడికాడ, గుడికాడ, దుకాణంకాడ

తాన:- నాతాన, అందరితాన, అన్నతాన

ఈ రెండు రూపాలు తద్ధర్మర్థక విశేషణాలపై కూడా చేరుతాయి.

ఇచ్చేకాడ, తీసుకునేకాడ
ఇచ్చేతాన, తీసుకునేతాన | (ఇచ్చేదగ్గర, తీసుకునేదగ్గర)

భావార్థకాలు:- ధాతువుపై అటం, అడం ప్రత్యయాలతో పాటు డు, కం అనే ప్రత్యయాలు కూడా చేరి ఏర్పడ్డ భావార్థక రూపాలు న. జి. వాడుకలో ఉన్నాయి.

'డు'	తినుడు	తాగుడు	పోవుడు
	వచ్చుడు	దున్నుడు	చల్లుడు
	చదువుడు	రాసుడు	ఆడుడు
'కం'	తినుకం	తాగుకం	పోవుకం
	వచ్చుకం	దున్నుకం	చల్లుకం
	చదువుకం	రాసుకం	ఆడుకం

'డు' ప్రత్యయాంత భావార్థకరూపాలు కోస్తా వ్యవహారంలో ఉన్నా అవి 'తాగుడు' మొదలైన కొన్ని పదాల్లో పరిమితంగా కనిపిస్తాయి.

ii) ధాతువుపై 'ఏది' అనే పదం చేరి భావార్థకాలు ఏర్పడడం కూడా కనిపిస్తుంది.

చదివేది తినేది పొయ్యేది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ రూపాలు రాయలసీమ వ్యవహారంలో కూడా ఉన్నాయి.

(iii) నఞ్యంత రూపాలుకూడా కొన్ని సందర్భాల్లో భావార్థకాలుగా ప్రయోగింపబడుతున్నాయి. ఐతే వీటికి జంటగానే ప్రయోగం.

1. తినను, తిరుగను. అంతే. వానికి మరో పని లేదు.
(తినడం, తిరగడం. అంతే. వానికి మరో పని లేదు.)

2. డబ్బు సంపాదించను, ఖర్చుపెట్టను. అంతే వాని పని.
(డబ్బు సంపాదించడం, ఖర్చుపెట్టడం. అంతే వాని పని.)

కిలార్థకాలు:- న జి లో 'అట' అనే రూపంతో పాటు 'అంట' అనే రూపం కూడా కిలార్థంలో వాడబడుతుంది.

పోయిండంట   వచ్చిండంట.

అవధ్యర్థకాలు:- అవధ్యర్థంలో దాంక. దన్క అనే రూపాలు వాడుకలో ఉన్నాయి.

బి.ఏ. దాంక   బి.ఏ. దన్క
వచ్చిందాంక   వచ్చిన్దన్క

ఒక వ్యాపారానికి సంబంధించిన కాలవిషయకమైన అవధిని తెలియజేయడానికి ప్రామాణిక భాషలో తద్ధర్మార్థక విశేషణాలపై 'సరికి', 'అప్పటికి' అనేవి చేరుతాయి. ఉదా:- వచ్చేసరికి, వచ్చేప్పటికి మొ॥ న. జి వ్యవహారంలో వీటితో పాటు తలకు, తలికి అనేవి కూడా కనిపిస్తాయి.

వచ్చేతలకు, వచ్చేతలికి (వచ్చేసరికి)
పోయ్యేతలకు, పొయ్యేతలికి (పోయేసరికి)

ప్రాచీనభాషలో 'తల' అనే పదానికి సమయం అనే అర్థం ఉన్నది. ''రాక తల నాకలి దీర్చెన''—అని భాస్కరరామాయణ ప్రయోగం. ఆధునిక వ్యవహారంలో కూడా చావుదల, పోదల మొ॥ పదాల్లో 'తల' సమయార్థంలో కనిపిస్తుంది

8)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాక్యనిర్మాణం

వాక్యనిర్మాణంలో న. జి. భాషకు, కోస్తాజిల్లాల భాషకు పెద్దగా తేడాలు కనిపించక పోయినా న. జి. వాడుకలో ఉన్న వాక్యాల్లో కొన్ని ప్రత్యేకతలు కనిపిస్తున్నాయి.

1. వాక్యంలోని వ్యతిరేకతద్ధర్మార్థక క్రియాపదానికి 'అను' అనే అనుబంధం చేరినప్పుడు ఆ వాక్యం ప్రశ్నార్థకమౌతుంది.

వాడు రాడను? (వాడు రాడా?)
వాడు పోడను? (వాడు పోడా?)
నువ్వు చదువవను? (నువ్వు చదువవా?)

2. కొన్ని వాక్యాల్లో ఉర్దూభాషాప్రభావం కనిపిస్తుంది.

ఈ కార్యక్రమం ఏదైతే ఉందో (యహ్ కార్యక్రమ్ జో హై)
చాయ తాగిస్తారా? (చాయ్ పిలాతే క్యా!)

ప్రస్తుత నిఘంటునిర్మాణంలో పాటించిన నియమాలు.

1. చేనేత, వ్యవసాయం మొ॥ వృత్తులకు సంబంధించిన పదాలకు ప్రత్యేక నిఘంటువులు ఉన్నందువల్ల ఈ వృత్తులకు సంబంధించిన పదాలుఇందులో చేర్చడం జరుగలేదు.

2. కేవలం పదాలే కాక పదబంధాలు, కొన్ని సందర్భాల్లో వాక్యాలు కూడా ఆరోపాలుగా చూపడం జరిగింది.

3. ఆరోపాలుగా చూపబడిన పదాలకు వ్యాకరణసంబంధమైన వివరణ (విశేషణం, విశేష్యం, అవ్యయం మొ॥) ఈయబడింది.

4. అన్యదేశ్యపదాలకు మూలమైన మూలభాషాపదాలు కూడా చూపబడ్డాయి.

5. మాండలికపదం ప్రాచీన భాషారూపానికి వికృత రూపమైనప్పుడు ప్రాచీన భాషారూపం కూడా చూపబడింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6. అర్థం స్పష్టంగా బోధపడడానికి, వాక్యంలో ప్రయోగించే తీరు తెలియడానికి వీలుగా ఆయా ఆరోపాలను వాక్యాలలో ఉపయోగించి చూపడం జరిగింది.

7. ఆరోపాలు శిష్టవ్యవహారంలోనుండే కాక జానపదుల వాడుకనుండి కూడా గ్రహింప బడ్డాయి.

8. ఆయా మాండలిక పదాలకు లభించినంతవరకు కావ్య ప్రయోగాలు చూపబడ్డాయి.

న. జి. లోని నేటి వాడుకభాషలో ఎన్నో ప్రాచీనభాషారూపాలు ఉండడం గమనించదగ్గ అంశం. కాలవాచకాలపై పంచమ్యర్థంలో చేరే కోలెన్‌ప్రత్యయం; చెప్పుడాయె, చెప్పరైరి మొ॥ వ్యతిరేక భూతకాలిక క్రియలు; తినంగ, రాయంగ మొ॥ సతిసప్తమ్యర్థకాలు; కాడ, తాన మొ॥ సమీపార్థకాలు (ఇవి కడ, తావున అనే ప్రాచీన రూపాలనుండి ఏర్పడ్డవి); తల, తలకు మొ॥ సమయార్థకాలు; తేన్ (తేన్‌బోయిందు), చదువన్ (చదువబోయిందు) మొ॥ నుబంతరూపాలు; ఉండె, ఉండిరి (వచ్చిండె, వచ్చిండిరి) మొ॥ భూతకాలిక క్రియలు; అందుల (అందులో) మొ॥ పదాలు ఇందుకు ఉదాహరణలు. ఈ జిల్లాలో వాడుకలో ఉన్న అనేకమాండలిక పదాలకు కావ్యప్రయోగాలు కూడా కనిపిస్తున్నాయి. అట్టి ప్రయోగాలు ఆయా ఆరోపాలవద్దనే కాక, చివర అనుబంధంలో కూడా చూపబడ్డాయి. (చూ:పుట 218) కావ్యవాఙ్మయమంతా పరిశీలిస్తే ఇంకా కొన్ని ప్రయోగాలు దొరికే అవకాశం లేకపోలేదు.

పూర్వపు ఆం. ప్ర. సాహిత్యఅకాడెమీవారు ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి, ఆచార్య జి. యన్. రెడ్డి, ఆచార్య తూమాటి దొణప్ప, డా. బూదరాజు రాధాకృష్ణగారల సంపాదకత్వంలో సిద్ధంచేయించి ప్రచురించిన మాండలికవృత్తి పదకోశాలకు తెలుగునిఘంటు చరిత్రలో అమూల్యమైన స్థానం ఉన్నది. ఆయా వృత్తులకు సంబంధించిన ఎన్నో మాండలికపదాలు—నిఘంటువుల్లోకి ఎక్కనివి—వీటిలో సేకరింపబడడం వీటి విశిష్టత. ఐతే ఏవృత్తులకూ సంబంధించని మాండలిక పదాలు కూడా తెలుగులో అనేకం ఉన్నాయి. ప్రత్యయాలు, అవ్యయాలు మొ॥ వాటిలో కూడా మాండలికభేదం కనిపిస్తుంది. వీటన్నింటినీ సేకరించి గ్రంథస్థం చేయడం ఎంతైనా అవసరం. కళాప్రపూర్ణ శ్రీ మరుపూరి కోదండరామిరెడ్డిగారి కూర్పరితనంలో ఆం. ప్ర. సాహిత్య అకాడెమీ ఒక మాండలిక పదకోశాన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1970లో ప్రచురించింది. ఇందులో అన్ని ప్రాంతాలకు సంబంధించిన మాండలిక పదాలు చోటుచేసుకున్నాయి కాని ఇది సమగ్రమని చెప్పడానికి వీల్లేదు. శ్రీ వి. సి. బాలకృష్ణశర్మగారు "శ్రీకాకుళం ప్రజలభాష" అనే గ్రంథంలో శ్రీకాకుళానికి చెందిన అనేక మాండలికపదాలను గ్రంథస్థం చేసినారు. తెలుగు అకాడెమీ ఇప్పటికి పదకొండుజిల్లాల మాండలికాలను సర్వే చేయించి డా. బూదరాజు రాధాకృష్ణగారి సంపాదకత్వంలో ఆయా జిల్లాల మాండలిక భాషాలక్షణాలను వివరించే గ్రంథాలను ప్రకటించింది. ఈ విధంగా తెలుగు మాండలికాల విషయంలో చక్కనికృషి జరిగింది.

తెలుగుదేశంలోని ప్రతిజిల్లాలోని మాండలిక పదాలనన్నింటిని- వృత్తులకు సంబంధించని వాటిని (అవి వృత్తిపదకోశాల్లో సమగ్రంగా సేకరింపబడ్డవి కనుక) –సేకరించి జిల్లాలవారీగా విడివిడి నిఘంటువులు సిద్ధంచేయాలన్న సంకల్పంతో మొదట నల్లగొండ జిల్లాను ఎన్నుకొని ఆ జిల్లాలోని మాండలికపదాలను సేకరించి ఈ నిఘంటువును సిద్ధంచేయడం జరిగింది.

ఇందులో సేకరింపబడ్డ మాండలికపదాల ఆధారంగా న. జి. భాషలో కనబడే ప్రత్యేక లక్షణాలను కూడా నా ఎరుకమేరకు భూమికలో వివరించడానికి ప్రయత్నించినాను.

దోషజ్ఞులు సహృదయతతో ఈ నిఘంటువులోని లోపాలను తెలియజేస్తే తరువాతి ముద్రణలో సవరించుకుంటానని సవినయంగా మనవి చేస్తున్నాను.

నా యీ ప్రయత్నాన్ని విజ్ఞులు ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

కృతజ్ఞతలు

నా అభ్యర్థనను మన్నించి ఈ నిఘంటువును అంకితం తీసుకోవటానికి అంగీకరించిన సహృదయులు కళాప్రపూర్ణ, పద్మశ్రీ ఆచార్య సి. నారాయణరెడ్డి గారు (ఆం. ప్ర. సార్వత్రికవిశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు)

చిన్ననాటనే నాలో సంస్కృత వ్యాకరణ జిజ్ఞాసను కలిగించి, పుత్ర వాత్సల్యంతో ఆదరించి, మహాభాష్యాంతం సంస్కృత వ్యాకరణభిక్షను ప్రసాదించి నన్ను తీర్చిదిద్దిన గురువర్యులు, సుధామధురహృదయులు శ్రీమాన్ కోయిల్ కందాడై శఠకోపరామానుజాచార్యులు, శ్రీ ఖండవల్లి నరసింహశాస్త్రి, శ్రీమాన్ అమరవాది కృష్ణమాచార్యులు గారలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆధునిక భాషాశాస్త్రంలో పరిచయం కలిగించి భాషావిషయకపరిశోధనలో ఆసక్తిని పెంపొందించిన గురువర్యులు సుప్రసిద్ధ భాషాశాస్త్రవేత్తలు ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి గారు.

నామీది వాత్సల్యంతో తమ విలువైన అభిప్రాయాల నిచ్చి నన్ను ప్రోత్సహించిన ఆచార్యవర్యులు ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి, ఆచార్య బిరుదురాజు రామరాజు, ఆచార్య జి. యస్. రెడ్డి, ఆచార్య నాయని కృష్ణకుమారి, ఆచార్య జి వి సుబ్రహ్మణ్యం, ఆచార్య చేకూరి రామారావు, ఆచార్య గంధం అప్పారావు, ఆచార్య ఎమ్ కులశేఖరరావు గారలు.

ముఖపత్రాన్ని అక్షరాలంకృతం చేసినవారు సుప్రసిద్ధచిత్రకారులు శ్రీ శీలా వీర్రాజు గారు.

పుస్తకముద్రణకోసం యథోచితంగా ఆర్థికసాహాయ్యం చేసినవారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతికవ్యవహారాల శాఖవారు.

అందరికీ నా కృతజ్ఞతాపూర్వక నమోవాకాలు.

గురుపూర్ణిమ
21-7-86

-ఆర్. శ్రీహరి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నల్లగొండజిల్లా

మాండలిక పదకోశం

అ

అంక : తిన్న, చేసిన మొదలైన భూతార్థక క్రియాజన్య విశేషణాలపై 'తరువాత' అనే అర్థంలో చేరే రూపం. ఉదా:- తిన్నంక, చేసినంక, చదివి నంక మొ॥ కోస్తా జిల్లాల్లో తిన్నాక, చేశాక, చదివాక మొ॥ వ్యవహారంలో ఉన్నాయి.

అంకు : (వి) అంకె; ఒకటి, రెండు మొదలైన సంఖ్య.

అంకెం : (వి) మిరపకాయలు, పొగాకు మొదలైన వాటిని ఒకచోట కట్టిన పెద్ద చుట్ట. చూ:-అండెం.

అంకె : (వి) పద్ధతి, రీతి
వాడు సామాన్యుడు కాడు. అంకెమాలినోడు.

అంగ : (వి) అడుగు

అంగడి : (వి) సంత.
మా ఊళ్లో ఆదివారంనాడు అంగడి జరుగుతుంది.

అంగి : (వి) చొక్కా, షర్టు, రూపాం. అంగీ

అంగిరైక : (వి) స్త్రీలు ధరించే రవిక, చీర. వీటిని కానుకగా ఇచ్చే సందర్భంలోనే దీనికి ప్రయోగం రూపాం. అంగిరైకె
మా కూతురుకు అంగిరైక పెట్టి పంపించినాను.

అంగిరైకె : చూ:- అంగిరైక.

అంగు : (వి) వీలు, ఉపాయం, < హంగు
అంగు చూచుకొని పని చెయ్యాలి.

అంచెకల్లు : (వి) వేరే చోటినుండి గుర్రాలపై వచ్చే కల్లు

అంజూరు : (వి; అ. దే.) సీమమేడిపండు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంట 1 : (అవ్య) 'అట' అనే అర్థంలో వాడబడే అవ్యయం, కిలార్థకం.
అనుట > అంట
వాడు ఎలెక్షన్లలో గెలిచినాడంట.

అంట 2 : 'అని' అనే స్వార్థవాచక శబ్దార్థంలో వచ్చే అవ్యయం.
పొద్దున్నే పాలకంట (పాలకని) పోతే దొరకలే.

అంట 3 : (వి) విస్తరాకు, చూ:- విస్తరంట, విస్తారంట

అంటించు : దెబ్బలు కొట్టు.
''నాలుగంటిస్తే వాడు నిజం చెపుతాడు.

అంటునొంటు : (వి) సంబంధం, పొత్తు.

అండా : (వి) నీళ్లు నిలువచేసుకోవటానికి, అన్నం మొ॥ వండటానికి ఉపయోగ పడే పెద్ద మూతిగల లోహపాత్ర.

అండెం : (వి) మిరపకాయలు, పొగాకు మొదలైన వాటిని ఒకచోట కట్టిన పెద్దచుట్ట, చూ:- అంకెం.

అండ్ల : అందులో

అండ్లబొంగ : అంతే కాక
మా వాడు ఎక్కడో తప్పిపోయినాడు. వాడు చాల అమాయకుడు. అండ్ల బొంగ వానికి ఈ ఊరిభాష రాదు.

అంతల : అంతలో
అంతల ఏం జరిగిందంటే

అంతలకు : అంతలోగా, అంతలోకి

అంత్రం : (వి) మేడ అంతస్తు

అంత్రాలు : మేడ అంతస్తులు

అందాజ : (అవ్య) సుమారు, దాదాపు < అందాజా (ఉ)
తిరుపతి బ్రహ్మోత్సవాలకు అందాజ రెండు లక్షల మంది భక్తులు వచ్చి ఉంటారు.

అందాద : (అవ్య) సుమారు, దాదాపు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అందాల : విధములుగా < అందముల
వాడు రెండందాల చెడిపోయినాడు.

అందుకు : ధాతువులపై తుమున్నర్థంలో చేరే పదం.
ఉదా :- చదువుతందుకు, (చదువటానికి), వ్రాస్తందుకు (వ్రాయటానికి) తింటందుకు (తినటానికి) మొ॥

అందుల : అంతేకాక, అందులో
వానికి తెలివి లేదు. అందుల గుడ్డి.

అంబట్లతెడ్డు : (వి) ఆటలో రెండు పక్షాలవైపు ఉండేవాడు. అంబలిలో ఉన్న తెడ్డు కుండలోపలా, కుండ బయటా ఉండే విధంగా రెండు చోట్లా ఉండే వాడని భావం. అంబటిలోతెడ్డు > అంబట్లో తెడ్డు < అంబట్ల తెడ్డు.

అంబాడు : (అ. క్రి.) చిన్నపిల్లలు భూమిపై పాకు
పిల్లవాడు అంబాడుతున్నాడా?

అంబేద : (వి) అమాయకుడు.
నాబోటి యంబేదలెల్లను (చిత్ర. 3-93)

అంశరాత : (వి) అదృష్టం, అదృష్టరేఖ.
వాని అంశరాత అట్లా ఉన్నది. మనమేం చేస్తాం.

అగ : (అవ్య) అదిగో అనే అర్థంలో వాడబడే అవ్యయం. దీనికి క్రియా పరకంగానే ప్రయోగం.
అగజూడు వాడెంత బాగున్నాడో!

అగడు : (వి) అత్యాశ

అగుపడు : (అ. క్రి.) కనబడు; రూపాం. ఔపడు

అగుపించు : (అ. క్రి.) కనిపించు, కనబడు; రూపాం. ఔపించు

అ(గొ)గో : (అవ్య.) అదిగో
అగో ! అట్ల మాట్లాడుతున్నవ్!

అగోరించు : (అ. క్రి.) ఏడ్చు, బాధపడు.

అగ్గడుబగ్గడు : ఇష్టం వచ్చినట్లుగా, ఒకపద్ధతి ప్రకారం కాక
వాడు పనులన్నీ అగ్గడు బగ్గడుగ చేస్తాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అగ్గువ : (వి) వెలతక్కువ, చౌక, పిరియం

బియ్యం అగ్గువైనాయి

ఊళ్లల్లో బియ్యం అగ్గువకు దొరుకుతాయి.

'కోతిమాంస మగ్గువ యయ్యె' (రామా. 8.25)

అగ్గువ యగును ధాన్యంబు మిగుల (రెట్టమతం 3-29)

అచ్చరన్నం : (వి) గంజి వంపని అన్నం, అత్తెసరన్నం.

అచ్చరు : (వి) అత్తెసరు.

అచ్చుకట్టు : (స. క్రి.) మెట్టభూమిని మాగాణి భూమిగా మార్చటానికి గట్లు కట్టి నలుచదరంగా చేయు. 'నలుచదరపు ముక్క' అని మాం. వ్య. ప. కో. (వ్యవ.)

ఈ యేడు రెండెకరాలు అచ్చుకట్టినాను.

'మాగాణిలో గట్టుకట్టిన మెత్తగా దున్ని యచ్చుగట్టి' (వైజ. వి. 1.85)

అచానక్ : (అ. దే.) హఠాత్తుగా, అనుకోకుండా, ఆకస్మికంగా

అచ్చిపాటు : (వి) అనుకూలపడుట.

అచ్చొచ్చు : (అ. క్రి.) అచ్చివచ్చు, అన్నీ అనుకూలపడు

అజం : (వి) బలం, శక్తి.

వాడు మంచి అజం గల మనిషి.

వాడు మంచి అజమైన మనిషి.

అజమాయిషీ : (వి; అ. దే.) పర్యవేక్షణ, నిగ్రాని; రూపాం. అజ్మాయిషీ

అజ్మాయిషీ : (వి. అదే) చూ:- అజమాయిషీ, పరిశోధన అని బ్రౌ.

అటావల్లెలుండి : (వి) ఈ రోజు మొదలు ఐదోరోజు.

అటిక : (వి) వెడల్పు మూతిగల చిన్న మట్టి పాత్ర. రూపాం. అటికె.

'పసిండి యటికల దొంతులు గావించి' (రాజ. చ. 1-128)

అటికె : (వి) చూ:- అటిక

అటెంక : (అవ్య) అటుతరువాత

అటువెనుక > అటెనుక > అటెంక

ఆ విషయం అటెంక చూద్దాం లే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అటెంకల : అటువైపు.
పిల్లవాడు కనిపించటం లేదు. అటెంకల ఉన్నాడో చూడండి.

అట్నె : (అవ్య) అట్లే, ఆ విధంగానే, రూపాం. అట్నే

అట్నే : (అవ్య) చూ:- అట్నె

అట్ల : (అవ్య) ఆవిధంగా.
అట్ల చెయ్యొద్దని ఎన్నిసార్లు చెప్పినా వినలేదు.

అట్లకెల్లి : అటువైపునుండి

అట్లట్ల : కొద్దిగా, అసంపూర్ణంగా, ఒక మాదిరిగా
వానికి సంస్కృతం అట్లట్ల వచ్చు.

అట్లనే : ఆవిధంగానే, అట్లాగే
సరే, అట్లనే చూద్దాం లే.

అడావా : (వి) ఖాతాలోని జమాఖర్చులను సరిచూచి దేనికి దానిని వేర్వేరుగా వ్రాయటం.

అడుగంటు : (అ. క్రి.) అన్నం మొదలైనవి మాడు.
అన్నం అడుగంటింది.

అడుగుబొడుగు : (వి) మిగిలిపోయిన అన్నం మొదలైనవి అనే అర్థంలో వాడబడే జంటపదం.
అడుగుబొడుగు ఏమైనా ఉంటే బిచ్చగాడికి వెయ్యి.

అ(డ్డా)డ్డ : (వి; అ. దే.) 1. దుకాణాలకు అనువైన గది.
హైదరాబాదులో అడ్డ దొరకటం చాలా కష్టం.
2. నివాసస్థానం, వాని అడ్డ ఎక్కడో తెలియదు.

అడ్డగోల్ జమాబంది : (వి) ఒక క్రమం లేకుండా జరగటం

అడ్డగోలిగె : (అవ్య) ఇష్టవచ్చినట్లుగా, ఒక పద్ధతి లేకుండా.
వాడు పనంతా అడ్డగోలిగె చేసినాడు.

అడ్డమొరుగు : (అ. క్రి.) విశ్రాంతి కోసం పడుకొను

అడ్డికి పావుసేరు : (వి) అడ్డి (రెండుసేర్లన్నర)కి పావుసేరు అని శబ్దార్థం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నష్టంతో అనే అర్థంలో వాడబడుతుంది.

అడ్డికి పావుసేరు అమ్మివేసినాడు.

అడ్డెదు : (విణ; అడ్డ+ఎడు) రెండు సేర్లన్నర, అడ్డి అనే పదానికి వ్యస్తంగా ప్రయోగం లేదు.

అడ్డంద : (వి) అడ్డగడియ. రూపాం:- అర్దంద

అత్తరబుత్తర : సాధారణమైన, మామూలు

అత్తరబుత్తర ఉద్యోగం.

వాడు పని అత్తరబుత్తరగ చేసి పోయినాడు.

అత్తెసరన్నం : (వి) గంజి వార్చని అన్నం. చూ:- అచ్చరన్నం

అత్తెసరు : (వి) గంజి వంపకుండా వండిన అన్నం. చూ:- అచ్చరు

అదనా : (అవ్య) హీనతను సూచించే పదం, అడ్‌నాడీ (క)

అదనా కూలివాడు నన్ను తిడతాడా ?

అదమాయించు : (స. క్రి.) గద్దించు

అదరగొట్టు : (స. క్రి.) ఓడించు, 2, మాట్లాడకుండా చేయు

వాడు అందరినీ అదరగొట్టినాడు.

అదరు : (వి) భయం

అదాలత్ : (వి; అ. దే.) న్యాయాలయం, కోర్టు

అదిలించు : గద్దించు, అదరించు

అదివర : అంతసేపు

'అక్కడ అదివరదాంక ఏం చేస్తున్నావు?

అదురగొట్టు : చూ:- అదరగొట్టు

అదురు : (వి) భయం

అదురుకొను : (అ. క్రి.) భయంతో చలించు, భయంతో అదిరిపడు.

సినిమాల్లో దయ్యాలసీను చూచి పిల్లవాడు అదురుకున్నాడు.

అదురుగుండె : (వి) పిరికిగుండె

అదులాయించు : (స. క్రి.) భయపెట్టు, మందలించు.

పిల్లలను అదులాయించక పోతే వినరు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అదె : ఎందుకు అనే అర్థంలో వాడబడే పదం. ఈ పదానికి స్వతంత్ర వాక్యం గానే ప్రయోగం.
రాముడు:– ఈ రోజు పాలు రాలేదు.
లక్ష్మణుడు :- అదె?

అద్ద : అర, సగం > అర్ధ (సం)
అద్దరూపాయి, అద్ద సేరు

అద్దమరాత్రి : (వి) మధ్యరాత్రి.

అద్దుపద్దు : (వి) హద్దు, నియమం అనే అర్థంలో వాడబడే జంటపదం
వాడు అద్దుపద్దు లేకుండా తిరుగుతాడు.

అద్రగణం : (వి) అన్యాయం. అధర్గణం అని బ్రౌ.
వాడు అద్రగుణం చేసి డబ్బు సంపాదించినాడు.

అనామతుగా : (క్రి. వి.) తాత్కాలికంగా, సాధారణంగా ఇది డబ్బుకు సంబంధించిన విషయంలోనే వాడబడుతుంది. అమానత్ (ఉ.)
ఇప్పుడు అనామతుగా కొంత డబ్బు ఇస్తున్నాను.

అనారుగ : (క్రి. వి.) వదలుగా, పై పైన

అనుకోల : (వి) చేపలు పట్టే వలల్లో ఒకరకం

అనుముచెడు : (అ.క్రి.) తాళం మొ॥ వాటిలోని మర చెడిపోవు, అనుముజెడిన తాళం, తాళం అనుము చెడింది.

అన్న : వికల్పార్థకమైన 'ఐన' అనే అర్థంలో వాడబడే పదం
నువ్వన్న, నేనన్న (నువ్వైనా, నేనైనా)

అన్నాండ్లు : అన్నిరోజులు, < అన్ని నాండ్లు

అన్యాలం : (వి) అన్యాయం.

అప్పటుంతల : ఆమధ్య, ఆ సమయంలో
అప్పటంతలైతే వానికి ఉద్యోగం దొరికేది.

అప్పట్ల : ఆమధ్య, ఆ సమయంలో < అప్పట్లో

అప్పయ్య : (వి) చిన్నాయన, బాబాయి. చూ:- కాకయ్య, కాక

అఫ్సర్ : (వి) పెద్దఉద్యోగి, ఆఫీసర్

అబ్బురపోవు : (అ. క్రి.) ఆశ్చర్యపడు
అందరు అబ్బురపోయి చూస్తున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అముడాలపిల్లలు : (వి; బహు.) కవలపిల్లలు, < యమళ (సం)

అమల్ : (వి; అ. దే.) ఆచరణ; అధికారము, ప్రభుత్వము అని శ. ర.
చట్టం అమల్లోకి రాలేదు.

అమల్ చేయు : (స. క్రి; అ. దే.) ఆచరణలో పెట్టు
ప్రభుత్వం కొన్ని చట్టాలను ఇంకా అమల్ చేయలేదు.

అమలగు : (అ. క్రి; అ. దే.) ఆచరణలోనికి వచ్చు.
ఆ చట్టం ఈ సంవత్సరమే అమలైంది.

అమాతం : (అవ్య) అమాంతం, హఠాత్తుగా, ఒక్కసారిగా.
కాలుజారి అమాతం కాలువలో పడినాడు.

అమాస : (వి) అమావాస్య

అమీన్ : (వి; అ. దే.) పోలీసు అధికారి, యస్. ఐ.

అమ్మటాల : (వి) అంబలి తాగేవేళ
అంబటి వేళ > అంబటాల > అమ్మటాల

అమ్మతల్లి : (వి) స్ఫోటకం

అయగారు : (వి) పురోహితుడు, అర్చకుడు, రూపాం. అయ్యగారు

అయితారం : (వి) ఆదివారం.

అయితది : (అ. క్రి.) అవుతుంది అనే అర్థంలో వాడబడే తద్ధర్మార్థక, భవిష్య దర్థక–అమహదేకవచనం.

అయితుంది : (అ. క్రి.) అవుతుంది అనే అర్థంలో వాడబడే వర్తమానార్థక-అమహదేకవచనం.

అయిరేండ్లు : (వి; బహు.) పెండ్లి సమయాలలో ఉపయోగించే కుండలు. వీటిని సున్నం, పసుపు మొ॥ వాటితో అలంకరిస్తారు. వీటి మూతపైన పెద్ద ప్రమిదలో శుభసమయాల్లో దీపారాధన చేస్తారు. రూపాం:- అవిరేండ్లు, ఐరేండ్లు.

అయ్య : (వి) నాయన
'అఖిలజీవులకు నీవయ్యవు' పర.వి. (ద్వి) 22

అయ్యగారు : (వి) పురోహితుడు, అర్చకుడు, రూపాం:- అయగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అరకు : (వి; అ. దే) ద్రవరూపంలో ఉండే మందు, < అరఖ్ (ఉ)

అరికట్లం: (వి)చలికాలంలో చలిపెట్టకుండా ఉండటానికి చుట్టుకున్న వస్త్రం.
ఇది తలపైనుండి కాళ్ల వరకు ఉంటుంది.

అరిగోస : (వి) మిక్కిలి బాధ.
వాడు రోగంతో అరిగోస పడుతున్నాడు.

అరిచెయ్యి : (వి) చేతిమధ్య భాగం

అరువందంచేయు : (స. క్రి.) పాడుచేయు.

అర్కీన్ : (అవ్య; అ. దే.) ఏమాత్రం, బొత్తిగా < హర్గిజ్ (ఉ)
పిల్లవాడు చెప్పినమాట ఆర్కీన్ వినటం లేదు.

అర్చుకొను : (స.క్రి.) యోగక్షేమాదులను తెలుసుకొను, రూపాం. అర్సుకొను.
మా బంధువులను అర్చుకొని రా.
అరసికొను, > అర్సుకొను, < అర్చుకొను.
2. దెబ్బలువేయు.
వాణ్ని నాలుగు అర్చుకో (వాణ్ని నాలుగు దెబ్బలు కొట్టు అని భావం)

అర్ర : (వి) గది.
అధిపుడర్ర సొచ్చెన్ (సిం. ద్వా. 4-270)

అర్రిబర్రి : తొందర
ఆయన అర్రిబర్రిలో వెళ్లిపోయినాడు.

అర్సుకొను : (స. క్రి.) చూ- అర్చుకొను

అలగ్ : (విశ; అ. దే.) వేరు
ఆయన మాతో కలిసి ఉండడు. అలగ్గనే ఉంటాడు.

అలగ్‌సలగ్ : వేరుగా

అలం : (వి) మెట్ట పైరులో మొలచిన గడ్డి మొక్క; తీగెగా విస్తరించే ఒక రకమైన కలుపు మొక్క

అలాగ : (క్రి. వి; అ. దే.) విడిగా < అలగ్ (ఉ)
'వాడు ఇప్పుడు అలాగనే ఉంటున్నాడు.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అలాయిదా : (విణ;క్రి.విణ; అ.దే.) వేరే, ప్రత్యేకంగా, < అలాహిదా (ఉ.)

అలాయి బలాయి : (వి) ఒకరినొకరు కౌగిలించుకొని అభినందనలు అందించుకోవటం

అలికిడి : (వి) శబ్దం.

అలిపిరి : (వి) దమ్ము, దీర్ఘమైన నిశ్వాసం

అలుకు : (స. క్రి.) పొలంలో విత్తనాలు చల్లు.
ఈ సంవత్సరం సాంబలు ఎన్ని అలికినారు?

అలుకుడు : (వి) పొలంలో విత్తనాలు చల్లటం
మా అలుకుడు ఇంకా కాలేదు.

అలుకుడు చేయు : (అ. క్రి.) పొలంలో విత్తనాలు చల్లు

అలుసు : (వి) అతిసౌమ్యత; ఏ మాత్రం కఠినంగా ఉండక పోవటం.
పిల్లలకు అలుసిస్తే నెత్తిమీద కూర్చుంటారు.

అల్కగ : (క్రి. వి.) తేలికగా < హల్కా (ఉ)
పెట్టె బరువుగ లేదు, అల్కగనే ఉన్నది.

అల్కా : (వి. అ. దే). ఇలాకా, రెవిన్యూ సర్కిల్, < ఇలాఖా (ఉ)
2. (విణ) నీచమైన, తేలికైన. హల్కా (ఉ)
అల్కా మనిషి, అల్కాపనులు మొ॥

అల్పం : (వి) గర్వం
వానికి అల్పం ఎక్కువైంది.

అల్ల : లోపల అనే అర్థంలో బహువచన రూపాలపై వచ్చే రూపం.
ఇండ్లల్ల, కాగిదాలల్ల, ఊర్లల్ల

అల్లించు : (ప్రే. క్రి.) ఎడ్లు మొ॥ జంతువులను సరిగా నడిచేట్లు అదలించు

అల్లుండ్లు : (వి. బహు) అల్లుడుకు బహువచన రూపం. కోస్తా జిల్లాలలో 'అల్లుళ్లు' అని వ్యవహారం.

అవాలా : (వి; అ. దే.) అధీనం, పరం, హవాలా (ఉ)

అవిరేండ్లు : (వి; బహు.) చూ:- అయిరేండ్లు

అవుజు : (వి; అ. దే.) నీరు నిలుపచేసే తొట్టి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అవుసలివాండ్లు : (వి, బహు) కంసాలి వాళ్లు < అగసాలె

అవ్వల్ : (విణ;అ.దే.) శ్రేష్ఠమైన

అసర్ : (వి; అ. దే) శక్తి, ప్రభావం, < అసర్ (ఉ)
మందు అసర్ పోయింది.

అసల్‌దారు : (వి; అ. దే) యజమాని, స్వామి, < అసల్‌దార్ (ఉ)
ఈ భూమి అసల్‌దారు ఎవరు?

అసుంట : అటుపక్క

అసుంటి : అటువంటి

అసు : అనాదరార్థంలో క్రియల కనుబంధంగా చేరే పదం
చూడసు, చదువసు మొ॥

అస్త్రికారి : (వి; అ. దే) ఇండ్ల గోడలపై చేసే నునుపైన సిమెంటు, లేదా సున్నపు పూత.

ఆ

ఆంకడా : (వి) పూచీకత్తు

ఆంకల : (క్రి. వి) అటువైపు, అటుదిక్కు
వాడు ఆంకల ఎక్కడ తిరుగుతున్నాడో చూడు.

ఆందాలు : (వి; బహు) అముదాలు

ఆండెం : (వి) ఆముదం

ఆంబోతు : (వి) వయసులో ఉన్న ఎద్దు, ఆబోతు

ఆగం : (వి) అల్లరి, గొడవ, ఆగడం
వాని ఆగం భరించలేక పోతున్నాం.

ఆగంచేయు : (స. క్రి.) చెడగొట్టు, పాడుచేయు, దిక్కులేకుండా చేయు
వాడు పనంతా ఆగం చేసినాడు.
ఆయన చనిపోయి మమ్ముల ఆగంచేసినాడు.

ఆగంపట్టించు (ప్రే. క్రి.) అల్లరి పట్టించు.

ఆగమైపోవు : (అ. క్రి.) తప్పిపోవు, కనిపించకపోవు, దిక్కులేకుండా ఉండు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అజ్ బాజ్ : } (అవ్య) చుట్టుముట్టు, < ఆస్‌పాస్ (ఉ)
అజు బాజు :

అఠాన : (వి; అ. దే) ఎనిమిదణాలు, < అఠ్ఆనే (ఉ)

అడ : అక్కడ

అడంగ : (అవ్య) అక్కడి నుండి

అడబాప : (వి) తెలంగాణా ప్రాంతంలో దొరల యిండ్లలో ఉండే సేవికా, భోగవస్తువూ ఐన స్త్రీ ; రూపాం. ఆడిబాప.

ఆడాడ : అక్కడక్కడ
కూడి యాడాడ ముచ్చటలాడుకొనగ; తాలంక 6-109

అడామె : (వి) స్త్రీ, ఆడది

అడికి : అక్కడికి

ఆడికెల్లి : (అవ్య) అక్కడినుండి

అడిది : (వి) స్త్రీ, ఆడది.

అడిపోయు : (స. క్రి.) నిందించు

అడిబాప : (వి) చూ:- ఆడబాప

అడిబిడ్డ : (వి) భర్తతోబుట్టువు, ఆడపడుచు

అడిబిల్ల : (వి) ఆడపిల్ల, రూపాం. అడివిల్ల

ఆడిపిల్ల ; (వి) ఆడపిల్ల, రూపాం. ఆడిబిల్ల

అత్రం : (వి) తొందర
వానికి అత్రమెక్కువ.

అత్రించు : (ప్రే. క్రి.) తొందరపెట్టు, అత్రపెట్టు

అదరువు : (వి) ఆధారం, బ్రతుకుదెరువు, చూ:- ఆదెరువు

అదలబాదల :- (వి; అవ్య) అతిత్వరగా; < ఆదరబాదర

ఆదెరువు : (వి) ఆధారం, బ్రతుకుదెరువు, ఆదరువు

ఆదొండకాయ : (వి) దొండకాయల్లో ఒకరకం

అన్గపుకాయ :- (వి) సొరకాయ, ఆనపకాయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అపతి : (వి) ఆపద, కష్టం < ఆపత్తి
ఆపతిలో ఉంటే వాడు నన్నేమైనా ఆదుకున్నాడా?

అపతిపడు : (అ. క్రి.) ప్రసవవేదనపడు

అపుచేయు : (స. క్రి.) నిలుపుచేయు

ఆపేక్ష ; (వి) కోరిక, ఇచ్ఛ
వాని జూచునాపేక్ష మనంబునంగలిగె; (నాసి. 3–49)

ఆప్కారి : (వి;అ.దే) కల్లు, సారాయీలకు వేసే పన్ను; రూపాం:- అబ్కారి

అబ్కారి : చూ:- ఆప్కారి

అమ్చూర్ : (వి; అ. దే) మామిడివరుగు

అమ్దని : (వి;అ.దే) రాబడి రూపాం. అమ్దాని

అమ్దాని : (వి; అ. దే) చూ:- ఆమ్దని

అమ్మ : పెద్దమ్మ

ఆయం : (వి) గుట్టు, మర్మం

ఆయింద : (అవ్య; అ. దే) ఇకముందు, ఇకమీదట రూపాం:- ఆయిందా
< ఆయిందా (ఉర్దూ)
అయిందా ఇటువంటి చెడ్డ పనులు చేయగూడదు.

ఆయిందా : చూ:- ఆయింద

ఆయికుడుము : (వి) ఆవిరికుడుము

ఆయిబట్టు : (అ. క్రి.) ఆవిరిపట్టు

ఆయె : (అ. క్రి.) ఐనది అనే అర్థంలో వాడబడే లిట్ప్రథమ పురుషైక వచనరూపం. < ఆయెను.
ఏ కాలమాయె నిన్ను రమ్మని చెప్పి?

ఆయెల్ల : (వి) ఆదినం, ఆరోజు

ఆయ్య : (వి) పెదనాయన

ఆరాంకుర్చి : (వి) వీపును బాగుగా వెనుకకానించి కూర్చోవటానికి వీలైన ఒకానొక విధమైన కుర్చీ < ఆరాంకుర్సీ (ఉ)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆరి : (అవ్య) పుంలింగ సంబోధ్యవాచక శబ్దాలకు పూర్వమందు చేర్చబడే ఓరి వంటి సంబోధన వాచకం దీనికి నీచత్వార్థంలోనే ప్రయోగం.
ఆరి బాలిగా, ఆరి వెంకా మొ॥

ఆరు : (వి) గీతపనివాళ్లు ముస్తాదును గట్టిగా నడుముకు కట్టుకొవటానికి ఉపయోగించే తోలుపట్టా

ఆవలిమొన్న : (వి) ఈ రోజుకు మూడు దినాల ముందు దినం

ఆలాద్రి : (వి) చిన్నవంతెన

ఆలాద్రిపురుగు : (వి) ఆర్ద్రి పురుగు

ఆలి ముండమొయ్య : ఒక తిట్టు

ఆలె : విధ్యర్థంలో ధాతువు చివర చేరే రూపం ఉ॥ చదువాలె, వ్రాయాలె, తినాలె మొ॥ కోస్తాజిల్లాల్లో చదవాలి, వ్రాయాలి, తినాలి, అని వ్యవహారం.

ఆల్గ : (వి) ఒక రకం చేప, వాలుగ

ఆవలెల్లుండి : (వి) ఈ దినం మొదలు నాల్గో రోజు

ఆవుసు : (వి) ఆయుస్సు

ఆసర : (వి; అ. దే.) ఆధారం, ఆదరువు, రూపాం :- ఆసరా
వానికి ఎవ్వరు ఆసరలేరు.

ఆసరా : చూ:- ఆసర

ఆసు : (వి) పడుగు పోయటానికి ఉపయోగపడే పరికరం

ఆసుబోసినట్లు : (క్రి. వి.) పడుగుపోసినట్లు, నిరంతరంగా
వాడు ఆసుపోసినట్లు ఇటు అటు తిరుగుతాడు.

ఆస్తి : (వి) అత్యాశ
వానికి ఎక్కడలేని అస్తి.

ఆస్మాన్ రంగు : (వి) నీలిరంగు, ఆస్మాన్ (ఆకాశపు) రంగు
< ఆస్మాన్ (ఉ)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇ

ఇంగలం : (వి) నిప్పు, ఇంగాలో (ప్రా)
చూపుటంగలమునన్వే, త్రోచి (పారి. 3-37)
కపిలు నింగలపు జూపుసెకలం గలియు (పారి. 2-94)

ఇంగిలీకం : (వి) నల్లగా ఉండే ఒక రకం చేప

ఇంజాత : (అవ్య) ఇంతకుముందు

ఇంటిరాజులు : (వి. బహు) ఇంటిలోని వారందరు
పెండ్లికి ఇంటిరాజులు వచ్చినారు.

ఇంట్ల దుమ్ముబొయ్య : ఒకతిట్టు

ఇంట్ల పీనుగెల్ల : ఒకతిట్టు

ఇంట్ల మన్నుబడ : ఒకతిట్టు

ఇంట్ల మన్నువొయ్య : ఒకతిట్టు

ఇంత : కొంచెం
వానికి తెలివి ఇంతకూడా లేదు.

ఇంతంత : కొంచెం.
వాని ఆగం **ఇంతంత** కాదు.

ఇంతజామ్ : (వి; అ. దే.) ఏర్పాటు < ఇంతెజామ్ (ఉ)

ఇంతట్ల : (క్రి. వి) ఇంతలో

ఇంతల : ఈ మధ్య, ఇంతలో
వాడు **ఇంతల** హైదరాబాదుకు రాడు.
ఇంతల ఆ ప్రభుత్వం పడిపోయింది.

ఇంతలకు : ఇంతలోకి, ఇంతలో
ఇంతలకు ఆయన రానే వచ్చినాడు.

ఇందనుక : (అవ్య) ఇంతవరకు, ఇంతకుపూర్వం; రూపాం. ఇందాంక
ఇందనుక చెప్పింది విన్నవా?

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇందాంక : (అవ్య) ఇంతకు పూర్వం, రూపాం-ఇందనుక
ఇందాంకనే భోజనం చేసినాను.
2. ఇంతవరకు

ఇందాంక బాగా చదువుకో.

ఇప్పదీయు : (స. క్రి.) విడదీయు, విడమరచు
ఆయనకు అన్ని ఇప్పదీసి చెప్పాలె.

ఇకమతు : (వి) ఉపాయం, ఎత్తు. < ఇఖామత్ (ఉర్దూ)
ఈ ఇకమతులు నా దగ్గర సాగవు.

ఇక్కడంగ : (క్రి. వి.) ఇక్కడినుండి

ఇగం : (వి) చలి, హిమము (సం) > ఇవము < ఇగము

ఇగ : (అవ్య) ఇక
నేను చేయవలసిన ప్రయత్నం చేసినాను. ఇగ వాని అదృష్టం.

ఇగొ : ఇదిగో.

ఇగో : (అవ్య) ఇదిగో,
ఇగో గుర్రపుదొంగ వచ్చె; (జై. భా. 3)

ఇచ్చు : ప్రేరణార్థంలో వచ్చే 'ఇంచు'కు బదులుగా కొన్ని ధాతువులపై వచ్చే రూపం
చదివిచ్చు, తెప్పిచ్చు, మొ॥

ఇచ్చుకపోవు : (అ. క్రి.) విఫలమగు అనే నిందార్థంలో వాడబడే పదం
నువ్వు చేసిన పని ఇచ్చుకపోయిందిలే !

ఇచ్చులు : (వి. బహు) వివరాలు. అనాదరార్థం ఉన్నప్పుడే దీనికి ప్రయోగం
ఆ ఇచ్చులన్ని నాకెందుకు చెపుతావు?

ఇచ్చులు కచ్చకాయలు : (వి. బహు) వివరాలు అనే అర్థంలో వాడబడే జంటపదం, నిరాదరార్థంలోనే దీనికి ప్రయోగం.
ఆ ఇచ్చులు కచ్చకాయలు నన్నడుగకు.

ఇచ్చింత్రం : (వి) విచిత్రం, రూపాం:- ఇచ్చెంత్రం
ఈ ఇచ్చింత్రం ఎక్కడ చూడలేదు.
ఇంత ఇచ్చింత్రంగ మాట్లాడుతున్నావే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇచ్చెంత్రం : చూ. ఇచ్చింత్రం

ఇజ్జతు : (వి; అ. దే.) గౌరవం, 2. సిగ్గు < ఇజ్జత్ (ఉ)
ఇజ్జతుగల కుటుంబం
నలుగురిలో వాని ఇజ్జతు పోయింది.

ఇజ్జద్దారు : (వి; అ. దే; ఇజ్జత్+దార్) గౌరవం ఉన్న వ్యక్తి

ఇటిక : (వి) ఇటుక

ఇటికె : (వి) ఇటుక

ఇటుకెల్లి : ఇటునుండి. చూ:- ఇట్లకెల్లి

ఇటెంకల : ఇటువైపు.
మళ్లీ ఇటెంకల కనిపిస్తే చూస్తా !

ఇట్నె : ఈ విధంగానే < ఇట్లే; రూపాం. ఇట్నే

ఇట్నే : చూ:- ఇట్నె

ఇట్ల : (క్రి. విశ.) ఈ విధంగా

ఇట్లకెల్లి : ఇటువైపునుండి

ఇట్లనే : (క్రి. విశ.) ఈ విధంగానే

ఇట్లా(o)టి : (విశ.) ఇటువంటి, ఇట్లాంటి

ఇడుపు : (వి) ఇంటి ముఖద్వారంలోని కడపభాగం

ఇ(వి)డుపుకాయిదం : (వి) భార్యాభర్తలు విడిపోవటాన్ని (divorce) ధ్రువీకరించే పత్రం

ఇడుస : (వి) విడత; పర్యాయం.

ఇతిల్లా : (వి; అ. దే.) తెలియ జేయటం < ఇత్తిల్లా (ఉ) రూపాం. ఎతిల్లా

ఇదివర : (వి) ఇంతసేపు
ఇదివరాయె ! నీ కోసం ఎదిరిచూస్తూ.
ఇదివరదాంక ఏం చేస్తున్నావక్కడ ?

ఇనాం : (వి; అ. దే.) బహుమానం

ఇనుకు : (అ. క్రి.) నీరు మొ॥ ఇంకు
వార్థు లినికెన్ నక్షత్రముల్ రాలె-మైరా. 3-91

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇన్నడు : (వి) ఈ రోజు; ఈనాడు > ఇన్నాడు > ఇన్నడు.
నువ్వు ఇన్నడు వస్తానని సరిగా చెప్పు.

ఇన్నాండ్లు : (వి; బహు.) ఇన్ని రోజులు, ఇన్నాళ్లు

ఇప్పటంతల : (క్రి. విశ.) ఈమధ్య, ఇప్పట్లో
అప్పటంతల గనుక మంచి ఉద్యోగం దొరికింది. ఇప్పటంతలైతే చిన్న ఉద్యోగం కూడా దొరుకకపొయ్యేది.

ఇప్పట్ల : (క్రి. విశ.) ఈ మధ్య; ఇప్పట్లో; చూ:- ఇంతల, ఇప్పటంతల
ఇప్పట్ల వానికి ఉద్యోగం దొరకదు.

ఇమ్మతు : (వి) ధైర్యం, శక్తి. < హిమ్మత్ (ఉ)

ఇమ్మలు : (వి) రెండింతలు, రెట్టింపు

ఇయ్యాల : (వి) 1. ఈ రోజు 2. ఈ సమయం.
1. ఇయ్యాల సోమవారం.
2. వాడు పొద్దున పోయినాడు. ఇయ్యాలకు ఇంకా రాలేదు.

ఇయ్యి : (స. క్రి.) ఇవ్వు అనే అర్థంలో వాడబడే మ. పు. క్రియాపదం.

ఇయ్య : (స. క్రి.) వ్యతిరేకార్థంలోనూ, మధ్యమ పురుషలోనూ ఇచ్చు ధాతువుకు ఆదేశంగా వచ్చేరూపం; ఇయ్యడు, ఇయ్యక; ఇయ్యి మొ॥

ఇరా(ద)వా : (వి; అ. దే.) ఉద్దేశం, సూచన
దబ్బు ఇచ్చే ఇరాదా ఏం కనిపించటం లేదు.

ఇర్లంజాప : (వి) రెండంగుళాల పొడవుండే ఒకరకం చేప.

ఇలా(క)కా : (వి; అ. దే.) రెవిన్యూ సర్కిల్;

ఇలాచీలు : (వి; బహు.) ఏలకులు

ఇలాజ్ : (వి; అ. దే.) చికిత్స

ఇలాతికాయ : (వి) వేరుసెనగకాయ < విలాయత్ (ఉ.) కాయ, విలాయత్ కాయ = పరదేశానికి చెందిన కాయ

ఇలువరుస : (వి) 1, ఒక వంశంలో వంశానుగతంగా వచ్చే పద్ధతి 2. పద్ధతి. 3. న్యాయం.
ఇంత అన్యాయం చేయటం నీకు ఇలువరుసేనా ?

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇల్లింటం : (వి) ఇల్లరికం, ఇల్లిటం

ఇల్లిటం : (వి) ఇల్లరికం

ఇల్లు గాల : ఒకతిట్టు

ఇల్లు గాలిపోను : ఒకతిట్టు

ఇషా(ర)రా :- (వి; అ. దే.) సైగ, సంజ్ఞ

ఇసుంట : (క్రి. విణ.) ఇటువైపు × అసుంట
 కొంచెం ఇసుంట జరుగు.

ఇసుర్రాయి : (వి) తిరుగలి

ఇస్క : (వి) ఇసుక

ఇస్తఫా : (వి; అ. దే.) రాజీనామా; రూపాం. ఇస్తెఫా < ఇస్తిఫా (ఉ)

ఇస్త్రా(స్త్రి)రి : (వి) 1. విస్తరి 2. పురుషనామధేయం.

ఇస్తెఫా : (వి; అ.దే) చూ: ఇస్తఫా

ఇస్పే(టు)ట్ : (వి) పేక
 వాడెప్పుడూ ఇస్పేట్ ఆడుతుంటాడు.

ఇస్పేటాట : (వి) పేకాట

ఇస్వీ : (వి) క్రీస్తుశకం.

ఇ(స్సా)స్సదార్ : (వి; అ. దే.) భాగస్వామి. రూపాం. ఇస్సెదార్

ఇస్సా : (వి; అ. దే.) భాగం. < హిస్సా (ఉ)
 ఆ భూమిని నాలుగు ఇస్సాలు చేసి నలుగురు పంచుకున్నారు.

ఇస్సెదార్ : (వి; అ. దే.) భాగస్వామి. రూపాం. ఇస్సదార్

ఈ

ఈకె : (వి) పక్షి మొ॥ వాటి రెక్కల్లోని ఈక

ఈగురం : (వి) పనిలో చూపే జాగ్రత్త, పొందిక
 ఆమె పని ఎంతో ఈగురంతో చేస్తుంది.

ఈగె : (వి) ఈగ.

ఈడంగ : (క్రి. విణ.) ఇక్కడినుండి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈడ : ఇక్కడ.

"తోడఁబుట్టుగు కన్న నీ వొగిఁదోడునీడయి ప్రోవఁగా
నీడ నే కొదలేక యుండితి"-యయా. 3-151

ఈడాడ : ఇక్కడక్కడ; "ఈడాడఁజూచి" రం. రా.

ఈడికి : ఇక్కడికి

ఈడికెల్లి : ఇక్కడినుండి

ఈతాప : ఈ సారి, ఈ పర్యాయం < ఈ తేప; చూ:- ఈ పాత

ఈదర : (వి) చలిగాలి

ఈదరగాలి : (వి) చలిగాలి

ఈదులు : (వి; బహు.) ఈతచెట్లు

ఈపాత : ఈ సారి, ఈ పర్యాయం. ఈతేప > ఈతాప > ఈపాత.

ఈరబోసుకొను : (స. క్రి.) స్త్రీలు తలవెంట్రుకలను ముడితీసి వ్రేలాడవిడుచు < విరియబోసుకొను.

ఈలపీట : (వి) కత్తిపీట

ఉ

ఉంగుటం : (వి) కాలిబొటన వ్రేలు దూర్చటానికి అమర్చబడిన చెప్పులోని భాగం. < అంగుష్ఠమ్ (సం.)

'చెప్పు ఉంగుటం తెగిపోయి సరిగా నడువరావటం లేదు.'

ఉంచు : (అ. క్రి.) ఉమ్మివేయు

-ఉంట : వ్యతిరేక క్త్వార్థక క్రియలపై అనుబంధంగా చేరే రూపం- తినకుంట (తినకుండ), చదువకుంట (చదువకుంట), చేయకుంట (చేయకుండ) తప్పకుంట (తప్పకుండ) మొ॥ పిల్లవాడు తినకుంటనే బడికి పోయినాడు.

-ఉంటె : (అవ్య) చేయక, వ్రాయక, తినక మొ॥ వ్యతిరేక క్త్వార్థక పదాలపై చేదర్థంలో అనుబంధంగా చేరే పదం. చేయకుంటె, రాయకుంటె, తినకుంటె, లేకుంటె మొ॥ కోస్తా జిల్లా వ్యవహారంలో 'పోతె' అనే అనుబంధం చేరుతుంది. చేయకపోతె, రాయకపోతె, తినకపోతె, లేకపోతె మొ॥

ఉగ్గం : (వి) చేత పట్టుకోవటానికి వీలుగా కుండ మొ॥వాటి మూతికి కట్టేతాడు

ఉచ్చగత్తువాసన : (వి) మూత్రపువాసన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉచ్చితార్తం : నిష్ప్రయోజనం.
ఆ డబ్బంతా వానికి ఉచ్చితార్తంగ వదులుకున్నట్లే.

ఉచ్చిలి : (వి) ఎచ్చిడి, అల్పం;

07480

ఉట్లపండుగ : (వి) కృష్ణాష్టమి, ఈరోజు ఉట్లుకట్టి ఆడుతారు.

ఉతాణి : (వి) గోడలకు సిమెంటుపూత వేసేప్పుడు గోడకు అంటుకోగా మిగిలి కిందపడిన ఇసుక.

ఉతారు : (వి; అ. దే.) పల్లం.
ఉతారులో బండి వేగంగా పోతుంది.
ఆ ఉతార్ల ఉన్నది వాండ్ల ఇల్లే.

पुस्तकालय
पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय

ఉతుకు : (స. క్రి.) కోపంతో బాగా కొట్టు
వాణ్ణి నాలుగు ఉతికే సరికి నిజం చెప్పినాడు.

ఉత్తరాజి : (వి) తలుపు కిటికీలు మొ॥ వాటి చౌకోటులోని పై అడ్డభాగం. రూపాం:- ఉత్తరాసి. × కడప.

ఉత్తరాసి : (వి) చూ:- ఉత్తరాజి

ఉద్దాక్కరం : (వి) ఉద్ధరించటం; మేలు; దీనికి నిందార్థంలోనే వాడుక.
ఆయన మాకు చేసిన ఉద్దాక్కం చాలు.

ఉద్దెర : (వి) అరువు, అప్పుగా వస్తువులు తెచ్చుకోవటం < ఉధార్ (ఉ)
వాండ్ల దుకాణంలో ఉద్దెర లేదు.

ఉన్నమాట : (వి) నిజం × లేనిమాట
ఉన్నమాటంటే అందరికీ కోపమే.

ఉపరసం : (వి) మందుతోబాటు తీసుకునే అనుపానం; అల్లం ఉపరసం; తేనె ఉపరసం మొ॥

ఉపసమ్మతి : (వి) తృప్తి

ఉపాసం : (వి) ఆహారమేమీ తీసుకోకుండా ఉండటం < ఉపవాసం (సం)

ఉప్పలమ్మ : (వి) ఒకానొక దేవత. ఈ దేవత ఇండ్లగోడలపై పుట్ట ఆకారంలో వెలుస్తుంది.

ఉప్పిసం: (వి) ఉప్పు చాలా ఎక్కువగా ఉండటం < ఉప్పువిషం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉప్పిసం : (వి) చూ:- ఉప్పిసం

ఉప్పూరు : (అ. క్రి.) మట్టిగోడల క్రిందిభాగమంతా ఉప్పుమట్టిగా మారి రాలి పోవు. < ఉప్పురియు
వాళ్ళ ఇల్లు పాతబడి గోడలన్నీ ఉప్పూరినాయి.

ఉబ్బరం : (వి) ఉక్కపోత.

ఉబ్బరించు : (అ. క్రి.) ఉక్కపోయు.

ఉబ్బరింత : (వి) ఉక్కపోత

ఉరికొచ్చు : (అ. క్రి.) పరుగెత్తుకొని వచ్చు, ఉరికివచ్చు, రూపాం:- ఉరుకొచ్చు ; పిల్లవాడు ఉరికొచ్చి పడిపోయినాడు.

ఉరుకు : (అ. క్రి.) పరుగెత్తు
''గళగతఘంట మ్రోయ నుఱుకం బిడుగుంబలె దాకి యుద్ధతిన్''— ఆము. 3-19.

ఉరుకులాడు : (అ. క్రి.) తొందరపడు.
ఉరుకులాడితే పనులు కావు.

ఉరుకొచ్చు : (అ. క్రి.) చూ:- ఉరికొచ్చు

ఉరు(ం)ముదిగు :- (అ. క్రి.) కాలికి దెబ్బ తాకినపుడు గజ్జల్లో వాపు ఏర్పడు

ఉలాల్ : (వి) వెనుకభాగం బరువెక్కువైనప్పుడు బండి ముందు భాగం పైకి లేచిపోవటం.
'బండి ఉలాలైంది'

ఉల్టా : (అ. దే.) తలకిందు.
షర్టు ఉల్టా వేసుకున్నాడు; ఉల్టామాటలు; ఉల్టాపనులు మొ॥

ఉల్లబుర్ర : (వి) ఈతచెట్టు గీసే కత్తులు పెట్టుకునే సంచి

ఉల్లెక్కమాటలు : (వి; బహు.) అస్తవ్యస్తమైన మాటలు, పిచ్చిమాటలు

ఉసికె : (వి) ఇసుక

ఉసుక : (వి) ఇసుక

ఉసురు : (వి) అన్యాయంగా ఒకరిని కష్టపెట్టినందువల్ల కలిగే పాపం
వాని ఉసురు తాకింది; వాని ఉసురు కొట్టింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉసురుకొట్టు : (అ. క్రి.) ఇతరులను బాధించటం వల్ల పాపం తగులు.

ఉసురుతగుల : పాపం తగుల అనే అర్థంలో వాడబడే తిట్టు

ఉసురుతగులు : (అ. క్రి.) చూ:- ఉసురుకొట్టు

నీకు వాని ఉసురు తగిలింది.

ఉసురుబోసుకొను : (అ. క్రి.) ఒకరిని అన్యాయంగా బాధించి పాపం కట్టుకొను

నా ఉసురుబోసుకుంటా వెందుకు ?

ఉసురుముట్ట : (అ. క్రి.) పాపం తగుల అనే అర్థంలోని తిట్టు

ఉసురుముట్టు : (అ. క్రి.) పాపం తగులు

ఉస్క : (వి) ఇసుక

ఉస్కె : (వి) ఇసుక

ఊ

ఊకుంచు : (ప్రే. క్రి.) ఊర్కునేట్లు చేయు

''పిల్లవాడు ఏడుస్తున్నాడు. కొంచెం ఊకుంచు''.

ఊకు : (స. క్రి.) చిమ్ము, ఊడ్చు

'బారెడు పొద్దెక్కినా ఇంకా ఇల్లు ఊకలేదు.'

ఊకూకె(నె)నే : (క్రి. విశ.) ఊరకే, నిష్కారణంగా

ఊకూకెనే వాళ్ల కొట్టుకున్నారు.

ఊకె : (క్రి. విశ.) 1. మాటిమాటికి, ఎల్లప్పుడు.

వాడు ఊకె మాట్లాడుతుంటాడు.

2. కారణం లేకుండా

వాడు నిన్ను ఊకెనే ఎందుకు తిడతాడు ?

ఊకెనే వచ్చినాను. పనేం లేదు.

3. డబ్బులేకుండా, ఉచితంగా

ఈ పుస్తకం వాడు ఊకెనే ఇచ్చినాడు.

ఊకో : (అ. క్రి.) 'ఊర్కో' అనే అర్థంలో వాడబడే మ. పు. ఏకవచనం.

నువ్వు మాట్లాడకుండా ఊకో.

ఊకోబెట్టు : (ప్రే. క్రి.) ఊర్కునేట్లు చేయు; చూ:- ఊకుంచు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఊటగ : (క్రి. విశ.) 1. గట్టిగా, ఉచ్చైఃస్వరంతో
వాడు ఊటగ మాట్లాడుతాడు.
2. ఎక్కువగా, బలంగా
వానికి జ్వరం ఊటగనే వచ్చింది.

ఊత : (వి) చేపలు పట్టే ఒక పరికరం

ఊదు : (వి) పొగవేయటానికి ఉపయోగించే ఒక సంభారం.

ఊదుపొగ : (వి) నిప్పులో ఊదువేసినప్పుడు వచ్చే పొగ

ఊదుబత్తి : (వి) అగరుబత్తి, సాంబ్రాణి కడ్డీ; రూపాం:- ఊదువత్తి

ఊదువత్తి : (వి) చూ:- ఊదుబత్తి

ఊపురం : (వి) ఎద్దు మొ॥ వాటి మెడపై ఉండే మూపురం.

ఊరపొద్దూకు : (అ. క్రి.) అప్పుడప్పుడే సూర్యాస్తమయమగు
ఊరపొద్దూకలేదు. అప్పుడే నిద్రపోతున్నాడు.

ఊరికె : (క్రి. విశ.) మాటిమాటికి; రూపాం. ఊకె; ఊర్కె
ఆయనకు ఊరికె జ్వరం వస్తుంటుంది.
ఊరికె నన్ను డబ్బు అడుగుతుంటాడు.
2. ఏ పని లేకుండా; ఊరక
పనేంలేదు. ఊరికెనే వచ్చినాను.

ఊర్కె : (క్రి. విశ.) చూ:- ఊరికె

ఊల : (వి) ఆశ, ఉత్కంఠ, నిందార్థంలోనే దీనికి ప్రయోగం.

ఊసు : (వి) నేత్రమలం

ఊసులు : (వి; బహు) నేత్రమలం.

ఎ

ఎంకులాడు : (స. క్రి.) వెదకు, వెదకులాడు.

ఎంగిలిపువ్వు : (వి) భాద్రపద-అమావాస్యనాడు చేసుకునే బతుకమ్మ పండుగ

ఎంచు : (స. క్రి.) దూషించు, విమర్శించు
ఎప్పుడు మందిని ఎంచుతుంటాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎంటిక : (వి) వెంట్రుక; రూపాం. ఎంటుక, ఎంటికె

ఎంటికె : (వి) చూ:- ఎంటిక

ఎంటుక : (వి) చూ:- ఎంటిక

ఎంటు : (వి) గడ్డిమోపులు కట్టటానికి ఉపయోగించే గడ్డితో పేనిన తాడు.

ఎండపూట : ఎండ ఉన్న సమయంలో × చల్లపూట
ఎండపూట ఎందుకు పోతావ్! చల్లపూట పోరాదా?

ఎండ్రికిచ్చ : (వి) ఎండ్రికాయ.

ఎండ్ల : ఎందులో

ఎంతట్ల : ఎంతలో

ఎందాంక : (క్రి. వి.) ఎంతవరకు, ఎందాక

ఎందాక : ఎంతవరకు

ఎ(క్)కరార్నామా : (వి; అ. దే.) ఒడంబడికపత్రం, కరార్నామా

ఎకాయెకి : (క్రి. వి; అ. దే.) హఠాత్తుగా, ఉన్నట్టుండి, అతిత్వరగా

ఎకురం : (వి) ఎకరం, ఎకరా

ఎక్కడంగ : (క్రి. విశ.) ఎక్కడినుండి.

ఎ(క్క)క్కా 1 : (వి; అ. దే.) చిన్న కిరోసిన్ దీపం.

ఎ(క్క)క్కా 2 : (వి; అ.దే.) పేకముక్కల్లో ఒక ముక్క, The ace (at cards)

ఎక్కాబుడ్డి : (వి) గ్యాస్ నూనెతో వెలిగే గాజు బుడ్డీ దీపం

ఎగగొట్టు : (స. క్రి.) 1, అప్పుగా తీసుకున్న డబ్బు ఇవ్వకపోవు.
2. పనికి రాకుండా మానుకొను. రూపాం:- ఎగ్గొట్టు
'వాడు నా డబ్బు ఎగగొట్టినాడు.'
'వాడు ఈ రోజు పని ఎగగొట్టినాడు'.

ఎగపోత : (వి) ఎక్కువగా వచ్చే దమ్ము
'వానికి ఎగపోతరోగం.'

ఎగవెట్టు : (స. క్రి.) 1. అప్పు తీసుకున్న డబ్బు ఇవ్వకపోవు.
2. పని మానుకొను; చూ:- ఎగగొట్టు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎగేయు : (స. క్రి.) 1. పురికొల్పు; రెచ్చగొట్టు < ఎగవేయు
'రాజకీయ నాయకులు విద్యార్థులను ఎగేసి స్వార్థం సాధించుకుంటారు.
2. ఇవ్వవలసిన డబ్బు ఇవ్వక పోవు, ఎగబెట్టు,
వాడు నా డబ్బు ఎగేసినాడు.

ఎచ్చం : (వి) కూరలో వేసే మసాలా < వెచ్చం

ఎచ్చగా : (క్రి. విశ.) వేడిగా, వెచ్చగా

ఎచ్చజేయు : (ప్రే. క్రి.) వేడిచేయు, వెచ్చచేయు
'పాలు ఎచ్చజేసి తీసుకరా'.

ఎచ్చబెట్టు : (ప్రే. క్రి.) వేడిచేయు, వెచ్చబెట్టు. చూ:- ఎచ్చజేయు

ఎచ్చులు : (వి; ని. బహు.) 1. గొప్పలు; ప్రగల్భాలు
'వాడెప్పుడూ ఎచ్చులు చెప్పుకుంటాడు.'

ఎచ్చిపచ్చిగ : (క్రి. విశ.) మామూలుగా, ఎక్కువ కాకుండా
'మిరియాలు ఎచ్చిపచ్చిగ వేడిచేసి పొడి చెయ్యాలె'.

ఎజెంటి : (వి) గోరంట పువ్వురంగు

ఎటమటం : (వి) 1. అస్తవ్యస్తం, తలకిందులు.
పనంతా ఎటమటమై పోయింది.
2. (వి) కష్టం.
ఈ మధ్య డబ్బుకు కొంచెం ఎటమటమే ఉంది.

-ఎటి : తద్ధర్మార్థక విశేషణాల్లో వచ్చే ఆగమం. తిరిగెటి, వచ్చెటి, చదివెటి మొ॥ తిరిగెటోళ్లు, వచ్చెటోళ్లు, చదివెటోళ్లు మొ॥

ఎటుగూడి : (క్రి. విశ.) ఎట్లాగు, ఏదోవిధంగా; చూ:- ఎటుజేసి, ఎటుబడి.
'ఎటుగూడి ఎవరులేరని వాణ్ణి అందరు బాధిస్తున్నారు.'
ఎటుగూడి డబ్బు సంపాదించాలన్నదే కొందరికి లక్ష్యం'.

ఎటుజేసి : (క్రి. విశ.) ఏదోవిధంగా, ఏ విధంగానైనా
'ఎటుజేసి అధికారం సంపాదించాలనేదే కొందరి లక్ష్యం.'

ఎటుబడి : (క్రి. విశ.) ఎదోవిధంగా, ఏంచేసైనా
'ఎటుబడి పేరు సంపాదించాలె' అన్నదే కొందరి లక్ష్యం.'

ఎటుబెట్టి : (క్రి. విశ.) ఏ విధంగానైనా; చూ:- ఎట్లబెట్టి, ఎట్లజేసి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఎటుబెట్టి ఈ పని నువ్వు చేయాల్సిందే'.

ఎట్లు : (క్రి. విశ.) ఏవిధంగా

ఎట్లతెల్లి : (క్రి. విశ.) ఎటునుండి, ఏదిక్కునుండి

ఎట్లజేసి : (క్రి. విశ.) ఏ విధంగానైనా

ఎట్లబెట్టి : (క్రి. విశ.) ఏ విధంగానైనా; చూ:- ఎటుబెట్టి

ఎట్లాంటి : (విశ.) ఎటువంటి

ఎట్లెట్ల : (క్రి. విశ.) ఏ విధంగా
'నువ్వు ఎట్లెట్ల గెలుస్తావో చూస్తాను'.

ఎడగారు : (వి) మాఘమాసం మొదలు జ్యేష్ఠమాసం వరకు గల పంటకాలం
ఎడగారుపంట మొ॥

ఎడపదడప : (క్రి. విశ.) అప్పుడప్పుడు, < అడపాదడపా
'ఎడపదడపం దనూభవుండెచట నుండు'-కాశీ. 4 ఆ. 85

ఎడబాపు : (ప్రే. క్రి.) వేరుచేయు, విడదీయు
'వాడు అందరిని ఎడబాపేరకం'

ఎడబాయు : (అ. క్రి.) విడిపోవు

ఎతిరాజ్ : (వి; అ. దే.) అభ్యంతరం, ఆక్షేపణ
'మంచి పనికి ఎవరి ఎతిరాజ్ ఉండదు.'

ఎతిరాజ్‌చేయు : (స. క్రి.) అభ్యంతరపెట్టు, ఆక్షేపణచేయు

ఎతుకులాడు : (స. క్రి.) వెదకు, వెదకులాడు, చూ:- ఎంకులాడు

ఎత్తగొట్టు : (ప్రే. క్రి.) కాకుండాచేయు. చెడగొట్టు, ఎత్తిపోవునట్లు చేయు
'పెండ్లి ఎత్తగొట్టగూడదు. పాపం తగులుతుంది.'

ఎత్తటి : (విశ) ఎత్తైన, ఎత్తని
వాడు నాకంటే చాలా ఎత్తటి మనిషి.

ఎత్తడి : (వి) ఇబ్బంది. ఒత్తిడి.
డబ్బుకు చాలా ఎత్తడి అవుతుంది.

ఎత్తిపోయు : (స. క్రి.) తిట్టు, దూషించు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎత్తు : (వి॰) బంగారం మొ॥ లోహం తూనిక; తులమెత్తు, మాసమెత్తు

ఎత్తుకపోవు : (స. క్రి.) దొంగిలించు.

ఎత్తుగట్టు : (అ. క్రి.) ఒక కొలమానానికి సరిపోయే తూకాన్ని కట్టు.

ఎత్తేయు : (స. క్రి.) నిందించు, అవమానించు < ఏత్తివేయు
నలుగురిలో ఎత్తేయటం మంచిది కాదు.
ఎత్తేసే మాటలు; ఎత్తేసే పనులు మొ॥

ఎత్తాంపులు : (వి; బహు.) మిట్టపల్లాలు, ఎత్తుపంపులు.

ఎత్మినాన్ : (వి; అ. దే.) 1, నమ్మకం, విశ్వాసం
వాడు చాలా ఎత్మినాన్ మనిషి.
2. తీరిక, నెమ్మది.
ఇంత ఎత్మినాన్‌గ వస్తే ఎట్లా ?

ఎదివర : (వి) ఎంతసేపు.
నీకాపని చెప్పి ఎదివరాయె ?

ఎదురుతోల : (వి) చేపలుపట్టే ఒకరకం వల

ఎదుర్రొమ్ము : (వి) ఛాతీ మధ్య భాగం.
"ఎదుఱొమ్ము కఠా, రమ్మున నది తాలుపోటుగఁ గ్రుమ్మెద"
(సిం. ద్వా. 7-63)

ఎనుకచిక్కి :- (క్రి. విశ.) తరువాత. తరువాతిసారి; చూ:- ఎనుకసీరి, ఎనుకసిక్కి

ఎనుకసిక్కి : (క్రి. విశ.) చూ:- ఎనుకచిక్కి

ఎనుకసిరి : (క్రి. విశ.) తరువాత సారి < వెనుకసారి
ఈ విషయం ఎనుకసీరి చూద్దాం లే.

ఎనుగు : (వి) చేనుచుట్టు పశువులు రాకుండా కంప మొ॥ వాటితో వేసే ఆవరణం; కంచె, వెలుగు > ఎలుగు > ఎనుగు
'వెలుగే తన చేను మేయు విధము'-సిం. ద్వా. 1-175
'ఇంక వెలుగు చేన్మేసిన
గాఁచువార లెందుఁ గలరు జగతి'-ఉ. హ. 5-40

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎన్నడు : (వి) ఏ రోజు, ఎప్పుడు.

ఎన్నాండ్లు : (వి; బహు.) ఎన్నిరోజులు

ఎన్ను : (వి) వీపు < వెన్ను

-ఎయ్య : (అవ్య) వైపు, దిక్కు. ఇది షష్ఠీ విభక్త్యంతాలపైనే చేరుతుంది.
బావికెయ్య; ఊరికెయ్య, పొలంకెయ్య, అటుకెయ్య, ఇటుకెయ్య మొ॥

ఎ(రి)రుక : (వి) 1. గుర్తు, తెలివిడి. 2. మరక
1. నాకాయన ఎరుకలేదు. నీకెరుకేనా ?
2. చాకలి బట్టలకు ఎరుకపెట్టుకొని వచ్చినాడు.

ఎరుకబట్టు : (స. క్రి.) గుర్తించు
ఆయన నన్ను ఎరుకబట్టలేదు.

ఎరుసు : (వి) గుణకారపులెక్క. బొక్లెరుసు, గిద్దెలెరుసు

ఎర్ర : (వి) వానపాము

ఎర్రదొక్కకౌశె : (వి) ఒకరకం చేప

ఎర్రపొలి : (వి) పైరు కోసేముందు రైతులు చేసుకునే పండుగ

ఎర్రమూస : (వి) బంగారం కరిగించటానికి ఉపయోగించే చిన్నమట్టి పాత్ర

ఎలగారికొంగ : (వి) ఎత్తైన లావుపాటి కొంగ

ఎలుగొడ్డు : (వి) ఎలుగుబంటు; రూపాం:- ఎలుగ్గొడ్డు, ఎల్గుగొడ్డు

ఎలుగ్గొడ్డు : (వి) ఎలుగుబంటు; రూపాం. ఎలుగొడ్డు, ఎల్గుగొడ్డు

ఎలుపు : (వి) 1 వెడల్పు. రూపాం. ఎల్పు. 2. నిండా
1. పొడుగు రెండు గజాలు. ఎల్పు ఒక గజం.
2. వాన నీళ్ల ఇల్లెలుపు నిండినాయి.

ఎల్గొడ్డు : (వి) ఎలుగుబంటు

ఎల్చె : (వి) ఒకరకం పక్షి

ఎల్దాంక : (క్రి. విశే.) ఇంతకుముందు. రూపాం. ఎల్దాక
ఎల్దాంక ఎక్కడికి పోయినావు? కనబడలేదు.

ఎల్దాక : (క్రి. విశే.) చూ:- ఎల్దాక

ఎల్పు : (వి) చూ:- ఎలుపు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

-ఎల్ల : (అవ్య.) వైపు, షష్ఠ్యంతాలపైనే దీనికి ప్రయోగం.
ఊరికెల్ల, బావికెల్ల, గుడికెల్ల, ఇంటికెల్ల మొ॥
'వాడు బావికెల్ల పోయి ఇంకా రాలేదు.'

ఎల్లబెట్టు : (స. క్రి.) చూ:- వెల్లడించు

-ఎల్లి : నుండి, నుంచి అనే అర్థంలో షష్ఠ్యంతాలపై చేరే రూపం. అక్కడికెల్లి, తిరుపతికెల్లి, అప్పటికెల్లి, రేపటికెల్లి మొ॥

ఎల్లిగడ్డ : (వి) వెల్లుల్లి

ఎల్లిగారం : (వి) బంగారం, వెండి మొ॥ లోహాలను అతకటానికి ఉపయోగించే వస్తువు; < వెలిగారం

ఎల్లిపాయ : (వి) వెల్లుల్లి, వెల్లుల్లిపాయ.

ఎల్లెం : (అవ్య.) తొందరగా < వైళము.
ఎల్లెము మీరు, సల్లీల మన్నీలు సరదార్లు దొరలు
కదలుడు. సిద్ధే-(65 పుట)
ఆ పని ఎల్లెం చేసుకొని రా.

ఎల్లెంకల : (క్రి. విశ.) వెల్లకిల. × బోర్ల బొక్కల

ఎల్లెంకలపడు : (అ. క్రి.) విఫలుడగు. రూపాం:- ఎల్లెలుకలపడు, వాడింత పెద్ద పనికి పూనుకున్నాడు. చివరకి ఎల్లెంకల పడకుండా జాగ్రత్తపడాలె.

ఎల్లెలుకల : (క్రి. విశ.) వెల్లకిల

ఎల్లెలుకలపడు : (అ. క్రి.) చూ:- ఎల్లెంకలపడు.

ఎవలు : (వి; బహు.) ఎవరు, రూపాం. ఎవ్వలు

ఎవుసం : (వి) సేద్యం < వ్యవసాయం

ఎవుసాయం : (వి) సేద్యం < వ్యవసాయం

ఎవ్వలు : (వి; బహు.) ఎవరు

ఎసరు : (వి) వండిన కూరల్లోని రసం
ముక్కలు వేయకు. ఎసరు వెయ్యి.

ఎసల : (వి) వంటకుండ < వెసల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వెస లలనామణి బంగరు
వెసలల దొంతరలు దించి (విజయ. 2ఆ)

ఎళ్లబెట్టు : (ప్రే. క్రి.) బహిరంగంచేయు, వెల్లడిచేయు
అతని రహస్యాలన్నీ ఎళ్ళబెట్టినాడు.

ఏ

ఏంచు[1] : (స. క్రి.) లెక్కపెట్టు, లెక్కించు
'వాడు రూపాయలు ఏంచుతున్నాడు'

ఏంచు[2] : (స. క్రి.) గింజలు మొ॥ వేపు
వేరుసెనగలను ఏంచి వాటితో పచ్చడి చేస్తారు.

ఏంజేసి : (క్రి. వి.) ఏ విధంగానైనా, ఎట్లైనా
ఏంజేసి నువ్వు ఈ రోజు పని పూర్తి చెయ్యాలె.

ఏంది : (వి) ఏమిటి, ఏది
నువ్వు చెప్పేది ఎందో నాకు తెలియటం లేదు.
"కొమ్మరో నడునెత్తిఁగొమ్మేంది యా చుట్టు
జడలు చెంపల వ్రేలఁబడుట యేంది"-రఘు. రా. 2-145

ఏక్‌దమ్ : (అవ్య.) ఒకేసారి, హఠాత్తుగా
అందరు ఏక్‌దమ్ వచ్చి మీద పడ్డారు.

ఏకా(న)నా : (వి; అ. దే.) ఒక అణా

ఏకాలం : (వి) ఎంతసేపు, ఎంతకాలం, చూ:- ఏజామ్.
ఏకాలమాయె నిన్ను రమ్మని చెప్పి ?

ఏకాశి : (వి) ఏకాదశి
'కదిది పాపంబు దశమి యేకాశి గూడు'-శ్రీరం. మా. 8-119

ఏకు : (స. క్రి.) 1. తిట్టు. 2. కొట్టు
'నాలుగేకే సరికి వాడు నిజం చెప్పినాడు'.

ఏగరబెట్టు : (స. క్రి.) (లేనిది) ప్రసక్తికి తెచ్చు, (లేనిది) ముందుపెట్టు
లేనిది ఎందుకు ఏగరపెడుతున్నావు ?

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏగిరం : (వి) తొందర < వేగిరం.
పని పూర్తి చేసుకొని ఏగిరంగ రా.

ఏగిరపడు : (అ. క్రి.) తొందరపడు < వేగిరపడు
'వేగిరపడియెదవేల యింత' భార. 4-2.

ఏగిలిబారు : (అ. క్రి.) మసకమసకగా తెల్లవారు, అప్పుడప్పుడే తెల్లవారు.
రూపాం:- ఏగిలివారు, ఏగిళ్ల వా(బా)రు
వాడు ఏగిలిబారఁగ లేచి పొలానికి పోయినాడు.

ఏగిలివారు : (అ. క్రి.) చూ:- ఏగిలిబారు

ఏగి(ళ్ల)ల్లుబారు : చూ:- ఏగిలిబారు

ఏగి(ళ్ల)ల్లువారు : చూ:- ఏగిలిబారు

ఏట : (వి) గొఱ్ఱె; రూపాం: యాట
'కాటఁ కోటండు నాఁ గలఁడొక్క గొల్ల
యేట పెంట్రిక తన కీశ్వరుఁడనుచు'-బసవ.

ఏడంగ : (క్రి. విశ.) ఎక్కడి నుండి
వానికి ఇంత ఆస్తి ఏడంగ వచ్చిందో?

ఏడాది : (వి; ని. ఏక.) సంవత్సరం. రూపాం. యాడాది.
ఈ ఏడాది వానల్లేవు.

ఏడికి : ఎక్కడికి

ఏడికెల్లి : ఎక్కడినుండి

ఏతులు : (వి; ని. బహు.) ప్రగల్భాలు, బడాయి; దీనికి ఏకవచనాంతంగా ప్రయోగం లేదు.
''ఏతులఁబోవుచున్ దిరుగు నిప్పటి మంత్రుల''-పాఁడు. 1-73
వానికి ఏతులెక్కువ. ఏతులబోవటం మంచిది కాదు.

ఏనుకొను : (అ. క్రి') నాటుకొను; మొక్క అంటుకొను
మొక్క ఇంకా ఏనుకోలేదు.

ఏనెరాళ్ళు : ఊరి పొలిమేరలో ఉండే నల్లటి రాళ్లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏమంట : ఏమని
ఏమంట వ్యవసాయం మొదలుపెట్టినానో వానలే లేవు.
వాడు చేసిన తప్పును ఏమంట చెప్పాలి.

ఏరాండ్లు : (వి; బహు) ఏరాలుకు బహువచన రూపం, తోడికోడళ్ల రూపాం:- యారాండ్లు

ఏరాలు : (వి) తోడికోడలు, రూపాం. యారాలు
'ఏరాలిపట్టి బిట్టెత్తి చెక్కిలి నొవ్వ గఱచి' పాండు 3- 62
'మగువ యేరాలికి మసలె గర్భంబు' పం. చ; మహిమ.

ఏరుగబోవు : (అ. క్రి.) దొడ్డికిపోవు, మలవిసర్జనకు పోవు

ఏరుగు : (అ. క్రి.) దొడ్డికి పోవు, మలవిసర్జనం చేయు

ఏరుబడు : (అ క్రి.) అన్నదమ్ముల కుటుంబాలు విభాగమగు < వేరుపడు

ఏర్పడు : (అ. క్రి.) కనబడు, గోచరించు;
అధికారగర్వంతో వానికి ఏమీ ఏర్పడుతులేదు.

ఏలాడబడు : (అ. క్రి.) వ్రేలాడు, రూపాం. యాలాడబడు

ఏలాడు : (అ. క్రి.) వ్రేలాడు, రూపాం :- యాలాడు

ఏలాన్ : (వి; అ. దే.) ప్రకటన
ఈ వార్త ఊరంతా ఏలానై పోయింది.
ఈ విషయం ఊళ్లో అందరికి ఏలాన్‌చేయాలె.

ఏశిడి : (వి) ఒకానొక అంటువ్యాధి

ఏసారి : (వి) విసుగు, వేసట < వేసరి
ఎదిరిచూచి ఎదిరిచూచి ఏసారొస్తుంది.

ఏసు : బలంగా
'చెట్టు ఏసు పెరిగింది'.

ఐ

ఐమూల : మూల వాటు, మూలతో కూడుకున్న ఇల్లు

ఐరాన్ : (వి; అ. దే.) 1. అలసిపోవుట, 2. ఆశ్చర్యపడుట < హైరాన్ (ఉ.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. కొద్ది పనికే ఐరానైతె ఎట్లా ?
2. మంత్రిగారి భవనం చూసి ఐరానైపోయినాను.

ఐరేండ్లు :
ఐరేణికుండలు : } చూ:- అవిరేండ్లు

ఐసత్ : (వి; అ. దే.) స్థాయి, శక్తి < హైసత్ (ఉర్దూ)
నువ్వెంత ? నీ ఐసతెంత ?

ఒ

ఒంగబడు : (అ. క్రి.) వంగు.

ఒంచు : (స. క్రి.) అన్నం, చారు, మజ్జిగ మొ॥ వడ్డించు < వంచు, అన్నం ఒంచు, చారు ఒంచు.

ఒంటిపిండి : (వి) నలుగుపిండి, గట్టిపిండి.

ఒంటిరామలింగం : (వి) ఏకాకి, ఎవరి జంజాటం లేనివాడు.

ఒంటు : (అ. క్రి.) ఇముడు, సరిపడు.
వానికి చదువు ఒంటలేదు.
వానికి మంది సొమ్ములు బాగా ఒంటుతాయి.

ఒంపేలు : (వి) మూత్రం. మూత్రానికి పోయేప్పుడు తత్సూచనగా ఒకవేలు చూపించటం ఆచారం. < ఒంటివేలు

ఒంపేలుకు : (వి) మూత్రం. చూ:- ఒంపేలు

ఒంపగోల : (వి) ఆ సంవత్సరంలో మొదటిసారి వచ్చే తాటిగోల

ఒకతాద : ఒకచోటున

ఒకనాడు : (వి) ఒకరోజు

ఒకలు : (వి) ఒకరు

ఒక్కతాద : ఒకచోటున

ఒక్కనివి : ఒక్కడివి.

ఒక్కపొద్దు : (వి) ఒక్కపూట చేసే ఉపవాసం.

ఒక్కలు : ఒక్కరు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒక్కాకున చదువుకొను : (అ. క్రి.) ఒకేగుణం కలిగి ఉండు
వాళ్లిద్దరు ఒక్కాకున చదుపుకున్నారు.

ఒగటి : (వి) ఒకటి

ఒగతాడ : ఒకచోట

ఒగతాన : ఒకచోట

ఒగప్పుడు : ఒకప్పుడు

ఒగమానంగ : (క్రి. వి.) ఒకపట్టున; రూపాం. ఒగమానాన
వాడు ఒక మానంగ వినేరకం కాడు.

ఒగమానాన : (క్రి. వి.) చూ:- ఒగమానంగ

ఒగయాళ్ల : ఒకవేళ; రూపాం :- ఒగాల
ఒగయాళ్ల ఈ ప్రభుత్వం పడిపోతుందనుకో! అప్పుడేం చేద్దాం.

ఒగాయిన : (వి) ఒకాయన

ఒగాల : చూ:- ఒగయాళ్ళ.

ఒగిలించు : (అ. క్రి.) ఓకిలించు, ఓకిరించు.

ఒట్టిగ : (క్రి. వి.) ఊరక, మూల్యమేమీ లేక
1. పనేం లేదు. ఒట్టిగనే వచ్చినాను.
2. ఈ పుస్తకాలన్నీ మాకు ఒట్టిగనే ఇచ్చినాడు. డబ్బేమీ తీసుకోలేదు.

ఒడగొట్టు : (ప్రే. క్రి.) ఐపోజేయు, లేకుండా చేయు చూ:- ఒడజేయు, ఒడిపించు. "వాడు ఇంట్లో వస్తువులన్నీ ఒడగొట్టినాడు."

ఒడజేయు : (ప్రే. క్రి.) ఐపోజేయు, లేకుండా చేయు

ఒడి : (వి) తాడు పేనేప్పుడు వచ్చే కరి లేక బిగి

ఒడిపించు : (ప్రే. క్రి.) ఐపోజేయు, ఒడగొట్టు
వాడు నా డబ్బంతా ఒడిపించినాడు.
నెల కాలేదు. ఇంట్లో శక్కరంతా ఒడిపించినారు.

ఒడిబియ్యం: (వి) పెండ్లిలోనూ, పెండ్లైన ఐదేళ్ళకోమారూ తల్లి కుమార్తెకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చీర, రవిక, బియ్యం, పండ్లు మొ॥ ఒడిలో పోసి అత్తవారింటికి పంపే ఆచారం. ఈ సందర్భంలో అల్లునికి, అతని పిల్లలకు కూడా కొత్తబట్టలు పెడతారు. తల్లిదండ్రులు తమ యిండ్లలో వివాహాదులు జరిగినప్పుడెల్లా కూతుళ్ళకు ఒడి బియ్యం పోస్తారు. ఒడిబియ్యం పోసే ఆచారం బ్రాహ్మణే తరుల కుటుంబాల్లోనే ఉన్నది.

ఒడిబెట్టు : (స. క్రి.) దారానికి పురి వచ్చేటుగా చేయు
దారం ఒడిబెట్టి కడితే గట్టిగా ఉంటుంది'.

ఒడియు : (అ. క్రి.) ఐపోవు చూ:- ఒడిసిపోవు.
నెల పూర్తికాలేదు. అప్పుడే ఇంట్లో వస్తువులన్నీ ఒడిసినయ్.

ఒడిసిపోవు : (అ. క్రి.) ఐపోవు.
బియ్యం ఒడిసిపోయినయ్. నెయ్యి ఒడిసిపోయింది మొ॥

ఒడుచు : (స. క్రి.) తాటి లేక ఈతచెట్టు నుండి కల్లు పడిన లొట్టిని తీయు.
చెట్లన్నీ ఒడుచుకొని రా.

ఒడ్డాలం : (వి) నడుముకు ధరించే వెండి లేక బంగారు ఆభరణం
< ఒడ్డాణం

ఒత్తు : (వి) నీళ్ల వేడిచేసుకునే మట్టి కుండ. ఇది పొయ్యికి ఆనుకొని ఉంటుంది. అన్నం, కూర మొ॥ వండుకునేప్పుడు వాటి మంటతోనే ఇందులోని నీళ్లు వేడి ఔతవి. దీనికి ప్రత్యేకించి మంట అక్కరలేదు. రూపాం:- ఒత్తుకుండ.

ఒత్తుకుండ : (వి) చూ:- ఒత్తు

ఒత్తుడుకాగితం : (వి) అద్దుడుకాగితం. Blotting paper రూపాం:- ఒత్తుడుకాయిదం

ఒత్తుడుకాయితం : (వి) చూ:- ఒత్తుడుకాగితం

ఒత్తులు : (వి; బహు) చిన్నపిల్లల చేతులకు వేసే ఆభరణం.

ఒద్దులు : (వి; ని. బహు) పొద్దులు అనే శబ్దానికి సంధిలో కలిగే రూపం. సమాసంలో ఉత్తరపదంగానే దీనికి ప్రయోగం.
రెండొద్దులు, మూడొద్దులు, పదొద్దులు, మంచొద్దులు మొ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒనగండ్లు : (వి; ని. బహు) వడగండ్లు

ఒనగూడు : (అ. క్రి.) కలిసివచ్చు, సమకూడు, ప్రాప్తించు
పనులన్నీ ఒక్కసారి ఒనగూడినయ్.

ఒనరు : (అ. క్రి.) కలుగు; సమకూడు

ఒరగంటిరాయి : (వి) బంగారువన్నె చూచే రాయి

ఒర్రె : (వి) చిన్నవాగు, వాన నీటితో పారే కాలువ < వర్రె

ఒర్లించు : (స. క్రి.) వల్లెవేయు, వల్లించు < ఒఱలించు
పద్యాలన్నీ బాగా ఒర్లించు.

ఒర్లు : (స. క్రి.) గట్టిగా అరచు < ఒఱలు
వాడు ఇష్టంవచ్చినట్లుగా ఒర్లిపోయినాడు.

ఒర్సుకొను : (అ. క్రి.) రాసుకొను
గోడ ఒర్సుకొని రక్తం వస్తుంది.

ఒలిసంత : కావలసినంత, చాలా ఎక్కువ, బోలెడంత < వలసినంత
రూపాం :- ఒలిసెంత
సుబ్బారావు దగ్గర ఒలిసెంత బంగారం ఉన్నది.

ఒలిసన్ని : కావలసినన్ని, చాలా ఎక్కువ, బోలెడన్ని < వలసినన్ని;
రూపాం. ఒలిసెన్ని
రామయ్యదగ్గర ఒలిసెన్ని రూపాయలు ఉన్నాయి.

ఒలిసెంత : చూ:- ఒలిసంత

ఒలిసెన్ని : చూ:- ఒలిసన్ని

ఒల్కబోయు : (ప్రే. క్రి.) పారబోయు
పిల్లవాడు పాలన్నీ ఒల్కబోసినాడు.

ఒల్ల : (క్రి. ప.) వలచుధాతువునకు వ్యతిరేకార్థంలో (లజీ) ఉత్తమ పురుషైక వచనం, ఇష్టపడను < ఒల్లను; నేను పదవి ఒల్ల; నేను కీర్తి ఒల్ల మొ॥

ఒల్లె : (వి) ఆడపిల్లలు పైన వేసుకొనే చిన్నకోక < వల్లె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఓ

ఓకాద : ఒకప్పుడు, ఒకవేళ
ఓకాద ఆయనే ముఖ్యమంత్రి కావచ్చు.

ఓకారం : (వి) ఓకర, ఓకరింత, వాంతి

ఓకాల : (క్రి. విశ.) ఒకవేళ; చూ:- ఓకాద,

ఓకు : (వి) డోకు

ఓతాద : ఒకచోట

ఓతాన : ఒకచోట < ఒకతావున

ఓమసన్నలు : (వి; బహు.) ఒకరకం వడ్లు.

ఓరకుంచు : (స. క్రి.) దాచిపెట్టు.
ఈ డబ్బు ఓరకుంచు.

ఓరకుండు : (అ. క్రి.) ముట్టగు, దూరముండు.

ఓల్ : (వి.) చెప్పులు కుట్టటానికి ఉపయోగపడే ఒక పరికరం

-ఓలె : (అవ్య.) ఇవార్థకమైన వలె సంధిలో పొందే రూపం; ఆయనోలె, మనోలె, మొ॥

ఔ

ఔ : ఔను.
"ఔ, నువ్వు చెప్పింది నిజమే."

ఔపథ్యం : (వి) పథ్యం సరిగా చేయకపోవటం, అపథ్యం < అవపథ్యం

ఔపించు : (అ. క్రి.) కనిపించు, అగుపించు
"అద్దాలు పెట్టుకున్నా సరిగ్గా ఔపిస్తలేదు".

క

-కం : (కృ. ప్ర.) ధాతువులపై భావార్థంలో చేరే ప్రత్యయం; తినుకం (తినడం), చదువుకం (చదవడం), తిరుగుకం (తిరగడం) మొ॥

కంకమాయిండ్లు : (వి; బహు) ఒకరకం వడ్లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కంకు : (స. క్రి.) నోటిలో పెట్టుకొని పండ్లతో కరచి తిను; గద్దించు, భర్త్సనము చేయు అని సూ. ని; శ. ర.

కంగారు : (విశ.) అసహ్యమైన, దుష్టమైన; రూపాం : కంగాలు.

కంగాలు : (విశ.) చూ:- కంగారు

కంచం : (వి) అన్నం తినే పళ్లెం.
''చిలుము వాయఁగఁదోమిన కంచమున్''-షు. స. II-452

కంచుడు : (వి) చిన్నమట్టి పాత్ర.

కంచుమోర : (వి.) కల్లు ఏ మాత్రం రాని తాటిచెట్టు

కంటు : (వి.) పగ, విరోధం
''కంటు నా మీద నేల వాల్గంటి నీకు''- అహ. సం. 3-93
'వానికి అందరితో కంటే.'

కంట్లం : (వి) కంఠం

కంట్లె కారంజల్ల : ఒక తిట్టు

కంట్లె మన్ను(బ)వడ : ఒక తిట్టు

కంట్లె మన్ను(బొ)వొయ్య : ఒక తిట్టు

కండలు : (వి; బహు.) స్త్రీల ఋతురక్తం. ఈ పదం సాధారణంగా నీచ స్త్రీల తిట్లలోనే కనిపిస్తుంది.

కండ్లబడు : (అ. క్రి.) కనిపించు, అగపడు, కనబడు.
రేపు ఉదయం ఓ సారి కండ్లబడు.

కండ్లు : (వి; బహు) 'కన్ను'కు బహువచనరూపం; కళ్లు

కంత : (వి) కంటి పక్కభాగం < కణత

కంత్రి : (విశ.) 1. నీచుడు, దుష్టుడు.
'అంత కంత్రోణ్ణి చూడలేదు.'
2. సాంకర్యముగల.
'వాళ్ళదంతా కంత్రి కులం.'

కందిని : (వి; అ. దే.) పెద్ద లాంతరు; రూపాం :- కందిలి.
ఖందిల్ (ఉ.) > కందిలి > కందిని.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కందినిబుగ్గ : (వి.) లాంతరుకు పెట్టే గాజుబుగ్గ

కందిలి : (వి) చూ:- కందిని

కంపరం : (వి.) వణుకుడు, కంపనం (సం.)

-క : (ప్రత్య.) అనుబంధంగా చేరే కొను ధాతువునకు క్త్వార్థక రూపం; చదువు 'క'రా; ఎత్తు 'క'రా, తీసు 'క'పో మొ॥ కోస్తా జిల్లాల్లో చదువు 'కు'రా, ఎత్తు 'కు'రా, తీసు 'కు'పో మొ॥ వాడుకలో ఉన్నాయి.

"మడి దున్నక బ్రతుకవచ్చు మహిలో సుమతీ." సు. శ.

"తప్పించుక తిరుగువాడు ధన్యుడు సుమతీ"-సు. శ.

'ఎత్తుక పోవఁగా నృపతి'-భా. రా. III. 1-30

'గరళంబెత్తుక గ్రోలఁగా దలచితే'.-భా. రా. III. 2-102

కక్కబోయు : (అ. క్రి.) చెడుపు చేయటం కోసం ఆహారపదార్థాలలో ఏదైనా మందు కలిపి పెట్టినప్పుడు దాన్ని తొలగించటానికి వాంతి అయ్యేట్లు చేయు

కక్కయ్య : (వి) చిన్నాయన, పినతండ్రి. 'కాకా' అనే మరాఠీ శబ్దానికి అయ్య అనే తెలుగుపదం చేరగా ఏర్పడిన రూపం; రూపాం:- కాకయ్య, కాక

కక్కు : 1. (స. క్రి.) 1. వాంతి జేసుకొను. 2. (వి) వాంతి.

1. 'వాడు తిన్నదంతా కక్కినాడు.'

2. 'కక్కొచ్చినట్లుగా ఉంది'.

కచ్చడం : (వి.) సుఖప్రయాణానికి తగిన చిన్న ఎద్దుబండి. రూపాం :- కచ్చరం.

కచ్చరం : (వి.) చూ:- కచ్చడం.

కచ్చు : (వి). మట్టిగోడలోని లేయర్.

కచ్చొల : (వి) చేపలు పట్టే పెద్దవల

కచే(రీ)రి : (వి; అ. దే.) కార్యాలయం, గ్రామవిషయాలు చర్చించే చోటు; రూపాం. కచ్చేరి, కచ్చేరీ

'యవనజవనావతంసమగు హైదరుజంగు కచేరి జేరి'-రంగ. 2-6

కచ్చే(రీ)రి : (వి). రూపాం. కచేరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క(్రా)్రచ : (వి; అ. దే.) చెత్త.

క(్రా)్రచకుండి : (వి) చెత్తకుండీ

కటాయించు : (స. క్రి) తగ్గించు, పట్టుకొను
'జీతంలో యాభై రూపాయలు కటాయించినాడు.'

కటికెముడి : (వి.) సులభంగా తీయరాని ముడి × దుస్సుముడి.

కటికెవాడు : (వి.) కసాయివాడు: జంతువులను చంపి మాంసం అమ్మేవాడు.
"పశువుఁగటికివాఁడు పట్టి చంపుకరణి" భాగ. X-84

కట్కా : (వి; అ. దే.) స్విచ్చు, గడియ

కట్టడి : (వి) నియమం < కట్టడ

కట్టు : (వి.) వస్తువులు ఒకచోట కట్టటానికి ఉపయోగించే సన్నని తాడు.
'ఆ పుస్తకాలన్నీ ఒక కట్టుతో కట్టిపెట్టు.'

కట్టెపండు : (వి) విత్తులు తీయని చింతపండు.

కఠినస్థుడు : (వి) కఠినహృదయుడు, దయలేనివాడు

కడహీనం : (విణ.) హీనమైనది, పనికిరానిది, నింద్యమైనది.
అంత కడహీనంగా మాట్లాడితే ఎవరూరుకుంటారు?
ఆయన అంత కడహీనమైన పని చేస్తాడా ?

కడి : (వి) ముద్ద; సాధారణంగా దీనికి పెండశబ్దంతోనే వాడుక; పెండకడి, పెండకళ్లు.

కడీ : (వి; అ. దే.) రాతి స్తంభం.

కడుగు : (వి.) బియ్యం కడిగిన నీళ్లు

కడుపుకుట్టు : (వి) కడుపుమంట, ఈర్ష్య
'వానికి నేనంటే కడుపుకుట్టు.'

కడుపుగాల : ఒకతిట్టు.

కడుపుతో ఉండు : (అ. క్రి.) గర్భిణిగా ఉండు.

కడుపుమసలు : (అ. క్రి.) మిక్కిలి కోపము వచ్చు.
'వాడు నాకు చేసిన అపకారానికి కడుపు మసలుతుంది'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కతంచేయు : (స. క్రి.) పూర్తిచేయు; లేకుండా చేయు, చంపు < ఖతమ్ (ఉ) + చేయు.
'వాడు డబ్బులన్నీ కతం చేసినాడు'.
'వాడు ఇప్పటికి పదిమందిని కతం చేసినాడు.'

కతకతఅనిపించు : (ప్రే. క్రి.) పెద్ద ఆర్భాటమేమీ లేకుండా ఒక పనిని మామూలుగా జరిపించు; పెండ్లి మొ॥ వాటి సందర్భంలోనే దీనికి వాడుక.
'మా వాడి పెండ్లి వారం రోజుల ముందే అనుకొని ఏదో కతకత అని పించినాం.'

కతమగు : (అ. క్రి.) 1. పూర్తి అగు; ఐపోవు.
2 మరణించు < ఖతమ్ (ఉ) + అగు.
1. 'పని కతమై వారం రోజులైంది.'
2. 'ఇప్పటికి పదిమంది కతమైనారు.'

కతలమారి : (వి.) మోసగాడు.

కత్తెర : (వి) కృత్తిక.
'కత్తెరపంట ఇంకా రాలేదు.'

కద(ర్)రు : (వి; అ. దే.) గౌరవం, మర్యాద; < ఖదర్ (ఉ)
'కదరు గల కుటుంబం; కదరులేని మనిషి మొ॥'

కనాకష్టం : (వి) అతికష్టం.

కని : (అవ్య.) కాని.
'ఉద్యోగమేదో దొరికింది. కని జీతం చాలా తక్కువ'.

కన్నుకుట్టు : (వి.) ఈర్ష్య, అసూయ.

కప్పదుంకుడుగాడు : (వి.) ఒకరకం చేప

కపూ్వరం : (వి.) కర్పూరం, కప్పురం.

కమస్కం : (అవ్య; అ. దే.) కనీసం.
తెలుగులో కమస్కం యాభై మార్కులైనా రావా ?

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కమ్మ : (వి.) 1. తాటి లేక ఈత ఆకు.
2. పుస్తకంలోని కాగితం.
'ఆ పుస్తకంలో మొత్తం యాభై కమ్మలున్నాయి.''

కమ్మకత్తి : (వి.) ఎత్తైన చెట్టు కొమ్మలను, పండ్లను కోయటానికి ఉపయోగించే కత్తి. పొడుగైన కట్టెకొనకు ఈ కత్తిని అమర్చుతారు.

కమ్మలగుడిసె : (వి.) తాటి లేక ఈత ఆకులతో వేసిన పాక

కమ్మలు : (వి; బహు.) చెవికి ధరించే బంగారు ఆభరణం, దుద్దులు.

కమ్మి : (వి; అ. దే.) న్యూనత. తక్కువ. < కమీ (ఉ)
'వానికి డబ్బుకేం కమ్మి లేదు'.

కమ్మిపడు : (అ. క్రి.) తక్కువపడు.
'డబ్బు కమ్మిపడితే ఎవరినైనా అడుక్కో'

కమ్ము : (అ. క్రి.) కుదురు, అమరు
వానికి రాముని వేషం బాగా కమ్మింది.

కమ్మెచ్చు : (వి) బంగారం, వెండి మొ॥ లోహాల తీగెలు తీయటానికి ఉపయోగపడే పరికరం.

కయ్య : (వి.) నీటి ప్రవాహంతో భూమిలో ఏర్పడినకోత, లొయ్య

కరాఖండిగ : (క్రి. విశే.) కచ్చితంగా

కరార్ : (వి; అ. దే.) నిశ్చయం, ఒప్పందం < ఖరార్.
'పొలం యాభై వేలకు అమ్మటానికి కరారైంది.'

కరి : (వి.) తాడు పేనేప్పుడు వచ్చే బిగి, పురి. చూ:- ఒడి.
''కరి ఉన్నదారం గట్టిగా ఉంటుంది.''

కరియాపాకు : (వి) కరవేపాకు, రూపాం. కరివేపాకు

కరుకు : (వి.) పండ్లు తోముకోవటానికి ఉపయోగించే ఒక విధమైన పండ్ల పొడి.

కరుకుపొడి : (వి.) చూ: కరుకు

కర్రదాడు : (వి.) కాయలన్నీ పోయింతరువాత కల్లు పారే తాటిచెట్టు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కర్రె : (విశ.) నల్లనైన
'ఆయన చాలా కర్రెగా ఉంటాడు.'

కలంకొట్టు : (అ. క్రి.) తలమీది వెండ్రుకలు కత్తిరించకుండా చెవులపైనా, చెవుల పక్కనా, తలవెనుక క్రింది భాగంలోనూ కత్తితో గీతకొట్టు.

-కల : 'తినగలడు, కొట్టగలడు' మొదలైన అర్థాల్లో నఞ్యంతాలపై సంభావనార్థంలో వచ్చేరూపం; రాగల, తినగల, కొట్టగల మొ॥ రూపాం:- కాల; 'ఆయన ఊరికి పోగల; తొందరగా వెళ్లి కలువు'.

కలకలమను : (అ. క్రి.) బాధపడు అనే అర్థంలో వాడబడే అనుకరణపదం.
'వాని కష్టాలను వింటుంటే మనసు కలకలమంటుంది'.

కలమంద : (వి.) ఒకరకం మందుచెట్టు < కలబంద

కలి : (వి) కూరాటి కుండలో పోసి కాచిన బియ్యపు కడుగు; కుండల్లో అన్నం వండుకునేప్పుడు ఈ కలినీళ్ళను ఎసరులో కొంత కలుపుతారు. ఈ రీతిగా వండిన అన్నం రెండు రోజులైనా చెడిపోదు. 'కలి'తో అన్నం వండే ఈ ఆచారం బ్రాహ్మణేతరుల్లోనే ఉంది.

కలియమాకు : (వి.) కరవేపాకు, రూపాం. కలెమాకు

కలుకులు : (వి; బహు.) మోకాళ్ళ నొప్పికి సంబంధించిన ఒక రోగం.

కలెగలుపు : (ప్రే. క్రి.) చక్కగా కలుపు, బాగా కలిసేట్లు చేయు < కలియగలుపు.

కలెగల్లు : (వి.) నీళ్లు గలిపిన కల్లు × గట్టికల్లు

కలెగూర : (వి.) ఒకరకమైన ఆకుకూర < కలగూర

కలెబడు : (అ, క్రి.) పోట్లాడు < కలియబడు.
''పిల్లలు కలెబడి కొట్టుకుంటున్నారు.'

కలెబలుకు : (అ. క్రి.) పరస్పరం సంప్రదించుకొను, కూడ బలుకుకొను < కలియబలుకు

కలెబెట్టు : (స. క్రి.) అన్నం, కూర మొ॥ వండేప్పుడు వాటిని గరిటెతో కలుపుట < కలియబెట్టు.
''అన్నం కలెబెట్టు. లేకపోతే మాడిపోతుంది!

కలెమాకు : (వి.) కరవేపాకు, రూపాం. కలియమాకు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కల్వ : (వి.) మంగలి కత్తులు మొ॥ పనిముట్లను పెట్టుకునే తోలుసంచి.

కల్వగంట : (వి.) పెద్దచేప; ఇది 20, 30 కిలోల బరువు ఉంటుంది.

కల్లీలు : (వి; బహు.) సున్నపురాళ్లు

కల్లీసున్నం : (వి.) రాళ్ళసున్నం, పొడిసున్నం

కసరు : (వి) పేగుల్లోని పసరు.
తాకిస్తె కసరు గక్కాలె చూడు.

కసిబిసి : (వి.) గొడవ; పోట్లాట

కస్తీ : (వి; అ. దే.) బిగువు.

కల్ల : (విశ.) 'కల, కలిగిన' అనే అర్థంలో నామవాచకాలపై చేరే పదం. సంధిలో 'క' 'గ' గా మారుతుంది.
బుద్ధిగల్ల, బుద్ధిగల్లోడు, బుద్ధిగల్లది మొ॥

కా

కాంగ : (క్రి. విశ.) కాగా

కాంగపోంగ : (క్రి. విశ.) కాగాపోగా, చివరికి
'కాంగపోంగ నువ్వు డబ్బు ఎంతిస్తావో చెప్పు.'

-కాంచి : దగ్గర నుండి అనే అర్థంలో వాడబడే ప్రత్యయం.
కడనుంచి > కాడి నుంచి > కాణ్నుంచి > కాంచి, బాయికాంచి (బావి దగ్గర నుండి), గుడికాంచి (గుడి దగ్గర నుండి) మొ॥

కాంచిడి : (వి.) ఈతకోసం బావిగడ్డపై నిలిచి తలముందుకు వంచి చేతులు చాచి నీళ్ళలో దూకుట.

కాం(టు)టా : (వి.) 1. ధాన్యాన్ని తూచటానికి ఉపయోగించే పెద్దత్రాసు; 2. సేఫ్టీపిన్ను

కాందాన్ : (వి; అ. దే.) ఆభిజాత్యం, వంశగౌరవం < ఖాందాన్ (ఉ)

కాంప్లెంటు : (వి.) ఒకరకం చేప

కాక : (వి.) చిన్నాయన, పినతండ్రి; రూపాం. కాకయ్య, కక్కయ్య; < కాకా (మరా.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాకద : (వి) కావటం
'పెండ్లి కాకదతోనే సంసారం పెట్టినాడు'.

కాకయ్య : (వి.) చిన్నాయన; రూపాం. కాక, కక్కయ్య

కాకరాకులు : (వి.) ఒకరకం వడ్లు.

కాకివిత్తర : (వి) ఒకరకం నల్లని చేప

కాగబెట్టు : (ప్రే. క్రి.) వేడిచేయు.
'స్నానానికి నీళ్లు కాగబెట్టు'.

కాగు : (అ. క్రి.) వేడియగు, వెచ్చనగు

కాటగలియు : (అ. క్రి.) జనసమూహంలో తప్పిపోవు.
'తిరునాళ్ళలో పిల్లవాడు కాటగలిసినాడు.'

కాటికాయ : (వి.) కాటుక డబ్బా.

కాటికె : (వి.) కాటుక

కాటుమొద్దు : (వి.) వడ్రంగులు పనిచేసేప్పుడు తాముచేసే వస్తువులు పెట్టుకొనే మొద్దు.

కాటెకూటె : (విణ.) పేచీకోరు, దుష్టుడు. చెడ్డ; కాటెకూటె మాటలు, కాటెకూటె పనులు మొ॥

కాటిపాపడు : (వి.) ఒక జాతివాళ్లు. వీళ్లు తాము కోరిన సొమ్ము ఇచ్చేంతవరకు శవానికి సంస్కారం చేయనివ్వకుండా ఆటంకపరుస్తారు.

-కాడంగ : దగ్గరనుండి, నుండి.
'ఆయన గుట్టకాడంగ వస్తుంటె చూసినాను'.

-కాడ : దగ్గర, సమీపాన
గుడికాడ, బడికాడ, బాయికాడ మొ॥

-కాడికి : 1, దగ్గరికి, గుడికాడికి, బడికాడికి మొ॥
2. పరిమితి, అవధి.
పదిరూపాయలకాడికి ఒప్పుకున్నాడు.

కానా : (వి; అ. దే.) గది, rack < ఖానా (ఉ.) తనబ్బీకానా, అల్మారీ కానా మొ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాను : (స. క్రి.) గణించు, లెక్కించు. అనాదరారంలోనే దీనికి ప్రయోగం 'వాడెవ్వరినీ కాననే కానడు'.

కాపుదనపోళ్లు : (వి; బహు.) వ్యవసాయం ప్రధాన వృత్తిగా కల రెడ్లు మొ॥ వాళ్లు

కాపెట్టు : (స. క్రి.) జాగ్రత్తగా చూచుకొను, కనిపెట్టుకొని ఉండు, వేచి యుండు, రక్షించు;
'మందిరమున కాపెట్టుకొని యుండు మోహము కల్మిన్'
(హంస. V. 155)

'పోలీసులు దొంగను కాపెట్టుకొని ఉన్నారు.'
'ఆరోగ్యాన్ని కొంచెం కాపెట్టుకో.'

కామందచెట్టు : (వి.) ఒకరకం చెట్టు.

కామ : (వి.) గొడ్డలి మొ॥ వాటికి వేసే కట్టె.

కామునిపండుగ : (వి.) హోళీ పండుగ.

కామ్యాబ్ : (విణ; అ. దే.) ఉత్తీర్ణుడు, సఫలుడు.
'ఆయన పరీక్షలో కామ్యాబ్ కాలేదు'.

కాయం : (వి; అ. దే.) నిశ్చయం. < ఖాయమ్ (ఉ.) పెండ్లి కాయమైనట్లేనా?

కాయబారు : (అ. క్రి.) కాషాయపు రంగును పొందు; రూపాం. కాయవారు.
రోజూ చక్కగా ఉతుకకపోతే తెల్లబట్టలు క్రమంగా కాయబారుతాయి.

కాయవారు : (అ. క్రి.) చూ:- కాయబారు.

కాయించు : (స. క్రి.) లేనివి కల్పించు < కావించు;
'వాడు లేని పోనివి కాయించి అధికారులకు చెపుతుంటాడు'.

కాయి : (వి.) వండిన మాంసపుముక్క

కాయితం : (వి.) కాగితం.

కాయిదం : (వి.) కాగితం

కాయిష్ : (విణ; అ. దే.) ఇష్టం. < ఖాయిష్ (ఉ.)
'ఆయనకు చదువంటే చాలా కాయిష్.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాయిష్‌చేయు : (స. క్రి.) ఇష్టపడు, ప్రేమించు.
'ఆయన చదువుకున్నవాళ్ళను చాలా కాయిష్ చేస్తాడు.'

కారటు : (వి.) కార్డు.

కారపప్పు : (వి; కారము + అప్పు) బియ్యప్పిండిలో కారం, మసాలా వేసి చేసిన తినుబండారం.

కార్ఖా(న)నా : (వి; అ. దే.) కర్మాగారం.

కార్జం : (వి.) కాలేయం, లివర్.

కార్రవాయి : (వి; అ. దే.) వ్యాజ్యం; రూపాం. కార్వాయి.

కార్వాయి : (వి; అ. దే.) వ్యాజ్యం, కేసు.

కాలంజేయు : (అ. క్రి.) మరణించు.
ఆయన కాలంజేసి మూడేండ్లైంది.

-కాల : తినగలడు, కొట్టగలడు మొ॥ అర్థాల్లో నుజ్యంతాలపై సంభావనార్థంలో వచ్చే పదం; రూపాం. కల; రాగాల, తినగాల, పోగాల, కొట్టగాల మొ॥

కాలమగు : (అ. క్రి.) వర్షంపడి పంటలు బాగా పండు.
ఈ ఏడు బాగా కాలమైంది.

కాలుకక్కసం : (అవ్య.) కచ్చితంగా, తప్పక
కాలుకక్కసం డబ్బు ఇప్పుడే కావాలంటే ఎట్లా తెచ్చి ఇవ్వను !

కాలుపట్టి గుండె ష : (వి.) మూర్ధన్యషకారం, 'ష'

కాలువపంపు : (వి.) కాలువ పారకమున్న పొలం.

కాలెకాలె : (విశ) బాగా కాలే.
'కాలెకాలె నూనె మీద పడింది'.

కాల్మడి : మూత్రం
కాలుముడి > కాల్ముడి > కాల్మడి.
'వాడు నిద్రలో కాల్మడికి పోతాడు.'

కార్లొయ్య : (వి.) పెద్దరొయ్యచేప

కాళ్ళకుపోవు : (అ. క్రి.) మలవిసర్జనకై పోవు.

కాళ్ళపిట్ట : (వి.) ఒకరకం పిట్ట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాగలించుకొను : (స. క్రి.) కౌగిలించుకొను రూ:- కావలించుకొను

కావలించుకొను :- చూ:- కాగలించుకొను

కాష్ఠం : (వి.) చితి

కాష్ఠంగాల : ఒక తిట్టు

కాష్ఠంపెట్ట : ఒకతిట్టు

కాస్ : (విశ; అ. దే.) సొంత < ఖాస్ (ఉ) రూపాం. కాస.
'అయన కాస్ మా తమ్ముడు'.

కాస : (విశ; అ. దే.) చూ:- కాస్.

కాస్తు : (వి; అ. దే.) 1. సేద్యం < కాష్త్ (ఉ) మా భూమి కాస్తు చేస్తులేం.
2. కారు.
'ఈ కాస్తు ఏమీ పండలేదు. అంతా నష్టమే.'

కి

కింత : (వి.) చంటిపిల్లలకు వచ్చే ఒక వ్యాధి

కిందంగ : (క్రి. విశ.) కిందుగా, కిందనుండి; బ్రిడ్జికిందంగ, చెరువుకట్ట కిందంగ మొ॥

కిడికి : (వి; అ. దే.) కిటికి < ఖిడ్కి (ఉ)

కి(స్త్రా)త్త : (వి; అ. దే.) వాయిదా, instalment
'ఈ అప్పు నాలుగు కిత్తాల్లో తీర్చాలె.'

కిరస్తానం : (వి.) క్రైస్తవమతం.

కిరస్తానపోళ్లు : (వి; బహు.) క్రైస్తవమతస్థులు.

కిరస్తాన్లు : (వి; బహు.) క్రైస్తవమతస్థులు.

కిరాయ : (వి; అ. దే.) అద్దె, బాడుగ, రూపాం. కిరాయి.

కిరా(యి)యనామా: (వి;అ.దే.) కిరాయకు సంబంధించిన ఒప్పందపు పత్రం, rental deed.

కిరాయి : (వి; అ. దే.) చూ:- కిరాయ

కిర్కి-(రి)రి : (వి; అ. దే.) ఇబ్బంది, అడ్డంకు
'వాడెప్పుడూ ఏదో 'కిర్కిరి' పెడుతూనే ఉంటాడు.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కిర్మింజి : (వి.) ఒకరంగు.

కి(స్తి)స్తీ[1] : (వి; అ. దే.) Tray.

కిస్తీ[2] : (వి; అ. దే.) వాయిదా. instalment

'ఆయన కిస్తీల మీద టీ. వీ. కొన్నాడు'.

కిస్మత్ : (వి; అ దే.) అదృష్టం, భాగ్యం.

'దేనికైనా కిస్మత్ ఉండాలె.'

కీ

కినీడ : (వి.) రాత్రిపూట దీపపు వెలుగులో పడే నీడ < క్రిందునీడ

కీస : (వి; అ దే.) జేబు < ఖిసా (మరా) రూపాం :- కీసా

కీసా : (వి; అ.దే) చూ:- కీస.

కీస్పిట్ట : (వి.) సిటీ, whistle

కు

కుంకుడుగా(కా)య : (వి) కూకుడుకాయ

కుంట[1] : (వి.) భూపరిమాణవిశేషం. ఎకరానికి పదిహేను కుంటలు.

కుంట[2] : (వి.) చిన్న చెరువు.

-కుంట[3] : చదువుకొంటూ, వ్రాసుకొంటూ మొ॥ శత్రర్థక పదాల్లోని 'కొంటూ' అనే పదానికి బదులుగా వాడబడే పదం; రూపాం:- కుంటు.

చదువుకుంట, వ్రాసుకుంట, తినుకుంట మొ॥

'తినుకుంట చదువొద్దు.'

కుంటికూర : (వి) ఒకరకం ఆకుకూర

-కుంటు : చూ:- కుంట[3]

కుండ : (వి.) 1, ఇరవై సేర్ల, పరిమాణం. ధాన్యపు కొలతలోనే దీనికి వాడుక.

'జీతగానికి నెలకు పదికుండల వడ్లు ఇస్తాం.'

2. ఇరవై సేర్ల ధాన్యం పట్టే మానసాధనం.

'మా ఇంట్లో కుండ లేదు. బుడ్డి ఉంది'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుంద : (వి.) కటికెవాళ్లు మాంసాన్ని ముక్కలుగా చేయటానికి ఉపయోగించే పెద్దమొద్దు లేక చెక్క.

కుందు : (వి.) దేవునికి దీపం పెట్టటానికి, శుభకార్యాలలో నివాళీలు ఇవ్వటానికి ఉపయోగించే పరికరం.
'కుందుల్లో నూనె ఐపోయింది.'

కుందెన : (వి.) ఇనుపరేకుతో చేసిన కుదురు.

కుచ్చం : (వి.) నాలుగు పైసలు; రూపాయకు అరవైనాలుగు పైసలు ఉండే రోజుల్లో ఈ పదానికి వాడుక ఉండేది. అప్పుడు రూపాయకు పదహారు కుచ్చాలు.

కుటుకుటుమోటర్ : (వి.) సైకిల్‌మోటర్.

కుట్టుపిండి : (వి.) బియ్యప్పిండితో చేసిన ఉప్మా.

కుడుక : (వి.) ఎండుకొబ్బరి; 'తక్కెడతట్ట' అని శ. ర.

కుతార్థం : (వి.) తృప్తి.
'నీకుద్యోగం దొరికితే నా మనస్సు కుతార్థమౌతుంది.'

కుతి : (వి) కోరిక, ఉత్కంఠ
'వానికి ఎంత తాగినా కుతి తీరదు'.

కుతిక : (వి) కుత్తుక; రూపాం:- కుతికె, కుత్కె.
'కుతుకఁబిసికి చంపి'-వి. పు. III. 112.

కుతికె : (వి.) చూ:- కుతిక

కుత్కె : (వి) చూ:- కుతిక

కుత్తెం : (వి) పిక్కటం, నిండుగా

కుదిచ్చు : (స. క్రి.) ధాన్యం మొ॥ సరిగా పట్టేటు కుంద మొ॥వాటిని ఇటు అటు కదల్చు, కుదించు.

కుదిరిచ్చు : (ప్రే. క్రి.) ఏర్పాటుచేయు. కుదుర్చు.

కుద్దు : (క్రి. విఌ; అ. దే.) స్వయంగా < ఖుద్ (ఉ.)
'నేను ఖుద్దు పోయి చెప్పినాను.'

కుమ్మటి : (వి) కుంపటి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుమ్మరాం : (వి.) కుమ్మరి కుండలు కాల్చే ఆవం.

కుమ్ము : (వి.) పొట్టునిమ్మ

కురాక్ : (వి; అ. దే.) ద్రవరూపంలోని మందుమోతాదు. < ఖురాక్ (ఉ)

కులకశివి : (వి.) కులవృత్తి

కులకాయి : (వి.) కులవృత్తి

కులస్థుడు : (వి) కులంవాడు.

కులాయించు : (ప్రే. క్రి; అ. దే.) తెరచు.
స్కూళ్లు జూన్ 15వ తేదీకిగాని కులాయించరు.

కువ్వార్కం : (వి.) ఉద్దార్కం, ఉద్ధారం
'ఆయన చేసిన కువ్వార్కం ఏమీ లేదు.'

కుష్ : (విశ, అ. దే.) సంతుష్టుడు < ఖుష్ (ఉ)

కుషామత్ : (వి; అ. దే) లాలన, పని సాధించుకోవటం కోసం ఇతరులను సంతృప్తిపరచటం < ఖుషామత్
'వాడు అధికారులను కుషామత్ చేసి ప్రమోషన్ సంపాదించినాడు.'

కుషీ : (వి; అ. దే.) సంతోషం, ఆనందం < ఖుషీ (ఉ.)

కుష్కి : (వి; అ. దే.) మెట్టభూమి < ఖుష్కి (ఉ)

కూ

కూకుండు : 1. (అ. క్రి.) కూర్చొను; 2. (మ. పు; ఏ. వ.) కూర్చో; 3. (ప్ర. పు; మహ. ఏ, వ). కూర్చున్నాడు.

కూకో : (మ. పు; ఏ. వ.) కూర్చో

కూడిపోవు : (అ. క్రి.) కలిసిపోవు.
'మీరద్దరు కూడిపోండి'

కూతపెట్టుదూరం : (వి.) కూత వినబడే దూరం, పిలుపుమేర.

కూపితీయు : (అ. క్రి.) ఆరాతీయు.

కూరాటికుండ : (వి.) కలికుండ, చూ:- కూరాడు

కూరాడు : (వి.) ఔప. 1. కలికుండ. 2. కలి పులియబెట్టిన కూరాటికుండను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వంటింట్లో ఏర్పాటుచేయటం సంప్రదాయం. బియ్యం కడిగిన నీళ్లు ఇందులో పులియ బెడతారు. ఆ నీటినే అన్నానికి ఎసరుగా వాడుతారు. ప్రతి దినం దీనికి కుంకుమ, పసుపుబొట్లు పెట్టి పవిత్రంగా చూస్తారు.
'తేరులన్నియు(గూరాటి తేరులుగను''- ము.రా. V. 174

కూరుముక్కలు : (వి; బహు.) ఒకరకం చేపలు.

కూర్పాటు : (వి.) కునికిపాటు.
'రాత్రి నిద్రలేదు. కూర్పాట్లు వస్తున్నాయి.'

కూర్పాట్లుపడు : (అ. క్రి.) కునికిపాట్లు తీయు; చూ:- కూర్పాటు.

కూసం : (వి.) 1. పాముకుబుసం; 2. మంచం మొ॥వాటి కర్రల్లో కట్టె దూర్చటానికి వీలుగా చేసే రంధ్రం.

కె

కెక్కెర : (వి.) ఒకరకమైన పక్షి.

-కెయ్ : వైపు, దిశగా అనే అర్థాల్లో వాడబడే పదం; బావికెయ్ (బావికేసి) అటుకెయ్ (అటుకేసి) ఊరికెయ్ (ఊరికేసి) మొ॥ రూపాం:- కెయి, కెయ్యి.

-కెయి : చూ:- కెయ్.

-కెయ్యి : చూ:- కెయ్

-కెల్లి : నుండి. నుంచి అనే అర్థంలో వాడబడే రూపం. 'ఆడికెల్లి, ఈడికెల్లి, ఊరికెల్లి మొ॥

కే

కేతిరి : (వి.) కృత్రిమమైన ఒకరకం పట్టు; అంచులు, కమ్ములు, డిజైన్లు నేయటానికి దీన్ని వాడుతారు.

కేర్జై : (వి) ఒకరకం పక్షి

కై

కైమా : (వి; అ. దే.) ముద్దగా చేసిన ఏముకలు లేని మాంసం; < ఖైమా (ఉ.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కైలాటం : (వి.) 1. మోసం. 2. కోడు.

కొ

కొంగమూతిచెప్పు : (వి.) ముందుభాగం కొంగ మూతివలె పొడుగ్గా ఉండే చెప్పు.

కొంచబోవు: (స.క్రి.) తీసికొనిపోవు; రూపాం. కొంటబోవు; కొనుచుపోవు; > కొన్చుపోవు > కొన్చబోవు.

కొంచెమంత : (అవ్య.) కొద్దిగా; చూ:- కొద్దిగంత; "చాలా మంది పైకి సామ్య వాదం మాట్లాడుతారు కాని బీదలకు కొంచెమంతైనా సాయం చేయరు."

కొంటబోవు : (స. క్రి.) తీసుకొనిపోవు; రూపాం :- కొంచబోవు: కొనబోవు

కొండెంగ : (వి.) కొండముచ్చు.
బడుగు, కొండెంగ వీని వెక్కురు తలఁదలఁుఁగ. (హరిశ్చంద్రో. శంకరకవి)

కొంచెం : (విణ) ఇతరుల మేలును సహించని
కొంచెపోడు, కొంచెపుది, కొంచెపుగుణము

కొంతం : (వి.) తాటి లేదా ఈతచెట్టు ఎక్కేప్పుడు గీతపనివాళ్ల లొట్టి తగిలించు కోవటానికి ఉపయోగించే పరికరం.

కొక్కులు : (వి; బహు.) మోటగిర్ర ఉంచటానికి ఉపయోగపడే కర్రలు.

కొట్టం : (వి.) పశువులను కట్టివేసే పాక.

కొట్టిడి : (వి.) గది

కొట్టు : (అ. క్రి.) అగుపించు, కనిపించు,
'ఈ షరు నాకు మంచిగ కొడుతులేదు.'

కొట్టుకపడు : (అ. క్రి.) పాకులాడు, మిక్కిలి ఆశపడు
'పదవికోసం, కీర్తికోసం అందరూ కొట్టుకపడేవాళ్లే.'

కొట్టుకపోవు : (అ. క్రి.) అధికమగు, అతిశయించు. నిందార్థంలోనే దీనికి ప్రయోగం.
'పెద్ద ప్రేమ కొట్టుకపోతున్నట్లు మాట్లాడుతున్నాడు.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొట్లాట : (వి.) పోట్లాట

కొడిమె : (వి.) చేపలుపట్టే పరికరం.

కొడువలి : (వి) కొడవలి

కొత్త(లు)పెట్టుకొను : (అ. క్రి.) కొత్తగా పండిన వడ్లు దంచి ఆ బియ్యాన్ని మొట్టమొదటిసారిగా వండుకొని పండుగ చేసుకొను.

కొద్దిగంత : (క్రి. విణ.) కొంచెం; కొద్దిగా చూ:- కొంచెమంత.

కొనబోవు : (స. క్రి.) తీసుకొనిపోవు, చూ:- కొంటబోవు;
'డబ్బు జాగ్రత్తగ కొనబో.'

కొనక్కపోవు : (స. క్రి.) కొనుక్కొనిపోవు.

కొప్పెర : (వి.) పెద్ద ఇత్తడిపాత్ర.

కొమ్ము : (వి.) అల్లం మొ॥ వాటి ముక్క-
అల్లపుకొమ్ము, పసుపుకొమ్ము మొ॥

కొయ్‌గూర : (వి) తోటకూరవంటి ఒక ఆకుకూర; పెరుగాకు. రూపాం:- కొయిగూర.

కొయిగూర : (వి.) చూ:- కొయ్‌గూర

కొయిసెగ : (క్రి. విణ.) వాడిగా; రూపాం ; కొస్సెగ
కత్తి కొయిసెగ లేదు. మొండిగుంది.

కొయ్య : (వి.) జొన్న; సజ్జ మొ॥ కర్రలు కోయగా భూమిపై మిగిలిన భాగం.

కొర్కాసు : (వి.) నిప్పుఉన్న కట్టె.

కొరమట్ట : (వి.) ఒకరకం పెద్దచేప.

కొర్రు : (వి.) నిప్పు ఉన్న కట్టె

కొర్రుపట్టు : (అ. క్రి.) మేకు మొ॥ వాటికి తగిలి గుడ్డ చిరిగిపోవు.
'చాకలి ధోతికి కొర్రు పట్టించుకొని వచ్చినాడు.'

కొలువు : (వి.) ఉద్యోగం.
'మా వానికి ఇంకా ఏ కొలువూ దొరకలేదు.'

కొల్లాపురం : (వి.) అనవసరమైన పెద్దసోది.
'ఈ కొల్లాపురమంతా నాకు చెప్పకు.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొసానికి : (వి. ప్ర.) కోసం; రూపాం. కోసానికి
దేనికొసానికి, ఉద్యోగంకొసానికి, పాల కొసానికి మొ॥

కొస్సెగ : (క్రి. విశ.) తీక్ష్ణంగా, వాడిగా; చూ:- కొయిసెగ.

కో

కోగిల : (వి.) కోకిల.

కోడండ్లు : (వి; బహు.) కోడలుకు బహువచనరూపం, కోడళ్ల

కోడిజుట్టుకూర : (వి.) ఒక విధమైన ఆకుకూర; ఈ మొక్క చివరిభాగం కోడిజుట్టు ఆకారంలో ఉంటుంది.

కోడిజెల్ల : (వి.) ఒకరకం చేప; పెద్దజెల్ల ; × నట్టజెల్ల

కోడిపెట్ట : (వి.) ఆడకోడి; × కోడిపుంజు.

కోతలుపట్టు : (అ. క్రి.) పైరు కోయటం ప్రారంభించు
'మా ఊళ్లో ఇంకా కోతలు పట్టలేదు.'

కోదండం : (వి.) పిల్లలకు విధించే ఒక శిక్ష. వ్రేలాడదీయటానికి వీలుగా కట్టినతాడు.

-కోని : కొను ధాతువు క్త్వార్థకరూపం, కొని
చదువుకోని, వ్రాసుకోని; ఆడుకోని మొ॥

కోనై అనేవాండ్లు : (వి; బహు.) అడిగేవాళ్లు. అభ్యంతరపెట్లేవాళ్లు ◁ కోన్‌పై (ఉర్దూ)
'ఏంజేసినా కోనై అనేవాండ్లు లేరు.'

కోపించు : (ప్రే. క్రి.) కోయించు.

కోల : (వి.) బావుల లోతును తెలిపే పరిమాణవాచకం; 2 గజాల లోతు; రూపాం:- గోల
'బావి నాలుగు కోలలు తెగింది. ఐనా నీళ్లు పడలేదు.'

కోషిష్ : (వి; అ. దే.) ప్రయత్నం; తక్కువ వెలకు ఇవ్వమని చేసే ప్రయత్నం, Bargain

కోసు : (వి.) వంకర, cross (ఆం.)
'బట్ట కోసులేకుండా చించు'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కోసుకొను : (స. క్రి.) తగ్గించు
 'ఈ నెల జీతంలో యాభై రూపాయలు కోసుకున్నారు.'

కోసుపోవు : (అ. క్రి.) గుడ్డ వంకరగా చిరుగు; చూ:- కోసు
 'గుడ్డను కోసుపోకుండా చించు'

కోళ్లాగ : (వి; కోడె+లాగ) వయస్సులో ఉన్న లేగదూడ

కౌ

కౌంజు : (వి.) ఒకరకం పక్షి

కౌంశెకర్ర : (వి.) బండి ఎడ్లను అదిలించటానికి ఉపయోగించే కర్ర.

కౌచారు : (వి.) తెడ్డు.

కౌపి(క్కె)స్కె : (వి.) ఆలిచిప్ప.

ఖా

ఖా(కా)నిగి : (విణ; అ. దే.) ప్రభుత్వ సంబంధంలేని, Private, ఖానిగిబడి మొ॥

ఖ్యా(క్యా)ల్ : (వి; అ. దే.) స్మృతి. గుర్తించుట రూపాం:- క్యాలి వానికి శరీరం మీద ఖ్యాల్ లేదు.

ఖ్యా(క్యా)లి : (వి; అ. దే.) చూ. ఖ్యాల్.

గ

ంగ[1] : (అవ్య) అగు ధాతువు నుజ్యంతరూపం. చెప్పంగ, (చెప్పగా), తినంగ వ్రాయంగ (వ్రాయగా), ఆడంగ (అడగా) మొ॥

ంగ[2] : ఆడ, ఈడ మొ॥ పదాలపై 'నుండి' అనే అర్థంలో చేరే రూపం; ఆడంగ, ఈడంగ, అక్కడంగ, ఇక్కడంగ మొ॥

గంగాళం : (వి.) వెడల్పు మూతిగల పెద్దపాత్ర.

గంటమలకలు : (వి; బహు.) ఒకరకం వడ్లు

గంటీలు : (వి.) స్త్రీలు చెవులకు ధరించే ఒక బంగారు ఆభరణం.
 'గిలుకుమట్టెలు గంటీలు జిలుగుజవిక'-హంస. IV-138

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గంఢెం : (వి.) రెండు గజాల పరిమితి, కోల; బావుల కొలతల సందర్భంలోనే దీనికి వాడుక

గండె : (వి.) ఒకరకం చేప

గంత : ఆ కొలది, ఆ పరిమితి; < అంత; గంతసేపు, గంతడబ్బు మొ॥

గందుకు : అందుకోసం < అందుకు; × గిందుకు

గంపగుత్త : (వి) లాభనష్టాలతోనూ, వివరాలతోనూ సంబంధం లేకుండా మొత్తంగా కాంట్రాక్టు తీసుకోవటం.

–గ : పిల్లగాడు, పోరగాడు మొ॥ పదాల్లోని 'గాడు' అనే దానికి సంబోధనలో వచ్చే రూపం. రూపాం. 'గా'; పిల్లగ! పోరగ! మొ.

గటు : (క్రి. విశ.) అటువైపు, అటుదిక్కు < అటు; × గిటు

గ(ట్ట)ట్టా : (వి.) పుస్తకాలు, బట్టలు మొ॥ కట్టగా కట్టిన పెద్ద మూట; బట్టలగట్టా, నూలుగట్టా; గట్ఠా (మరా.)

గట్టికల్లు : (వి.) నీళ్లు కలపని కల్లు. × కలెగల్లు

గట్టిచేయు : (స. క్రి.) కంఠస్థం చేయు.

'వాడు గజేంద్రమోక్షంలోని పద్యాలన్నీ గట్టి చేసినాడు.'

గట్టిపిండి : (వి.) నలుగుపిండి; చూ:- ఒంటిపిండి.

గట్టిపెట్టు : (స. క్రి.) వ్రాసిన పలకను నీటితో తుడిచి శుభ్రంచేయు.

'పలక గట్టిపెట్టుకొని మళ్లీ రాయి:'

గట్నె : ఆ విధంగానే < అట్లే; × గిట్నె

గట్ల[1] : (క్రి. విశ.) ఆవిధంగా, అలా < అట్ల × గిట్ల

'గట్ల ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే మంచిదా?'

గట్ల[2] : సంభావనార్థంలో నామవాచకాలపై చేరే పదం; ఆయనగట్ల, నేనుగట్ల మొ॥ రూపాం. గిట్ల.

ఆయన గట్ల ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందేది.

గడంచ : (వి.) పడకబట్టలు, పరుపులు మొ॥ పెట్టుకునే చిన్నమంచం; రూపాం. గడంచె

గడంచె : (వి.) చూ : గడంచ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గడ : (వి.) నిడుపైన వెదురుకోల

గడబడ : (వి; అ. దే.) అల్లరి, గొడవ. చూ:- గడిబిడి < గడ్‌బడ్ (ఉ)

గడికుడుకలు : (వి, ని. బహు.) వివాహాది శుభ కార్యాల్లో ఉపయోగించే ఐరేని కుండలు కాక తక్కిన కుండలు. వీటికి సున్నం రాసి పైన గుడ్డ కప్పి ఉంచుతారు. పెండ్లి ఐన తరువాత వీటిలో బియ్యం పోస్తారు.

గడికోపారి : (క్రి. విణ.) మాటిమాటికి; < గడియ కొకపారి; చూ:- గడికోసారి.

"గడికోపారి నా దగ్గరకు రావద్దు'

గడికోసారి : (క్రి. విణ.) మాటిమాటికి < గడియకోసారి

గడిగడికి : (క్రి. విణ.) మాటిమాటికి < గడియ గడియకు; రూపాం. గడె గడెకు.

'గడిగడికి వచ్చి నన్ను ఇబ్బంది పెట్టొద్దు'.

గడిబిడి : (వి; అ. దే.) అల్లరి, గొడవ < గడ్‌బడ్ (ఉ.)

గడెగడకు : (క్రి. విణ.) మాటిమాటికి; చూ:- గడిగడికి < గడియగడియకు.

గడెమంచం : (వి.) పరుపులు, మెత్తలు, పడకబట్టలు మొ॥ పెట్టుకునే చిన్న మంచం.

గడ్డ : (వి) ఎత్తుగా ఉండే మట్టిదిబ్బ

గడ్డపార : (వి.) భూమిని తవ్వటానికి ఉపయోగించే సాధనం, గునపం, పలుగు.

గడ్డబలియు : (అ. క్రి.) గర్వమెక్కు

గడ్డలుబడు : (అ. క్రి.) చెవులు వినబడకపోవు

'చెవులు గడ్డలు బడినవి'

గత్తర : (వి.) కలరావ్యాధి; 'ఉపద్రవం' అని శ. ర.

గదమాయించు : (స. క్రి.) గద్దించు.

గదరువాసన : (వి.) దుర్భరమైన చెడువాసన < గదురు; గదరు (కన్న.)

"రక్తార్ద్రికరశిరో ముక్తాళి గదురు కంపు"-చంద్ర. 5-121

"బల్ గదురు దొలంగ"-పాండు. 2-56

గదరోడు : (వి.) 1. దుష్టుడు. 2. శుభత లేనివాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గది : (వి.) అది ; × గిది.

గదిరించు : (స. క్రి.) భయపెట్టు, గద్దించు; కోపంతో మందలించు; రూపాం. గదిరిచ్చు.

గదిరిచ్చు : (స. క్రి.) చూ:- గదిరించు.

గదుమ : (వి.) చిబుకం; కోస్తా ప్రాంతంలో 'గడ్డం' అని వ్యవహారం.
గద్ద (కన్న.) రూపాం. గదువ(
గద్దువ > గదువ > గదుమ
''వెడలి గద్దువ మోవ వీడియంబులు చేసి''-కవి. ర. 4.94

గదువ(: (వి.) చూ:- గదుమ.
'వాడు గదువ(పట్టుకొని బతిమిలాడినాడు.'

గద్దగాడు : (వి.) దుష్టుడు; నిందార్హుడు

గద్మాయించు : (స. క్రి.) గదమాయించు.

-గనం : అంత, ఇంత, ఎంత అనే శబ్దాలపై ఎక్కువగా, గట్టిగా అనే అర్థాల్లో పదం. < ఘనం (సం)
'అంతగనం చెప్పినా వాడు చెప్పిన పని చేయలేదు.'
'వాణ్ణి ఎంతగనమని బతిమిలాడాలె!'

-గని : 'కాని' (but) అనే అర్థంలో వాడబడే పదం.
'ఆయన రాడు గని నువ్వు వస్తావో లేదో చెప్పు'.

గన్ని : (వి; బహు) అన్ని; × గిన్ని
'ఒక్కసారి గన్ని పనులు చెప్పితే ఎట్లా'?

గన్సట్ : (వి.) బాజా, భజంత్రీలు మొ॥

గప్పాలు : (వి; అ. దే; ని. బహు) ప్రగల్భాలు, అధిక ప్రసంగాలు, కోతలు < గప్పే (ఉ)

గప్పాలుకొట్టు : (అ. క్రి.) ప్రగల్భాలు పలుకు.

గప్పుడు : అప్పుడు; × గిప్పుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గయబ్‌అగు : (అ. క్రి.) 1. తప్పిపోవు, కనిపించకుండా పోవు < గాయబ్ (ఉ.)

'పర్సు నిమిషంలో గయబై పోయింది'.

గయి : (వి.) 1. వెదురుబొంగు; 2. గుహ ; గవి (కన్న.)

గయికట్టె : (వి.) వెదురుగడ, వెదురుబొంగు

గరం : (విశ; అ. దే.) 1. వేడియైన 2. (వి.) వేడి; కోపం.

1. గరంచాయ, గరంనీళ్లు మొ॥

2. ఆఫీసర్ గరంమీద ఉన్నాడు.

గరమగు : (అ. క్రి.) 1, వేడియగు, 2) కోపించు.

'పాలు ఇంకా గరం కాలేదు'.

'ఆలస్యంగా పోయేసరికి ఆఫీసరు గరమైనాడు.'

గరంమసా(ల)లా : (వి; అ. దే.) కూరల్లో వేసే కొన్ని మసాలా దినుసుల పొడి.

గర్జు : (వి; అ. దే.) అవసరం, అక్కర, అగత్యం < గరజ్ (ఉ)

'గర్జు ఉంటే వాడే వస్తాడు.!

గర్జె : (వి.) ఒకానొక తియ్యటి తినుబండారం, కజ్జకాయ.

గర్ర : (వి.) గర్వం, టెక్కు, పొగరు.

''వానికి ఏం లేకున్నా గర్ర ఎక్కువ.''

-గల : దాదాపు, ఇంచుమించు అనే అర్థంలో సంఖ్యా వాచకపదాలపై చేరే పదం; పదిగల, ఇరవైగల మొ॥ రూపాం:- గల్ల.

గలుమ : (వి.) గుమ్మం, ఇంటిద్వారం; రూపాం. గల్మ.

గలుమట్ల : గలుమ శబ్దానికి సప్తమ్యేకవచనరూపం.

'వాడు గలుమట్లనే ఉన్నాడు. లోపలికి వస్తులేదు.'

గలుమల్ల : గలుమశబ్దానికి సప్తమ్యేకవచన రూపం. చూ;- గలుమట్ల.

గల్మ : (వి) చూ:- గలుమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

-గల్ల[1] : చూ:- గల.

-గల్ల[2] : (విశ.) కలిగిన, కల < కల ;
బుద్ధిగల్ల మనిషి; డబ్బుగల్లవాడు మొ॥

గల్ల[3] : (వి;) 1. ధాన్యం. 2. చొక్కాకాలర్, 3. మెడ
రూపాం. గల్లా.
1. ఆయన దగ్గర పుట్లకొద్ది గల్ల ఉంది.
2. గల్ల పట్టుకొని లాగినాడు.

గ(ల్లా)ల్లపెట్టె : (వి.) దుకాణంలో డబ్బులు పెట్టుకునే చిన్న అరలుగల పెట్టె;
రూపాం:- గల్లాపెట్టె

గల్లా : (వి.) చూ:- గల్ల[3]

గ(ల్లి)ల్లీ : (వి; అ. దే.) సందు.

గవా : (వి; అ. దే.) సాక్షి.

గవురిబోగులు : (వి; బహు.) ఒకరకం వడ్లు.

గసాలు : (వి; ని. బహు.) గసగసాలు < ఖష్‌ఖష్ (పర్శి.)

గసుంట : అటుపక్కకు < అసుంట; × గిసుంట

గసుంటి : అటువంటి < అసుంటి; × గిసుంటి

గస్పి : (వి.) నూనె, నెయ్యి మొ॥ వాటిలో అడుగున పేరే మడ్డి

గా

-గాంక : 'కనుక' అనే శబ్దానికి రూపాంతరం.
"నేను గాంక ఆ పని చేసినాను. ఇంకెవ్వరూ చేయలేరు".

గా[1] : (విశ) ఆ; గా పుస్తకం, గా ఊరు మొ॥ × గీ

గాజంగి : (వి.) ఒకరకం చెట్టు, రక్కసచెట్టు.

గాడంగ : అక్కడంగ, అక్కడినుండి < ఆడంగ; × గీడంగ.

గాడ : అక్కడ < ఆడ; × గీడ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాడి : (వి; అ. దే.) రైలుబండి.

గాడికి : అక్కడికి < ఆడికి; × గీడికి.

గాడు : (వి.) వాడు; × గీడు

గాతచిర్రలు : (వి; బహు.) బండి కాడిరంధ్రాల్లో ఉంచే కర్రలు.

గాతు : (వి.) పొలం, చెలక మొ॥ వాటిమట్టూ తీసిన గుంత.

గామె : (వి.) ఆమె ; × గీమె.

గాయన : (వి.) ఆయన ; × గీయన

గాయిది : (విణ.) పనికిమాలిన, చెడ్డ; గాయిదోడు, గాయిదిపనులు మొ॥

గార : (వి.) బొక్కెన మొ॥ ఇనుపవస్తువులకు రంధ్రం పడినప్పుడు వేసే ఒకానొక పదార్థం.

గార్వం : (వి.) గారాబం.
'పిల్లలను ఎక్కువ గార్వం చేయకూడదు.'

గావర : (వి.) ఒళ్లు తిరుగుట.
'వాడు గావరొచ్చి పడిపోయినాడు.'

గావు : (వి.) ధాన్యం నిలువచేసుకునే పెద్ద మట్టికుండ

గాసం : (వి.) 1. ధాన్యం, తిండిగింజలు < గ్రాసం (సం)
2. ధాన్యరూపంలో ఇచ్చే జీతం.

ఓ

-గిటు : (క్రి. విణ.) ఇటువైపు < ఇటు; × గటు

-గిట్ల : (క్రి. విణ.) 1. ఈ విధంగా < ఇట్ల; × గట్ల
2. సంభావనార్థంలో నామవాచకాలపై చేరే పదం.
ఆయనగిట్ల (ఆయనగనుక), ఇక్కడగిట్ల (ఇక్కడ గనుక) మొ॥

-గిన: సంభావనార్థంలో నామవాచకాలపై చేరే పదం; నేనుగిన (నేను గనుక), ఇప్పుడు గిన (ఇప్పుడు గనుక) మొ॥ చూ:- గిట్ల [2].

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గిన్ని : (వి) ఇన్ని, పదాదిలో గకారాగమం; × గన్ని.

గిప్పుడు : ఇప్పుడు; పదాదిలో గకారాగమం; గప్పుడు

గిరక : (వి) బావిలోని నీరు చేదటానికి ఉపయోగించే చక్రం, గిలక.

గిరఫ్దార్ : (వి; అ. దే.) ముట్టడి, బంధనం, arrest < గిరఫ్దార్ (ఉర్దూ)

గిరా(కీ)కి : (వి; అ. దే.) డిమాండ్.
ఎండకాలంలో చల్లని పానీయాలకు గిరాకి ఎక్కువ; అధికమైన, ప్రియమైన అని శ. ర.

గిరాకులు : గిరాకికి బహు. రూపం.

-గిరి[1] : (అ. దే.) భావార్థంలో చేరే ప్రత్యయం. పటేల్ గిరి, పట్వారీగిరి, గుండాగిరి మొ॥

గిరి : (వి.) అవధిగా గీసే గీత, నియమం, ఆజ్ఞ.

గిరివి : (వి; అ. దే.) కుదువపెట్టటం, తాకట్టుపెట్టటం. రూపాం. గిర్వి; గిరవు
'వాడు భూమి గిరివిపెట్టి అప్పు తెచ్చుకున్నాడు.'

గిరువు : (వి.) చూ:- గిరివి.

గిర్క : (వి) చూ:- గిరక

గిర్దావర్ : (వి; అ. దే.) రెవిన్యూ అధికారి, రెవిన్యూ ఇన్స్పెక్టర్.

గి(ర్నీ)ర్ని : (వి; అ. దే.) పిండి, బియ్యం మొ॥ పట్టే మర; పిండిగిర్ని, వడ్లగిర్ని, కారంగిర్ని మొ॥

గిర్ర : (వి.) బండి మొ॥ వాటి చక్రం. రూపాం. గిల్ల.

గిలక : బావినుండి నీళ్లు చేదటానికి పైన అడ్డంగా వేసిన మానుపై బిగించిన గిర్ర.

గిలావు : (వి.) గోడలకు సున్నంతో కానీ, సిమెంటుతో కానీ వేసే పూత,

గిలాస : (వి; అ. దే.) గ్లాసు; చూ : జాంబు

గిల్ల : (వి.) బండి మొ॥వాటి చక్రం. చూ : గిర్ర.

గిల్లి : (వి.)చిర్రగోనె ఆటలో వాడే చిన్న కర్రముక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గిల్లిదండు : (వి.) ఒకవిధమైన ఆట, చిర్రగోనె ఆట.

గిసుంట : (క్రి. విశ.) ఇటువైపు

గిసుంటి : (విశ.) ఇటువంటి

గీ

గీ : (విశ.) ఈ; గీ పుస్తకం, గీ ఊరు మొ॥

గీటు : (వి.) గీత.

గీడంగ : (క్రి. విశ.) ఇక్కడినుండి.

గీడ : (అవ్య.) ఇక్కడ

గీడికి : ఇక్కడికి < ఈడికి

గీతకాడు : (వి.) కల్లు చక్కగా గీసేవాడు.

గీర : (వి.) గీత, రేఖ

గు

గుంగురుజుట్టు : (వి.) ఉంగరాల జుట్టు

గుంజ : (వి.) పందిరికి స్తంభంగా ఉపయోగపడే పొడుగు కర్ర.

గుంజగాడు : (వి.) పురుష నిందలో వాడబడే పదం, పనికిరానివాడు; గుంజగానికి చెప్పేదేంది ?

గుంజమ్మ : (వి.) స్త్రీనిందలో వాడబడే పదం; పనికి రానిది. గుంజమ్మకు ఏంది చెప్పేది ?

గుంజు : (స. క్రి;) (అ. క్రి.) లాగు.

"వాణ్ణి ఇక్కడికి గుంజుకొని రా"

"కాళ్లు బాగా గుంజుతున్నాయి".

"ఆ డాక్టరు డబ్బు బాగా గుంజుతాడు"

గుంజుకొను : (స. క్రి.) బలాత్కారంతో లాక్కొను

గుంజులాడు : (స. క్రి.) స్త్రీని బలాత్కరించు (అ. క్రి.) ఒకవస్తువు కోసం ఇద్దరు పోట్లాడుకొను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గుంజాయిష్ : (వి; అ. దే.) అవకాశం < గుంజాయిష్ (ఉ.) రూపాం. గుంజాయిషీ

గుంజాయి(షీ)షి : (వి; అ. దే.) చూ;- గుంజాయిష్

గుంజిప్ప : (వి.) మట్టితో చేసిన చిప్ప; ఇందులో తొక్కు (పచ్చడి) నూరు కుంటారు.

గుంట : (వి.) భూపరిమాణ వాచకం; ఎటూ పదకొండు గజాల కొలత ఉన్న చచ్చౌకపు నేల; ఎకరానికి నలభై గుంటలు

-గుంట : (అవ్య.) గుండా, ద్వారా.
ఆ రోడ్డు గుంట పోతే తొందరగా పోవచ్చు.
దొంగ దిడ్డిగుంట లోపలికి వచ్చినాడు.'

గుంటగల్జెరు : (వి.) ఒకరకమైన ఆకుమొక్క.

గుంటుక : (వి.) దున్ని విత్తులు చల్లిన తరువాత నేలను సరిచేసే పనిముట్టు < గుంటక.

గుండి : (వి.) చిన్న మూతిగల ఇత్తడి పాత్ర.

గుండిగె : (వి) గొంతు.

గుండిదారం : (వి.) జమిలిదారం

గుండుదారం : ఇండ్లు కట్టేప్పుడు మేస్త్రీలు ఉపయోగించే దారం.

గుజ్రాయించు : (అ. క్రి; అ. దే.) గడచు < గుజర్నా (ఉ)

గుండురుమాలు : (వి.) తలకు చుట్టుకునే పాగా

గుటాటి : (విణ.) రెడ్లలో ఒక తెగ. రూపాం. గుడాటి × మొటాటి

గుడాటి : (విణ.) చూ:- గుటాటి

గుశాలు : (వి; ని. బహు.) గుగ్గిళ్లు

గుడ్డపేగు : (వి.) గుడ్డపేలిక.

గుడ్డెలుగు : (వి.) ఎలుగుబంటు; రూపాం. గుడ్డేలుగు

గుడ్డేలుగు : (వి.) చూ:- గుడ్డెలుగు.

గుత్తి[1] : (వి.) పప్పు రుబ్బే గుండ్రని కొయ్యచిప్ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గుత్తి² : (వి.) గీతపనివాళ్లు తాటిచెట్టు, ఈతచెట్టు ఎక్కేప్పుడు కాళ్ళకు వేసుకునేది.

గుత్తిపుల్ల : (వి.) చెవికి ధరించే ఆభరణవిశేషం.

గుతుప : (వి.) దుడ్డుకర్ర; రూపాం. గుత్ప.

గుతుపకట్టె : (వి.) దుడ్డుకర్ర; రూపాం. గుత్పకట్టె.

గుత్ప : (వి) చూ:- గుతుప

గుత్పకట్టె :- (వి.) చూ:- గుతుపకట్టె,

గునుగు : (అ. క్రి.) గొణగు

గునుగుకూర : (వి.) ఒకరకం ఆకుకూర.

గుమానం : (వి.) అనుమానం < గుమాన్ (మరా)

గుమ్మి : (వి.) ధాన్యం నిలువ ఉంచుకోవటానికి ఉపయోగించుకొనే తడకలబుట్ట.

గుమ్మడిదార్లు : (వి; బహు.) శరీరంమీద ముండ్లు ఉండే ఒకరకం చేపలు.

గురిగి : (వి.) చిన్న మట్టిపాత్ర; పాలగురిగి, నేతిగురిగి, పెరుగుగురిగి మొ॥ ఆడపడుచులు అడుకునే చిన్న పిడత అని శ. ర.

గురుకు : (వి.) శ్లేష్మాన్ని అవరోధించటంవల్ల కలిగే ధ్వని.

గుర్జె : (వి.) ఒకరకం చేప; కొరశ

గుర్తుపట్టు : (స. క్రి.) గుర్తించు.

గుర్రాలు : (వి; బహు.) ద్వారబంధం (తలుపు, కిటికీల చౌకోటు) పై భాగంలో రెండు మూలల్లో ముందువచ్చేట్లు బిగింపపడిన కొయ్యలు.

గులాం : (వి; అ. దే.) సేవకుడు.

గులాంగిరి : (వి; అ. దే.) సేవకత్వం

గులాపోడు : (వి.) సేవకుడు.

"నీకు నేను గులాపోణ్ణి అనుకుంటున్నావా?"

గులుగులుచేయు : (స. క్రి.) గిలిగింతపెట్టు

గులుగులుపెట్టు : (స. క్రి.) గిలిగింతపెట్టు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గులేరు : (వి.) పక్షులను కొట్టడానికి ఉపయోగించే సాధనం. ఇది Y ఆకారంలో ఉంటుంది. ఇందులో రాళ్లు ఉంచి పక్షులను కొడతారు.

గువ్వ : చెవిగూబ

గుసాయించు : (అ. క్రి; అ. దే.) చొచ్చుకొని లోపలికిపోవు < ఘుస్నా (ఉ.)

గూ

గూజు : (వి.) ఈత మొ॥ చెట్ల గుజ్జు

గూద : (వి.) చెప్పుపైకప్పు కొన

గూదగాడు : (వి.) నిందార్థంలో వాడబడే పదం
గూదగానికి చెప్పేదేంది ? గూదగాణ్ని అడిగేదేంది ?

గె

గెచ్చ : (వి.) ఒకరకం చేప

గెదుము : (స. క్రి.) పశువులను అదలించు లేక పరుగెత్తించు,
"నిద్దుర బోయెటి సింగమున్గెదిమినట్టు'-తాలాంక. IV-255
"కాతెనుబోతులంగెదిమి"-క్షత్ర. II. 20
"మృత్యువున్ గెదుమంగా(గల" సీతావి.I-103

గెర : (వి.) భూమిపై హద్దుగా గీసిన గీత చూ:- బెర 'గెఱ వ్రాసి మాయ నంగీకరించినభంగి వసనంబు గట్టక వచ్చువాని"-భాగ. 1.516

గెరాయించు : (స. క్రి; అ. దే.) ముట్టడించు < ఘేర్నా (ఉ)
'మిలిటరీవాళ్ల ఊరిని గెరాయించినారు'.

గే

గేగులు : (వి. బహు.) తాటికాయ ముట్టిలో నుండి వచ్చే మొలకలు. వీటిని కాల్చుకొని తింటారు.

గేర్ : (వి.) ఒళ్లు తిరుగుట, స్పృహ తప్పుట ; దీనికి వచ్చు ధాతువుతో మాత్రమే ప్రయోగం. వ్యస్తంగా ప్రయోగం లేదు.
'వాడు గేరొచ్చి పడిపోయినాడు.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గై

గైరాజర్ : (విణ; అ. దే.) అనుపస్థితుడు, absent < గైర్‌హాజర్ (ఉ)

గైరిబోగులు : (వి; బహు.) ఒకరకం వడ్లు రూపాం. గౌరిబోగులు.

గొ

గొట్టు : (విణ.) కఠినమైన; విద్యావిషయంలోనే దీనికి ప్రయోగం; గొట్టు పద్యం, గొట్టుపాఠం; ఈ పాఠం చాలా గొట్టుగా ఉన్నది. ఈ పద్యం చాలా గొట్టుగా ఉన్నది.

గొట్టెకాయ : (వి.) పక్వానికి రాని పచ్చికాయ, కసుగాయ.

గొట్టెబియ్యం : (వి) కొంచెం ఎట్టిగా ఉండే బియ్యం. రూపాం. గొట్టెలు.

గొట్టెలు : (వి; బహు.) చూ:- గొట్టె బియ్యం.

గొడ్డుగోద : (వి.) పశువులు అనే అర్థంలో వాడబడే జంట పదం.

గొడ్లు : (వి; బహు.) పశువులు.

గొర : (వి) ప్రయోజనం, ఉపయోగం < కొర; నఞర్థయుక్తంగానే దీనికి ప్రయోగం.

'వాడు నయాపైసకు గొరగాడు.'

గొరగొర : (అవ్య.) లాగుట యందగు ధ్వన్యనుకరణ శబ్దం.

గొర్లు : (వి; బహు.) గొర్రెలు; రూపాం. గొఱ్ఱలు

గొల : (వి.) పండ్లు మొ॥వాటి గెల.

"తొలి గుబ్బలిఁ గొండ గోఁగుపూ; గొల యలరించెనాఁ బొడిచెఁగోకన దాపుఁడు పాటలద్యుతిన్". పారి. 2-69

గొఱ్ఱలు : (వి; బహు.) గొఱ్ఱెలు; 'గొర్లు' అనే రూపంలో వర్ణవ్యత్యయంచే ఏర్పడిన రూపం.

గొల్లిగాడు : (వి) నిందార్థంలో వాడబడే పదం.

గొళ్లెం : (వి.) బేడెం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గో

గోండ్రుకప్ప : (వి.) పెద్దకప్ప.

గోందు : (వి; అ. దే.) జిగురు, బంక < గోంద్ (ఉ.)

-గో : పిల్లగాడు, పోరగాడు మొ॥ వాటిలోని 'గాడు' అనే దానికి సంబోధన రూపం; పిల్లగో, పోరగో మొ॥ చూ:- గా

గోకరకాయ : (వి.) గోరుచిక్కుడుకాయ

గోకర్ణం : (వి.) చారు, చల్ల మొ॥ వాటిని వడ్డించటానికి ఉపయోగించే పాత్ర.

గోకుడు : (వి.) గజ్జి, తామర.

గోచారం : (వి) సూర్యాది గ్రహాల సంచారం. < గ్రహచారం,

గోటి: (వి.) పిల్లలు ఆడుకునే గుండ్రని గాజు వస్తువు

గోటీలాట : (వి.) గోటీలతో ఆడుకునే ఆట

గోదలు : (వి; బహు). పశువులు; గోద = ఎద్దు అని శ. ర.

గోరంగాల : నిందార్థంలో వాడబడే పదబంధం. వాని గోరంగాల మొ॥

గోరుగల్లు : (వి) గోర్లు తీసే పనిముట్టు.
"గోళ్ళను పుప్పించుకొను గోరుగండ్లు" (పండి. II-322 పుట)

గోర్కదంతం :- (వి) సోది, అనవసరమైన విషయం
"ఈ గోర్కదంతమంతా చెప్పి నన్ను విసిగించకు"

గోర్కొయ్యలు : (వి; బహు.) తెల్లవారు జామున పొడిచే నక్షత్రాలు.

గోర్జం : (వి) గోరోచనమనే దినుసు; రూపాం. గోర్జెం.

గోర్జెం : (వి.) చూ:- గోర్జం

గోల్ : (విఇ. అ. దే.) గుండ్రని.

గోలించు : (ప్రే. క్రి.) నూనెలో వేపు.

గో(లీ)లి : (వి; అ. దే.) 1. మందుమాత్ర. 2. పిల్లలు ఆడుకునే గుండ్రని గాజు వస్తువు.

గోలీలాట : (వి.) గోలీ తో ఆడుకునే ఆట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గోలు : (అ. క్రి.) నూనెలో వేగు.
'గోలిన వేరుసెనగలు రుచిగా ఉంటాయి.'

గోలెం : (వి) మూత వెడల్పు గల పెద్ద మట్టి తొట్టి; దీనిలో నీళ్లు నిలువ చేసుకుంటారు.

-గోలె : 1. పూట, నాడు అనే అర్థాల్లో వాడబడే పదం. అనిష్టార్థ సూచనలో దీనికి ప్రయోగం.
'వాడు పండుగ గోలె దెబ్బలు తిన్నాడు.'
2. సమయ వాచక శబ్దాలపై 'నుండి' అనే అర్థంలో చేరే పంచమీ భక్తి ప్రత్యయం. ఇది 'కోలెన్' అనే ప్రాచీన ప్రత్యయానికి రూపాంతరం.
'పది దినాలగోలె చెపుతున్నాను. ఐనా వాడు వినటం లేదు'.

గోస : (వి) బాధ. < ఘోష (సం)
'వాని గోస చూడలేక పోతున్నాను.'

గోసపడు : (అ. క్రి.) బాధపడు.

గోసపుచ్చుకొను : (ప్రే. క్రి.) బాధించు, అవస్థపెట్టు.
''వాణ్ణి ఎందుకు ఆ విధంగా గోస పుచ్చుకుంటున్నావు', ''పేదవాళ్ళను గోసపుచ్చుకోవటం పాపం''.

గోసపెట్టు : (ప్రే. క్రి.) బాధించు, అవస్థపెట్టు

గౌ

గౌర : (వి.) నూనె మొ॥ ద్రవపదార్థాలను వడబోసే సాధనం.

గౌరిబోగులు : (వి. బహు.) ఒకరకం వడ్లు; రూపాం. గైరిబోగులు. గౌరి భోగాలు అని మాం. వృ ప. కో. (వ్యవసాయం) పుట. 311

గౌంసెన : (వి) మెత్తలు, పరుపులు మొ॥వాటికి పైన తొడిగే గుడ్డ. మెత్త గౌంసెన, పరుపుగౌంసెన మొ॥

గ్యా

గ్యారా(న)నా : (వి; అ. దే.) పదకొండణాలు.
గ్యారహ్+ఆనే (ఉ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గ్యాస్‌నూనె : (వి.) కిరసనాయిల్ < గ్యాస్‌కా తేల్ (ఉ)

చ

చంటిపిల్ల : (వి.) చిన్న ఆడశిశువు; చనుబాలు తాగే ఆడశిశువు.

చంటిది : (వి.) చిన్న ఆడశిశువు.

చంటిపిల్లగాడు : (వి) చిన్న మగశిశువు.

చంటోడు : (వి.) చిన్న మగశిశువు.

చందమామ : (వి.) ఒకరకం చేప

చట్న : (క్రి. విణ.) తటాలున; వెంటనే, తొందరగా

చప్ప : (వి.) మేక, గొఱ్ఱె-వీటి కోసిన తొడ భాగం; వెనుక చప్ప, ముందు చప్ప ; రూపాం. సప్ప.

చమురుకాకి : (వి) ఒకరకం కాకి.

చరుచు : (స. క్రి.) 1. చేతితో గట్టిగా కొట్టు.
'నాలుగు చరిస్తే వాడే తోవకొస్తాడు.'
2. మొక్కపోయిన కత్తి మొ॥ వాటిని పదను చేయు.

చలువ : (వి.) ఇస్త్రీ, iorning; చలువ బట్టలు మొ॥

చల్ల : (వి.) మజ్జిగ

చల్లబొట్టు : (వి) చల్ల.

చల్లమిరపకాయలు : (వి) ఉప్పుకలిపిన మజ్జిగలో ఊరబెట్టిన పచ్చిమిరప కాయలు ; ఉప్పుమిరప

చవితిపండుగ : (వి) వినాయక చవితి పండుగ

చవితిపీట : (వి) బంగారు ఆభరణాలు మొ॥ విలువైన వస్తువులు పెట్టుకొనే డబ్బా.

చా

చాటింపు : (వి) గ్రామాధికారులు చేసే ప్రకటన.

చా(నా)న : (విణ) చాల, ఎక్కువ.
పెండ్లికి చా(నా)న మంది వచ్చినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చానపోల : (వి.) చేపలుపట్టే ఒకరకం వల.

చాలు[1] : (వి.) 1 వంశానుగతమైన గుణం, తీరు.
2. పోలిక; తల్లిచాలు, తండ్రి చాలు. రూపాం:- సాలు.

చాలు[2] : (అను. క్రి.) నుజ్యంత క్రియలపై సామర్థ్యార్థంలో వచ్చే అనుబంధక్రియ.
ఈ పని నువ్వు చేయజాలవా?

చావుదల : (వి.) మరణ మాసన్నమైన కాలం. < చావుతల.
"చావుతలనైన నించుక సత్యవాక్య ముగ్గడింపర నీవన్న నూరకుండె"-
భోజ. V. 315

చు

చుండెలుక : (వి.) మూతి సన్నగా ఉండే విషపుటెలుక.

చుక్కపొడుచు : (అ. క్రి.) తెల్లవారు, వేకువగు.

చుట్టకుదురు : (వి.) గుండ్రటి అడుగు ఉన్న కుండలు లేదా పాత్రలు నిలవటానికి పెట్టే గుండ్రటి పరికరం.

చుట్టపక్కాలు : (వి.) బంధువులు, చుట్టాలు.
ఇక్కడ 'పక్క' శబ్దానికి అర్థం లేదు.

చుట్టపుచూపు : (వి.) ఎప్పుడో అరుదుగా కలిగే దర్శనం.

చుట్టబట్ట : (వి.) నెత్తిమీద బరువువస్తువులు పెట్టుకునేప్పుడు నెత్తికి నొప్పి కలుగకుండా ఉండటానికై పెట్టు... చుట్టగా చుట్టిన బట్ట.

చుట్టుపట్టు : చుట్టుముట్టు, చుట్టూత.

చుట్టుపట్లు : చుట్టుముట్టు; చుట్టూత

చుట్టుమట్టెలు : (వి; బహు.) ఒకరకం మట్టెలు.

చువ్వ : (వి) దబ్బడం వంటి పొడుగైన లోహసాధనం; రూపాం. సువ్వ.

చూ

చూపెట్టు : (ప్రే. క్రి.) చూపించు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చ

చక్కర్ : (వి; అ. దే.) 1, శోష, స్మృతి తప్పటం,
ఆయన చక్కరొచ్చి పడిపోయినాడు.
2. ఆందోళన, మానసికమైన దెబ్బ, ఇబ్బంది.
అయన ఇప్పుడు చాలా చక్కర్లలో ఉన్నాడు.

చటా(క్)కు : (వి; అ. దే.) పరిమాణ వాచకపదం, అర్ధపావులో సగం < ఛటాక్ (ఉ)

చడా(వ్)వు : (వి; అ. దే.) ఎత్తు < చడావ్
'ఆ ఇల్లు చాలా చడావ్ మీద ఉన్నది.'

చత్రంజి : (వి; అ. దే.) జంపుఖానా.

చపాయించు : (స. క్రి; అ. దే.) ముద్రింపించు.
పుస్తకాలు ఎన్ని చపాయించినావు ?

చమన్ : (వి; అ. దే.) ఉద్యానవనం, తోట.

చమ్కాయించు : (అ. క్రి; అ. దే.) ప్రకాశించు, తళతళమెరయు < చమక్నా (ఉ)

చర్రా : (వి; అ. దే.) సైకిల్ చక్రాలలో ఉండే చిన్న ఇనుపగుండు,

చా

చా(తా)త : 'అంకెలను, గుణించేప్పుడు, కూడేప్పుడు వచ్చిన సంఖ్యలో రెండు కానీ అంతకంటె ఎక్కువ కానీ అంకెలు ఉంటే చివరి సంఖ్యను వేసుకొని ముందు సంఖ్య(ల)ను పక్కకు వేసుకునేప్పుడు వాడబడే పదం; ఎనిమిది, ఎనిమిది పదహారు. కింద ఆరు చా(తా)త ఒక్కటి; ఎనిమిది ఎనుమదులు అరవైనాలుగు. కింద నాలుగు. చాత ఆరు.

చారా(నా)న : (వి; అ. దే.) నాలుగణాలు < చార్ + అనే (ఉ.)

చాల్‌అగు : అక్రి. (వి; అ. దే.) ప్రారంభమగు ;
"బళ్లి సిన్ననే చాల్‌ఐనవి".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాలూ : 1. (వి; అ. దే.) మోసం; అతి తెలివి.
'ఈ చాలూ నా దగ్గర పనికిరాదు.'
2. (విశే.) మోసగాడు.
'వాడు సామాన్యుడు కాడు. చాలూ మనిషి.' (వి)

చాల్బా(జీ)జి : (విశే. అ. దే.) మోసగాడు, (వి) మోసం.
1. వాడు చాలా చాల్బాజీ.
2. ఈ చాల్బాజీ నా దగ్గర చూపకు.

చి

చింగులు : (వి; బహు.) కుచ్చిళ్లు, మంగులు.
'చింగులు వారంగ సిక నమర్చె'-య. చ. IV. 100

చింతపూలు : (వి; బహు.) ఒకరకం వడ్లు

చికిని : (వి; అ. దే.) వండిన వక్కపొడి; చిక్కణి = పోక అని సూ. ఆం.ని.

-చిక్కి : వెనుక అనే పదానికి అనుబంధంగా చేర్చేపదం; వెనుక చిక్కి
''ఆ విషయం వెనుకచిక్కి చూద్దాం లే. ముందైతే ఇది కానివ్వు''.

చికుక్కతాళం : (వి.) చాలా మరలు ఉండే ఒకరకమైన తాళం.

చిటికారు : (వి.) చిటికెన వ్రేలుకూ, దాని ముందు వ్రేలుకూ మధ్యగా ఉండే చెప్పు పైకప్పు చర్మపు దారం.

చిటికెనేలు : (వి.) చిటికెనవ్రేలు.

చిట్టి : (వి) మిక్కిలి చిన్నదైన కొలపాత్ర.

చిట్టులువలు : (వి; బహు.) ఉలువలు, వేరుసెనగలు, పుట్నాలు, నువ్వులు మొ॥ వేయించిన తిను బండారం.

చిడాయించు : (స. క్రి; అ. దే.) హేళనచేయు < చిడానా (ఉ)
'స్కూల్లో వాణ్ని అందరు చిడాయిస్తుంటారు.'

చిడాయించుకొను : (అ. క్రి; అ. దే.) విసుగుకొను, విసుగుతో కోపానికి వచ్చు.
'చిన్నవిషయానికే ఆయన చిడాయించుకుంటాడు.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిత్తర : (వి.) ఒకరకం చేప.
'పక్కె చిత్తర నీరు పాపెర''-హం. విం. IV. 187

చిత్తాబొత్తా : కాయా? పండా అనుట

చిత్తు : (స. క్రి.) గొట్టంతో నీళ్లు ఎగజల్లు.
'హోళీనాడు జనం చిత్తుడు గొట్టాలతో రంగునీళ్లు చిత్తుకుంటారు'.

చిత్తుడుగొట్టం : (వి.) నీళ్లు చిత్తడానికి (ఎగజల్లడానికి) ఉపయోగించే గొట్టం.

చిత్తుబొత్తాట : (వి.) చిల్లర పైసతో ఆడే ఒక ఆట.

చిత్రపోవు : (అ. క్రి.) ఆశ్చర్యపడు.

చిన్నతనం : (వి.) అవమానం, న్యూనత.
'ఈ పని చేస్తే నీకు చిన్నతనం ఏమీ కాదు.'

చిన్నప్పుడు : చిన్నతనంలో, చిన్నగా ఉన్నప్పుడు.
'వాడు చిన్నప్పుడు చాలా కొంటెగా ఉండేవాడు'.

చిన్నమ్మ : (వి) పిన్ని, తల్లి చెల్లెలు లేదా చిన్నాయన భార్య.

చిన్నాయన : (వి) పినతండ్రి; రూపాం. చిన్నాయిన

చిన్నాయిన : (వి) పినతండ్రి. చూ:- చిన్నాయన

చిన్ని : (వి) పిన్ని, తల్లి చెల్లెలు లేదా చిన్నాయన భార్య,

చిప్కాయించు : (స. క్రి; అ. దే.) అతికించు.
'గోడలమీద సినిమా పోస్టర్లు చిప్కాయించినారు.'

చిప్పగొడ్డలి : (వి.) చిన్నచిన్న చెక్కలను పగుల గొట్టటానికి ఉపయోగించే పదనుగల గొడ్డలి.

చిమ్మనచీకటి : (వి.) గాఢాంధకారం.

చి(మ్నీ)మ్ని : (వి; అ. దే.) బుడ్డిదీపం.

చిరుతబత్తి : (వి.) గీతపనివాళ్లు పదునుకై కత్తులు నూరే చెక్క

చిర్రగోనె : (వి.) ఒక విధమైన పిల్లల ఆట; చూ:- గిల్లిదండు; చిల్లగోనె; గోడెబిళ్ళ.

చిలకొట్టు : (స. క్రి.) మజ్జిగ మొ॥ వాటిని చిలుకు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిలుకొయ్య : (వి.) గుడ్డలు మొ॥ తగిలించుకోవటానికై గోడకు అమర్చిన కొయ్య. రూపాం. చిలుక్కొయ్య. < చిలుక కొయ్య.

చిలుక్కొయ్య : (వి) చూ:- చిలుకొయ్య.

చి(ల్లా)ల్లకల్లం : చిందరపందర
'వస్తువులన్నీ చిల్లకల్లం చేసినారు.'

చిల్లరజనం : (వి) కూలినాలి చేసుకునే సామాన్యజనం

చిల్లరమనిషి : (వి.) గౌరవంలేని మనిషి

చిల్లి : (వి.) రంధ్రం, బొ(పొ)క్క, తూటు

చిల్లిగంటె : (వి.) బాణలిలోని పదార్థాలను దేవే చిల్లుల గరిటె, జల్లిగంటె

చిల్లెర : (వి.) loose money; నూరురూపాయల నోటు వేరే (Lane) ఉంది. చిల్లెర లేదు.

చిల్లెరజనం : (వి.) చూ:- చిల్లరజనం.

చిల్లెరమనిషి : (వి) చూ:- చిల్లరమనిషి

చీ

చీకటితోటి : చీకటి ఉండగా; తెల్లవారక ముందు; రూపాం:- చీకటితోసి
'వాడు చీకటితోటే లేచి బాయి దగ్గరకి పోయినాడు.'

చీకటితోని : చూ:- చీకటితోటి.

చీనిమూస : (వి.) వెండిని కరిగించటానికి ఉపయోగించే ఒకరకం పాత్ర.

చీపిరి : (వి.) చీపురు పొరక

చీపిరికట్ట : (వి) చీపురుకట్ట, పొరక్కట్ట

చీరబర : (వి) చాలా చిన్నగా ఉండే ఒకరకం చేప.

చీరె : (వి.) చీర

చు

చుక్తా : (అ. దే.) పూర్తిగా, బాకీ లేకుండా.
'బాకీ చుక్తా తీర్చేసినాను.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చుటాయించు : (స. క్రి; అ. దే.) వదలివేయు;
'మొదటి సినిమా 9 గంటలకు చుటాయిస్తారు.'

చూ

చూ(ర్)రు : (వి; అ. దే.) పొడి, చూర్ణం.

చె

చెంచెల్‌కూర : (వి.) ఒకరకం ఆకుకూర

చెండు : (వి.) బంతి, **Ball**

చెంపకాయ : (వి) చెంప; ఇక్కడ 'కాయ' అనే శబ్దానికి అర్థం లేదు; ఇట్లే తలకాయ, మెడకాయ, గుండెకాయ మొ॥ వాటిలో కూడా.

చెంపగడ్డ : (వి.) చెంపపై ఏర్పడే గడ్డ

చెంబట్క : (వి) మలం, పురీషం.

చెంబట్కపెట్టు : (అ. క్రి.) దొడ్డికిపెట్టు.
'చెంబట్కపెట్టి నాలుగు రోజులైంది. ఇంకా తగ్గలేదు.'

చెంబట్కపోవు : (అ. క్రి.) దొడ్డికిపోవు, బహిర్దిశకుపోవు < చెంబు పట్టుకపోవు.

చెక్క : (వి) ముక్క
'అద్దం కిందపడి చెక్కలైంది.'

చెక్కపేడు : (వి.) పెద్దమొద్దులను చిన్నచిన్న కట్టెలుగా కొడుతున్నప్పుడు పడే చిన్నముక్క.

చెక్కుడుసంచి : (వి.) స్త్రీలు డబ్బులు పెట్టుకునే సంచి. దీనిని నడుముకు చెక్కుకుంటారు.

చెట్టిరికెపాము : (వి) చెట్లమీద ఉండే తెల్లటి విషపుపాము

చెట్లపాదు : (వి.) తీగె పారే పొట్ల, కాకర, బీర మొ॥ వాటి పాదు.

చెడుదు : (వి.) చేతబడి.

చె(డ్డి)డ్డీ : (వి; అ. దే.) 1. మోకాళ్ళవరకు ఉండే లాగు.
2. underwear

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెద్దరి : (వి; అ. దే.) పక్కమీద పరచుకునే దుప్పటి.

చెద్దరు : (వి; అ. దే.) చూ:- చెద్దరి.

చెన్నంగిచెట్టు : (వి) ఒకరకం చెట్టు. దీని ఆకులు తంగెడాకులమాదిరిగా ఉంటవి. వీటి పచ్చడి విరేచనకారి.

చెమ్కాయించు : (అ. క్రి; అ. దే.) ప్రకాశించు < చమక్‌నా (ఉ).

చెమ్చా : (వి; అ. దే.) 1. Spoon; 2. ఒకరు చెప్పినట్లుగా వినేవాడు. నిందార్థంలోనే దీనికి వాడుక.

చెమ్చాగిరి : (వి; అ. దే.) మరీ విధేయుడుగా ఉండటం. నిందార్థంలోనే దీనికి ప్రయోగం.

చెమ్మకాయ : (వి) ఒకరకంకాయ

చెమ్మటాలగుడుగుడు : (వి.) చెడుగుడు. కబడ్డీ.

చెమ్మె : (వి) లోహంతో చేసిన పెద్ద దీపపు ప్రమిద.

చెయిసంచి : (వి.) చేతిసంచి.

చెయ్యిచ్చు : మోసం చేయు.

చెరిసగంరాత్రి : (వి) మధ్యరాత్రి

చెర్లు : (వి; బహు.) చెరువులు

చెలిమె : (వి.) చెలమె.

చెల్క : (వి.) వర్షాధారంతో పండే నేల, మెట్ట < చెలక

చెల్కపార : (వి) మట్టి తవ్వే పార

చెల్లె : (వి) చెల్లెలు.

చెవినబెట్టు : (స. క్రి.) శ్రద్ధగావిను, శ్రద్ధవహించు; రూపాం. చెవునబెట్టు 'నా మాటలు కొంచెం చెవినబెట్టు'

చెవునబెట్టు : (స. క్రి.) చూ:- చెవినబెట్టు

చెవులటికె : (వి.) రెండు వైపులా పట్టుకోవటానికి వీలుగా చెవుల ఆకారంలో ఉండే అంచులు గల వెడల్పు మట్టి పాత్ర. ఇందులో కూరలు వండు కుంటారు.

చెవులుదులుపు : (అ. క్రి.) నిర్లక్ష్యం చేయు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చే

చేంతాడు : (వి) బావిలో నీళ్లు చేదుకునే తాడు < చేదు + తాడు.

చేజేతుల : తానైతాను, స్వయంగా

చేటుగాలం : (వి.) చెడిపొయ్యేకాలం, వినాశకాలం.
"అతనికిఁజేయార్పవచ్చునే చేటుకాలమైనఁ బ్రతిస వట్టి"–భార. ద్రోణ. IV. 291

చేదబాయి : (వి) నీళ్లు చేదుకోవటానికి అనువైన బావి × దిగుడుబాయి, మోటబాయి.

చేరుతొట్టి : (వి) తాటి లేక ఈతచెట్టుకు కల్లు పడటానికి కట్టే తొట్టి.

చౌ

చౌంఁడ : (వి; అ. దే.) చర్మం, తోలు < చమ్డా (ఉ)

చౌకోటు : (వి.) ద్వారపు చట్టం, చౌకట్టు.

చౌదా(నా)న : (వి; అ. దే.) పద్నాలుగణాలు < చౌదహ+ఆనే (ఉ)

ఛ

ఛ(త్రీ)త్రి : (వి) గొడుగు < ఛత్రీ (ఉ)

ఛా

ఛా(తీ)తి : (వి; అ. దే.) రొమ్ము, వక్షఃస్థలం < ఛాతీ (ఉ)

ఛె

ఛె(డీ)డి : (వి; అ. దే.) సన్నని బెత్తం < ఛడీ (ఉ)

జ

జంగ : (వి) అంగ, కాలు కొలది వేసిన అడుగు కొలత. < జంఘా (సం.)

జంగు : (వి; అ. దే.) తుప్పు < జంగ్ (ఉ)

జంగుతిను : (అ. క్రి.) తుప్పుపట్టు

జంగుపట్టు : (అ. క్రి.) తుప్పుపట్టు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జగిలి : (వి ఔప.) ఇంటిలోపలి ముందుభాగం, వసారా.
జగుడం : (వి) జగడం, వివాదం. < జగడం.
జడుసుకొను : (అ. క్రి.) భయపడు, అదిరిపడు.
జనుకు : (అ. క్రి.) భయపడు, జంకు
'ఎనుబోతు వానకు జనుకునా యింతైన' వేము. 24
జప్తు : (వి; అ. దే) స్వాధీనం చేసుకోవటం < జబ్త్ (ఉ)
జబ్బ[1] **:** (వి) రెట్ట, భుజం.
'దెబ్బ తాకి జబ్బంతా నొప్పి పెట్టింది'.
జబ్బ[2] **:** (వి) లోహపు తట్టి.
జబ్బు : (విణ; అ. దే.) 1. మందకొడి < జబున్ (పర్షి)
'ఈయేడు వ్యాపారం కొంచెం జబ్బుగానే ఉంది'.
జమఅగు : (అ. క్రి.) 1. ఒక్కచోట చేరు.
'పిల్లలందరు ఒకచోట జమ ఐనారు'.
2. డబ్బు పోగగు.
డబ్బు పూర్తిగా జమకాలేదు.
3. కట్టిన డబ్బు లెక్కలో చేరు.
'నేనిచ్చిన డబ్బు లెక్కలో జమ ఐందా? చూడండి'.
జ(మా)మఖర్చులు : (వి; బహు.) ఆదాయవ్యయాలు.
జమచేయు : (ప్రే. క్రి.) 1. ఒక్కచోట చేర్చు 2. డబ్బు పోగుచేయు.
3. కట్టిన డబ్బు లెక్కలో చేర్చు. చూ:- జమఅగు.
జమనత్ : (వి; అ. దే.) పూచీకత్తు, surety < జమానత్ (ఉ) రూపాం. జమానత్.
జమానత్ : (వి; అ. దే.) చూ:- జమనత్.
జమిలిదారం : (వి) రెండు దారాలు కలిసిన దారం.
జమిలిపోగు : (వి) చూ:- జమిలిదారం.
జమ్మికిందిరాత : (వి;) ఆధారంలేని రాత, ఉపయోగంలేని రాత.
జమ్మికిపోవు : (అ. క్రి.) దసరా పండుగరోజు జమ్మిచెట్టు దర్శనం కోసం పోవు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జరిగిపోవు : (అ. క్రి.) మరణించు.
'ఆయన జరిగిపోయి నెల రోజులైంది !'.

జరియా : (అవ్య; అ. దే.) పక్షాన, ద్వారా.
'నువ్వు ఎవరి జరియా వచ్చినావు?'

జరూర్ : (క్రి. విశ.) తప్పక; అవశ్యం
'మీరు చెప్పిన పని జరూర్ (గ) చేస్తాను'.

జల : (వి.) ఊట; ఏటిలోను, బావిలోను ఊరే నీరు; రూపాం. జెల.

జలగడుగు : (స. క్రి.) ఏమీ మిగులకుండా ఖర్చుచేయు.
'బిడ్డపెండ్లి చేసి జలగడుక్కున్నామనుకోండి'.

జలదరం : (వి.) కంపం, భీతి.
జలదరంబరిమానసంబులఁబొడమ
జలదంబుఁబూరించెఁ జక్రాయుధుండు''-ద్వి. భాగ.

జలపరించు : (స. క్రి.) తిట్టు; కొట్టు

జల్లిగంటె : (వి) నూనెనుండి దేవే చిల్లులగంటె

జల్లుగొట్టు : (అ. క్రి. వాన చినుకులు పక్కవాటుగా ఇంటిలో పడు.

జవ : (వి.) 1, చలి. 2. బలం. సత్తువ.

జవగొట్టు : (అ. క్రి.) చల్లని గాలి వీచు.

జవపెట్టు : (అ క్రి.) చలిపెట్టు.

జా

జాయిజా : (వి; అ. దే.) చార్జి ఇవ్వటం

జాయిజాత్ : (వి; అ. దే.) భూములు. ఇండ్లు మొ॥ ఆస్తి.

జారుడుబండ : (వి.) కిందికి జారుతూ ఆడుకునే పెద్ద రాతిబండ.

జాలాడు : (వి; ఔప.) పాత్రలు మొ॥కడిగే చోటు. స్నానాలు చేసే చోటు; రూపాం :- జాలారు.

జాలారు : (వి; ఔప.) చూ:- జాలాడు.

జాలె : (వి.) బొంగరానికి చుట్టే తాడు.

జు

జుంపాలు : (వి; ని. బహు.) పొడుగ్గా పెంచుకున్న జుట్టు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
Forwarded free of cost and with the compliments of the Department of Education, Government of India New Delhi.

జుట్టు : (వి;) ప్రతి ఒక్కవ్యక్తి; 'కు' వర్ణకాంతంగానే దీనికి ప్రయోగం.
'జుట్టుకు పదిరూపాయలు వసూలుచేయండి.'

జుదాయించు : (ప్రే. క్రి; అ. దే.) కలుపు, అమర్చు < జుదానా (ఉ)

జుమ్లా : (వి; అ. దే.) మొత్తం < జుమ్లా (ఉ)
'జుమ్లా ఎంత ఖర్చైందో చూడు'.

జుర్మా(న)నా : (వి; అ. దే.) దండుగ; డబ్బు రూపంలో వేసే శిక్ష. రూపాం. జుల్మానా < జుర్మానా (ఉ.)

జులా(బ్)బు : (వి; అ. దే.) భేదులు, విరేచనం < జులాబ్ (ఉ.)
'వాడీరోజు జులాబుకు తీసుకున్నాడు'.

జులుం : (వి; అ. దే.) బలవంతం, బలాత్కారం, అన్యాయమైన అధికారం, అత్యాచారం. 'పోలీసు జులుం నశించాలె'.

జులూస్ : (వి; అ. దే.) ఊరేగింపు.

జుల్మా(న)నా : (వి; అ. దే.) చూ:- జుర్మానా

జూ

జూద : (వి.) చేపలుపట్టే ఒకరకం వల.

జొ

జొరబడు : (అ. క్రి.) చొరబడు, ప్రవేశించు.

జో

జోకం : (వి.) నష్టం, హాని. 'నీ డబ్బుకు జోకమేమీ ఉండదు.'

జోకిచ్చు : (స. క్రి.) తూనికవేయించు.

జోకు : (స. క్రి.) తూనికవేయు.

జో(డి)డీ : (వి.) జత, జంట.

జోపు : (స. క్రి.) ఈగలు మొ॥వాటిని చేతులతో తొలగించు

జౌ

జౌకు : (వి.) లేమ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జౌకెక్కు : (అ. క్రి.) తేమతో తడియు.
'ముసురు పడి గోడంతా జౌకెక్కింది.'

జౌడం : (వి) జగడం ; రూపాం. జగుడం.

జ

జం(ఖా)బాలు : (వి; ని. బహు.) ప్రగల్భాలు, ఎచ్చులు.

జడపత్తి : పొడవైన నల్లనిగింజల వరుసకు అతుక్కొని ఉండే పత్తి, జందేల పత్తి.

జబర్ద(స్తీ)స్తి : (వి; అ. దే.) బలవంతం.

జబర్దస్తు : (విణ; అ. దే.) 1, బలిష్ఠుడు.
'ఆయన జబర్దస్తుగ ఉన్నాడు'.
2) మిక్కుటం, ఎక్కువ.
'ఆయన జబర్దస్తుగ తింటాడు'.

జమాయించు : (స. క్రి.) ఒకచోట వరుసగా పెట్టు.
'పుస్తకాలన్నీ చక్కగా జమాయించు.'

జ(ల్దీ)ల్ది : 1. (వి; అ. దే.) తొందర 2. (క్రి. విణ.) తొందరగా
1. జల్ది ఏమీ లేదు. 2. జల్ది వచ్చేసెయ్యి.

జా

జాంబు : (వి; అ. దే.) లోహపుగ్లాసు; < జామ్ (ఉ)

జాగ : (వి; అ. దే.) స్థలం, చోటు < జగహ్ (ఉ)

జాడుకట్టు : (వి) పొరకకట్ట. < జాడ్ (ఉ)

జాడుకొట్టు : (స. క్రి.) ఊడ్చు, పొరకతో శుభ్రం చేయు < జాడూమార్నా (ఉ)

జాన్తా నై : 'అదంతా నాకేం తెలియదు' అని నిరాదరణతో పలికే ఉర్దూ వాక్యం.

జి

జికిరి : (వి; అ. దే.) సంబంధం < జికర్ (ఉ) రూపాం:- జిక్రి.
'నా జికిరి నీకెందుకు?'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జి(క్రీ)క్రి : (వి; అ. దే.) చూ:- జికిరి
జిట్టగువ్వ : (వి.) చిన్నగువ్వ × పెదగువ్వ.
జిట్టెనేలు : (వి.) చిటికెనవ్రేలు
జితాయించు : (స. క్రి; అ. దే.) గెలుచు, జయించు.
'క్రికెట్‌లో ఇండియా జితాయించింది.'
జిద్దు : (వి; అ. దే.) మొండితనం, మారాం
'వానికి జిద్దెక్కువ; వాడు జిద్దుమనిషి.'
జిమ్మ : (వి.) బాధ్యత.
'ఈ పని జిమ్మ నీదే!'
జిమ్మేదార్ : (వి; అ. దే.) బాధ్యుడు.
జిమ్మేదారి : (వి; అ. దే.) బాధ్యత.
జిర్రపురుగు : (వి.) బొద్దింకపురుగు; రూపాం: జిల్లపురుగు.
జిల్మాయిగాడు : (వి.) ఒకరకం పిట్ట
జిల్లపురుగు : (వి.) చూ:- జిర్రపురుగు
జివాలు : (వి; ని. బహు.) గొర్రెలు
జివ్వు : (స. క్రి.) ఈతకట్టెలపై ఉండే బొడుపులను కత్తితో తీసివేయు.

జీ

జీతగాడు : (వి.) పాలేరు; నౌఖరు.
జీతముండు : (అ. క్రి.) ఒకరి దగ్గర నౌకరీ చేయు;
'నెలకు మూడు కుండలకు జీతమున్నాడు'.
జీవి : (వి) ప్రాణం.
"అయన జీవిపోయి రెండు గంటలైంది"
జీవి గుంజు : (అ. క్రి.) మనస్సు ఒకదానికై ఉత్కంఠపడు.
'ఆయనకు పిల్లలమీద జీవి గుంజుతుంది'.
జీవిలి : (వి.) చెవిలోని మలం.

జూ

జూటా : (విణ; అ. దే.) అసత్యమైన < ఝూటా (ఉ)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జె

జెగ్గలు : (వి; బహు.) తాటి లేదా ఈతచెట్ల మట్టలు కొట్టివేయగా మిగిలిన మట్ట మొదటి భాగాలు.

జెటజెట : (క్రి. విణ.) తొందరగా

జెట్టి : (వి.) గోరుచుట్టు

జెట్న : (క్రి. విణ.) తొందరగా

జెనిగె : (వి) జలగ

జెపజెప : (క్రి. విణ.) తొందరగా.

జెప్పజెప్ప : (క్రి. విణ.) తొందరగా

జెప్పున : (క్రి. విణ.) తొందరగా
'బజారుకు పోయి జెప్పున రా !

జెబుడం: (వి) చేప చెక్కిలిభాగం.

జెరంత : (జెర+అంత) కొంచెం; రూపాం. జెర్రంత.

జెర : కొంచెం < జరా (ఉ) రూపాం: జెర్ర

జెర్రంత: కొంచెం; చూ:- జెరంత

జెర్ర : కొంచెం. చూ:- జెర

జెల్ల : (వి) ఒకరకం చేప

జెష్ట : (విణ.) చెడ్డ; ప్రతికూలమైన; జెష్టపని, జెష్టరాత, జెష్టోడు.

జెష్టరాత : (వి.) దౌర్భాగ్యం, దురదృష్టం, చెడ్డరాత.
'వాని జెష్టరాత అట్లా ఉంది. మనమేం చేస్తాం!'

జే

జేజ : (వి) దేవుడు; శిశుభాషలోనే దీనికి ప్రయోగం.

జేల్(కా)ఖా(నా)న : (వి; అ. దే.) జైలు.

ఝూ

ఝూటా : (విణ; అ. దే.) అసత్యమైన, ఝూటామాటలు, ఝూటామనిషి మొ॥ చూ:- జూటా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ట

టంకం : (వి.) పరిమాణ విశేషం; పదియారు డబ్బుల బంగారు నాణెం అని శ. ర.

టంగు : (వి; అ. దే.) కష్టం, ఇబ్బంది. < తంగ్ (ఉ)
'డబ్బుకు చాలా టంగవుతుంది'.

టక్కుబాజి : (వి.) మోసగాడు.

టప్పుఖా(న)నా : (వి; అ. దే.) పోస్టాఫీసు, తపాలాఫీసు. రూపాం :- టప్పాఖా(న) నా

టప్పా : (వి; అ. దే.) పోస్టు.
'ఇవ్వాళ ఇంకా టప్పా రాలేదు'.

టప్పాఖా(న)నా : (వి; అ. దే.) చూ:- టప్పుఖానా

టా

టాంపు : (వి) కాగితపురీముల్లోని ఒక కాగితం

టాకా : (వి; అ. దే.) ప్రభుత్వం సప్లై చేసే గోధుమలు మొ॥ లభించే గిడ్డంగి. 2. పరుపు కుట్టటంలో వేసే కుట్టు. 3. కుట్టు.

టాకు : (వి.) వెండి ఉంగరం.

టి

టింగుమను : (అ. క్రి.) శరీరావయవాల్లో కలిగే బాధను సూచించే అనుకరణ క్రియాపదం
'పని చేసి చేసి నడుము టింగుమంటుంది'.

టికా(న)నా : (వి; అ. దే.) నివాసస్థానం.
'మీ టికానా ఎక్కడ ?'

టికాయించు : (అ. క్రి; అ. దే.) కుదురుకొను.
'ఆయన ఆ ఉద్యోగంలో బాగా టికాయించినాడు'.

టిక్కి : (వి) చిన్నగది; ఇందులో పనిముట్లు మొ॥ పెట్టుకుంటారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

టు

టుంగు : (వి.) కల్లు ఒంపేప్పుడు పెత్త మొ॥ రాకుండా ఉండటానికి కుండ ముఖభాగంలో పెట్టే పీచు.

టుంగుటుయ్యాల : (వి) తూగుటుయ్యాల

టె

టెంకె : (వి) వెడల్పు మూతిగల మట్టి లేక సిమెంటు పాత్ర.

టొ

టొంబై : (వి.) తొంబై

టో

టోకర్ : (వి; అ. దే.) తన్ను, దెబ్బ, మోసం

టోకర్‌తిను : (అ. క్రి.) దెబ్బ తిను, తన్నులు తిను, మోసపడు.

టోపన్ : (వి; అ. దే.) మూత; చూ:- డక్కన్.

ట్రుంకు : (వి; అ. దే.) ఇనుపపెట్టె.

ట్రుంకుపెట్టె : (వి;) ఇనుపపెట్టె.

-ట్ల : సప్తమీ ప్రత్యయాంతమైన భావార్థక ప్రత్యయం; (ట+లో) చదువుట్ల (చదువుటలో); తినుట్ల (తినుటలో); తిరుగుట్ల (తిరుగుటలో); ఆడుట్ల (ఆడుటంలో) మొ॥

డ

-ండు : (ప్ర.) ప్రథమ పురుష మహదేకవచన ప్రత్యయం; వచ్చిండు, పోయిండు, పాడిండు, చదివిండు మొ॥

-ండ్లు : న్ను, డు, లు, ల్లు మొ॥ వర్ణాలు అంతమందుండే కొన్ని పదాలకు బహువచనంలో వచ్చే రూపం.

కన్ను-కండ్లు; పన్ను-పండ్లు; వాడు-వాండ్లు; పీడు-పీండ్లు

కోడలు-కోడండ్లు; మరదలు-మరదండ్లు; ఇల్లు-ఇండ్లు; ముల్లు-ముండ్లు మొ॥

డక్కన్ : (వి; అ. దే.) డబ్బాలమీది మూత.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డక్కలి : (వి.) మాదిగల్లో ఒక తెగ.
డక్లాయించు : (స. క్రి; అ. దే.) తోయు < ధకల్‌నా (ఉ)
డప్పా : (వి; అ. దే) నెత్తిమీద చేతితో కొట్టే దెబ్బ.
డ(బ్బి)బ్బీ : (వి; అ. దే.) చిన్నడబ్బా. సున్నండబ్బి మొ॥

డా

డాంబర్‌గోలీ : (వి) బట్టలు మొ॥ వాటిల్లో పురుగులు రాకుండా వేసే బిళ్ళ Nephtalion Ball
డా(ఖ)కలా : (వి; అ. దే.) ఆధారం, నిదర్శనం, ప్రమాణం.
డాకలి : (వి) కంసాలులు, కంచరివాళ్లు ఉపయోగించే ఒక ఇనుప పనిముట్టు;
డాగు : (వి.) దూది, నూలు, ఊల్కలు మొ॥ నింపిన పెద్ద గోనె సంచి; నూలుడాగు, ఊల్కల డాగు మొ॥

డి

డిబ్బి : (వి; అ, దే.) దుకాణం; బట్టలడిబ్బి సారాడిబ్బి మొ॥ < డిపో (ఆం)
డిమ్కీలుకొట్టు : (అ. క్రి.) పూనుకున్న పనిని సాధించలేక పోవు, విఫలమగు
'వాడు పరీక్షలో మూడేండ్ల నుండి డింకీలు కొడుతున్నాడు!.
డీలా : (విశ; అ. దే.) 1. సత్తువలేని; బలంలేని.
'జ్వరం వచ్చి ఆయన చాలా డీలా ఐపోయినాడు'.
2. పట్టుదలలేని, అసమర్థమైన; డీలా ప్రభుత్వం మొ॥ 3. వదలుగా ఉన్న

డు

-డు : (ప్ర.) భావార్థంలో ధాతువులపై చేరే ప్రత్యయం; తినుడు (తినడం), చదువుడు (చదవడం), అడుగుడు (అడగడం) ఆడుడు (ఆడడం) మొ॥
'తగవైన విధము దక్కఁదగులు డాపదదెచ్చున్' మ. భార; శాం. - 3.
డుమ్మా : (వి) తప్పించుకొనటం, ఎగగొట్టటం.
'వాడు స్కూలుకు ఎప్పుడూ డుమ్మానే.'
డుమ్మాకొట్టు : (అ. క్రి.) తప్పించుకొను, ఎగగొట్టు.
'వాడీరోజు స్కూలుకు డుమ్మా కొట్టినాడు.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డే

దేకిలి : (అవ్య.) జడవాచకాలపై సహార్థంలో చేరే అవ్యయం; అన్నంతో దేకిలి, ఉప్పుతో దేకిలి మొ॥ చూ :- దేకిలి.

డే(కి)కిస : (వి; అ. దే.) వెడల్పు మూతిగల పెద్ద గుండిగ; డేక్చా (ఉ)

డై

డైమన్ : (వి.) పేకముక్కల్లో ఒక్కో ముక్క, < డైమండ్ (ఆం)

డొ

డొప్ప : (వి) దొప్ప.

డొలుపు : (ప్రే. క్రి.) దొరలించు; రూపాం. దొలుపు.
'ఈ రాయిని కొంచెం పక్కకు డొలుపు'.

డొల్క : (వి) దొరలటం, డొల్లటం, డొలక

డో

డో(కా)కబాజి : (వి) (అ. దే.) మోసంచేసే స్వభావంకల.

డోకా : (వి) మోసం < ధోకా (ఉ)

డోకాయిచ్చు : (అ. క్రి.) మోసంచేయు < ధోకా దేనా (ఉ)
'వాడు నాకెన్నోసార్లు డోకా ఇచ్చినాడు'.

డోరి : (వి; అ. దే.) గాలిపటాన్ని ఎగురవేయటానికి ఉపయోగించే దారం.

డోలి : (వి) ఉయ్యాలవంటి అందలం < డోలా (సం)

డోల్గొట్టు : (స. క్రి.) గట్టిగా చాటు
'ఈ విషయం నలుగురికి డోల్గొట్టి చెప్తా'.

ఢ

ఢక్లాయించు : (ప్రే. క్రి) చూ :- దక్లాయించు

ఢోకా : (వి; అ. దే.) చూ:- డోకా

ఢోకాయిచ్చు : (అ. క్రి.) చూ:- డోకాయిచ్చు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త

తంగు : (వి) కష్టం, ఇబ్బంది, రూపాం: టంగు, 'డబ్బులకిప్పుడు చాలా తంగున్నది'.

తండ : (వి) ఒకచోట నివాసమేర్పరచుకున్న లంబాడి గుంపు; లంబాడి తండ మొ॥ < తండా

తండలు తండలు : గుంపులు గుంపులు

తండ్లాడు : (అ. క్రి.) బాధపడు; రూపాం. తన్లాడు

తంతె : (వి) మెట్టు; తంతియ < తంతె

"పెట్టించి తంతెలు పెద్దగా లోన" - సిద్ధే. చ. 130 పు,

"తన కట్టినట్టి తంతెల్ ఘన శితశతధార" దశ. నం. చ. II-116

తంతెలు తంతెలు(గా) : క్రమంగా, ఒక్కొక్క మెట్టు

'వాడు తంతెలు తంతెలుగా పెద్ద ఉద్యోగంలోకి పోయినాడు'.

తకరా(ర్)రు : (వి; అ. దే.) పేచీ, వివాదం, జగడం < తఖ్‌రార్ (ఉ)

తకాయించు : (అ. క్రి; అ. దే.) అలసిపోవు < థక్‌నా (ఉ) రూపాం. థకాయించు.

'చాలా సేపు పనిచేసి తకాయించినారు'.

తక్కెడ : (వి) నూనె, పప్పులు మొ॥ తూకంవేసే త్రాసు

తక్కెడు : (వి) సేరున్నర; నూనె, బెల్లం మొ॥ వాటి పరిమాణానికే దీన్ని వాడుతారు. ధాన్యవాచకాల పరిమాణానికి వాడరు.

తక్తా : (వి; అ. దే.) రిజిస్టర్, రికార్డు పుస్తకం < తఖ్తా (ఉ)

త(క్తు)క్త్ : (వి; అ. దే.) సింహాసనం < తఖ్త్ (ఉ)

తక్రా(ర్)రు : (వి; అ. దే.) వివాదం, తగాదా < తఖ్‌రార్ (ఉ)

తక్లీ(బ్)బు : (వి; అ. దే,) కష్టం, అసౌకర్యం < తక్లీఫ్

తక్సీం : (వి; అ. దే.) 1. పంచి యిచ్చుట 2. తీసివేత distraction

తగురం : (వి) తగరం, లోహవిశేషం

తచ్చు : (వి) తగ్గుదల × హెచ్చు

తట్టి : (వి) అన్నం తినే పళ్లెం

తట్టు : (వి) బస్తాగుడ్డ, గోనెగుడ్డ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తట్టుతాకు : (అ. క్రి) రాయి మొ॥ కాలికి తాకు
'తట్టు తాకి కింద పడిపోయినాడు'.

తట్టెంపడు : (అ. క్రి.) చేతగాక చదికిలపడు;
'ఒకరోజు అన్నం తినకపోయేసరికి తట్టెంబడినాడు'.

తట్న : (క్రి. విశ.) తటాలున
'తట్న ఏదో మాట అనేస్తాడు'.

తడికె : (వి) ఆకులు, వెదురు బద్దలు మొ॥ వాటితో అల్లిన దడి మొ॥ వాటికి ఉపయోగపడే సాధనం < తడక

తడిబట్టకులం : (వి) బ్రాహ్మణ కులం; బ్రాహ్మణులు తడి బట్టను మడి బట్టగా ఉపయోగిస్తారు.

తడుప : (వి) కల్లు కుండకు ఉండే ఉగ్గం గట్టిగా ఉండటానికి కుండ అడుగు భాగంనుండి పైవరకు కట్టే పొట్టె

తతి(మ్మా)మ్మ : (విశ) తక్కిన, మిగిలిన; తతిమ్మ రూపాయలు, తతిమ్మ సంగతులు మొ॥

తత్పరి : (అవ్య.) అటు తరువాత, రూపాం. తద్పరి < తదుపరి (సం)

తద్పరి : (అవ్య.) చూ :- తత్పరి

తన(బ్బి)బ్బి : (వి; అ: దే.) తలుపులుండే గోడగూడు < తనాబీ (ఉ)

తనాం : (వి) చాకలి బట్టలు ఆరవేసుకునే తాడు

తనుకులాడు : (అ. క్రి.) అవస్థపడు, బాధపడు < తన్నుకులాడు; చూ :- తండ్లాడు; తన్లాడు; వాడు ఉద్యోగం కోసం ఎంతో తనుకులాడుతున్నాడు

తనువు : (వి) శరీరం; 'తనువెత్తినందుకు మంచి పని చెయ్యాలి'.

తనువెత్తు : (అ, క్రి) జన్మమెత్తు, పుట్టు.
'మంచి పనులు చేయకపోతే తనువెత్తి ఏం లాభం?'

తన్ఖా : (వి; అ. దే.) 1. జీతం, Salary; 2. తాకట్టు

తన్లాడు : (అ. క్రి.) అవస్థపడు, బాధపడు. చూ:- తనుకులాడు, తండ్లాడు.

తపుకు : (వి) గిన్నెలు మొ॥ వాటిపై మూతగా ఉపయోగించే చిన్న పళ్లెం

తపుక్కున : (క్రి. వి.) తటాలున, రూపాం:- దబుక్కున

తపేల : (వి;) ఒకరకమైన పాత్ర. రూపాం: తప్పేల

తప్పకుంట : (క్రి. విశ.) తప్పకుండ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తప్పిదారి : (క్రి. విణ.) పొరపాటున

తఫ్‌సీల్ : (వి; అ. దే.) వివరం, detail 'లెక్కంతా తఫ్‌సీల్‌గా రాసుకురా!'

తబా(ద)దలా : (వి. అ, దే.) ఉద్యోగులకు ఒక చోటినుండి మరోచోటికి జరిగే మార్పు; బదిలీ, transfer

తబ్దీల్ : (వి; అ. దే.) మార్పు; 'నేను రాసినదంతా తబ్దీల్ చేసినాడు'.

తమాం : (అవ్య. అ. దే.) పూర్తిగా, అసలే, బొత్తిగా 'ఆయన తమాం బాగులేదు' 'ఈ రోజుల్లో పిల్లలు తమాం వింటులేరు'.

తమాయించు : (స. క్రి.) నిగ్రహించు, సహించు

తమ్మి : (వి) తమ్ముడు శబ్దానికి సంబోధనైకవచన రూపం 'ఏం తమ్మి ! బాగున్నావా !'

తమ్ముండ్లు : (వి; బహు.) తమ్ముడు శబ్దానికి బహువచన రూపం, తమ్ముళ్లు

తరక్కి : (వి; అ. దే.) ఉద్యోగాదుల్లోని ఉన్నతి, promotion < తరక్కీ (ఉ)

తరి : (వి; అ. దే.) మాగాణి భూమి < తరీ (ఉ) × ఖుష్కి

తరివేతు : (వి) శిక్షణ, పద్ధతి < తర్బీద్ (ఉ) 'వాడు పెద్దలదగ్గర మంచి తరివేతు పొందినాడు'.

తరీ(ర)కా : (వి; అ. దే.) 1. పద్ధతి, రీతి, 2. వలె. 'అట్లా చెయ్యటం తరీకా కాదు. ఆయన తరీకా ఏవరూ వ్రాయలేరు'.

తరుగు : (వి) పచ్చిధాన్యం, మిరపకాయలు మొ॥ వాటిని ఎండబెట్టినప్పుడుగాని, కొద్ది కొద్దిగా అమ్మినప్పుడుగాని తూకంలో వచ్చే తగ్గుదల

-తలకు : తద్ధర్మార్థక విశేషణాలపై 'సమయానికి' అనే అర్థంలోనూ, వ్యతిరేక క్త్వార్థకాలపై 'ముందు' అనే అర్థంలోనూ వచ్చేరూపం. తల = సమయం 'నేను వచ్చేతలకు ఆయన ఉండలేదు. నేనురాకతలకేఆయనవెళ్ళిపోయినాడు'. ''రాకతల నాకలి దీర్చెదనన్న జాల వేగిరపడుచున్కి'' (భా. రా. V-50) రూపాం. తలకి, తలికె, తలిగె

తలకు పోసుకొను : (అ. క్రి) శిరఃస్నానంచేయు.

తలగొట్టి : (తల + కొట్టి) 'తలగొట్టు' అనే పదానికి క్త్వార్థక రూపం. బియ్యం మొ॥ వాటిని కొలిచేటప్పుడు కొలపాత్ర నిండుగా కాకుండా అంచు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వరకు మాత్రమే ధాన్యాన్ని సరిపెట్టి అని అర్థం. ఈ అర్థంలో దీనికి క్త్వాంతంగానే ప్రయోగం; తలగొట్టి సేరు బియ్యం, తలగొట్టి పావుసేరు బియ్యం మొ॥

తలగొట్టు : మోసంచేయు, అన్యాయం చేయు
'వాడు పేదల తలగొట్టి డబ్బు సంపాదించినాడు'.

తలగోరు : (వి) అపరకర్మ చేసేవాడు శవం తలదగ్గర పెట్టే నిప్పు < తల కొరవి.

తలపండు : (వి) తల; శిరస్సు; తిట్టడం, శపించడం మొ॥ సందర్భాల్లోనే దీనికి ప్రయోగం; 'వాని తలపండు పగుల'.

తలపండు పగుల : ఒక తిట్టు. చూ॥- తలపండు

తలపిన్ను : (వి) కొప్పులోని వెండ్రుకలు, అటు ఇటు పోకుండా ఉండటానికి స్త్రీలు ఉపయోగించే పిన్ను, చూ:- నెత్తి పిన్ను.

తలలుగొట్టు : మోసంచేయు, అన్యాయం చేయు;
'వాడు మందితలలు గొట్టి డబ్బు సంపాదించినాడు'.

తలాకిలి : (వి; ఔప.) వీధిగుమ్మం < తలాకిలి.
''వీధి తలాకిలి పూలతోటలన్'' షట్ర III - 223.

తలాపు : (వి) తలభాగం, తలవైపు.
'ఉత్తరంవైపు తలాపుచేసి పండుకోగూడదు'.

తలాయించు : (స. క్రి.) నూనె మొ॥ వాటిలో వేపు తల్‌నా (మరా) తలానా (ఉ)

తలికె : చూ:- తలకు

తలిగె : చూ:- తలకు

తలుగు : (అ. క్రి) తగులు; వర్ణవ్యత్యయం 'కాలికి రాయి తలిగి పుండైంది'.

తలుపుగూడు : (వి.) గోడలో అమర్చిన అల్మైరా

తలువాల బియ్యం : (వి) తలంబ్రాల బియ్యం

తలువాలు : (వి; బహు.) తలంబ్రాలు

తళె : (వి.) భోజనంచేసే పళ్లెం, కంచం, తట్టి

తల్లడం మల్లడం అగు : (అ. క్రి) మిక్కిలి బాధపడు.
'ఎండలో నడిచి తల్లడం మల్లడం ఐనారు'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తవ్వ : (వి) రెండు సోలలు పట్టే పరిమాణ సాధనం

తష్వా : (వి; అ. దే.) పరిష్కారం < తస్ఫియా (ఉ)

'వాళ్ల పంచాయతీ ఇంకా తష్వా కాలేదు'.

తా

తాంబేలు : (వి) తాబేలు

తాక(ల్)తు : (వి; అ. దే.) బలం, శక్తి < తాఖత్

తాకులాట : (వి) గొడవ; పేచి, పోట్లాట

తాటిపేళ్లు : (వి; బహు.) ఒకరకం వడ్లు

తాటిబొత్త : (వి) చిన్న తాటిచెట్టు

తాద : దగ్గర, ఒద్ద; దీనికి అజడవాచకాలపైనే ప్రయోగం; ఓతాద, నాతాద,

నీతాద మొ॥ చూ:- తాన

తానం : (వి) స్నానం. రూపాం. స్తానం.

తాన : దగ్గర, ఒద్ద; నాతాన, నీతాన మొ॥ < తావున చూ:- తాద

తానికి : దగ్గరికి, ఒదకు; నాతానికి, నీతానికి < తావునకు

తాను : (వి) చాలా మడతలుగా చుట్టబడిన పొడుగైన కొత్తగుడ్డ.

తాపించు : (ప్రే. క్రి.) తాగించు

తాపుదానా : (వి; అ. దే.) అల్మైరాలో అమర్చబడే షెల్ఫు

తాయిత : (వి) తాయెత్తు

తారీ(క్)కు : (వి; అ. దే.) తేదీ; date < తారీఖ్

తారీఫ్ : (వి; అ. దే.) ప్రశంస < తారీఫ్ (ఉ)

తా(ర్)రు : (వి; అ. దే.) తంతి, టెలిగ్రాం

తారుగొట్టు : (అ. క్రి.) టెలిగ్రాం పంపు

తాలు : (అ. క్రి.) ఆగు, నిలుచు. నిదానించు < తాళు; క. తాళు, త. తాళ్;

'ఆధునిక వ్యవహారంలో దీనికి క్త్వాంతంగానే ప్రయోగం. "కొంచెం తాలి రా'

'కొంచెం తాలినంక రా' మొ॥ ఇదెవత్తు దాళుమీయింత తడవు. దశా. II-865

తాలు : (వి) లోపల గింజ పట్టని ధాన్యం, పొల్లు

తాల్చు : (స. క్రి.) పురిపట్టు

తావు : (వి) స్థలం

తావురం : (వి) నివాసస్థానం < స్థావరం (సం)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తాసిలి : (విణ) అదృష్టంలేని, దౌర్భాగ్యపు.

తాసు : (వి) 1. త్రాచుపాము 2. త్రాసు

తాసు(పా)బాము : (వి) త్రాచుపాము

తి

తింపు : (ప్రే. క్రి.) తిరుగు ధాతువునకు ప్రేరణ క్రియ, తిప్పు

తిప్పలు : (వి; ని. బహు.) బాధలు. "నన్ను తిప్పలు పెట్టకు".

తియ్యగూర : (వి) చింతపండు వేయకుండా వండిన ఆకుకూర; × పుల్లగూర. 'చేరులు తియ్యగూరలు బచ్చడులు' కాశీ. 7 ఆ.

తిరుగల మరుగల : (క్రి. విణ) చొక్కా లోభాగం పైభాగంగా; పైభాగం లోభాగంగా తలకిందులుగా రూపాం: తిర్లమర్ల
'వాడు చొక్కా తిరుగల మరుగల వేసుకున్నాడు'.

తిరుగులాడు : (అ. క్రి) తిరుగు, తిరుగాడు. "ఆయన ఇన్నిరోజులు జబ్బుతో మంచాన పడ్డాడు కదా! ఇప్పుడు కొంచెం తిరుగులాడుతున్నాడు".

తిరుడుబిళ్ల : (వి) మంగలిక త్తికి వచ్చే పువ్వును తీసివేయటానికి ఉపయోగించే తోలు బిళ్ళ.

తిర్కాను : (వి) అడ్డు, అభ్యంతరం. 'ఆ ఆఫీసర్ ఏదో తిర్కాను పెడతాడు'.

తిర్రి : (వి) తిక్క

తిర్లమర్ల : (క్రి. విణ.) చొక్కా లోభాగం పైభాగంగా, పైభాగం లోభాగంగా చూ:– తిరుగల మరుగల

తిర్లాడు : (అ. క్రి.) తిరుగు, తిరుగాడు. చూ: తిరుగులాడు
'కై కూలికై పురి కడపటందిర్లాడు, నలుబది జనులను హతమొనర్చి 'క్షత్ర. 2-87

తీనా(న)నా : (వి; అ. దే.) మూడణాలు < తీన్ + ఆనే (ఉ)

తీ

తీన్గాల : (వి.) గీతపనివాండ్లు ఈత చెట్లు గీసే కత్తులు నూరటానికి ఉపయోగించే చెక్క పలక.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తీపు : (వి) నొప్పి, యాతన; దీనికి బహువచనాంతంగానే ప్రయోగం
'ఒళ్లంతా తీపులు, మోకాళ్ల తీపులు' మొ॥

తీరు : వలె, మాదిరి; చూ: లెక్క. ఆయన తీరు, అప్పటి తీరు, మునుపటి తీరు మొ॥

తీరుగ : (క్రి. విశ) వలె, మాదిరిగ; చూ: తీరు

తీరు తీరు : (విశ) రకరకాల
'తీరు తీరు రంగుల చీరలు, తీరు తీరు చెట్లు' మొ॥

తీరుబడి : (వి) తీరిక, అవకాశం

తీర్థం : (వి) ఉత్సవం, తిరునాళ్లు

తీర్పాటు : (వి) తీరిక, అవకాశం; రూపాం: తీర్వాటు, తీర్వాటం

తీర్మానం : (వి) 1. నిర్ణయం. 2. తీరిక, నిదానం
1. వాండ్ల పంచాయతీ ఇంకా తీర్మానం కాలేదు.
2. ఇంత తీర్మానంగా వస్తే ఎట్లా!

తీర్వాటు : (వి) తీరుబడి < తీరుబాటు చూ: తీర్పాటు, తీర్వాటు

తీస్‌మార్‌ఖాన్ : (వి; అ. దే.) గొప్పవాడు, సమర్థుడు; నింద్యార్థంలోనే దీనికి ప్రయోగం
'పెద తీస్‌మార్ఖాన్ మాదిరిగా మాట్లాడుతున్నావు'

తు

తుంట : (వి) ముక్క, తునక, ఖండం.
'కర్రముక్క అనే అర్థంలోనే దీనికి వాడుక' చూ: తుంప

తుంటికూర : (వి) ఒకరకం ఆకుకూర; రూపాం: తూటికూర

తుంప : (వి) కర్రముక్క

తుక్కు : (వి) నూలు, కండెలు మొ॥ వాటిలోని పనికిరాని భాగం

తుట్టి : (వి) వ్యాపారంలో వచ్చే నష్టం

తునుక : (వి) 1. ముక్క 2. వండిన మాంసపు ముక్క రూపాం: తున్క

తుపరాను : (వి) ventilator

తుప్ప : (వి) ఏమి లేకుండటం, శూన్యం; వానిదగ్గరేముంది? తుప్ప.

తుమ్మికూర : (వి) ఒకరకం ఆకుకూర; వినాయక చతుర్థినాడు దీన్ని కూరగా వండుకుంటారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తుర్తుల : (క్రి. విశ) మొట్టమొదట: 'తుర్తుల నువ్వీపని చెయ్యి'

తువ్వాల : (వి) తుండుగుడ్డ, towel

తుశె : (వి) కంఠానికి ధరించే బంగారు ఆభరణవిశేషం; రూపాం: తుశ్శె

తుశ్శె : (వి) చూ: తుశె

తూటికూర : (వి) ఒకరకం ఆకుకూర; రూపాం: తుంటికూర

తూటు : (వి) రంధ్రం, చిల్లి - తూతు (క)

'కౌముదిఁదన నిడఁదూటు సూచిన' - మ. భా.; అను. 3 - 304

'నాలుక తూటులుగాఁ జేయకున్న' మొ. రా. 5 ఆ.

తూటుపోవు : (అ. క్రి.) 1, రంధ్రమేర్పడు, చిల్లిపడు

'కుండ తూటు పోయింది'.

2. నిందార్థంలో వాడబడే క్రియాపదం.

'నువ్వు చేసిన పని తూటు పోయింది లే'.

తూడ్చు : (స. క్రి.) తుడుచు

తూడ్పు : (క్రి) తూడ్చు, తుడిచివేయు

తూర్పారబట్టు : (స. క్రి) పొల్లు, చెత్త మొ॥ పోవటంకోసం ధాన్యాన్ని చేటల్లో ఎత్తి గాలికి పోయు

తె

-తె : (ప్ర) చేదర్థంలో వచ్చే ప్రత్యయం: వస్తె, తెస్తె, రాస్తె, చదివితె, పోతె. మొ॥ < తే

తెగదెంపు : (వి) 1. వివాదం సమసిపోవటం. 2. పరస్పర సంబంధాన్ని పూర్తిగా తెంచుకోవడం. 3. విడాకులు.

తెడ్డుచూపు : (అ. క్రి) ఎగనామంపెట్టు

తెరువు : (వి) దిక్కు, వైపు 'పెద్దవాళ్ల తెరువు పోవద్దు'.

తెర్లు : (వి; బహు) అస్తవ్యస్తం, చెడుట

'వ్యాపారంలో నష్టమొచ్చి వాళ్ల సంసారమంతా తెర్లైపోయింది'.

తెర్లు : (వి; బహు) విధములు, తీర్లు

'వాడు అన్ని తెర్ల చెడిపోయినాడు'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలువదు : (క్రి.) తెలియదు అనే అర్థంలో వాడబడే ప్ర. పు; ఏ. వ. క్రియా రూపం

తెల్లగంజిలికూర : (వి) ఒకరకం ఆకుకూర

తెల్లబట్ట : (వి) స్త్రీల రోగవిశేషం

తెల్లబుడుములు : ఒకరకం వడ్లు

తెల్లారి : మరుసటి రోజున

తెల్లా(రి)రుగట్ల : తెల్లవారు జామున
'వాడు తెల్లా(రి)రుగట్ల మా యింటికి వచ్చినాడు'.

తే

తేజా(బ్)ప్ : (వి) ఉదజహరితామ్లం, Hydrochloric Acid

తేన్ : (అవ్య) తెచ్చు ధాతువుకు నుజ్యంతమైన రూపం; తెచ్చుటకు, తేవటానికి, రూపాం: తేను
'వాడు బాంకుకు దబ్బుతేన్ పోయిండు'.

తేను : (అవ్య) చూ: తేన్

తేరా(నా)న : (వి; అ. దే.) పదమూడణాలు < తేరా + అనే (ఉ)

తైతక్కలు : (వి; బహు) ఎగురడాలు
'నీ తైతక్కలు నా దగ్గర సాగవు'.

తొ

తొంటచెయ్యి : (వి) 1. ఎడమ చెయ్యి. 2. వంకరపోయిన చెయ్యి

తొంటచెయ్యి చూపు : (అ. క్రి) లేదని చెప్పు; సహాయం చేయకపోవు
'డబ్బడిగితే తొంటచెయ్యి చూపినాడు'.

తొంటి : (వి) పిరుదుభాగం, hip ఈ శబ్దం శ.ర.లో లేదు.
'తొంటి విరుగదన్నినాడు'.

తొంటెం మొంటెం : (క్రి. విశ) ఏదోవిధంగా, కష్టంగా

తొండి : (వి) అబద్ధం, అసత్యం, అన్యాయం; ఆటల సందర్భంగానే దీనికి వాడుక. 'ఆటలో తొండిచేసి గెలిచినాడు'.

తొక్కు : (వి) ఊరగాయ పచ్చడి; మామిడికాయ తొక్కు; చింతకాయ తొక్కు మొ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తొక్కులాట : (వి) ఉత్కంఠ, బాధ

తొక్కులాడు : (అ. క్రి) ఉత్కంఠపడు, బాధపడు
'కొడుకుకోసం తల్లిప్రాణం తొక్కులాడుతుంది'.

తొగరు : (వి) కందిగింజ రంగు

తొట్లె : (వి) 1. తొట్టెల. 2. తొట్టెలలో

తొడపాశం : (వి) తొడపైన నొప్పి కలిగేట్లు గిల్లటం

తొడపాశం పెట్టు : (అ. క్రి) తొడపైన నొప్పి కలిగేట్లు గిల్లు

తొడాలు : (వి; ని. బహు) స్త్రీలు కాళ్లకు ధరించే వెండి ఆభరణ విశేషం; రూపాం. తోడాలు

తొనుకు : (అ. క్రి.) 1. తొలుకు; 'కుండలోనుండి నీళ్లు తొనికినాయి'.
2. బెణకు; 'కాలు తొనికి కింద పడినాడు'.

తొట్టి : (వి) నష్టం.
'వానికి వ్యాపారంలో పెద్ద తొట్టి వచ్చింది'.

తొట్టి మొట్టి : (విశ) సాధారణమైన.
తొట్టి మొట్టి ఉద్యోగం మొ॥

తొట్టో మొట్టో : కష్టమో నష్టమో, మంచో చెడో, ఏదో విధంగా

తొలుకుడుదొట్టి : (వి) ఇత్తడి లేక రాతెండితో చేసిన వెడల్పు మూతిగల పాత్ర. కుండలోని వేడి వేడి అన్నాన్ని చేతితో తీసిపెట్టేప్పుడు చేతికి వేడి తగులకుండా ఉండటంకోసం ఇందులోని నీళ్లను మధ్య మధ్య అద్దుకుంటారు.

తొలుచు : (స. క్రి) ఎంగిలిఐన గ్లాసు మొ॥ వాటిని నీళ్లపోసి కడుగు.
'ఇతరులు తాగిన గ్లాసును తొలువకుండా నీళ్లు తాగొద్దు'.

తొల్చూరు : (విశ) తొలి కాన్పుకు సంబంధించిన రూపాం : తొల్సూరు < తొలిచూలు. తొల్చూరు బిడ్డ, తొల్చూరు కాన్పు మొ॥

తొల్సూరు : చూ:- తొల్చూరు.

తొవుటం : (వి) తవ్వటం; రూపాం: తొవ్వటం.

తొవ్వ : (వి) మార్గం, తోవ

తొవ్వు : (స. క్రి.) తవ్వు.

తొవ్వటం : (వి) తవ్వటం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తో

తోగుడుకాయ : (వి) ముంజ ముదిరిన తాటికాయ

-తోటి : 'తో' అనే అర్థంలో వాడబడే తృతీయా విభక్తి ప్రత్యయం. చూ:- తోని. పెన్నుతోటి, కట్టెతోటి, వానితోటి మొ॥

తోటిది : (వి) సమవయస్సు కలది; సాటిది.

తోటోడు : (వి) సమవయస్కుడు, సాటివాడు

తోడాలు : (వి; ని. బహు.) చూ:- తొడాలు

తోడిపెట్టు : (స. క్రి.) ఎక్కువ లాభం కలుగజేయు; 'ఆయనేమో పెద్ద తోడి పెట్టినట్టు నువ్వు ఆయనపైపే మాట్లాడుతున్నావు?'

తోడు : (స. క్రి.) స్నానానికి నీళ్ల సిద్ధంచేయు, స్నానానికి నీళ్ల తోడినారా?

తోడెం : (అ. దే; అవ్య.) కొంచెం. < థోడా. (ఉ)

'ఇంట్లో నెయ్యి తోడెంకూడా లేదు'.

'తోడెంబు తోదనె వొద్దుపుచ్చుకొనియెద' (చి. సూ; మిత్రభేదం)

తోడెంపు నవ్వులఁదలకింప వెన్నెలల్ (సత్య. సాం. 4 - 46)

తోడ్క : (వి) 1. శరీరంపై చర్మం. 2. మామిడి మొ॥వాటి పై తొక్క

తోతిరి : (వి) అన్యాయం, అసత్యం, అక్రమం; ఆటల విషయంలోనే దీనికి ప్రయోగం. 'వాడు **తోతిరిచేసి** ఆట గెలిచినాడు'

-తోని : (ప్ర) తోడ, తో అనే అర్థాల్లో వాడబడే తృతీయావిభక్తిప్రత్యయం; చూ:- తోటి; 'ఆయనతో[illegible]కేం పని?'

తోపెల : (వి) చేపలు పట్టే చిన్న వల

తోము : (స. క్రి.) విపరీతంగా కొట్టు

'వాణ్ణి నాలుగు తోమేసరికి నిజం చెప్పినాడు'.

తోలించు : (ప్రే. క్రి.) 1. పంపించు. చూ:- తోలు

1. 'మీ బాబును తోలించు. డబ్బు పంపిస్తా'

2. పదిబండ్ల మన్ను తోలించినారు.

తోలు : (స. క్రి.) 1. పంపు, పంపించు; చూ:- **తోలించు**. 2. మన్ను మొ॥ వేయు; 'పదిబండ్ల మన్ను తోలినారు'.

తోలుకపోవు : (స. క్రి.) వెంట తీసుకొనిపోవు

'ఆయన మా బాబును మద్రాసుకు **తోలుకపోయినాడు'.**

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తోలుకొచ్చు : (స. క్రి.) వెంట తీసుకొనివచ్చు
'ఆయన పండుగకు బిడ్డను తోలుకొచ్చినాడు'.

తోసుపోవు : (అ. క్రి) లెక్కపెట్టటంలో తప్పుపోవు.
'తోసుపోకుండా లెక్కపెట్టాలె'.

త్రిజోడి : (వి) డబ్బు, నగలు మొ॥ దాచుకొనే ఇనుప పెట్టె, treasury (ఆం) రూపాం. త్రిజోరి.

త్రిజోరి : (వి) చూ:- త్రిజోడి

థ

థకాయించు : (అ. క్రి; అ. దే.) అలసిపోవు < థక్‌నా (ఉ)

థాట్ : (వి; అ.దే.) ఆడంబరం, స్థాయి; నవాబ్ థాట్ మొ॥

ద

దంగు : (అ. క్రి) వడ్లు మీది పొట్టు పోయి బియ్యం అగు; దీనికి 'దంచు' ప్రేరణార్థకం. 'వడ్లు బాగా దంగినాయా!'

దంట : (వి) జంట, తోడు
'వాడు ఒంటరిగా పోడు, వానికి దంట కావాలె'

దంటగాడు : (వి) జతగాడు; జంటగాడు.

దంటపడు : (అ. క్రి.) తోడగు; 'వీడెక్కడ దంటపడ్డాడు?'.

దండగ(క)డియాలు : (వి. బహు.) రెట్టలకు ధరించే కడియాలు.

దండగ(క)డెం : (వి) రెట్టకు ధరించే కడియం

దండి[1] **:** (విణ) గొప్పనైన, దండి పని, దండి గుణం మొ॥

దండి[2] **:** (వి) తక్కెడ కట్టె

దండికొట్టు : (అ: క్రి.) తూకం చేసేప్పుడు తక్కెడ కట్టెను అటు నిటు చేసి తూకంలో మోసంచేయు. రూపాం. దండెకొట్టు

దండుగ : (వి) జుల్మానా, ధనశిక్ష, fine

దండెగొట్టు : (అ. క్రి) చూ:- దండికొట్టు

దండెం : (వి) గుడ్డలు ఆరవేసుకునే తాడు లేక కర్ర

దండుబాట : (వి) రాజమార్గం, విశాలమైన మార్గం, high way.

దండోడు : (వి) ఘటికుడు, గొప్పవాడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దంతకొయ్యలు : (వి; బహు) దంతాలు; నిందార్థంలోనే దీనికి ప్రయోగం 'దాదమీద కొడితే దంతకొయ్యలు ఊడుతాయి'.

దందా : (వి; అ.దే.) వ్యాపారం < ధంధా (ఉ)

దగడు : (వి) భయం

దగుల్బాజీ : (వి: అ. దే.) మోసం

దగ్గుపడి(శ)శెం : దగ్గు, జలుబులతో కూడిన వ్యాధి

దటాయించు : (స. క్రి; అ. దే.) గట్టిగా మందలించు. 'వాణ్ణి దటాయించి దబ్బు వసూలు చేసినాను'.

దడుగ్గున : (క్రి. విశ.) వెంటనే, తటాలున

దడుసుకొను : (అ. క్రి) ఏదైనా భయంకర వస్తువును చూచో, భయంకర శబ్దాన్ని వినో భయపడు, దడియు (దే; అ. క్రి.) వణకు అని శ. ర. 'పిల్లవాడు ఎలుగొడ్డును చూచి దడుసుకున్నాడు'.

దద్రం : (వి) భయం

దనియాలు : (వి; బహు.) వాసన వడ్లు

దనుక : (అవ్య) వరకు; రూపాం: దన్క, దాంక; అప్పటి దనుక, ఊరి దనుక; స్టేషన్ దనుక మొ॥

దన్క : (అవ్య) చూ:- దనుక

దప్పుడం : (వి) దప్పడం, దప్పళం, చిక్కటి చారు

దఫ్తర్ : (వి; అ. దే.) కార్యాలయం, ఆఫీసు

దమ్ము : (వి) 1. శక్తి, సామర్థ్యం; దీనికి బ. వ. లో కూడా ప్రయోగం ఉన్నది. 'నీకు దమ్ము(లు)ంటే కోర్టుకు పో'.
2. అధిక శ్వాస; దమ్మురోగం మొ॥

దమ్ముపట్టు : (స. క్రి.) ఒక్కసారి గట్టిగా పొగను పీల్చు; ఊపిరిబట్టు

దయ్యంపిట్ట : (వి) గుడ్లగూబ ఆకారంలో ఉండే పెద్ద పిట్ట, పెద్దపిట్ట

దరఖాస్తు : (వి; అ.దే) అభ్యర్థన పత్రిక, వినతిపత్రం; రూపాం. దర్ఖాస్తు

దరించు : (అ. క్రి.) మనసొప్పు, మనసు అంగీకరించు 'దానం చెయ్యటానికి వాని ప్రాణం దరించదు' (దరియ్యదు).

దరువు : (వి) రీతి, పద్ధతి, వైఖరి. 'ఈ దరువులన్నీ నా దగ్గర సాగవు'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దరువుచెడు : (అ. క్రి.) కృశించి కళావిహీనమగు

దర్ఖాస్తు : (వి; అ.దే.) చూ:- దరఖాస్తు

దర్వాజ : (వి; అ.దే.) తలుపు

దలాల్ : (విణ) నీచుడు.

దవ : (వి) చలి; దవపెట్టు, దవగాలి మొ॥

దవఖాన : (వి; అ.దే.) ఆస్పత్రి, రూపాం. దవాఖాన, దావఖాన.

దవితి : (వి; అ.దే.) సిరాబుడ్డి, < దవాత్ (ఉ)

'బ్రహ్మాండమను పెద్ద దవతిలోన

శాయి నిండారఁబోసిన చందమునను' (హం. వి. 1 - 142)

దవును : (వి) తడి. 'గోడలకు దవునొచ్చింది'.

దశమంతుడు : (వి) అదృష్టవంతుడు.

దశమానుడు : (వి) అదృష్టవంతుడు.

దశిమి : (వి) దశమి, తిథుల్లో పదవది.

దస్కం : (వి) పది; లెక్కల్లో తీసివేతలు చేసేటప్పుడు దస్కం పుచ్చు కోవటం ఇత్యాది వాక్యాల్లో దీనికి ప్రయోగం < దశకమ్ (సం)

దస్క(త్)తు : (వి; అ.దే) సంతకం, చేవ్రాలు < దస్ఖత్ (ఉ)

దస్తా : (వి; అ.దే.) ఒక క్వైర్ కాగితాలు.

ద(స్తి)స్తీ : (వి; అ.దే.) చిన్న తుండుగుడ్డ, hand kerchief.

దస్తు : (వి; అ.దే) విరోచనం, భేదులు.

'ఈ రోజు దస్తుకు వేసుకున్నా'.

'ఈ రోజు దస్తులు ఎక్కువౌతున్నాయి'.

దస్తురుమా(ల్)లు : (వి) గళ్ల గళ్ల తలరుమాలు.

దస్త్రిం : (వి) లెక్కలు రాసే పుస్తకం; ఖాతా పుస్తకం

దస్నా(స)నా : (వి; అ.దే.) పది అణాలు, దస్ అనే (ఉ)

దస్సుమను : (అ. క్రి) బాధపొందు, నిరాశపొందు మొ॥ అర్థాల్లో ప్రయోగింపబడే ధ్వన్యనుకరణ పదం.

'ఆయన మరణించినాడన్న వార్త వినగానే ప్రాణం దస్సుమన్నది'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దా

-దాంక : వరకు < దనుక; అంతదాంక, అందాంక, స్టేషన్‌దాంక, ఊరి దాంక మొ॥

దాంల్లె : దానిలో, దాంట్లో

దా : [అ. క్రి.) రమ్ము, రా అనే అర్థంలో వాడబడే మ. పు. ఏకవచన రూపం దా, పోదాం దా మొ॥ కొన్ని ప్రత్యేక సందర్భాల్లోనే దీనికి ప్రయోగం. ఉదా॥ 'రేపు రా' అనే అర్థంలో 'రేపు దా' అని ప్రయోగించకూడదు.

దా(క)ఖల్ : (విణ; అ. దే.) చేరిన, అప్పగించిన, అంపజేసిన, 'కోర్టులో రిట్ పిటిషన్ దాఖల్ చేసినాం'.

దా(క)ఖలా : (వి; అ. దే.) నిదర్శనం, దృష్టాంతం, కారణ సామగ్రి. రూపాం. డాకలా. 'నువ్వు చెప్పిందానికి దాఖలా ఏమిటి!'

దాగిళ్లు మూగిళ్లు : (వి) దాగుడు మూతలు

దాటి : (వి) వ్యవసాయపు పనిముట్లు చేసే వడ్రంగుల కార్ఖానా; రూపాం: దాతి

దాపటెద్దు : (వి) ఎడమవైపు కట్టే ఎద్దు × వలపటెద్దు.

దాపల : (వి) ఎడమ భాగం

దాయబెట్టు : (స. క్రి.) దాచిపెట్టు, 'డబ్బు ఎవరి దగ్గర దాయబెట్టినావు'?

దారం పోగు : (వి) దారం

దారి : (వి) మోట ఎడ్లు నడిచే దారి

దాలి : (వి) పాలు కాచటానికి పిడకలు పేర్చిన పొయ్యి

దావ(త్)తు : (వి; అ. దే.) విందు. < దావత్ (ఉ)

దావఖాన : (వి; అ. దే.) ఆస్పత్రి; వైద్యశాల < ధవాఖానా (ఉ)

దావ(త్)తుచెప్పు : (అ. క్రి.) విందుకు ఆహ్వానించు (ఉ) 'మా బంధువులు దావతు చెప్పి పోయినారు'.

దావా : (వి; అ. దే.) వ్యాజ్యము, court case

ది

-దిక్క : (అవ్య.) సంభావనార్థంలో నుజ్యంతాలపై చేరే అవ్యయం. 'వాడు వెళ్లిపోదిక్క' (వాడు వెళ్లిపోతాడేమో! వాడు వెళ్లిపోగాల) 'వాడు రాదిక్క' (వాడు వస్తాడేమో! వాడు రాగాల) మొ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దిగూడు : (వి; ఔప.) దీపమూ, చిన్న చిన్న వస్తువులూ పెట్టుకోవటానికి ఉప యోగపడే గోడలోని చిన్న గూడు; రూపాం: దీగూడు < దివ్వెగూడు (?)

దిగ్గొరుగు : (స. క్రి.) పూర్తిగా కొరుగు

దిచ్చెగొట్టు : (అ. క్రి.) నొసలు నొసలుతో తాకించు

'చిన్న పిల్లలు దిచ్చెకొట్టుకుంటూ ఆడుకుంటారు'.

దిడ్డి : (వి) ఇంటి పెరడు; దొడ్డి 'లోపలి దిడ్డి త్రోవచేన్' - యయా. 5-151

దిడ్డిగుంట : ఇంటి పెరడు గుండా; ఇంటి పెరట్లోనుంచి < దొడ్డిగుండా

'దొంగ దిడ్డిగుంట ఇంట్లోకి వచ్చినాడు'.

దిడ్డితలుపు : (వి) ఇంటి పెరడుకు ఉండే చిన్న తలుపు

దినవారాలు : (వి; బహు.) పదోరోజు చేసే అంత్యకర్మ

దినాలు : (వి; ని, బహు.) పదోరోజు చేసే అంత్యకర్మ

దిమాక్ : (వి; అ. దే.) బుద్ధి, ఆలోచన

దిమా(కి)కీ : (వి; అ. దే.) గర్వం

దిమ్మ దిరుగు : (అ. క్రి.) తల తిరుగు; అతికష్టం అగు.

'ఆ లెక్కంతా సరిచేసేసరికి దిమ్మ దిరిగింది'.

దిమ్మిస : (వి) కంకర, మన్ను మొ॥ వాటిని గట్టి పరచటానికి ఉపయోగించే సాధనం, Ram రూపాం: దిమ్మీస.

దిమ్మీస : (వి) చూ: దిమ్మిస

దిమ్మెరపోవు : (అ. క్రి.) మిక్కిలి ఆశ్చర్యపడు

దివాన్‌ఖానా : (వి; అ. దే.) డ్రాయింగ్ రూం

దివా(న)నా : (వి; అ. దే.) బుద్ధిహీనుడు, పిచ్చివాడు

దివానాగాడు : (వి) బుద్ధిహీనుడు, మూర్ఖుడు

దివిలె : (వి) దీపావళి; చూ: దివిలె పండుగ

'మా బిడ్డను దివిలెకు తీసుకరావాలె'

దివిలె పండుగ : (వి) దీపావళి పండుగ. < దివ్వెల పండుగ

దిష్టి: (వి) చెడ్డచూపువల్ల కలిగే అశుభం < దృష్టి

'మా బిడ్డకు దిష్టి తగిలింది'

దిష్టితగులు : (అ. క్రి.) చెడ్డ చూపువల్ల అశుభం కలుగు; చూ:- దిష్టి

దిష్టితీయు : (అ. క్రి.) దిష్టి దోషాన్ని తొలగించడానికి ప్రతిక్రియచేయు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దీ

దీగూడు : (వి; ఔప.) దీపమూ, చిన్న చిన్న వస్తువులూ పెట్టుకోవటానికి గోడల్లో చేసిన చిన్నగూడు చూ: దిగూడు < దివ్వెగూడు

దీపంత : (వి) దీపపు ప్రమిద

దీర్గాలుతీయు : (అ. క్రి.) కోపపడు, తిట్టు. 'వాడు అందరిమీద దీర్గాలు తీస్తుంటాడు'.

దీలి : (వి) దీపావళి పండుగ; రూపాం. దీలె, దివిలె

దీలె : (వి) దీపావళి పండుగ; రూపాం. దీలి, దివిలె

దీవెనార్తి : (వి) దీవెన, ఆశీస్సు

దు

దుంకు : (అ. క్రి.) 1. గంతువేయు, దూకు. 2. (వి) గంతు; రూపాం. దునుకు; 'రవి దుంక లేచు తోయమునను జిందు బిందువులయట్ల' ము.వి.4-4

దుండు : (విశ) లావైన; 'వాడు చాలా దుండుగా ఉన్నాడు'.

దుండుకు దుండు : మిక్కిలి లావైన; 'పిల్లవాడు దుండుకు దుండు ఉన్నాడు'.

దుంప : (వి) నాగలిలోని ఒక భాగం

దుకాణం : (వి) అంగడి, కొట్టు < దుకాన్ (ఉ)

దుకునం : (వి) అంగడి, కొట్టు < దుకాన్ (ఉ)

దుగూడు : (వి; ఔప.) దీపమూ, చిన్న చిన్న వస్తువులూ పెట్టుకోవడానికి గోడల్లో చేసిన గూడు. రూపాం. దిగూడు, దీగూడు

దుగ్ధ : (వి) ఆందోళన, బాధ

దుడ్డె : (వి) దూడ; 'ప్రభుపు దున్నపోతు ప్రజలంత దుడ్డెలు' - చాటువు

దుని(య)యా : (వి; అ. దే.) భూమి, ప్రపంచం, 'ఇంత మూర్ఖుడు దునియాలో లేడు'.

దునుకు : (అ. క్రి.) దూకు, గంతువేయు; రూపాం. దుంకు

దుబ్బ : (వి) సన్నని ఇసుకపొడివంటి మట్టి

దుబ్బనేల : (వి) తువ్వనేల

దుబ్బమన్ను : (వి) జిగటగల ఒకవిధమైన మన్ను. దీనితో ఇంటిగోడలు కడతారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుబ్బరగాడు : ఒకరకం పక్షి
దుబ్బలు : (వి; బహు.) సన్నని ఇసుక పొడివంటి మట్టితో ఏర్పడిన దిబ్బలు
దుబ్బసన్నలు : (వి; బహు.) ఒకరకం వడ్లు
దుర్బిణీ : (వి) దూరదర్శిని bynaculars.
దులుపరించు : 1. (స. క్రి.) దులిపివేయు.
'ఎన్ని తిట్టినా నిమిషంలో వాటిని దులుపరించి వేస్తాడు'.
2. (స. క్రి). గట్టిగా మందలించు, తిట్టు
దుల్ల : (వి) దురద
దువ్వెనచేప : (వి) ఒకరకం చేప
దుస్సు : (స. క్రి.) కంకిలోని గింజలు తీయు
దుస్సుముడి : (వి) సులభంగా విప్పుకోదగిన ముడి × కటికెముడి

దూ

దూం : (వి) చిన్నపిల్లల అల్లరి. 'అంత దూంచేసే పిల్లవాణ్ణి చూడలేదు'.
దూడె : (వి) దూడ; దుడ్డె
దూప : (వి) దప్పి: < తాపః (సం)
వికటంపు టెబికల విసరున నుపొంగు
తుప్పరడెందంబు దూపడంగ (హ.వం; ఉ. భా. 5 - 359)
దూపకు చెప్పు : (అ. క్రి.) కల్లుకోసం పనివాళ్లకు డబ్బులు ఇచ్చు
దూపగంపలు : (వి) అన్నం, నీళ్లు పెట్టుకొని బావి దగ్గరకు తీసుకుపోయే గంపలు
దూపగొను : (అ. క్రి.) దప్పిగొను
దూము : చిన్నపిల్లల అల్లరి. రూపాం దూం.

దె

దెంకపోవు : (అ. క్రి.) చెప్పకుండా తప్పించుకొని పోవు × దెంకొచ్చు
దెంకొచ్చు : (అ. క్రి.) చెప్పకుండా తప్పించుకొని వచ్చు × దెంకపోవు
దెంగులు : (వి; ని. బహు) తిట్లు; గ్రామ్య వ్యవహారంలోనే దీనికి ప్రయోగం.
దెశ : (వి) అదృష్టం < దశా (సం)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దెశ తిరుగు : (అ. క్రి.) అదృష్టం కలిసివచ్చు

దెశమళ్లు : (అ. క్రి.) అదృష్టం కలిసివచ్చు

దే

దేకిలి : (అవ్య.) సహార్థంలో వాడబడే పదం; రూపాం. దేకిలి.
'ఆయన తన కూతురుకు వంటపాత్రలతో దేకిలి అన్నీ ఇచ్చినాడు'.

దేవు : (అ. క్రి.) 1. నీళ్లలో మూలమూలలా శోధించి పైకితీయు.
2. నూనెలోనుండి పూరీలు మొ॥ పైకితీయు

దేవున్నర : (వి) (దేవుని + అర) దేవుణ్ణి పెట్టుకునే గది

దేవునిల్లు : (వి) దేవుణ్ణి పెట్టుకునే గది

దేవులాట : (వి) 1. చింత, విచారం, 2. వెతకటం; 'ఎందుకు నీకీ దేవులాట'

దేవులాడు : (స. క్రి.) 1. ఆరాటపడు, విచారపడు 1. 'వానికోసం మనసు దేవులాడుతుంది', 2. వెదకు; రూపాం: దోలాడు
'వాడు పుస్తకం దేవులాడుతున్నాడు'

ధైర్నం : (వి) ధైర్యం

దొ

దొగ్గలికూర : (వి) ఒక ఆకుకూర

దొబ్బ : (వి) మాంసఖండం

దొయ్య : (వి) పొలం మడి

దొరకాములు : (వి) ఒకరకం పళ్లు

దొరింపు : (వి) ఆనుకూల్యం

దొరికిచ్చుకొను : (స. క్రి.) చిక్కించుకొను, పట్టుకొను

దొర్కబట్టు : (స. క్రి.) దొరికించుకొను, వెదకి పట్టుకొను.
'పోలీసులు దొంగలను దొర్కబట్టుకున్నారు'.

దొర్సాండ్లు : (వి; బహు) దొరల భార్యలు; రూపాం. దొర్సాన్లు.

దొర్సాని : (వి.) దొర భార్య

దొలుపు : (స. క్రి.) దొర్లించు; రూపాం: డొలుపు
'ఆ రాయిని గుంటలో దొలుపు'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దొవ్వా(న)నా : (వి; అ. దే.) రెండణాలు < దో + ఆనే

దో

దోకబాజీ : (వి; అ. దే.) మోసంచేసే స్వభావంకల; రూపాం. దోకబాజి

దోకా : (వి; అ. దే.) మోసం, వంచన < ధోకా (ఉ)

దోకాయిచ్చు : (అ. క్రి.) మోసంచేయు; ధోకా దేనా (ఉ)
'వాడు అందరికి దోకా యిస్తుంటాడు'.

దోనుగ : [వి) దోనె; నేసేప్పుడు నేసిన గుడ్డను చుట్టే పలకదూలం

దోమసన్నలు : (వి; బహు) ఒకరకం వడ్లు

దోర్ణం : (వి) మామిడాకులు మొ॥ వాటితో కట్టిన తోరణం. 2. మోదుగ, మఱ్ఱి మొ। వాటి ఆకులను తోరణంగా ఒక దారానికి కుచ్చిన దండవంటిది. కావలసినప్పుడు వీటినుండి ఆకులు తీసుకొని విస్తర్లు కుట్టుకుంటారు. రూపాం. దోర్నం

దోరాపు : (వి) ఎర్రటి ఆపు

దోర్నం : (వి) చూ. దోర్ణం

దోలాడు : (స. క్రి.) వెదకు; రూపాం. దేవులాడు

దోస్తాను : (వి; అ. దే.) 1. స్నేహితుడు. 2. స్నేహం.
1. వానికి బోలెడు దోస్తాన్లు.
2. వానితో నీకు దోస్తాను ఉన్నదికదా !

దౌ

దౌడబొక్క : (వి) దవడకు లోపలి భాగంలోఉండే పల్లు.

దౌతి : (వి) సిరాబుడ్డి. చూ. దవుతి, దవితి

దౌరా : (వి; అ. దే.) గ్రామాంతరాలకువేసే ప్రయాణం.

ధ

ధర్మకాంటా : [వి) బంగారాన్ని తూచే చిన్న త్రాసు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న

నకల్ : (వి; అ. దే.) 1. సత్యప్రతి. true copy 2. పరీక్షల్లో మరొకరిది చూచి వ్రాయడం, copying.
'ఈ రోజుల్లో పరీక్షల్లో నకల్ సాగటంలేదు'.

నకల్‌గొట్టు : (స. క్రి.) చూచివ్రాయు; to copy
'వాడు పరీక్షల్లో నగల్‌గొట్టి పాసైనాడు'

నక్షు : (వి.) పెద్ద పెద్ద మొద్దులను పగులగొట్టేటప్పుడు ఉపయోగించే సాధనం

నక్షత్రపు పుల్ల : (వి.) ఒకరకం ముక్కుపుల్ల

నక్షా : (వి; అ. దే.) ఇంటి ప్లాను మొ॥ దించిన పటం

నగదు : (వి; అ. దే.) రొక్కం

నజ(ర్)రు : (వి; అ. దే.) చూపు, దృష్టి. 'ఏమన్న నజరానుతు లేదు'.

నజరానా : (వి; అ. దే.) రాజులు మొ॥ వాళ్ల దర్శనానికి వెళ్లేప్పుడు తీసుకుపోయే కానుక రూపాం:- నజ్రానా

నజ్రానా : (వి; అ. దే.) చూ:- నజరానా

నట్టు : (వి) చిన్న పిల్లలకు కడుపులో ఏర్పడే మెలికపాము

నట్టుజెల్ల : (వి.) చిన్నజెల్ల, చేపల్లో ఒకరకం × కోడిజెల్ల

నట్టల నారిగాడు : (వి.) కృశించి నరాలు తేలిన బలహీనుడు

నడికట్టు : (వి) నడుము బిగువుకై మగవాళ్ళు కట్టుకునే కట్టు; బాలెంతలు నడుముకువేసే కట్టు

నడిజాం రాత్రి : (వి) మధ్యరాత్రి

నడిపి : (విణ.) నడిమి, మధ్యమ; నడిపి తమ్ముడు, నడిపి కొడుకు, నడిపి పెద్దమ్మ మొ॥

నడిమిట్ల : మధ్యలో. నడుమ; 'నడిమిట్ల ఇట్లా తప్పించుకుంటే ఎట్లా!'

నతీ(జ)జా : (వి; అ. దే.) ఫలితం. 'పరీక్షల నతీజాలు ఇంకా రాలేదు'.

నతుకు : (అ. క్రి.) కష్టంగా స్థలం చేసుకొని ఒదుగు.
'వాడెక్కడో నతికినాడు'.

నపరి : ఒక్కొక్కరు; 'నపరొక్కపండు తీసుకోండి'. 'నపరింత పంచుకోండి'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నప్పతట్లోడు : (వి) అప్రయోజకుడు, చేతకానివాడు.
నమో(న)నా : మాదిరి, specimen < సమూనా.
నమ్ము : (వి) తడి < నమ్ (ఉ) రూపాం. నిమ్ము; 'గోడకు నమ్మొచ్చింది'.
నర్రదాడు : (వి) చాలా ఎత్తైన తాటిచెట్టు
నలగొట్టు : (స. క్రి.) నలుగగొట్టు
నల్ల అను తెల్ల అను : ఇది మంచి, ఇది చెడు అని చెప్పు; దీనికి వ్యతిరేకార్థం లోనే ప్రయోగం. 'మా కొట్లాట విని ఆయన నల్ల అనలేదు తెల్ల అనలేదు.'
నల్ల కుండలు : (వి; బహు) గడిగుడుకలు
నల్లమొగం : (వి) తలవంపు, అవమానం
నల్లసరపు గుండు : నల్లని గుండ్రటి రాయి
నల్లా : (వి; అ. దే.) కొళాయి, water tāp.
నవసారం : (వి) salammoniac, నవసాగర్ (మరా)
నసీ(బ్)బు : (వి; అ. దే.) అదృష్టం, భాగ్యం
నసుగు : (అ. క్రి.) గొణుగు; అస్పష్టంగా చెప్పు. 'ఏదో సరిగ్గ చెప్పు. నసుగకు'.

నా

నసీబ్ : (వి; అ. దే.) భాగ్యం, అదృష్టం
నాంశాం : నానబోసిన బియ్యం, పప్పులు మొ॥ వాటి రుచి.
నా : (అవ్య) వికల్పార్థకమైన అవ్యయం (న; సం) 'ఆయనకు నా చదువులేదు నా అస్తి లేదు. పిల్లనివ్వటం ఎట్లా!'.
నాగవాసం : (వి) గొళ్లెం తగిలించే ఇనుప కొలికి. ఇది తలుపు చౌకోటు, ఉత్త రాజి, మధ్యలో బిగింపబడిఉంటుంది.
నాగజెమ్మడి : (వి) ఒకరకం చెట్టు
నాగుంబా(ం)ము : (వి) త్రాచుపాము
నాగు : (వి) ధాన్యం అప్పుగా తీసుకొని సంవత్సరం తరువాత ఒకటికి ఒకటి న్నర కొలిచి ఇవ్వటం.
నాడా : (వి) గుర్రపు గిట్టెలకు కొట్టే లోహపు పట్టి
నాతిరి : (వి) రాత్రి; రూపాం. నాత్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నా్రతి : (వి) రాత్రి

నాదాన్ : (వి; అ. దే.) తలవంపు; అవమానం, నామర్దా, రూపాం.- నాదాని 'మన పసులు మనం చేసుకోవటం నాదానేంకాదు'.

నాదాని : (వి.) చూ:- నాదాన్

నానబియ్యం : (వి) నానబోసిన బియ్యం

నాను : (వి.) స్త్రీలు మెడకు ధరించే బంగారు ఆభరణం.

నానువల : (వి) చేపలుపట్టే ఒకరకం వల

నామర్దా : (వి; అ. దే.) అవమానం. చూ:- నాదాన్

నాము నాము : చూ:- నాం నాం

నాయం : (వి.) న్యాయం

నాయిన : (వి.) నాయన, తండ్రి

నాయినమ్మ : (వి.) నాయనమ్మ, నాయన తల్లి

నాశనగాలం : (వి.) పొయ్యేకాలం, నశించిపోయే కాలం < నాశనకాలం(సం)

నా(ష్టా)ష్ట : (వి.) ఉపాహారం, tiffin; రూపాం. (నాస్తా)

నా(స్తా)స్త : (వి;) చూ:- నాష్ట

ని

-నించి : (వి. ప్ర.) 1. నుండి, నుంచి; అక్కణ్ణించి, ఎక్కణ్ణించి మొ॥ 2. కారణంగా, మూలంగా < నుంచి 'ఆయన్నించే ఈ గొడవంతా జరిగింది'

నిండుమనిషి : (వి) గర్భిణీ స్త్రీ

ని్రగాని : (వి; అ. దే.) పర్యవేక్షణ, అదుపు < ని్రగాని (ఉ) 'నేరస్థులమీద ని్రగాని పెట్టాలె'.

నిచ్చె : ప్రతిదినం, ప్రతినిత్యం < నిత్యమ్ (సం)

నిజం గౌడలు : (వి; బహు) ఒకరకం వడ్లు

నిత్తెం : ప్రతిదినం, ప్రతినిత్యం < నిత్యమ్ (సం) రూపాం. నిత్తె

నిత్తె : చూ:- నిత్తెం

ని్రదగాయు : (అ. క్రి.) ని్రదపోకుండా ఉండు

నిన్న ఇయ్యాల : ఈమధ్య, ఇటీవల 'ఆయన శరీరం నిన్న ఇయ్యాల కొంచెం బాగుంటుంది'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిఖాయించు : (స. క్రి; అ. దే.) భరించు, సహించు < నిభానా (ఉ)
'వాడు కష్టాలన్నీ ఎట్లాగో నిఖాయించుకున్నాడు'.

నిమస్తి : (వి) పూర్వకాలంలో ముసలివాళ్ళు ధరించే ఒకరకమైన చొక్కా

నిమ్మ(ల)ళం : (వి) 1. క్షేమం. 'అంతా నిమ్మలంగా ఉన్నారా?'.
2. తీరిక, మెల్లదనం. 'వాడు తొందరగా రాడు, నిమ్మలంగా వస్తాడు'.
3. నెమ్మది. 'వాని మనసుకు నిమ్మలం లేదు'.

నిమ్ము : (వి.) తడి; రూపాం. నమ్ము. 'గోడలు నిమ్మెక్కినాయి'.

నియ్యతి : (వి; అ. దే.) న్యాయం < నియ్యత్ (ఉ) రూపాం. నియ్యతు.
'వాడు నియ్యతిలేని మనిషి'.

నియ్యతు : (వి; అ. దే.) చూ:- నియ్యతి

నిలవడు : (అ. క్రి.) నిలుచుండు, నిలబడు

నిలువచేయు : (స. క్రి.) ఒకచోట చేర్చిపెట్టు
'అయన బోలెడు వడ్లు నిలువజేసుకొని పెట్టుకున్నాడు'.

నిలువు : (వి) చేయి మీదికెత్తుకొని నిలబడిన పురుషుని ఎత్తు
'బావిలో రెండు నిలువుల నీళ్ల ఉన్నాయి'.

నివద్దె : (వి.) నిజం, సత్యం; రూపాం. నివొద్దె

నివొద్దె : (వి.) చూ:- నివద్దె

నిశాన్ : (వి; అ. దే.) గుర్తు, చిహ్నం; రూపాం. నిశాని

నిశాని : (వి; అ. దే.) చూ:- నిశాన్

నీ

నీరడి : (వి,) చెరువుకింది పొలాలకు నీళ్ల పారకం చూసే గ్రామోద్యోగి

నీర్కారు : (వి.) కంసాలులు నిప్పులోఉన్న వస్తువును తీయటానికి ఉపయోగించే పనిముట్టు

నీలుగుడు : (వి.) గర్వం; రూపాం. నీల్గుడు

నీల్గుడు : (వి.) చూ:- నీలుగుడు

నీసు : (వి.) నీచు; 'శనివారంనాడు ఆయన నీసు ముట్టడు'.

నీళ్లాడు : (అ. క్రి.) ప్రసవించు

నీళ్లుపోసుకొను : (అ. క్రి.) గర్భం ధరించు
'ఆమె నీళ్లు పోసుకొని మూడు నెలలైంది'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ను

-నుంచి : (వి. ప్ర.) మూలంగా, కారణంగా; రూపాం. నించి
'ఈ గొడవంతా నీనుంచి జరిగింది'.

నుక్సాన్ : (వి; అ. దే.) నష్టం; రూపాం. లుక్సాన్

నువు : (వి.) నీవు

నుస్త : (అవ్య.) కేవలం, మాత్రం; నుస్తా (మరా.)
'నుస్త పదిరోజులుండే చాలు జ్వరం తగ్గించి పంపిస్తా'.

నూ

నూకు : (స. క్రి.) నెట్టు, గెంటు, తోయు.
'మెడబట్టి నూకించుమనియె' (భీమ.)

నూకుడుపోవు : (అ. క్రి.) అన్నం మొ॥ లోపలికిపోవు; ఈ పదం నిందార్థం లోనే వాడబడుతుంది. 'వానికి చలన్నం నూకుడుపోదు. వేడన్నమే కావాలె'.

నూకేయు : (స. క్రి.) నెట్టు, గెంటు, తోయు.

నూరు : (వి.) వంద

నె

నెగులు : (అ. క్రి.) ప్రవర్తించు, మెలగు
'ఆ ఆఫీసర్ దగ్గర ఎట్లా నెగులుతావో!'

నెత్తి : (వి) తల

నెత్తికి పోసుకొను : (అ. క్రి.) అభ్యంగస్నానం చేయు

నెనరు : (వి.) ప్రేమ

నెమిలి బేసరు : (వి.) ముక్కుకు ధరించే ఆభరణం

నెమ్మతి : (వి) 1. వ్యాధి నయం కావటం; రూపాం. నెమ్మది.
'ఒళ్లు ఇంకా నెమ్మతి కాలేదు'.

నెరి(య)యా : (అవ్య.) పూర్తిగా, బొత్తిగా, రూపాం. నెరీ.
'పిల్లవాడు చెప్పినమాట నెరియా వినకుండా ఐనాడు'.

నెరీ : (అవ్య.) చూ:- నెరియా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నెరుసు : (వి.) పలుగురాళ్ల పొడి; దీన్ని చెక్కమీదపోసి వడ్రంగులు తమ పనిముట్లను పదును చేస్తారు.

నెర్రె : (వి) నేలపగులు

నెల : (వి.) ఆడవాళ్ళు ఋతువయ్యే సమయం

నెలపొడుపు : (వి.) శుద్ధ పాడ్యమి

నెలలు : (వి; బహు.) ప్రసవకాలం

నెలువు : (వి.) పరిచయం; 'అ ఊళ్లో అందరు నాకు నెలువే'.

నే

నేటు : (వి.) బహిరంగం × చాటు; 'చాటుకెందుకు? నేటుకే అంటా'

నేతనిల్లు : (వి.) పద్మశాలీలు నేతకుపయోగించుకునే ఇంటి భాగం

నేతిబొట్టు : (వి.) నెయ్యి; నేతిబొట్టు

నేదులు : (వి; బహు.) కల్లు రావటానికి తాటి, ఈత మొ॥ చెట్లపై చేసే రంధ్రాలు.

నేర్పు : (స. క్రి.) ఎండబోసిన ధాన్యాన్ని పలుచగా ఇటునటు కలియబెట్టు

నేల తప్పెడిగాడు : ఒకరకం పక్షి

నేలబొయ్యారం : (వి) నేలలోఉండే సొరంగం

నేలముచ్చు : (వి.) అన్ని తెలిసీ తెలియనట్లు మౌనంగా ఉండేవాడు; కపటి

నేవు : (స. క్రి.) నూనెలో దేవు

నేవులు : (వి; ని. బహు.) చిల్లర నాణాలు, coins

నొ

నొష్ట : నొసట; 'నొష్ట రాసింది జరుగక తప్పదు'.

నొష్టరాత : (వి) నొసటి వ్రాత

నో

నోటికిచేయు : (స. క్రి.) కంఠస్థం చేయు.
'శతకాల్లోని పద్యాలు నోటికి చెయ్యాలె'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నోట్లె దుమ్ము(వ)పడ : (అ. క్రి.) నష్టమగు 'ఈ ఉద్యోగం వానికి ఇవ్వకపోతె వాని నొట్లె దుమ్ము పడినట్లె'.

నోరు పారేసుకొను : (అ. క్రి.) తొందరపడి అకారణంగా చెడుమాటలుపలుకు

నోర్లు : (వి; బహు.) నోరు శబ్దానికి బహువచనరూపం.

నౌకరి : (వి; అ. దే.) 1. ఉద్యోగం < నౌకరీ (ఉ) మావానికి ఇంకా ఏ నౌకరి దొరకలేదు. 2. జీతం, వేతనం. నీకు నెలకు నౌకరెంత?

నౌకరు : (వి.) ఉద్యోగి, జీతగాడు

నౌవా(న)నా : (వి) తొమ్మిదణాలు < నౌ + అనే (ఉ)

నౌవోతు : (వి) కలకండ; ఖండ శర్కర, మిశ్రీ

ప

పంకా : (వి; అ. దే.) విసనకర్ర, fan < పంఖా (ఉ)

పంగ[1] : (వి.) ఎడంగా సాగిన చెట్టు కొమ్మ

పంగ[2] : (వి.) చెప్పులోని మొలలు (మేకులు) తీసే పనిముట్టు

పంగలకట్టె : (వి.) ముండ్ల కంపను ఎత్తటానికి ఉపయోగించే రెండుపంగలు కల ఎత్తు కర్ర; రూపాం:- పంగలకర్ర

పంగల కర్ర : (వి) చూ:- పంగలకట్టె

పంచకమేటి : (వి.) గ్రామంలోని వ్యవహారాలను పరిష్కరించే ఐదుగురు సభ్యుల ఒక సంఘం

పంచకూళ్ల కషాయం : (వి) నానారకాలు కలిసిపోవడం < పంచకోల కషాయం 'ఇది ఏ మాదిరిగాలేదు. పంచకూళ్ల కషాయం మాదిరిగా ఉంది'.

పంచాయతి : (వి.) పేచీ, జగడం, తగవు, తీర్పు; రూపాం: పంచాయతి 'వాడు అందరితో పంచాయతి పెట్టుకుంటాడు'.

పంచాయితి : (వి.) చూ:- పంచాయతి

పంచపాళి : (వి.) కడుప పుదించటానికి ఉపయోగించే కుంకుమ, పసుపు మొ॥ వస్తువులు పెట్టుకునే చెక్కపెట్టె.

పంచోటి : (వి.) భూములు మొ॥ వాటి పంపకం

పంజు : (వి) గ్రామ పంచాయతీ బోర్డు సభ్యుడు

పంజెం : (వి) పందెం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పంఠశెట్టు : (ప్రే. క్రి.) నిద్రపుచ్చు, పడుకోబెట్టు

పండు : (అ. క్రి.) నిద్రపోవు.

పండుకొను : (అ. క్రి.) నిద్రపోవు

పండుదాడు : (వి.) కల్లు గీయటానికి యోగ్యమైన తాటిచెట్టు

పంతులు : (వి.) 1. ఉపాధ్యాయుడు, 2. పురోహితుడు, 3. గ్రామ కరణం

పందార : (వి.) చక్కెర < పంచదార

పందాడు : (వి.) ముదిరిన గొలలుగల తాటిచెట్టు

పందిపర్క : (వి.) ఒకరకం చేప

పంద్రా(న)సా : (వి; అ. దే.) పదిహేను అణాలు < పంద్రహ + అనే (ఉ).

పకత్ : (అ. దే.) < ఫక్త్ (ఉ) కేవలం రూపాం: పక్తు; ఫకత్, ఫక్త్
'ఆయన పకత్ మాట్లాడటానికేకాని పనిచేయడానికి కాదు'.

పకాళ్లు : (వి; బహు) కల్లుపోసే పెద్ద తోలుసంచులు

పక్క : (వి.) పడక

పక్కపిన్ను : (వి.) కొప్పులోని వెంద్రుకలు అటు నిటు పోకుండా ఉండటానికి స్త్రీలు ఉపయోగించే పిన్ను; చూ:- తలపిన్ను

పక్కా : (వి; అ. దే) 1. నిశ్చయం. 2. 'నువు చెప్పింది పక్కానేనా'.
పక్కామాట, పక్కారంగు మొ॥

పగటింతల : పగటిపూట

వగటీలి : పగటి పూట 'పిగటీలి నిద్రపోవటం మంచిదికాదు'.

పగిడిపత్తి : (వి.) నల్లగింజలుగల దూది

పచ్చడం : (వి) దుప్పటి

పచ్చపొలి : (వి) పైరు చక్కగా ఎదిగి పచ్చగా ఉన్నప్పుడు చేసే పండుగ

పచ్చిపులుసు : (వి.) ఉల్లిపాయలు, ఉప్పు, కారం వేసి పోపుపెట్టిన చింతపండు పులుసు.

పచ్చీస్ : (వి) చదరంగంవంటి ఆట

పచ్చె : (వి) ముక్క, 'కుండ కిందపడి పచ్చెలు పచ్చెలైంది'.

పచ్చెన్న : వి; (పచ్చి + వెన్న) వెన్న

పజీత : (వి; అ. దే.) అవమానం; రూపాం. పజీత < ఫజీత్ (అర)
'వాణ్ణి నలుగురిలో పజిత చేసినారు'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఆటదానిఁ బజీతుసేయఁగ వలయునె'. ఆ. మా. V– 51

చెనఁటి చుట్టాలచేత ఁబజీతనగదు. శుక. II – 127

పజీత : (వి; అ. దే.) చూ:- పజిత

పజ్జొన్న : (పచ్చ + జొన్న) పచ్చ జొన్నల పైరు

పజ్జొన్నలు : (వి; బహు.) పచ్చ జొన్నలు

పటాకి : (వి; అ. దే.) టపాకాయ

పటికి : (వి) పటిక

-పటికె : (అవ్య.) కారణంగా, మూలంగా అనే అర్థాల్లో అన్నంతక్రియలపై చేరే అవ్యయం; చేయబటికె, చెప్పబటికె, రాబటికె మొ॥

'నీవు సహాయం చేయబటికె ఈ పని అయ్యింది'.

పటు : (స. క్రి.) తీసుకో అనే అర్థంలో మ. పు. ఏకవచన రూపం < పట్టు

'ఇప్పటికి ఈ పది రూపాయలు పటు'.

పటుకార : (వి.) చెప్పులోని మేకులు దీసే ఒక పరికరం.

పటువ : (వి.) కుండ; నీళ్ల పటువ మొ॥

పటేండ్లు : (వి.) 'పటేలు'కు బ. వ. రూపం. పటేళ్లు; గ్రామాధికారులు

పట్టుపోవు : (స. క్రి.) తీసుకొనిపోవు < పట్టుకపోవు

పట్కారోండ్లు : (వి; బహు.) నూలు వ్యాపారంచేసే జాతికి చెందినవాళ్లు; రూపాం:- పట్కారోండ్లు

పట్కారోండ్లు : (వి; బహు.) చూ:- పట్కారోండ్లు

పట్టగొలుసులు : (వి) స్త్రీలు కాళ్లకు ధరంచే వెండి ఆభరణం; రూపాం. పట్టాగొలుసు.

-పట్టి : (వి. ప్ర) సమయవాచక శబ్దాలపై నుండి అనే అర్థంలోవచ్చే పంచమీ విభక్తి ప్రత్యయం, ఇన్ని దినాలబట్టి, రెండు గంటలబట్టి మొ॥

పట్టించు : (స. క్రి.) 1. మితిమీరి మద్యాన్ని త్రాగు

'వాడు బాగా పట్టించినట్లుంది'.

2. మితిమీరి తిను

'వాడు అన్నం బాగా పట్టించినాడు'.

-పట్టు[1] (అను. క్రి.) వ్యాపారోన్ముఖత్వమనే అర్థంలో అన్నంతక్రియలపై చేరే అనుబంధక్రియ; చేయబట్టె, రాయబట్టె, చెప్పబట్టె; చెప్పబడితివి మొ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పట్టు2 : (వి) స్థానం పరిసరం; సమాసంలోనే దీనికి వాడుక; బావి పట్టున, ఊరిపట్టున మొ॥

పట్టు3 : (వి.) పక్షం, వైపు.
'ఊరివాళ్లంతా నా పట్టే ఉన్నారు'.

పట్టె : (అను. క్రియ) చూ:- పట్టు

పట్టెదార్ : (వి; అ. దే.) భూమిపై అనుభవ విక్రయాల హక్కుగల యజమాని

పట్లో(న్)ను : (వి; అ. దే.) పాంటు

పడా(ప్)వు : (వి) ఇల్లు, భూమి మొ॥ చాలాకాలంనుండి ఉపయోగంలో లేకుండుట - 'ఈ ఇల్లు చాలా ఏండ్లనుండి పడావుగ ఉన్నది'.

పడావుపడు : (అ. క్రి.) ఇల్లు, భూమి మొ॥ చాలాకాలంనుండి లేకుండు
'వాళ్ల యిల్లు పదేండ్లనుండి పడావుపడి ఉంది'.

పడిగడుపు : ఆహారమేమీ తీసుకోని సమయం; పరగడుపు అని శ. ర.
'ఈ మందు పడిగడుపున్నే వేసుకోవాలె'.

పడిగె : (వి) 1. పాము పడగ. 2. వెడల్పుగా ఉండే చెప్పుముందు భాగం; 3. కల్లు గీసేప్పుడు నడుముకు కట్టుకునే మోకుకొన

పడిబడక : (అవ్య.) ప్రతికూలతతో. శత్రుత్వంతో; రూపాం. పడివడక
''వాడు నామీద పడిబడక ఏవేవో అధికారితో చెప్పినాడు'.

పడివడక : (అవ్య.) చూ:- పడిపడక

పద్ద : (వి) ఆడ బత్తెదూడ

పత్తల్ : (వి; అ. దే.) గిట్టుబాటు. రూపాం. పత్తల

పత్తల : (వి; అ. దే.) చూ:- పత్తల్

పతంగి : (వి; అ. దే.) గాలిపటం < పతంగ్ (ఉ)

పతార : (వి) పరపతి, ఆస్తి
'అయన ఊళ్లో మంచి పతార ఉన్నవాడు'.

పతా : (వి; అ. దే.) జాడ, address రూపాం. పత్తా

పత్తా : (వి; అ. దే.) చూ:- పతా

పత్తాతీయు : (అ. క్రి.) జాడతీయు.
'వాడు హైదరాబాదులో ఎక్కడుంటాడో కొంచెం పత్తా తీయి'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పత్తి: (వి) 1. పెన్నుపాళీ, nib, 2. బ్లేడు. 3. దూవి.
పత్తి కత్తి : (వి.) బ్లేడు అమర్చిన కత్తి
పత్తెం : (వి.) పథ్యం; జబ్బుపడినప్పుడు మందు తీసుకుంటూ పాటించే
ఆహారనియమం
పల్లా : (విణ; అ. దే.) సన్నని
పదిలెం : (వి.) భద్రం, క్షేమం, జాగ్రత్త < పదిలం
'ఇల్లు పదిలెంగా చూచుకోండి'.
పదును : (వి.) తడి; 'భూమిలో పదును బాగా ఉంది'.
'పది అంగుళములవరకు నేలయందు తడి చొచ్చునంతటి వర్షప్రమాణము'.
అని శ. ర.
పదునెక్కు : (అ. క్రి.) తడియగు
'వర్షం పడి గోడంతా పదునెక్కింది'.
పద్దిరం : (వి.) పదిలం, భద్రం, జాగ్రత్త < భద్రం (సం)
'నేను ఊరికి పోతున్నాను. ఇల్లు పద్దిరం'.
పద్దు[1] : (వి) 1. ఖాతా, లెక్క. 2. రావలసిన బాకీ సొమ్ము.
1. ఈ డబ్బు నా పద్దులో జమకట్టు
2. పద్దులన్నీ వసూలు కాలేదు.
పద్దు[2] : (వి.) పద్ధతి, వైఖరి. 'ఇది నీకు పద్దే అంటావా?'.
పని చెక్క : (వి.) చెప్పులు కుట్టేప్పుడు కింద పెట్టుకునే చెక్క
పనిబొక్క : (వి.) చెప్పులు కుట్టేవాళ్ల తమ పనిముట్లను పెట్టుకునే తోలుసంచి
పనిమంతుడు : (వి.) పనిని చక్కగా నేర్చినవాడు, కార్యదక్షుడు.
పనుగడ : (వి.) పని, నిందార్థద్యోతనం ఉన్నప్పుడే దీనికి ప్రయోగం;
రూపాం. పన్గడ. 'పెద్ద పన్గడ ఉన్నట్టు తొందర పడతావెందుకు'.
పనుమట : పడమటి దిక్కున, పడమట
పన్గడ : (వి) పనుగడ
ప(న్ని)న్నీ : వి; అ. దే.) బంగారు, వెండి మొ॥ వాటి మరీ పలుచనైన రేకు;
వీటిని తమలపాకు బిడాలపై అంటిస్తారు.
పయ్య : (వి; అ. దే.) వాహనాల చక్రం; సైకిల్ పయ్య, బండి పయ్య మొ॥
పహియా (ఉ).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పయ్యది : (వి.) ఎరుపు, పసుపు కలిసిన రంగుగల ఎద్దు.
పరం : (వి.) బియ్యంలో కలిసిన మిక్కిలి సన్నని నూక. రూపాం. ప్రరం
పరక్ : (వి; అ. దే.) భేదం < ఫరక్ (ఉ)
పరక్‌పడు : (అ. క్రి.) భేదం ఉండు. 'ఎక్కడకొన్నా ధరలో పరక్ పడదు'.
పరక[1] : (వి.) అర్థణా; రూపాం. పర్క
పరక[2] : (వి.) ఒకరకం చేప. రూపాం. పర్క
పరవూరు : (వి.) గ్రామాంతరం
పరా(ఖ)కత్ : (వి) నిశ్చింత; తీరిక < పరాఖత్ (ఉ)
'ఆయనకేం పరాఖత్‌గ ఎక్కడో తిరుగుతాడు. కష్టపడి పని చేయాల్సింది మేం'
పరా(ట)టా[1] : (వి; అ. దే.) పెద్ద గోధుమరొట్టె
పరా(ట)టా[2] : (వి; అ. దే.) మొద్దులను కోసేప్పుడు, ముక్కలుగా చేసేప్పుడు వచ్చే రద్దీ
పరాశకం : (వి.) పరియాచకం; చూ:- పరాశ్కం
పరాశకపోడు : (వి.) వివిధ వేషాలువేస్తూ గ్రామాల్లో తిరుగుతూ హాస్యచేష్టలు చేస్తూ డబ్బు సంపాదించుకునేవాడు, లతోక్కరోడు; రూపాం. పరాశ్కపోడు
పరిమెరిక : (వి.) ఒడుపు, ఉపాయం.
'ఏదైనా పరిమెరికతోటి చెయ్యాలె'.
పరాశ్కం : (వి.) పరియాచకం
పరాశ్కపోడు : (వి.) పరాశకపోడు
పరిగడుపు : (వి.) పడిగడుపు
పరుపుదాడు : (వి.) లేతగొలలుగల తాటిచెట్టు × పండాడు
పరువు : (వి.) కోసు, రెండుమైళ్ల దూరం
పర్క : (వి.) చూ:- పరక[1], పరక[2]
పర్జు : (వి; అ. దే.) పద్ధతి, ఆచారం < ఫర్జ్ (ఉ)
పర్దక్షిణం : (వి.) ప్రదక్షిణం
పర్యంతరం : (వి) వరకు < పర్యంతం (సం)
ప్రరం : (వి) చూ: పరం
ప్రరె : (వి) కొమ్మలకు, గోడలకు, కుండ మొ॥ మట్టి పాత్రలకు పగులుడు పట్టిన గీత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పఱ్రెకాల్వ : (వి.) కొండల్లోనుంచి పారే కాలువ
పఱ్రెపాయు : (అ. క్రి.) పగులుడు పట్టు < పఱియవాయు
'కొత్తకుండ అప్పుడే పఱ్రె పాసింది'.
పఱ్రెపోవు : (అ. క్రి.) పగులుడు పట్టు; 'కుండ పఱ్రెపోయింది'.
పఱ్రెబోవు : (అ. క్రి.) చూ:- పఱ్రెపోవు
పఱ్రెవాయు : (అ. క్రి.) చూ:- పఱ్రెవాయు
పఱ్రెవోవు : (అ. క్రి.) చూ:- పఱ్రెపోవు
పలగొట్టు : (ప్రే. క్రి.) పగులగొట్టు < పగులగొట్టు పలగగొట్టు < పలగొట్టు
పలగ్గొట్టు : (ప్రే. క్రి.) చూ:- పలగొట్టు
పలపక్షం : (వి.) పక్షపాతం. ఒకరిపై విశేషించి చూపే అభిమానం.
'బంతిలో పలపక్షం చూపగూడదు'.
పలపల : (క్రి. విశే) కన్నీరు మొ॥ వేగంగా రాలుటయందయ్యే అనుకరణ పదం
'కండ్లనుండి నీళ్లు పలపల రాలినాయి'.
'చెట్లనుండి కాయలు పలపల రాలినాయి'.
పలుకరించు : (ప్రే. క్రి.) ఆప్తులకు జరిగిన అశుభాదులకుగాను వారిని పరామర్శించు; చూ:- మందలించు.
'వాళ్ల నాయనగారు ఈమధ్యనే పోయినారు. ఆయన్ను పలుకరించిరావాలె'.
పలుకు : (వి.) గింజలోని సగభాగం. వేరుసెనగపలుకు మొ॥
పలుకునూనె : (వి) వేరుసెనగ నూనె, పల్లీ నూనె
పలుగజీరు : (స. క్రి.) రెండుగ చీరు లేక చీల్చు < పగులజీరు
పలుగు : (అ. క్రి.) పగులు; (వర్ణ వ్యత్యయం)
పలుగురాయి : (వి.) ఒకవిధమైన రాయి
పలువ : (వి.) దుష్టుడు; నీచుడు. పలువ మాటలు, పలువ చేష్టలు మొ॥
పలువదనం : (వి.) నీచత్వం, దుష్టత్వం
పల్లజెమ్మడి : (వి.) ఒకరకం చెట్టు
పల్ల పల్ల : (అవ్య) కొట్టుటయందయ్యే అనుకరణపదం.
'పోలీసు దొంగను పల్ల పల్ల కొట్టినాడు'.
పల్లా : (వి.) 120 సేర్ల ధాన్య పరిమాణం
పల్లికాయ : (వి) వేరుసెనగ కాయ, ఇలాలికాయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పల్లీ : (వి.) వేరుసెనగ < ఫల్లీ (ఉ)

పల్లీలు : (వి; బహు.) వేరుసెనగకాయలు

పల్లీనూనె : (వి) వేరుసెనగ నూనె < ఫల్లితేల్ (ఉ)

పల్లెత్తుమాట : (వి) చిన్నమాట
'వాడు నన్నెన్ని తిట్టినా నేను మాత్రం వాణ్ణి పల్లెత్తుమాట అనలేదు'.

పసం(ద్)దు : (వి; అ. దే.) ఇష్టం, తృప్తి.

పసపస : (అవ్య.) వేగంగా నమలటంలోని ధ్వన్యనుకరణ పదం

పసరం : (వి) పశువు

పసాయించు : (అ. క్రి; అ. దే.) ఇరుక్కొను < ఫస్నా
'ఆయన కోర్టు కేసులో పసాయించినాడు'.

పసిరి : (విణ) లేత; పసిరికాయలు, పసిరికొమ్మ మొ॥

పసులు : (వి; బహు.) పశువులు
'ఈ వానంబరపీడనొందు పసులన్, హ. వం. (పూ. భా)

పస్తాయించు : (అ. క్రి.) బాధపడు, విచారించు
'ఆలోచించకొండా పనిచేసి తరువాత పస్తాయిస్తే ఏంలాభం?'.

పా

పాంచల : (వి)

పాంజి : (వి) పక్షులను పట్టే ఉచ్చులుండే ఒక పరికరం

పాండి[1] : (వి) చేపలు పట్టే పెద్దవల

పాండి[2] : (అ. క్రి) పదండి అనే అర్థంలో వాడబడే బహువచన రూపం.

పా : (అ. క్రి.) 'పద' అనే అర్థంలో వాడబడే మ. పు. ఏకవచన రూపం; పోదాం పా మొ॥

పాకిద్ చేయు : (స. క్రి.) శుభ్రంచేయు

పాకురు : (వి.) బండపైకానీ, నేలపైకానీ ఎప్పుడూ నీరు నిలవ ఉండటంవల్ల ఏర్పడే ఆకుపచ్చ పదార్థం. రూపాం. పాకూరు

పాకురుపట్టు : (అ. క్రి.) పాకురు ఏర్పడు; చూ:- పాకురు; రాళ్లన్నీ పాకురు పట్టినాయి. రూపాం. పాకూరు పట్టు

పాకూరు : (వి) చూ:- పాకురు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాకూరుపట్టు : (అ. క్రి.) చూ:- పాకురుపటు

పాళ్లోళ్లు : (వి; బహు) పాదుకలు

పాటక్ : (వి; అ. దే.) చెక్కతోగాని, ఇనుముతోగాని చేసిన గేటు; రూపాం. పాటకి < ఫాటక్ (ఉ)

పాటకి : (వి; అ. దే.) చూ:- పాటక్

పాటగొట్టు : (అ. క్రి.) పద్దు (లెక్క) కొట్టివేయు, బాకీఉన్న డబ్బు ఇచ్చి నట్లుగా లెక్క పుస్తకంలో గుర్తుపెట్టు; రూపాం. పాటబెట్టు పాట + పెట్టు

పాటబెట్టు : (అ. క్రి.) చూ:- పాటగొట్టు

పాడుమల్లె : (విణ) పనికిరాని, నీచమైన, చెడ్డ, పాడుమల్లె పనులు, పాడుమల్లె ఉద్యోగం, పాడుమల్లె యిల్లు మొ॥

పాత పంచాంగం : (వి.) పూర్వపు వ్యవహారం, పూర్వపు విషయం 'పాత పంచాంగం మళ్లీ ఎందుకెత్తుతావ్?'

పాతాళగడియ : (వి.) బావిలోపడిన బొక్కెనను పైకితీసే ఇనుప సాధనం.

పాతిపెట్టు : (స. క్రి.) చంపు, నాశనంచేయు. 'నిన్ను పాతిపెడతాను. ఏమనుకుంటున్నావో!'.

పాతిపెట్ట : నాశనంకాను, చావ అనే అర్థాల్లో వాడబడే తిట్టు.

పాన్ : (వి; అ. దే.) తాంబూలం, కిళ్లీ

పాన్‌బిడా : (వి; అ. దే.) కిళ్లీ

పాన్‌దాన్ : (వి; అ. దే.) తమలపాకులు, వక్కలు, సున్నం, కాచు మొ॥ పెట్టుకునే డబ్బా.

పానం : (వి) ప్రాణం, ఆరోగ్యం 'పానం బాగులేదు. డాక్టరుకు చూపించుకోవాలె'.

పానాది : (వి) ఊరి బయటి బజారు తోవ

పాప్లేటు : (వి.) ఒకరకం చేప.

పాబంది : (వి; అ. దే.) నియమం, పద్ధతి, నియంత్రణం

పాయఖానా : (వి; అ. దే.) మరుగుదొడ్డి. రూపాం. పాయిఖానా

పాయలుదీయు : (స. క్రి.) విస్తరింపజేయు; చిన్నదానిని పెద్దదిచేయు

పాయి : (వి.) పాలు; చంటి పిల్లలతోడి వ్యవహారంలోనే దీనికి ప్రయోగం 'కొడుకుఁబాయని యక్కునఁబట్టి పాలిండ్లనొత్తి'. (హరిశ్చ. 2 భా)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాయిరాలు : (వి; బహు.) పావురాలు

పాయిలికూర : (వి.) ఒకరకం ఆకుకూర < పావిలి

పాయిఖానా : (వి; అ. దే.) చూ:- పాయఖానా

పాయె : (క్రి. ప.) 1. పోయెను అనే అర్థంలో వాడబడే భూతకాలిక ప్ర. పు. ఏకవచన రూపం.

2. 'డబ్బు పాయె. ఇజ్జతు పాయె, ఏం లాభం'

'ఆయన ఎక్కడికి పాయెనో చూడు'.

3. పోనిమ్ము అనే అర్థంలో 'అదె' అనే పదానికి అనుబంధంగాచేరే క్రియా రూపం. అదె పాయె

'అదె పాయె' అని ఉద్యోగం ఇప్పిస్తే వాడు నాకే అపకారం చేస్తున్నాడు.

పారాడు : (అ. క్రి.) శ్రమపడు, పాకులాడు.

'ఆయన ఉద్యోగంకోసం పారాడుతున్నాడు'.

పారాదు : (క్రి. ప.) వెళ్లరాదా? అనే అర్థంలో వాడబడే క్రియాపదం

'నువ్వు ముందక్కడికి పారాదు. నేనన్ని విషయాలు అక్కడ చెపుతాను'.

-పారి : (అవ్య.) పర్యాయం, పారి. < పరి; ఒకపారి ఈపారి మొ॥

పారిగోడ : (వి.) ప్రహరీ గోడ, compound wall

పార్దు : (వి.) వరుస, పక్కభాగం. గోడపారు, ఇంటిపారు మొ॥

పార్లు : (వి; బహు.) పెద్ద బల్లపీటకు అడ్డంగా, నిలువుగా ఉండే కర్రలు

పాలగోకు : (వి.) పాలు వేడిచేసిన కుండలోని అడుగంటు

పాలపిట్ట : (వి.) ఒకవిధమైన పక్షి; దసరా రోజున దీన్ని గ్రామసీమలో దర్శించటం ఆచారం; రూపాం. పాలపిట్టె

పాలపిట్టె : (వి.) చూ:- పాలపిట్ట

పాలబిండె : (వి.) బల్లి ఆకారంలోఉండే ఒకానొక సరీసృపం. ఇది సాధారణంగా కరవదు. కరిస్తే మాత్రం మనిషి బ్రతకడు. సర్కారు జిల్లాలో దీన్ని 'నకిరీలు' అని అంటారు. రూపాం. పాలవిండె.

పాలవిండె : (వి.) చూ:- పాలబిండె.

పాలశె(ల్ల)ల్లా : (వి.) శల్లా, తలపాగా

-పాలి : (అవ్య.) పర్యాయం, మాటు, సారి, దఫా < పారి ఒకపాలి, ఈపాలి మొ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాలసన్నలు : (వి.) ఒకరకం వడ్లు.

పాలుకిచ్చు : (స. క్రి.) ఆదాయంలో కొంతభాగం తమకు వచ్చే ఒప్పందంలో భూమి ఇతరులకు సేద్యంకోసం తాత్కాలికంగా ఇచ్చు.
'మేం వ్యవసాయం మానుకున్నాం. మా భూమంతా పాలుకిచ్చినాం'.

పాలోళ్లు : (వి; బహు.) పాలివాళ్లు, జ్ఞాతులు; రూపాం. పాలోళ్లు

పాలోళ్లు : (వి; బహు.) చూ:- పాలోళ్లు

పావు : (వి.) నూనె, నెయ్యి మొ॥ పోసుకునే చిన్న పాత్ర; నూనెపావు, నేతి పావు మొ॥

పావుడాలు : (వి; బహు.) స్త్రీలు కాళ్లకు ధరించే ఆభరణవిశేషం

పావురం : (వి.) ప్రేమ, వాత్సల్యం, నెనరు < పావిరం (కన్న)
'చిన్న పిల్లలంటే ఆయనకెంత పావురమో?'.

పాశం : (వి.) పరమాన్నం, రూపాం. పాశెం < పాయసం (సం) పాసో (ప్రా) పాశం (త)

పాశంపెట్టు : (అ. క్రి.) తొడమీద గిల్లు

పాను : (వి) పాచి

పారకాడు : (వి) మేస్త్రికి మన్ను, ఇటుకలు మొ॥ అందించేవాడు

పారాదు : 'వెళదాం రారాదు' అనే అర్థంలో వాడబడే వాక్యం

పానుది : (వి) లోభియైన స్త్రీ

పానోడు : (వి) లోభి

పి

-పించు : ప్రేరణార్థంలో కొన్ని ధాతువులపై చేరే రూపం: కట్టించు; చదివించు, ఆడిపించు మొ॥

పించెం : (వి) మదం, గర్వం, బింకం < పింఛం (సం)

పింజెర : (వి) ఒకరకం పాము రూపాం:- పెంజర

పికరు : (వి; అ. దే.) చింత, బాధ < ఫికర్ (ఉ)

పికరుపడు : (అ. క్రి.) విచారపడు, చింతించు

పికాసికర్రలు : (వి; బహు.) ఎడ్లబండిని నిలిపినపుడు పోలుగర్రకింద ఉంచే రెండు కర్రలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పిచ్చకుంట్ల : (విణ.) నీచమైన, పనికిరాని; పిచ్చకుంట్ల వ్యాపారం, పిచ్చకుంట్ల మాటలు, పిచ్చకుంట్ల పనులు మొ॥

పిచ్చకుంట్లది : (వి.) నీచురాలు

పిచ్చకుంట్లోడు : (వి) నీచుడు, వ్యర్థుడు

పిట్టగట్టు : (అ. క్రి.) గట్టిపడు

పిట్టు : (వి) పశువులకు పెట్టే వేరుసెనగ పిండితో చేసిన పదార్థం

పిట్టె : (వి.) పక్షి, పిట్ట

పి(డి)డీ : (వి; అ. దే.) తరం, వంశాంతరం

పిడుచ[1] : (వి.) పిడికిలిలో పట్టే అన్నపు ముద్ద.
'వాడివ్వాళ ఒక్క పిడుచకూడా తినలేదు'.

పిడుచ[2] : (వి) ఇల్లలికే గుడ్డ

పిన్నీసు : (వి) కాంటా, safety pin

పిరం : (విణ.) ఎక్కువ ధరగల, costly రూపాం: పిరెం, పిరియం × అగ్గువ. 'బజార్లో వస్తువులన్నీ చాలా పిరంగా ఉన్నాయి'.

పిరియం : (విణ.) చూ:- పిరం

పిరెం : (విణ.) చూ:- పిరం

పిర్యా(ద్)దు : (వి; అ. దే.) దోషారోపణ, complaint < ఫిర్యాద్ (ఉ)

పిల(క్)కు : వి; అ. దే.) ప్లేగు వ్యాధి

పిలగా : (వి.) 'పిలగాడు' అనే శబ్దానికి సంబోధనైకవచన రూపం

పిలగాడు : (వి) పిలవాడు

పిలాయించు : (స. క్రి.) పతంగిని (గాలిపటాన్ని) పైకి ఎగురవేయు

పిలుపనంపజేయు : (ప్రే. క్రి.) పిలిపించు. చూ:- పిలువనంపించు, పిలువనంపు

పిలువనంపించు : (ప్రే. క్రి.) పిలిపించు; చూ:- పిలువనంపజేయు, పిలువనంపు.

పిలువనంపు : (ప్రే. క్రి.) పిలిపించు; చూ:- పిలువనంపజేయు, పిలువనంపించు.

పిల్ల : (వి.) 1. ఆడపిల్ల, అమ్మాయి, 2. చెట్టు పిలక

పిల్లగా : (వి.) 'పిల్లగాడు' అనే శబ్దానికి సంబోధనైకవచన రూపం.

పిల్లగాడు : (వి.) పిల్లవాడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పిల్లతల్లి : (వి.) పిల్లలుగల తల్లి; సంతానంగల తల్లి.
పిల్లతొవ్వ : (వి.) కాలిబాట
పిల్లనగోయి : (వి.) పిల్లనగ్రోవి
పిల్లబాట : (వి.) కాలిబాట
పిసినాసి : (వి) పిసినారి, రూపాం. పీసినాసి

పీ

పీకు : (స. క్రి.) చెట్లు, మొక్కలు మొ॥ వాటిని పెరుకు, లాగివేయు 'పిల్లలు ఇంట్లోని చెట్లన్నీ పీకినారు'.
పీకుడు : (వి.) ఉద్ధరించుట; గర్వించుట. దీనికి నింద్యార్థంలోనే ప్రయోగం 'పెద్ద పీకుడు, ఏమో మాట్లాడుతున్నాడు'.
పీకుడుమంతుడు : (వి.) ఉద్ధరించినవాడు, కార్యాన్ని సాధించినవాడు, దీనికి నింద్యార్థంలోనే ప్రయోగం 'పెద్ద పీకుడుమంతుని మాదిరిగా మాట్లాడుతున్నావు!'.
పీనిగ : (వి.) పీనుగ, శవం; రూపాం: పీనిగె
పీనిగె : (వి.) పీనుగ, శవం; రూపాం. పీనిగ
పీసినాసి : (వి; విణ) పిసినిగొట్టు చూ:- పిసినాసి
పీ(పి)సినాసిది : (వి.) పిసినిగొట్టుది
పీ(పి)సినాసోడు : (వి.) పిసినిగొట్టోడు
పీనిగెల్ల : ఒక తిట్టు < పీనుగువెళ్ల. 'వానింట్లో పీనిగెల్ల'.

పు

పుంటికూర : (వి.) గోంగూర, గోగాకు
పుండకో(ర్)రు : (వి.) నీచుడు, రూపాం. పుండాకోరు
పుండాకో(ర్)రు : (వి) చూ: పుండకోరు
పుకార : (వి; అ. దే.) పుకారు, కింవదంతి.
పుచ్చె : (వి) 1. తల, పుర్రె. 2. మామిడిపండు మొ॥ వాటిలోని విత్తు
పుటుక : (వి.) జన్మం, పుట్టుక. రూపాం. పుట్క
పుట్క : (వి.) చూ:- పుటుక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుట్టగడ్డ : (వి.) ఎత్తుగా ఉన్న పుట్ట

పుట్టగతి : (వి.) బ్రతుకుదెరువు. 'చెడ్డపనులు చేస్తే పుట్టగతి ఉండదు'.

పుట్టగతులు : (వి; బహు) చూ:- పుట్టగతి

పుట్టచెండు : (వి.) జాలెపోయని చెండు

పుట్నాలు : (వి; ని. బహు) వేపిన సెనగలు, ఉలవలు, కందులు మొ॥ సెనగ పుట్నాలు, ఉలవ పుట్నాలు, కంది పుట్నాలు.

పుడా : (వి; అ. దే.) పొట్లం

పుడీలు : (వి; బహు) ప్రగల్భాలు, అసత్యపు వాక్కులు

పుడీలుకొట్టు : (అ. క్రి.) ప్రగల్భాలు పలుకు, అసత్యాలు పలుకు

పుదించు : (స. క్రి.) కూరాటి కుండ, కడప మొ॥ వాటిని కడిగి బొట్లుపెట్టి అలంకరించు; రూపాం: పుదిచ్చు

పునాస పంట : (వి.) వర్షకాలంలోవేసే మెట్ట పంట < పునప్పాసు పంట

పురస్తు : (అవ్య) ఫరవాలేదు, లెక్కలేదు. అనే అర్థాల్లో వాడబడే పదం డబ్బు పోయినా పురస్తు; ఏమైనా పురస్తు మొ॥

పురాగ : (క్రి. విశ.) పూర్తిగా, సంపూర్ణంగా. 'నేను చెప్పేది పురాగ విను'.

పురికోన : (వి.) సంచులు కుట్టడం మొ॥ వాటికి ఉపయోగించే జనుపనార దారం.

పురుడు : (వి; ఔప.) బిడ్డ పుట్టిన పదకొండోరోజు జరిపే ఒక తంతు. తల్లీ పిల్లకు స్నానం చేయించి సాయంకాలం మంత్రసాని, మంగలి ఇద్దరు కలిసి ఈ తంతు నడిపిస్తారు. అన్నం వండి ముందు కుంభంపోసి కత్తికి వెల్లుల్లి రాసి కాటుక పట్టి ఆ కాటుకతో అన్నపు రాశికి బొట్లుపెట్టి ఆ రాశిని బిడ్డను ఎత్తుకున్న తల్లితో దాటిస్తారు. ఈ దినం దాటితే ఒక గండం దాటినట్లు.

పుర్రు : (వి.) మిక్కిలి పలుచగా ఉండే ద్రవపదార్థం

పుర్రెచెయ్యి: (వి.) ఎడమ చెయ్యి

పుర్రెచెయ్యి చూపు : (అ. క్రి.) లేదని చెప్పు 'వాణ్ని అప్పుడిగితే పుర్రెచెయ్యి చూపినాడు'.

పుర్స(త్)తు : (వి; అ. దే.) తీరిక, విశ్రాంతి; అవకాశం < పుర్సత్ (ఉ.)

పులకరం : (వి.) జ్వరం. రూపాం: పుల్కరం,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పులగూర : (వి.) చింతపండు వేసి వండిన ఆకుకూర; రూపాం. పుల్లగూర × తియ్యగూర

పులిగోర : (వి.) పులిహోర

పులిబేగులు : (వి. బహు.) పుల్లటి త్రేన్పులు

పులుకరం : (వి.) చూ: పులకరం

పులుసరం : (వి) పుల్లటి త్రేన్పు, పుల్లటి బేగు < పులు స్వరం (?)

పుల్కరం : (వి.) పులకరం

పుల్కా : (వి; అ. దే.) నూనె పెట్టకుండా నిప్పులపై కాల్చిన గోధుమ రొట్టె

పుల్చెంతకూర : (వి.) ఒక ఆకుకూర

పుల్లగూర : (వి.) చూ:- పులగూర

పుల్లెండ్లు : (వి; బహు.) మట్టెలు పెట్టుకునే వేలి పక్కవేలుకు ధరించే వెండి ఆభరణం.

పువ్వెన : (వి.) సీమంతానికి తెచ్చే తినుబండారాలు. రూపాం. పూవెన

పుసుక్కున : (క్రి. విశ.) ఆలోచించుకోకుండా, హఠాత్తుగా

పుస్తెలతాడు : (వి.) బంగారంతో చేసిన ఒక కంఠాభరణం

పూ

పూటబెట్టు : (అ. క్రి.) పెండ్లిళ్ల మొ॥ సందర్భాల్లో ఒక పూట విందుచేయు

పూటిక : (వి.) బావి మొ॥ వాటిల్లో క్రమంగా పేరుకుపోయి లోతును పూడ్చిన మన్ను మొ॥ రూపాం. పూటికె, పూడిక.

పూటికతీయు : (అ. క్రి.) బావి మొ॥ వాటిల్లో క్రమంగా పేరుకుపోయి లోతును పూడ్చిన మన్ను మొ॥ వాటిని తీసివేయు

పూటికె : (వి.) చూ:- పూటిక

పూటికెతీయు : (అ. క్రి.) పూటికతీయు

పూనాపాంటు : (వి.) పైజామా

పూరేడు : (వి.) ఒకరకం పక్షి

పూర్ణం : (వి.) ఉడికించిన సెనగపప్పును బెల్లంతోపాటు రుబ్బిన పదార్థం. దీనితో భక్ష్యాలు మొ॥ చేస్తారు.

పూలుపండ్లు : (వి. బహు.) వివాహ నిశ్చితార్థం; 'ఇంకా పూలుపండ్లు కాలేదు'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పూలుపండ్లు తీసుకపోవు : (అ. క్రి.) వివాహనిశ్చితార్థంకోసం పోవు
పూలుపండ్లు తెచ్చు : వివాహనిశ్చితార్థంకోసం వచ్చు
పూసకమ్మలు : (వి; బహు.) చెవులకు ధరించే ఆభరణవిశేషం

పె

పెంక : (వి) 1. రొట్టె పెనం, 2. ఇండ్ల కప్పుకు వాడే పెంకు
పెంకలిల్లు : (వి) పెంకుటిల్లు
పెంకాసు : (వి) పెంకుముక్క
పెంట : (వి) ఎరువు, పశువుల పేడ
పెంటగడ్డ : (వి) చెత్త చెదారం పోసేచోటు, పెంటకుప్ప
పెండ : (వి) పేడ
'పెండ యెత్తెడునట్టి ముండకిచ్చె' (సిం. ద్వా. 1-92)
'పెండ బుట్టిలోనఁ బండువెట్టి' (సిం. ద్వా. 1-92)
పెండకడి : (వి) పెండముద్ద
పెండ్లం : (వి) భార్య, పెళ్లాం. రూపాం. పెండ్లాం
"అడ్డము చెప్పక కడపటి
బిడ్డడు రాముండు సుతులఁ బెండ్లము నచటన్". (భాగ. 9 స్కం.)
పెండ్లాం : (వి) చూ:- పెండ్లం.
పెండ్లిపిల్ల : (వి) పెండ్లి కూతురు, వధువు
పెచ్చు : (అ. క్రి.) వేడిపల్ల నోరు, నాలుక పూయు
'నోరంతా పెచ్చింది, కారం అసలే తగలనీయడంలేదు'.
పెచ్చెలు : (వి; బహు.) బెచ్చులు, బెచ్చికలు; రూపాం. బెచ్చెలు
'ఇల్లంతా పెచ్చెలు లేచింది'.
పెట్టిపోతలు : (వి; బహు.) వివాహాది సందర్భాల్లో చీరసారెలు, నగనాణాలు మొ॥ కానుకలుగా ఇవ్వడం. రూపాం: పెట్టుపోతలు
పెట్టు : (వి.) 1. దెబ్బ, (స. క్రి.) కొట్టు
పెట్టుపెట్టు : (అ. క్రి.) దెబ్బకొట్టు
పెట్టె : (వి.) దాదాపు 10 పౌన్ల లడీలుగల మిల్లునూలు కట్ట
పెట్టెకొమ్ము : (వి.) కంసాలులు మోపుకోసం పెట్టుకునే చెక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెట్టెనూలు : (వి.) మిల్లులో తయారైన నూలు
పెడసరం : (వి.) మొండితనం, చెపితే వినని గుణం
పెడ్డ : (వి.) మట్టిగడ్డ, మట్టిపెడ్డ, ఇటుక పెడ్డ మొ॥ చూ:- పెల్ల
పెద్ద(ద)బాపు : (వి.) పెదనాయన
పెద్దపిట్ట : (వి.) గుడ్లగూబ ఆకారంలో ఉండే ఒక పక్షి, దయ్యంపిట్ట
పెద్దమనిషి : (వి.) 1. గ్రామంలో గౌరవంకల వ్యక్తి. 2. ముసలివాడు.
పెద్దమనిషిఅగు : (అ. క్రి.) 1. రజస్వల అగు 2. ముసలివాడగు
పెద్దీర్కం : (వి) పెద్దతనం < పెద్దరికం
పెనిమిటి : (వి) భర్త; రూపాం. పెన్మిటి.
'పెనిమిటి యనక్షరాస్యుడు' (రాజ. చ. 3-18)
'పెనిమిటియు నీవు మచ్చిక సెనఁగి పెనఁగి' (రాజ. చ. 3-134)
పెన్మిటి : (వి.) భర్త; రూపాం. పెన్మిటి
పెబ్బ : (వి) తరగతిలో పెద్దగా వ్యవహరించే విద్యార్థి, Monitor
పెయి : (వి.) శరీరం; రూపాం. పెయ్యి; పెయిసబ్బు 'పెయి బాగులేదు';
'కండువా పెయిమీద వేసుకో'.
పెయ్య : (వి.) కట్టని ఆవుదూడ.
పెయ్యి : (వి.) శరీరం; చూ:- పెయి.
పెల్ల : (వి.) మట్టిగడ్డ; మట్టిపెల్ల; ఇటుకపెల్ల మొ॥
'దిగ్భిత్తులన్ పెల్లల్ రాలెడు' – (భా. రా. 6-1022).

పే

పేగు : (వి) గుడ్డ పేలిక, గుడ్డ పేగు
పేనుబారు : (పేను + పారు; అ. క్రి.) ఏమాత్రమూ వినిపించుకోకుండా
ఉండు; దీనికి నఞర్థంలోనే ప్రయోగం.
వీనికి ఎన్నిసార్లు చెప్పినా పేను బారదు'.
పేరట : పేరిట, పేరుమీద. 'ఆ భూమి ఎవరి పేరట ఉంది?'
పేరిస్తు : (వి; అ. దే.) పట్టీ, జాబితా
< ఫెహ్‌రిస్త్ (ఉ) రూపాం. పేరీస్తు
పేరీస్తు : (వి; అ. దే.) చూ:- పేరిస్తు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పేరుబలం : (వి.) అదృష్టం, జాతకం, పేరును బట్టి జ్యోతిష్కులు చెప్పే అదృష్టం.
'ఈ సంవత్సరం ఆయనకు పేరుబలం లేదు'.

పేర్పు : (వి.) మట్టికుండ; నీళ్లపేర్పు మొ॥ 'కుండ పెంకు' అని శ. ర.

పేలం : (వి.) రొట్టె పెనం

పేలాలు : (వి; ని. బహు.) మురమురాలు, బొరుగులు, బొంగులు

పే(షి)షీ : (వి; అ. దే.) వాయిదాపడిన వ్యాజ్యం
మళ్లీ మా పేషీ ఎన్నడుంది? 2. ఆఫీసు, కార్యాలయం; వైస్ చాన్సలర్ పేషీ; ముఖ్యమంత్రి పేషీ.

పై

పైంగ : (క్రి. విశ.) పైగా; రూపాం. పైసంగ
'ఆయనకు పెద్ద జీతమేకాక పైంగ చాలా లంచాలు వస్తాయి'.

పైకం : (వి; అ. దే.) డబ్బు < paik
'పైకము చిక్కకుండగన్' (సిం. ద్వా. 7 - 103)

పైతాపులు : (వి; బహు.) socks

పైసంగ : (క్రి. విశ.) 1. పైనుండి 2. పైగా.
1. 'ఆయనకు పెద్ద ఉద్యోగం; పైసంగ బోలెడు లంచాలు'.
2. విమానం పైసంగ పోతుంది.

పైరా : (వి; అ. దే.) గస్తీ చేయడం; రక్షణ చేయడం; guarding < పహరా (ఉ)

పైలం : (వి.) పదిలం, జాగ్రత్త

పౌ

పౌంకణాలు : (వి; ని. బహు.) ప్రగల్భాలు, అధిక ప్రసంగం.
'ఈ పౌంకణాలు నా దగ్గర పనికిరావు'; 'పౌంకణాల పోతిరెడ్డికి మూడెడ్లు ముప్పై దొడ్లు'

పౌంకణాలు కొట్టు : (అ. క్రి.) అధిక ప్రసంగంచేయు; ప్రగల్భాలు కొట్టు
'నా ముందర ఈ పౌంకణాలు కొట్టకు'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పొంట : వెంట, వెంబడి; రూపాం. పొంటి
'వాడు దేశాలపొంట పోయినాడు'.

-పొంటి[1] : వెంట, వైపు, గుండా. వెంబడి. రూపాం. పొంట
'ఆ తొవ్వపొంటి పో'; 'అలవాటు పొంటి' మొ॥

-పొంటి[2] : (ప్రత్య.) దఘ్నార్థం (లోతు అనే అర్థం)లో వచ్చే ప్రత్యయం;
రూపాం: మంటి, మొంటి < బంటి
'చెరువులో మోకాళ్లపొంటి నీళ్లకూడా లేవు'.

-పొంటి[3] : ప్రకారం; 'అలవాటు పొంటి' మొ॥

-పొంటి[4] : పక్షాన; 'ఎవరిపొంటి వచ్చినావు?'.

పొంపె : (వి.) 1. ఒక జాము కాలం, 2. పూట

పొంపెజా(ం)ము : (వి) చాలాసేపు, జాముకాలం
'ఆయన పోయి పొంపె జామైంది. ఇంకా రాలేదు'.

పొంపెలు : (వి; బహు.) చాలాసేపు. 'ఎక్కడికి పోయినా పొంపెలు పోతాడు'.

పొంపె పొంపెకు : మాటి మాటికి
'వాడు పని వదిలి పొంపెపొంపెకు ఇంటికి పోతూ ఉంటాడు'.

పొక్క : (వి) రంధ్రం, చిల్లి, తూటు; కోస్తా ప్రాంతంలో ఈ పదం 'బొక్క' అని వ్యవహరింపబడుతుంది. తెలంగాణా ప్రాంతంలో 'బొక్క' అంటే 'ఎముక' అని అర్థం.

పొక్కిలి : (వి) పేడతోను, ఎఱ్ఱమట్టితోను అలికిన భాగం బెచ్చెలుగా లేచిపోవడం.
'పిల్లలు ఆడుకొని ఇల్లంతా పొక్కిలి చేసినారు'.

పొక్తా : (విశ; అ. దే.) 1. గట్టి, 2. చక్కని
'ఆయన ఏ పని చేసినా పొక్తాగా చేస్తాడు'.

పొగచూరు : (అ. క్రి.) వంట చేసేప్పుడు వచ్చే పొగవల్ల నల్లబడు

పొద్దటీలి : పొద్దున, పొద్దటిపూట, ఉదయం

పొట్ట : (వి) గర్భం. 'ఆమె పొట్టతో ఉంది'.

పొట్టిబిసికె : (వి) ఒకరకం పక్షి

పొట్టిగాడు : (వి.) చిన్న పిల్లవాడు. నిందార్థంలోనే దీనికి వాడుక

పొడిచెక్క : (వి.) వడ్రంగులు తమ పనిముట్లకు పదును పెట్టే చెక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పొతం : (వి) ధాన్యాదుల్లోని రాళ్ల మొ॥ వాటిని తీసివేసి శుభ్రం చేయటం.

పొతంచేయు : (స. క్రి.) 1. ధాన్యాదుల్లోని రాళ్ల మొ॥ వాటిని శుభ్రంచేయు
'బియ్యం పొతం చేయటానికి రెండు గంటలు పట్టింది'.
2. మిగులకుండాచేయు, పూర్తిచేయు
'నేను వచ్చేవరకు వాడు మిఠాయి అంతా పొతం చేసినాడు'.
3. చంపు. 'వాణ్ని రాత్రి పొతం చేసినారు'.

పొతంపట్టు : (స. క్రి.) 1. పూర్తిచేయు, మిగులకుండాచేయు, 2. చంపివేయు
'వాణ్ని రాత్రి పొతం పట్టినారు'.

పొత్తి : (వి.) ధాన్యపు రాశి.

పొత్తులచుట్టం : (వి.) ఉమ్మడిచుట్టం

పొత్తెర : (వి) ముంజలుపెట్టి కట్టిన తాటాకుల బుట్ట

పొత్తెల్ల : (వి.) పెండ్లికూతురు పెండ్లి సమయంలో కట్టుకునే చీర
< పొత్తివల్లె; రూపాం. పొత్తెల్లె

పొత్తెల్లె : (వి.) చూ:- పొత్తెల్ల

పొద్దటింతల : పొద్దటిపూట × మాపటిపూట

పొద్దటిజాం : పొద్దటిపూట × మాపటిజా(ం)ము

పొద్దస్తం : రాత్రింబగళ్లు, ఎల్లప్పుడు.

పొద్దటీలి : పొద్దున, ఉదయం × మాపటీలి

పొద్దుంజా(ం)ము : పొద్దటిపూట

పొద్దుందన్క : పొద్దంతా, పగలంతా రూపాం. పొద్దుందాంక
'రాత్రి వచ్చినావు. పొద్దుందన్క ఏం చేసినావు?'.

పొద్దుందాంక : చూ:- పొద్దుందన్క
'పొద్దుందాంక కష్టపడితే ఇంతేనా కూలి?'

పొద్దుగల : పొద్దున; రూపాం:- పొద్దుగాల.

పొద్దుగలుగ : 1. పొద్దున. 2. సాయంకాలం కాకముందు, పొద్దుఉండగనే
చూ:- పొద్దుగల, పొద్దుగాల; రూపాం . పొద్దుగల్ల.
1. ఆయన పొద్దుగలుగనే ఊరికి పోయినాడు.
2. కొంచెం పొద్దుగలుగ రా! రాత్రైతే కష్టం.

పొద్దుగల్ల : చూ:- పొద్దుగలుగ

పొద్దుగాల : పొద్దున. 'ఇంత పొద్దుగాల వస్తే ఎట్లా!'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పొద్దుగూకి : సాయంకాలం. రూపాం. పొద్దుమూకి < ప్రొద్దుగ్రుంకి. 'నువ్వు పొద్దుగాల రాకు. పొద్దుగూకి రా'.

పొద్దుగూకు : (అ. క్రి.) సాయంకాలమగు; రూపాం. పొద్దుమూకు. 'ఎండకాలం ఆలస్యంగా పొద్దుగూకుతుంది'.

పొద్దుగూకులు : (వి; బహు.) అహర్నిశలు, రాత్రింబవళ్లు, ఎల్లప్పుడు; రూపాం. పొద్దుమూకులు. 'వానికి పొద్దుగూకులు దబ్బుచింతే'.

పొద్దునట్టు : పొద్దున, పొద్దటిపూట

పొద్దుమాపు : రెండు పూటలు, ఉదయం సాయంకాలం. 'పొద్దుమాపు పనిచేస్తే ఐదు రూపాయలా కూలి?'.

పొద్దుమూకి : చూ:- పొద్దుగూకి

పొద్దుమూకు : చూ:- పొద్దుగూకు

పొద్దుమూకులు : చూ:- పొద్దుగూకులు

పొద్దులు : (వి; ని. బహు.) ప్రసవ దినాలు

పొద్దులుపడు : (అ. క్రి.) గర్భిణీ స్త్రీకి నెలలు నిండు. 'ప్రసవ కాలం సమీపించు'.

పొన్న : వైపు, దిక్కు, పొంట; అటుపొన్న, ఊరిపొన్న, కాలువ పొన్న, తోవ పొన్న మొ॥

పొప్పడి : (వి.) బొప్పాయి; బొప్పాసి; పొప్పడి చెట్టు, పొప్పడికాయ, పొప్పడి పండు మొ॥

పొయ్యేకాలం : (వి) చేటుగాలం, మరణకాలం. చూ:- పోగాలం.

పొర్కకట్ట : (వి.) చీపురుకట్ట, పొరక

పొల్ల : (వి.) అమ్మాయి, ఆడపిల్ల. < పిల్ల

పొల్లగాడు : (వి.) పిల్లవాడు.

పొవ్వాకు : (వి.) పొగాకు; పొగాకు < పొవాకు < పొవ్వాకు

పో

పోంగ : (క్రి. విశ.) (పోన్ + కాన్) పోయే సమయంలో ,పోగా. 'ఆయన పోంగ నేను చూడలేదు'.

పోంచాయించు : (ప్రే. క్రి; అ. దే.) అందజేయు < పహుంచానా (ఉ)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పోంచి : (వి.) మణికట్టుకు పెట్టుకునే వెండి పట్టీ, ఆభరణ విశేషం
పోకడ : (వి.) నడత, ప్రవర్తన, వాలకం.
పోకబంతి : (వి) ఒకరకం బంతిచెట్టు
పోకబంతి రంగు : (వి) ఒకరకం రంగు; మెజంటా బిఆర్ వేసి తయారుచేసిన రంగు
పోకరంగు : నల్ల పోకచెక్క రంగు; రెడ్ బి, బి. ఓ. వేసి ఈ రంగు తయారు చేస్తారు.
పోగంత : (వి) చనిపోయే కాలం.
'పోగంతకు వానికి ఆ దుర్బుద్ధి పుట్టింది'.
పోగాలం : (వి.) చేటుగాలం, 2. మరణ సమయం, పోయేకాలం.
'వానికి పోగాలమొచ్చింది. అందుకే ఈ చెడ్డపనులు చేస్తున్నాడు'.
పోగు : (వి) సన్నని దారం. 'కంటికి పోగు కనిపించకుండా ఐంది'.
పోచమ్మ : (వి) ఒక గ్రామ దేవత. రూపాం. పోచెమ్మ.
పోచెమ్మ : (వి.) చూ:- పోచమ్మ
పోటిపెట్టు : (స. క్రి.) బండి మొ॥ ఎత్తు ప్రదేశంలో ఆగినప్పుడు ముందుకు పోకుండా ఉండడంకోసం చక్రాలముందు రాళ్ల మొ॥ పెట్టు
పోడగొట్టు : (స. క్రి.) పోగొట్టు
'వాడు గుర్రపు పందాల్లో డబ్బంతా పోడగొట్టుకున్నాడు'.
పోడర్ : (వి; అ. దే.) 1. పొడి. ముఖానికి వేసుకునే పౌడర్ < powder (ఇం)
పోతరై(క)కె : (వి.) బొమ్మలు, అద్దాలు మొ॥ కుట్టిన రవికె
పోదల : (పోన్ + తల; వి.) పొయ్యే సమయం
పోపు : (వి.) తాలింపు, తిరుగబోత < పొగపు చూ:- పోసు
పోరగా : (వి.) 'పోరగాడు'కు సంబోధనైకవచన రూపం.
పోరగాడు : (వి.) పిల్లవాడు; నిందార్థంలోనే దీనికి వాడుక
పోరడు : (వి.) పిల్లవాడు; నిందార్థంలోనే దీనికి వాడుక
పోరి : (వి.) ఆడపిల్ల; అమ్మాయి; నిందార్థంలోనే దీనికి వాడుక < పోరి (మరా.)
పోలీస్‌పటే(ల్)లు : (వి) శాంతిభద్రతలు చూసే గ్రామాధికారి, ఊరి మునసబు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పోలుగర్రలు : (వి; బహు.) బండి నొగలుకింది కర్రలు
పోలుముంతలు : (వి; బహు.) పెండ్లిలో పోలురాసి చుట్టూ ఉంచే చిన్న చిన్న ముంతలు
పోల్కి : (వి.) ఒకరకం పక్షి
పోవడి : (వి.) నడత, ప్రవర్తన, వాలకం
పోసు : (వి) పోపు, తాళింపు, తిరుగమోత.

పౌ

పౌడుకంటి : (వి.) ఒకరకం పక్షి
పౌతు : (అవ్య; అ. దే.) కేవలం < ఫకత్ (అర)
'వాడు పౌతు తిరగడమేకాని చదవడమేలేదు'.

ప్ర

ప్రతానపోంకు : (వి.) ఆడవాళ్లు ధరించే ఒకరకం ఉంగరం
ప్రయోజనం : (వి.) ఆయా సందర్భాల్లో ఇండ్లల్లో జరుపుకునే వేడుక
ప్రవర్తులు : (వి; బహు.) భేదులు, విరోచనాలు
ప్రవోజనం : (వి). చూ:- ప్రయోజనం

ఫ

ఫకత్ : (అవ్య; అ. దే.) కేవలం < ఫఖత్ (ఉ)
ఫక్తు : (అవ్య; అ. దే.) కేవలం < ఫఖత్ (అర)
ఫస్టుగ : (క్రి. విశే.) చక్కగా, అత్యుత్తమంగా < ఫస్ట్ (ఆం)
'వాడు ఫస్టుగ తిని నిద్రపోతాడు'.

ఫా

ఫాయిదా : (వి; అ. దే.) లాభం
'వానికింత ఉపకారం చేసినా ఏం ఫాయిదా? అప్పుడప్పుడు కనబడనైనా కనబడడు'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఫి

ఫిక(ర్)రు : (వి; అ. దే.) బాధ, చింత. రూపాం: పిక(ర్)రు < ఫిక్ర్

ఫు

ఫుజూల్ : (విణ) వ్యర్థమైన; ఫుజూల్ మనిషి. ఫుజూల్ పనులు మొ॥

ఫై

ఫైసలా : (వి; అ. దే.) నిర్ణయం, తీర్పు.
'వాళ్ల కేసు ఇంకా ఫైసలా కాలేదు'.

ఫౌ

ఫౌరన్ : (అవ్య.) వెంటనే, తత్‌క్షణమే

బ

బంకచెక్కలు : (వి; ని. బహు.) శూన్యం. నిందార్థంలోనే ప్రయోగం; గ్రా. ప్ర.
'వానిదగ్గరేముంది. బంకచెక్కలు'.
బంకులు : (వి.) చతుశ్శాల భవంతి ముందుండే పైన కప్పున్న పెద్ద అరుగులు
బంకొంటికూర : (వి.) ఒకరకం ఆకుకూర. దీని కూర జిగురుగా ఉంటుంది.
బంగారుతీగె : (వి.) ఒకరకం చేప.
బం(గ్ల)గ్లా : (వి; అ. దే.) బంగళా
బం(టో)టోళ్లు : (వి; బహు.) బంటు కులానికి చెందినవాళ్లు
బండపాకురుగాడు : (వి.) ఒకరకం చేప
బండ(బ)వడ : ఒక తిట్టు
బండాలం : (వి.) 1. రహస్యం, 2. సంపద.
1. ఆయన బండాలమంతా బయటపడింది.
2. ఆయనకు బోలెడు బండాలముంది.
బండికొట్టు : (అ. క్రి.) బండితోలు
బందబస్తు : (వి; అ. దే.) భద్రతకై చేసే ఏర్పాటు.
'రాజభవన్‌చుట్టు మంచి బందబస్తు చేసినారు'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. (విశే.) దృఢం. 'వాడు బందబస్తుగా ఉన్నాడు'.

బం(ద్)దుచేయు : (స. క్రి.) ఆపివేయు, మూసివేయు < బంద్‌కర్‌నా (ఉ)
'వాడు మాకు పాలు పోయడం బందు చేసినాడు'.
'ఆయన దుకాణం ఎనిమిదింటికే బందుచేస్తాడు'.

బందుపెట్టు : (స. క్రి.) మానుకొను. మానిపించు, ఆపివేయు, మూసివేయు. చూ:- బందుచేయు. 1. 'రేపటినుండి సీసాపాలు బందుపెట్టు'.
1. 'వాడు పని బందుపెట్టినాడు'. 3. 'వాడు దుకాణం బందు పెట్టినాడు'.

బకాయ : (వి; అ. దే.) మిగులు, శేషం; రూపాం. బకాయి.
'ఇంకా వెయ్యి రూపాయలు బకాయ ఉంది'.

బకాయి : (వి; అ. దే.) చూ:- బకాయ

బగల్ : (వి; అ. దే.) చంక, armpit; దర్జీ వృత్తి సందర్భంగానే దీనికి వాడుక. 'బగల్ సరిగా కుట్టలేదు'.

బగార : (వి) మసాలాలువేసి వండిన అన్నం.

బగోనె : (వి) వెడల్పు మూతిగల ఒకరకం పాత్ర; రూపాం. బొగోనె.

బగ్గ : (క్రి. విశే.) మిక్కుటంగా, ఎక్కువగా.
'వాడు బగ్గ తాగి కక్కుకున్నాడు'.

బగ్గడు : (విశే; అ. దే.) మొరటు, మోటు

బచాయించు : (స. క్రి; అ. దే.) 1. మిగిలించు < బచానా (ఉ)
1. 'ప్రతి నెలా జీతంలో 100 రూపాయలు బచాయిస్తున్నాడు'.
2. తప్పించుకొను. 3. తప్పించు, రక్షించు.
3. 'ఆయన కష్టాల్లోంచి ఎట్లాగో బచాయించినాడు'.
4. 'ఆయనను కష్టాల్లోంచి నేనే బచాయించినాను'.

బచ్చాగాడు : (వి; అ. దే.) చిన్నవాడు, ఏమీ తెలియనివాడు.

బజాయ్ : (అవ్య; అ. దే.) బదులు, మారు, instead < బజాయ్ (ఉ)
'ఆయన బజాయ్ నీవు వెళ్లు'.

బజాయించు : (స. క్రి; అ. దే.) గంట మొ॥ వాటిని మోగించు.

బజ్జాత్ : (విశే; అ. దే.) తెగించిన, సిగ్గులేని; రూపాం: బజ్జాతి; బేఇజ్జత్ (ఉ) బేజాత్ (మరా.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బజ్జాతి : (విశ; అ. దే.) తెగించిన, సిగ్గులేని; బజ్జాతిమనిషి, బజ్జాతికులం మొ॥

బజ్జాతిది : (వి.) తెగించిన స్త్రీ, సిగ్గులేని స్త్రీ.

బటువు : (వి) ఉంగరం, వివాహ సమయంలో ప్రధానంలో పెట్టుకునే ఉంగరం

బట్ట : (వి) 1. స్త్రీల బహిష్టు,

బట్టబాత : (వి) శుభసందర్భాల్లో కానుకలుగా ఇచ్చే వస్త్రాలు.

బట్టెబాజ్ : (విశ) మోసగాడు, మోసంతోకూడిన < బట్టెబాజ్ (ఉ)

1. 'వాడు బట్టెబాజ్. వాణ్ని నమ్మొద్దు'.

2. బట్టెబాజ్ మాటలు, బట్టెబాజ్ పనులు మొ॥

బట్టెబాజి : (వి) మోసం

బట్టెబాజ్‌తనం : (వి)మోసపు గుణం

బడప : (వి) మూర్ఖుడు; వెధవలాంటి తిట్టు పదం, రూపాం. బడుప, బడ్వ

బడాయించు : (ప్రే. క్రి; అ. దే.) ఎక్కువచేయు, పెంచు.

'ప్రభుత్వం ఉద్యోగులకు డి. ఏ. బడాయించింది'.

బడితె : (వి) లావుకర్ర, దొడ్డుకర్ర

బడె : (అవ్య; అ. దే.) 1. చాలా, ఎక్కువగా

'అప్పుడేం చేసినావ్? ఇప్పుడు బడె మాట్లాడుతున్నావ్'.

'ఆ ఇల్లు బడె బాగుంది'. 2. (విశ) మంచి, గొప్ప.

'వానికి బడె ఉద్యోగం దొరికింది'.

బడ్డు : (వి) పనికిరానివాడు; చెడ్డవాడు

బడ్వ : (వి.) చూ:- బడువ, బడవ

బడపమొఖం : }
బడుపమొఖం : } ఒక తిట్టు
బడ్వమొఖం : }

బతిలాడు : (స. క్రి.) బ్రతిమిలాడు

బతుకమ్మ పండుగ : (వి) దసరాకు ముందు దుర్గాష్టమినాడు చేసే పండుగ. స్త్రీలు తీరు తీరు పువ్వులను పళ్లెంలో గోపురాకారంగా పేర్చి దానిపై తమలపాకులో పసుపుతో చేసిన గౌరమ్మను పెట్టి విధి విధానాలతో పూజిస్తారు. సాయంకాలం వాకిట్లో నీళ్లు చల్లి పసుపుతో గీత ముగ్గులువేసి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒక పళ్లెంలో పువ్వులు, దీపాలు పెట్టి చుట్టు చప్పట్లు చరుస్తూ ఆడుతారు. ఈవిధంగా ఏడుదినాలు ఆడి ఎనిమిదో రోజు ఇట్లే పువ్వులను గోపురంగా పేర్చి పూజిస్తారు. దీన్నే బతుకమ్మ అని అంటారు. ఇంటింటా ఈ బతకమ్మను పేర్చి సాయంకాలం నది దగ్గరకుగాని, ఏటి దగ్గరకుగాని తీసుకొనిపోయి అక్కడ దాని చుట్టూ తిరుగుతూ, పాడుతూ ఆడుకొని చివరకు ఆ బతకమ్మను నీళ్లలో విడిచి పెడతారు; రూపాం: బత్కమ్మ పండుగ.

బత్కమ్మ పండుగ : (వి) చూ: బతుకమ్మ పండుగ

బత్తా[1] : (వి) తొట్టిలోని నిప్పులు మండడానికి గాలి ఊదే తిత్తి

బత్తా[2] : (వి: అ. దే.) అదనంగా ఇచ్చే భత్యం; allowence

బత్తి : (వి; అ. దే.) కందిలి, ఎక్కా మొ॥ వాటికి ఉపయోగించే వత్తి

బ(త్తీ)త్తీసలు : (వి; బహు.) చక్కెర పాకంతో చేసిన చిన్న చిన్న బిళ్లలు

బదనాం : (వి; అ. దే.) చెడ్డపేడు, అప్రతిష్ఠ; రూపాం: బద్నాం
'చెడ్డపనులుచేసి బదనాం తెచ్చుకోవద్దు'.

బదనాంచేయు : (స. క్రి; అదే.) అప్రతిష్ఠపాలుచేయు; రూపాం. బద్నాంచేయు
'దుర్మార్గులు మంచివాళ్లనెప్పుడూ బదనాం చేయడానికి ప్రయత్నం చేస్తుంటారు'.

బదలాయించు : (ప్రే. క్రి.) మార్చు, తారుమారుచేయు. రూపాం. బద్లాయించు
< బద్‌లానా (ఉ)
'ఆయన ఇప్పటికి నాలుగు పార్టీలు బదలాయించినాడు'.

బదలు : (వి; అ. దే.) అప్పు < బదులు
'నూరు రూపాయలు నా దగ్గర బదలు తీసుకున్నాడు'.

బద్ద : (వి) ముక్క

బద్దె : (వి) గుడ్డ నేసేప్పుడు పెద్ద చాపులో పంచెకు పంచెకు నడుమ వదిలే పేక, అడ్డనూలులేని భాగం.

బద్దెపడు : (అ. క్రి.) దోతి, చీరె మొ॥ గుడ్డల నేత పూర్తియగు.
'ఇవ్వాళ ఆ చీరె బద్దెపడుతుందా?'

బద్నాం : (వి; అ. దే.) చూ:- బదనాం

బద్లాయించు : (ప్రే. క్రి; అ. దే.) చూ:- బదలాయించు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బనాయించు : (స. క్రి; అ. దే.) ఎగతాళిచేయు, వెక్కిరించు
'వాడెప్పుడూ ఇతరులను బనాయిస్తుంటాడు'.

బయా(న)నా : (వి; అ. దే.) 1. సంచకరం; advance చూ:- సంచకారి.
'డైనింగ్ టేబుల్‌కోసం 1000 రూపాయలు బయానా ఇచ్చినాను'.
2 పూచీ; 'ఎవరైనా బయానా ఇస్తేనే అప్పు దొరుకుతుంది'.

బరంతి : (వి) పునాదులు కట్టిన తరువాత వాటి మధ్య భాగాన్ని నింపడానికి ఉపయోగించే మొరం మొ॥

బరఫ్ : (వి; అ. దే.) మంచుగడ్డ

బరాత్ : (వి; అ. దే.) పెండ్లి జరిగిన తర్వాత సాయంత్రం వధూవరులను పువ్వులతో అలంకరించి తీసే ఊరేగింపు.

బరాబర్ : (అవ్య; అ. దే.) తప్పక < బరాబర్
'ఈ పని బరాబర్ చేస్తా; నన్ను అడ్డగించేదెవరు?'.

బరావర్దు : (వి; అ. దే.) pay bill

బరిగె : (వి) సన్నని పొడుగైన కట్టె

బరిబత్తల : (క్రి. విశ.) బట్టలులేకుండా; నగ్నంగా

బరిశె : (వి) బల్లెం, ఈటె, రూపాం. బరిసీ

బరిసీ : (వి) చూ:- బరిశె

బరువుమనిషి : గర్భిణి స్త్రీ

బర్కాస్తు : (విశ; అ. దే.) సమాప్తం < బర్ఖాస్త్ (ఉ)

బ(రి)ర్తీ : (వి) బండి మొ॥ వాహనాల్లోవేసే బరువు < భర్తీ (ఉ)

బర్తీఅగు : (అ. క్రి.) నిండు; 'లారీ సామాన్లతో బర్తీ ఐంది'.

బ(ర్ఫి)ర్ఫీ : (వి; అ. దే.) తియ్యటి తినుబండారం

బర్ఫు : (వి; అ. దే.) మంచు

బర్రెంక బొక్కలు : (వి; బహు.) పక్క ఎముకలు, ribs

బర్రె : (వి) గేదె

బర్లు : (వి; బహు.) బర్రెలు, గేదెలు; 'బర్రె'కు బ. వ. రూపం

బలగం : (వి) బంధుసముదాయం
'నాకుఁగలయట్టి బలగంబు లెల్లఁబాసి'. (కళా. 3-144)

బలుపు : (వి) గర్వం; 'వానికి బలుపెక్కువైంది'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

-బలువు : (విశ) 1. బరువుగల, లావైన, 2. తీవ్రమైన.
1. 'బలువుగా ఉన్నవాళ్లకు గుండె జబ్బు తొందరగా వస్తుంది'.
2. 'వాన చాలా బలువుగా ఉంది'.

బలె : (విశ) 1. ఎక్కువ, మిక్కిలి; బలెకోపం, బలె తెలివి, బలెమోసం మొ॥
2. (అవ్య) ఎక్కువగా, బాగుగా. 'వాడు బలె మాట్లాడుతాడు'.

బల్లెపీట : (వి.) బల్లపరుపుగా ఉండే పెద్ద చెక్కపీట

బష్టు : (విశ.) ఆసూయ మొ॥ దుష్టగుణాలుకల, దుష్టమైన; బష్టుపనులు బష్టుమనిషి, బష్టుది, బష్టోడు మొ॥

బస్తా : (వి; అ. దే.) 1. గోనెసంచి, 2. సుమారు నూరు సేర్ల ధాన్యం పట్టే గోనె సంచి.

బా

బాంచను : సేవకులు తమ యాజమానులతో వాడే పదం. బానిసను అని అర్థం
'అయ్యా! నీ బాంచను. నువ్వేది చెపితే అది చేస్త!'.

బాండ్లి : (వి.) బాణలి

బా(కి)కీ : (వి.) అప్పు; శ. ర.లో లేదు.
'పుస్తకం ప్రింట్ చేయడానికి నాలుగు వేలు బాకీ చేసినాను'.
'తులసిపోగులు మొదలుగాఁ గలుగఁబెట్టి
చిక్కు బాకీలు తొలుత నిశ్శేషపఱచె'-నిరం. 2 ఆ.

బాగ : (క్రి. విశ.) బాగుగా, 'ఆయన చాలా బాగ మాట్లాడినాడు'.

బాగోతం : (వి) వీధి నాటకం < భాగవతం

బాజారు : (వి) బజారు, వీధి.
'పంచాంగములు సెప్పి బాజారులోపల' హంస. 2-152
'కూరగాయల కంచుఁగోరి తా బాజారుకును, హంస.' 1-218.

బాజు : (వి) వైపు, పక్క; అటుబాజు, తూర్పుబాజు, దక్షిణంబాజు మొ॥

బాటబట్టు : (అ. క్రి.) వచ్చిన దారిన తిరిగిపోవు. రూపాం. బాటవట్టు.

బాటవట్టు : (అ. క్రి.) చూ:- బాటబట్టు

బాటు : (వి.) తూకపురాయి

బాడిగ : (వి.) అద్దె; కిరాయి. రూపాం. బాడిగె < బాడుగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాడిగె : (వి.) చూ:- బాడిగ
బాడిశె : (వి.) కొయ్య చెక్కడానికి వడ్రంగులు ఉపయోగించే పరికరం.
రూపాం: బాడ్శె
బా(డి)డీ : (వి; అ. దే.) బనియన్; ఆడవాళ్లు జాకెట్టుకింద వేసుకునేది.
బాడ్ఖా(వ్)వు : (వి; అ. దే.) తిట్టుగావాడే పదం.
బాడ్శె : చూ: బాడిశె
బాత : (వి.) ఎల్లగా గీసిన గీత
బాతాలు : (వి; బహు.) బడాయిలు, గప్పాలు, డంబాలు.
బాతాలుకొట్టు : (అ. క్రి.) గప్పాలుకొట్టు, బడాయిలుకొట్టు
బాపతు : (వి; అ. దే.) 1. లెక్క, 2 లాంఛనం, 3. పద్ధతి, రీతి
1. నా బాపతులో రాసుకొని ఆయనకు వెయ్యి రూపాయలు ఇవ్వు.
2. పెండ్లిలో పెట్టాల్సిన బాపతులు కొన్ని ఉంటాయి కదా.
3. ఇటా మాట్లాడడం నీకు బాపతేనా.
బాదంకాయ : (వి) బాదాంకాయ
బాదంచెట్టు : (వి) బాదాంచెట్టు
బాపనాయన : (వి.) బ్రాహ్మణుడు; రూపాం. బావనాయన
బాపనిగోచి : (వి.) బిళ్లగోచి × రిక్కగోచి
బాపు : (వి; అ. దే.) తండ్రి, నాయన < బాప్ (ఉ)
బాయి : (వి.) బావి
బాయిగడ్డ : (వి.) బావికి దగ్గరగా ఉండే ఎత్తైన మట్టిగడ్డ
బారగ : (క్రి: విశే.) బారుగ. 'కాళ్లు బారగ చాపి కూర్చొవద్దు'.
'ఇంటి తలుపులన్నీ బారగ తెరచిపోయినారు'.
బారా(న)నా : (అ. దే.) (బారా + అనే) పన్నెండణాలు, ముప్పావలా.
బారాల్ : (అవ్య; అ. దే.) మొత్తంమీద; రూపాం. బరాల్ < బార్‌హాల్ (ఉ)
'బారాల్ వాడు పాసయితే చాలు'.
బాలసం(తొ)తోళ్లు: (వి; బహు.) ఒక కులానికి చెందినవాళ్లు వీళ్లు విచిత్రమైన అంగీ ధరించి గంట ఊపుతూ వచ్చి బిచ్చమెత్తుకుంటారు
బా(ల్)లు : (వి; అ. దే.) క్రాపు
బావనాయన : (వి.) చూ:- బాపనాయన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాసండ్లు : (వి; ని. బహు.) పాత్ర సామాన్లు; రూపాం: బాసన్లు
బాసన్లు : (వి; ని. బహు.) చూ:- బాసండ్లు
బాసింగం : (వి.) వివాహ సమయంలో వధూవరులకు నొసట కట్టే లలామం
<బాసికం

బి

బింగిళ్లు : (వి; ని. బహు.) గుంజిళ్లు; రూపాం. బింగీలు
బింగీలు : (వి; ని. బహు.) చూ:- బింగిళ్లు
బిగడాయించు : (అ. క్రి; అ. దే.) ప్రతికూలమగు < బిగడ్‌నా (ఉ)
బిగబట్టు : (అ. క్రి.) 1. ఓపికపట్టు, 2. మిక్కిలి ఒత్తిడిచేయు
1. 'నాలుగు రోజులు బిగబట్టండి; తొందరగానే మీ అప్పు తీర్చేస్తాను'.
2. 'అంత బిగబట్టి అడిగితే వాడిప్పుడు ఎక్కడనుంచి డబ్బు తెచ్చిస్తాడు'.
బిడ్డ : (వి.) కూతురు; రూపాం. బిడ్డె
బిడెం : (వి) సిగ్గు < బిడియం
బిరీన : (అవ్య.) తొందరగా, రూపాం. బిర్న, బిర్నె
బిర్న : (అవ్య.) చూ:- బిరీన
బిర్నె : (అవ్య.) చూ:- బిరీన
బిల్‌కుల్ : (అవ్య; అ. దే.) బొత్తిగా, ఏమాత్రమూ < బిల్‌కుల్ (ఉ)
'వాడు బిల్‌కుల్ చదువుతులేదు'.
బిశాత్ : (వి.) లెక్క, స్థాయి, నిందార్థంలోనే దీనికి వాడుక.
'నువ్వెంత? నీ బిశాతెంత?'.
బిస్త(ర్)రు : (వి; అ. దే.) పడకచుట్ట < బిస్తర్ (ఉ)
బిస్తి : (వి; అ. దే.) నీళ్లుపోసే తోలు సంచి
బిజ్నా : (విణ; అ. దే.) పిసినారి < బిజ్నా (ఉ)
'అంత బిజ్నాను చూడలేదు. ఇంటికి వచ్చిన వాళ్లకు కాఫీకూడా ఇవ్వడు'.
2. పిసినారి తనం. 'వాడు బిజ్నాచేసి బోలెడు డబ్బు కూడబెట్టినాడు'.
బిస : (వి.) మిషిన్, ఇంజన్. 'బిస చెడిపోయి బస్సు నడవడంలేదు'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బీ

బీమారి : (వి; అ. దే.) రోగం, జబ్బు < బీమారీ (ఉ)
'ఆయన బీమారి ఎమిటో ఇంకా తెలియలేదు'.

బీమారిపడు : (అ. క్రి.) జబ్బుపడు

బీరిపోవు : (అ. క్రి.) భయపడు, ఆశ్చర్యపడు
'అట్లా బీరిపోయి చూస్తున్నావెందుకు?'.

బీస్‌మెంటు : (వి; అ. దే.) పునాది కట్టిన రాతి కట్టడం
< Basement (ఇం)

బు

బుక్క : (వి) నోట పట్టినంత ఆహారం; ఈ అర్థం శ. ర.లో లేదు.

బుక్కాగులాలు : (వి; బహు.) సుగంధపు పొడులు

బుక్కు : (స. క్రి.) గింజలు, పిండి మొ॥ తిను; బొక్కు అని శ. ర.

బుగులు : (వి.) భయం

బుగులుపడు : (అ. క్రి.) భయపడు

బుగ్గ చెంపలు : (వి; బహు.) ఎత్తు చెంపలు

బుజారం : (వి.) బుధవారం; చదువుకోని వాళ్లలోనే దీనికి వ్యవహారం.

బుట్టరి : (విశ) అల్పమైన, ఒక కులం.

బుట్టి : (వి) బుట్ట
''పెండ బుట్టలోనఁ బండుపెట్టి'' (సిం. ద్వా. 1-92)
''శార్గిగుణములు హృదయ సంపుటినించు క్రియవిరుల్ బుట్టఁబెట్టి'' (పాం. మా. 2-17).

బుట్టిదుకాణం : (వి.) చిన్న దుకాణం

బుడుమసన్నలు : (వి; బహు.) ఒకరకం వడ్లు

బుచ్చెం : (వి) బిచ్చం, చాకలి మొ॥ వాళ్లకు పంటలు వచ్చినప్పుడు పెట్టే ధాన్యం

బుగ్గ : (వి) 1. Baloon, 2. లాంతరుకు వేసే గ్లాసు; కందిని బుగ్గ, ఎకార బుగ్గ మొ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బుడ్డ : (విశ.) చిన్న; బుడ్డ చెంబు, బుడ్డపని మొ॥

బుడ్డది : (వి) చిన్న అమ్మాయి

బుడ్డపిల్ల : (వి.) చిన్నపిల్ల, చిన్న అమ్మాయి

బుడ్డర్‌ఖాన్ : (వి; అ. దే.) భాగోతంలోని హాస్యగాడు

బుడ్డి : 1. పదిసేర్లు; బుడ్డెడు బియ్యం, బుడ్డెడు కందులు.
2. పదిసేర్ల ధాన్యం కొలవడానికి ఉపయోగించే మట్టి లేక లోహపుపాత్ర ; ధాన్య విషయంలోనే దీనికి ప్రయోగం.

బుడ్డోడు : (వి.) చిన్న పిల్లవాడు

బుదుగరించు : (స. క్రి.) పిల్లలను బుజ్జగించు; రూపాం. బుదుగరించు

బునాది : (వి; అ. దే.) పునాది. రూపాం. బున్యాది < బున్యాద్ (ఉ)

బున్యాది : (వి; అ. దే.) చూ:- బునాది

బురబుర : (క్రి; విశ.) తొందరగా అనే అర్థంలోని అనుకరణపదం;
రూపాం. బుర్రబుర్ర 'ఆలోచించకుండా ఏదో బుర బుర అనేస్తాడు'.

బుర్రబుర్ర : (క్రి. విశ.) చూ:- బుర బుర

బుర్రజెమ్మడి : (వి.) వృక్షవిశేషం

బువ్వ : (వి.) అన్నం

బువ్వచెయ్యి : (వి.) కుడిచెయ్యి

బుసి : (వి.) జొన్నలు, సజ్జలు మొ॥ గింజలకు వెనుక కంకుల్లో ఉండే పొట్టు.
భూస్ (హిం.)

బూ

బూకర : (వి.) తిండిపై ఉండే అత్యాశ; బూకదు, అగదు; శ. ర. లో లేదు.
'వానికి ఎంత బూకరో చెప్పలేం'.

బూరు : (వి.) బొచ్చు

బూరుతువ్వాల : (వి.) టర్కీ తువ్వాల

బూరె : (వి.) బెల్లంతోకానీ, చక్కెరతోగానీ చేసిన భక్ష్యవిశేషం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బె

బెండ్లు : (వి; బహు.) చక్కెర పాకంతో చేసిన తినుబండారం. ఇవి బిళ్లపం ఆకారంలో పొడుగ్గా ఉంటాయి.

బెండడి : (వి) పునాదిరాళ్లు కట్టేప్పుడు వాటి మధ్య సందుల్లో వేసే రాయి, పునాది నింపే రాయి. రూపాం. బెండెడ.

బెండెడ : (వి) చూ:- బెండడి

బెచ్చు : (వి) భూమి, గోడ మొ॥ వాటి పైపూత బిళ్ల. రూపాం. బెచ్చె 'గోడంతా బెచ్చులు లేచింది'.

బెచ్చె[1] : (వి.) రాతిముక్క, పగిలిన కుండ ముక్క

బెచ్చె[2] : (వి) భూమి, గోడ మొ॥ వాటి పైపూత బిళ్ల. చూ:- బెచ్చు

బెడగువ్వ : (వి.) పెద్దగువ్వ × జిట్టగువ్వ

బే

బేంచ : (వి.) ఒకరకం చేప, చందమామ.

బే : (అవ్య; అ. దే.) ఒరే! అనే అర్థంలో వాడబడే పదం. 'ఏంది బే! వస్తావు బే' మొ॥.

బే(ఖూ)కూఫ్ : (విణ; అ. దే.) మూర్ఖుడు < బేవఖూఫ్ (ఉ)

బేగరి : (వి.) వెట్టి పనిచేసేవాడు

బేగులు : (వి; బహు.) త్రేన్పులు

బేజార్ : (వి; అ. దే.) విసుగు, యాష్ట, వేసట 'హోటల్ తిండి తిని తిని బేజారొస్తుంది'.

బేజారెత్తు : (అ. క్రి.) విసుగు కలుగు. విసుగెత్తు. 'పని చేసి చేసి బేజారెత్తుతుంది'.

బేటా : (వి; అ. దే.) చిన్నవాళ్లను ఆప్యాయంతో సంబోధించే పదం. రూపాం: బేటే.

బేటే : (వి; అ. దే.) చూ:- బేటా

బేట్లు : (వి; బహు.) ఒకరకం పళ్లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బేడెం : (వి.) చిలుకు, గొళ్లెం. 'తలుపు బేడెం సరిగా పడిందో లేదో చూడు'.

బేపర్వా : (వి; అ. దే.) అశ్రద్ధ

బేపారం : (వి.) వ్యాపారం

బేపారస్తుడు : (వి.) వ్యాపారి

బేపారి : (వి.) వ్యాపారి

బే(ఫి)పికర్ : (వి; అ. దే.) నిశ్చింత < బేఫిక్ర్ (ఉ)
'వానికేం! బేపి(ఫి)కర్‌గా ఉన్నాడు'.

బేబాకి : (వి; అ. దే.) బాకీ లేకుండడం.

బేమాన్ : (విణ; అ. దే.) నమ్మకద్రోహి, విశ్వాసఘాతుకుడు < బేఇమాన్(ఉ)

బేమాని : (వి;అ.దే.) నమ్మకద్రోహం, విశ్వాసఘాతుకత్వం < బేఇమాన్(ఉ)

బేరం : (వి) వ్యాపారం

బేరంగ్ : (వి; అ. దే.) అసలే టికెట్లు లేకుండాకానీ, తగినన్ని టికెట్లులేకుండా కానీ వేసిన కార్డు, కవరు మొ॥ < బేరంగ్ (ఉ)

బేరగాడు : (వి.) వ్యాపారస్థుడు

బేల్కట్టు : (వి) పెద్ద పెద్ద నూలు గట్టాలకు లేదా గుడ్డల గట్టాలకు కట్టుగా వేసే ఇనుపకమ్మి.

బేవోష్ : (వి) చూ:- బేహోష్ < బేహోష్ (ఉ)

బేస్తవారం : (వి) గురువారం; రూపాం. బేస్త్రారం < బృహస్పతివారం (సం)

బేహోష్ : (విణ; అ. దే.) స్పృహ తప్పినవాడు < బేహోష్
'కారు ప్రమాదంలో తలకు గాయాలు తగిలి బేహోష్తె పడిపోయినాడు'.

బై

బైండ్లొళ్లు : (వి; బహు.) హరిజనుల పురోహితులు, పంబలవాళ్లు, బవనీలు.

బైటుఉండు : (అ. క్రి.) ముట్టగు

బైటికి : (వి) దొడ్డి, విరేచనం

బైటికిపెట్టు : (అ. క్రి.) దొడ్డికిపెట్టు, ఎక్కువగా విరోచనాలు అగు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బైటికిపోవు : (అ. క్రి.) దొడ్డికిపోవు, బహిర్దిశకుపోవు

బైరూపులోడు : (వి) పగటి వేషగాడు < బహురూపులవాడు

బొ

బొంగు : (వి) వెదురుకర్ర, గడ

బొంగులు : (వి; ని. బహు.) ముర్మురాలు, పేలాలు

బొండిగ : (వి) కుత్తుక: రూపాం. బొండిగె < బొండుగ
'దనుజు బొండుగ బిగియం గీరింప వ్రేలబడియెను'. (భాగ. 10-273)
'కొందఱు బొండుగల్ వగుల గ్రుద్దియు'. (అచ్చ. రామా. VI)

బొండిగె : (వి) చూ:- బొండిగ

బొందగడ్డ : (వి) శ్మశానభూమి 2. గుంత

బొందబెట్టు : (స. క్రి.) చనిపోయినవారిని గుంత తవ్వి పూడ్చు × కాష్ఠంపెట్టు

బొందలగడ్డ : (వి) శ్మశానభూమి

బొందపెట్ట : (బొంద + పెట్ట) చనిపోవుగాక అనే అర్థంలో తిట్టే తిట్టు.
రూపాం: బొందవెట్ట

బొక్క : (వి) ఎముక < బొమిక
"ఒక్క బొక్కకు వాదడిచి" (కేయూర. 2-91)
"ఒక్క బొక్క నిజాస్యంబున" (సిం. ద్వా. 1-120)
సూ. ఆం. ని లోనూ శ. ర.లోనూ బొక్క అనే పదానికి ఈ అర్థం చూపబడలేదు.

బొగ్గ : (వి) బొబ్బ; 'వేడినీళ్ల పడి పెద్ద బొగ్గ ఐంది'.

-బొట్టు : (వి) కొద్ది అనే అర్థంలో చల్ల, నేయి, పాలు మొ॥ ద్రవ పదార్థ వాచకాలపై చేర్చే పదం; చల్లబొట్టు, నేతిబొట్టు, పాలబొట్టు మొ॥

బొడ్డుగిన్నె : (వి) చిన్న పిల్లలకు పాలు, నీళ్లు తాగించే పాత్ర విశేషం.

బొడ్డుగురిగి : (వి) గుండ్రని చిన్నని మట్టి పాత్ర

బొడ్డె : (వి) రాశి

బొత్తలు : (వి; బహు.) చిన్న తాటిచెట్లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బొమ్మిడీకాలు : (వి) ఒకరకం చేపలు

బొయ్యారం : (వి) సొరంగం

బొల్లికోడి : (వి) ఒకరకం నీటి పక్షి

బో

బోకె : (వి) పగిలిన కుండముక్క

బోగం : (వి) భగవంతునికి చేయించే నైవేద్యం < భోగం (సం)

బోటీ : (వి) బొక్కలు (ఎముకలు) లేని మాంసం

బోడగుండు : (వి) బోడితల

బోడు : (వి) చిన్న గుట్ట

బోనం : గ్రామ దేవతలకు నైవేద్యంగా పెట్టే వంటకం

బోరెం : పెద్ద ఎడ్లబండిలో వేయడానికి సరిపోయేవిధంగా కుట్టిన గోనె సంచి.

బోర్లబొక్కల : (క్రి. విశ.) బోర్ల × వెల్లకిల, ఎల్లెలుకల

బోలెం : (వి) గోలెం

బోల్లు : (వి; ని. బహు.) అంట్ల గిన్నెలు

బోషిడీకే : (అ. దే.) ఒక తిట్టు

బోసకత్తి : (వి.) ఇంట్లో ఉపయోగపడే ఒక విధమైన పెద్ద కత్తి

బౌ

బౌగ : (క్రి. విశ.) మిక్కిలిగా < బహుగ; నిందార్థంలోనే దీనికి ప్రయోగం.
'బౌగ చేసినవులే'.

బౌగోనె : (వి.) వెడల్పు మూతిగల గిన్నె < బగోనా (ఉ)

బౌ : (క్రి. విశ.) మిక్కిలి, నిందార్థంలోనే దీనికి ప్రయోగం.
'బౌ చెప్పొచ్చినావులే'.

బ్రి

బ్రిమ : (వి.) ప్రేమ, వాత్సల్యం.
'ఆయనకు చదువుకున్నవాళ్లంటే ఎంత బ్రిమో'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భ్రమతపడు : (వి) ప్రేమ చూపు, మురిసిపోవు.
'ఆయన చదువుకున్నవాళ్లంటే ఎంత భ్రమపడతాడో!'.

భు

భువనేశ్వరం : (వి) గృహదేవతను పెట్టుకునే చెక్కమందిరం.

మ

మంకితం : (వి) ఒకరకం చేప

మంకు : (వి) మొండితనం, పట్టుదల

మంకుతనం : (వి) మొండితనం, మోఁడి పట్టుదల
'రాజ్యమున్ విడిచి మంకుతనంబున'. ఉ. హరిశ్చ. 4-152.

మంగలం : (వి) పెసలు మొ॥ గింజలను వేపే పెంకు

మంకుపట్టు : (వి) మొండిపట్టు

మంగలిపెంక : (వి) పేలాలు మొ॥ వేపే పెంకు

మంగలిగిసిగాడు : (వి) నల్లగా ఉండే ఒకరకం పక్షి.

మంచినూనె : (వి) వంట కుపయోగించే వేరుసెనగనూనె, నువ్వులనూనె మొ॥

మంచిది : 'సరే' అనే అంగీకారార్థాన్ని తెలిపే పదం.
'మంచిది. అట్లాగే చేస్తాను'.
'మంచిది యటువలెఁజేసెద'. - దశా. 3-32.
'నీవె తెల్పుము నా మంచిదటంచుఁ గీరనాథుండనియెన్'. (శుక. 2-536)

మంచిమాట : (వి) 1. వైరకారణంగా కొద్దిరోజులు మాటలులేక తరువాత వైరంపోయి స్నేహం ఏర్పడటం. 'వాళ్లకింకా మంచిమాట కాలేదు'.
2. సరే అనే అర్థంలో వచ్చే పదం. 'మంచిమాట! అట్లాగే చూస్తాన్లే'.

-మంటి : (ప్రత్య.) లోతు అనే అర్థంలో వాడబడే తద్ధిత ప్రత్యయం మోకాళ్ల. మంటి, నడుములమంటి మొ॥ రూపాం. మొంటి < బంటి.

మంట్లె : నిందార్థాన్ని సూచించే పదం.
రామారావు :- సుబ్బారావ్! ఆరోగ్యం బాగా ఉంది కదా!.
సుబ్బారావు :- ఏం బాగుంది! మంట్లె బాగుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మం(డి)డీ : (వి; అ. దే.) కూరగాయలు మొ॥ అమ్మే చోటు, కూరగాయలమండీ, కట్టెలమండీ మొ॥

మండెబోయు : (అ. క్రి; మండె + పోయు) మొలకెత్తడంకోసం వడ్లను నానబోయు.

మందం : (అవ్య.) పరిమాణం, పర్యంతం, మాత్రం అనే అర్థాల్లో వాడబడే పదం. ఈ రోజుల్లో 'డిగ్రీ మందం చదివితే సరిపోదు'. 'జ్వరం రూపాయికి చారానా మందం తగ్గింది'.

మందలించు : (స. క్రి.) ఆప్తులకు ఏదైనా అశుభం జరిగినప్పుడు వెళ్ళి పరామర్శించు. 'ఆయన తల్లి పోయింది. మందలించడానికి వెళ్లినాను'.

మందు(లొ)లోళ్లు : (వి; బహు.) ఒక కులానికి చెందినవాళ్లు

మకరకుందనాలు : (వి; బహు.) చెవులకు ధరించే ఆభరణ విశేషాలు, మకరకుండలాలు.

మకాం : (వి; అ. దే) నివాసం, రూపాం. ముకాం < మఖాం (ఉ) 'ఆయన మకాం హైదరాబాదులో'.

మక్కజొన్న : (వి.) ధాన్యవిశేషం, రూపాం. మొక్కజొన్న

మక్కబెట్టు : (స. క్రి.) కాయలను మాగబెట్టు, పండబెట్టు

మక్కారు : (వి.) పొగరుబోతుతనం, గర్వం < మక్కార్ (ఉ)

మ(త్త)క్తా : (వి; అ. దే.) పొలాన్ని గుత్తాకు ఇవ్వడం < మఖ్తా

మ(త్త)క్తాదారు : (వి; అ. దే.) పొలాన్ని గుత్తాకు తీసుకున్న యజమాని, రూపాం: మక్తెదారు, మక్తేదారు.

మక్తెదారు : (వి; అ. దే.) చూ:- మక్తాదారు

మక్తేదారు : (వి.) చూ:- మక్తాదారు

మగహంసలు : (వి; బహు.) ఒకరకం వడ్లు. ఇవి మూడు నెలలకే పంటకు వస్తాయి × ఆడహంసలు

మగాయన : (వి) మగవ్యక్తి, పురుషుడు

మచ్చుమందు : (వి) మైకం కలిగించే మందు

మచ్చొంల : (వి) పక్షులను పట్టే ఒకరకం వల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మజాక్ : (వి; అ. దే.) 1. గమ్మత్తు, 2. హాస్యం < మజాఖ్
1. 'రాజకీయాలంటే మజాక్ అనుకుంటున్నావా?'.
2. 'ఆయన ఎప్పుడూ మజాక్ చేస్తూనే ఉంటాడు'.

మచ్చెర్‌దాన్ : (వి; అ. దే.) దోమతెర < మచ్చర్‌దాన్

మజ్జు : (వి) సోమరి. 'వాడు పట్టి మజ్జు'.

మజ్బూత్ : (విణ; అ. దే.) గట్టి, దృఢమైన < మజ్బూత్ (ఉ)
'ఇల్లు చాలా మజ్బూత్‌గ కట్టినాడు'.

మట్టం : నిండుగా, పూర్తిగా, 'దీనికి మట్టం పదిరూపాయలైంది'.

మట్టసంగా : (క్రి. విణ) నిండుగా. 'వాడు మట్టసంగా తిన్నాడు'.

మడాకు : (వి.) తాటిచెట్టుకు కట్టిన లొట్టిలో కల్లు సరిగా పడడానికి వీలుగా అమర్చిన తాటాకు

మడికట్టు : (వి) మాగాణి (తరి) పొలంలోని చుట్టూ వరం ఉన్న భాగం

మడిగ : (వి) దుకాణం మొ॥ వాటికి ఉద్దేశించిన గది, మా॥గ. రూపాం. మడిగె

మడిగె : (వి) చూ:- మడిగ

మడుపు : (వి) శుభకార్యాది సందర్భాల్లో వాడబడే కనుము

మతలబు : (వి; అ. దే.) 1. సమాచారం, 2. సంగతి, 3. సమాధానం. రూపాం. మత్లబు

మతిలఉంచు : (స. క్రి.) మనస్సులో ఉంచు, జ్ఞాపకముంచు

మతిలబెట్టు : (స. క్రి.) 1. మనస్సులో ఉంచుకొను, 2. జ్ఞాపకముంచుకొను. 'ఈ సంగతి మతిల బెట్టుకో' (ఎవరికి చెప్పకు.)

మత్తడి : (వి) చెరువులో ఎక్కువైన నీళ్లు పొర్లి పోవడానికి కట్టకు పల్లంగా ఏర్పరచిన రాతి కట్టడం

మదద్‌గార్ : (వి; అ. దే.) సహాయకుడు, assistant

మదిర : (వి) ఊరి సివారులో ఉండే పల్లె < మజ్రా (ఉ)

మద్ద(త్)తు : (వి; అ. దే.) సాహాయ్యం, సహకారం < మదద్ (ఉ)

మద్దెం : (వి) చెవుడు. 'చెవులు మద్దెమైనాయి'.
'నీవు మద్దెమా, ఎన్నిసార్లు పిలిచినా పలుకవు?'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనాది : (వి) ఎప్పుడూ ఒకే విషయాన్ని గురించి చేసే చింత < మనో వ్యాధి (సం)

మనిషోడు : (వి) పనివాడు, పనిమనిషి

మనుసు : (వి) మనస్సు

మనుసుకుపట్టు : (అ. క్రి.) అర్థమగు, బోధపడు
'ఈ విషయం నీకు మనుసుకు పట్టలేదా?'
'ఎంత చెప్పినా నీకు మనుసుకు పట్టదు'.

మనుసుకు వచ్చు : (అ. క్రి.) 1. శ్రద్ధకలుగు, 2. జ్ఞాపకానికి వచ్చు.
1. 'ఎంత చెప్పినా నీకు మనుసుకురాదే?'
2. 'ఆ విషయం నాకింకా మనుసుకు రావటంలేదు'.

మనుసునబెట్టు : (స. క్రి.) 1. శ్రద్ధ వహించు, 2. ఒక విషయాన్ని రహస్యంగా ఉంచు.
1. ఈ విషయం మనసున బెట్టుకో.
2. ఈ విషయం మనసున బెట్టుకో. ఎవరికీ చెప్పకు.

మనుసుబెట్టు : (అ. క్రి.) శ్రద్ధ వహించు. 'చదువుమీద మనుసుబెట్టు'.

మనుసులబెట్టు : (స. క్రి.) చూ:- మనుసునబెట్టు

మన్ను : (వి.) శూన్యం, నిందార్థంలోనే దీనికి ప్రయోగం.
'వానికేం తెలుసు, మన్ను'.

మన్నుమషాణం : 'శూన్యం' అనే అర్థంలో వాడబడే జంటపదం

మన్నాల : Living room

మబ్బు : (వి) చీకటి

మబ్బుల : తెల్లవారకముందు < మబ్బులో
'ఆయన మబ్బుల లేచి పొలానికి పోయినాడు'.

మబ్బులబడు : (మబ్బుల + పడు; అ. క్రి.) సాయంకాలమగు. 2. ఆకాశం మేఘావృతమగు. 1. 'మబ్బులబడింది. రేపు పోదురు లెండి'.
2. 'మబ్బులబడడంవల్ల కొంచెం చల్లబడింది'.

మరింత : ఎక్కువైన, చాలా. 'అన్నం మరింత వడ్డించినాడు'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మరిన్ని : (అను. బహు.) ఎక్కువ, అధికం. 'పండ్లు మరిన్ని కొనుక్కురా'

మరె : (అవ్య.) 1. మఱి, 2. అవును అనే అంగీకారార్థాన్ని తెలిపే పదం.
1. మరె ఆయనేం జేస్తున్నాడు?.
2. రామారావు:- తెలుగుదేశం ఎన్నో కొత్త స్కీములను ప్రవేశ పెట్టింది.
సుబ్బారావు:- మరె!

మ(ర్జి)ర్జీ : (వి; అ. దే.) ఇష్టం < మర్జీ (ఉ)
'నేను చెప్పవలసింది చెప్పినాను. ఇక ఆయన మర్జీ'

మర్తమాన్ : (వి; అ. దే.) పచ్చళ్లు పెట్టుకునే పెద్ద జాడీ. రూపాం. మర్తమాన్ < మర్తబాన్.

మర్దండ్లు : (వి; బహు.) మరదలుకు బహువచనరూపం. మరదళ్లు

మర్దలు : (వి) మరదలు

మర్నాగి : (వి) ఒకరకం జంతువు

మర్లజాప : (వి) ఒకరకం పెద్ద చేప

మర్లబడు : (అ. క్రి.) 1. ఎదురుతిరుగు, వ్యతిరేకించు, తిరగబడు.
2. నిత్యమూ ఉపయోగించని బావి నీళ్లు చెడిపోవు.
1. స్కూలు పిల్లలంతా చివరకు మర్లబడినారు.
2. బావిలోని నీళ్లు చాలాకాలం వాడకపోతే మర్లబడతాయి.

మలక : (వి) పర్యాయం, తడవ, తేప; రూపాం. మల్క ఒక మలక, రెండు మలకలు మొ॥

మలాం : (వి; అ. దే.) గాయాంపై పూసే ointment < మర్హమ్ (ఉ)

మలుగు : (అ. క్రి.) 1. పక్కకు తిరుగు, మరలు < మలగు. 2. ఆరిపోవు
'కొంతదూరం పోయింతరువాత కుడివైపు మలుగు'.
3. గాలికి దీపం మలిగిపోయింది.
'ఆ కృష్ణుడు నిజసౌమ్యాలోకనమున నా శిఖిని మలుగఁజేసె,' (భార; అను. 4-399)

మలుగుమేను : (వి) ఒకరకం చేప

మలుచు : (స. క్రి.) బియ్యం మొ॥ వాటిలోని రాళ్లు పోయేట్లు చేటతో చెరుగు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మలుపు : (ప్రే. క్రి.) దీపం మొ॥ ఆర్పు
తన జయధ్వజమారుతములు వైరి కిరీటి, ఖచితసన్మణి దీపకళల మలుప' (నరస. 1-42) 'అంతఁ బనిదీర్చి దీపంబు మలిపి' (శుక. 4-116)

మలి(లీ)దముద్ద : (వి; అ. దే.) సద్దరొట్టె, బెల్లం - ఈ రెంటిని దంచి ముద్దగా చేసిన తినుబండారం < మలీదా ; రూపాం:మలి(లీ)లముద్ద

మలి(లీ)లముద్ద : (వి.) చూ:- మలిదముద్ద

మల్క : (వి) చూ:- మలక

మల్తె : (విణ) మలి, తరువాతి; సాధారణంగా ఇది నాడు, రోజు మొ॥ సమయ వాచకాలకు మాత్రమే చేరుతుంది. 'మల్తెనాడు, మల్తెరోజు' మొ॥

మల్చూరు : (వి) రెండవ కాన్పుకు సంబంధించిన; మలిచూలు < మల్చూలు < మల్చూరు

మశూర్ : (విణ; అ. దే.) ప్రసిద్ధుడు < మశ్హూర్ (ఉ)

మసిబట్ట : (వి) మసికుండలు, మసిపాత్రలు మొ॥ పట్టుకోవడానికి ఉపయోగించే వస్త్రం, మసిపాత

మస్కాగొట్టు : (మస్కా+కొట్టు; అ. క్రి.) పనులు సాధించుకోవడానికి ఇతరులను ఆశ్రయించి ప్రశంసించడం మొ॥ చేయు, కాకాపట్టు < మస్కా మార్నా (ఉ)
'వాడు ఆఫీసరుకు మస్కాగొట్టి ప్రమోషన్ సంపాదించినాడు'.

మస్కల : తెల్లవారకముందు, ఇంకా రాత్రి ఉండగానే < మసకలో
'వాడు మస్కల్నె లేచి బావి దగ్గరికి పోయినాడు'.

మస్కూరు : (వి; అ. దే) గ్రామసేవకుడు

మస్తి : (వి; అ. దే.) గర్వం, మదం < మస్తి (ఉ)

మస్తు¹ : (అ. క్రి.) చాలు అనే అనే అర్థంలో వాడబడే పదం
'అన్నం మస్తు' < మాస్తు (సం?)

మస్తు² : (విణ) చాలా, ఎక్కువ, బోలెడు.
'ఆయన దగ్గర మస్తు డబ్బు ఉంది'.

మస్తుగ : (క్రి. విణ.) ఎక్కువగా. 'ఆయన దగ్గర డబ్బు మస్తుగ ఉన్నది'.
'మాటలు మస్తుగ చెప్పుతారు. కాని లాభం?'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మళ్ల : (అవ్య.) మరల, మళ్లీ.

మా

మాంటె : (మా + అంటే) మహా అంటె
'ఆయన చేసేదేంది? మాంటె ఇంక్రిమెంటు ఆపేస్తాడు. అంతే కదా!'.

మా¹ : గొప్ప < మహా (సం.) నిందార్థంలోనే దీనికి ప్రయోగం.
'మా చెప్పినావులే? మా చేసినావు లే.' మొ॥
'మా నెఱజాణవు' (హంస. 2-152)

మా² : తప్పక, సులువుగా. 'వాడు పరీక్షలో మా పాసవుతాడు'
'వాడీపని మా చేస్తాడు'.

మాగ : (క్రి.విశ.) గొప్పగా < మహాగా ; 'నువ్వు॰ మాగ చెప్పినవ్'.

మాగికాలం : (వి.) చలికాలం

మాగు : (వి) చేపలుపట్టే ఒక పరికరం

మాటముచ్చట : (వి) వ్యవహారాది విషయాల్లోనూ, వివాహాది విషయాల్లోనూ మాట్లాడుకోవడం

మాడ : (వి) నడినెత్తి, మాడు

మాడికాయ : (వి.) మామిడికాయ

మాడికాయతాళం : (వి.) మామిడికాయ ఆకారంలో ఉండే తాళం

మాడ్చెక్క : (వి) మాడిన అన్నం; (మాడు + చెక్క)

మాదుగులు : (వి; బహు.) మాదిగవాళ్ల < మాదిగలు

మాపటింతల : మాపటిజాము, రాత్రిసమయం × పొద్దటింతల

మాపటికి : రాత్రిపూట

మాపటిజా(ం)ము : (వి) అపరాహ్ణసమయం

మాఫ్ : (అ. దే.) క్షమించడం, condone, pardon
'ఆయనకీ సంవత్సరం ఫీజు మాఫ్ ఐంది.'
'ఈసారికి మాత్రం నీ నేరాన్ని మాఫ్ చేస్తున్నాను'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మామ్లా : (వి; అ. దే.) 1. ఈత చెట్లను, తాటి చెట్లను గుత్తాకు తీసుకొని చేసే కల్లు వ్యాపారం. < మాఆమిలా (ఉ) 2. వ్యవహారం, పని. నిందార్థంలోనే దీనికి వాడుక.

'పెద్ద మామ్లా ఉన్నట్టు ఆర్భాటం చేస్తున్నాడు'.

-మాయె: చదివితె, పోతె, తింటె మొ॥చేదర్థకాలపై ఫరవా లేదు, ఇబ్బంది లేదు మొ॥ అర్థాల్లో వచ్చే పదం. ఉదా:- పోతెమాయె, చదివితె మాయె, తింటె మాయె మొ॥ (పోతెమాయె = పోతే పోయినాడు)

మారిపత్తున : ద్వారా, వ్యక్తివాచకాలపైనే దీనికి ప్రయోగం; < మారెఫత్

ఎవరి మారిపత్తున వచ్చినావు, ?

మారు : (వి.) పొలం వరం (గట్టు) పక్కభాగం.

మారె : (అవ్య.) వ్యతిరేకార్థక వాక్యాల్లో ముందు ప్రయోగింపబడే పదం.

రామారావు :- సుబ్బారావ్ ! ఈ పని మీరు రేపటిలోగా చెయ్యాలి.

సుబ్బారావు :- మారె ! నేనెక్కడ చేయగలుగుతాను?

మార్పుగాడు : (వి.) ఒకరకం చేప

మార్ల : పర్యాయాలు < మార్లు

'ఈ విషయం నీకు ఎన్నిమార్ల చెప్పాలె' ?

మార్వా(న)ణం: (వి.)మారుమనువు, భర్త మరణించినప్పుడో, విడిచిపెట్టినప్పుడో స్త్రీలు మరో పురుషుణ్ని భర్తగా స్వీకరించడం.

మాలగార్వం : (వి) అధికమైన వాత్సల్యం.

'మాలగార్వం వెన్నగాల్చుక తిన్నదట' (సామెత)

మాలపంకిడిగాడు : (వి.) ఒకరకం చేప

మా(లి)లీపటే(ల్)లు : (వి; అ. దే.) పంటపొలాల నీటివసరులు మొ॥ చూచే గ్రామాధికారి.

మా(ల్)లు : (వి; అ. దే.) 1. వస్తుసామగ్రి. < మాల్ (ఉ)

2. ఇసుక, సిమెంటు, నీళ్లు కలిపిన వస్తువు. దీన్ని గోడలు కట్టడానికి, ప్లాస్టరింగు చేయడానికి ఉపయోగిస్తారు.

మాల్గా(డి)డీ : (వి; అ. దే.) సరకులు రవాణాచేసే రైలుబండి, goods train

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాసం : (వి.) ఎనిమిది గురిగింజల ప్రమాణం
'వానిదగ్గర మాసమెత్తు బంగారం కూడా లేదు. బిడ్డ పెండ్లి ఎట్ల చేస్తడో?
మాసర : (వి.) 1. మచ్చు, మాదిరి 2. ఒక స్వభావం కలవాడు, కలది
1. 'మాసరకు కొన్ని ఉదాహరణలు చూపుతాను.'
2. వాడు కాపీ చేసే మాసరే.
మాసరగాడు : (వి.) తాచ్ఛీల్యం కలవాడు, ఒక స్వభావం కలవాడు;
'లోకంలో అందరూ అమాయకులను మోసంచేసే మాసరగాళ్లే.'

మి

మిగ్గు : (వి.) చెప్పులు కుట్టే దారాలకు పూసే పదార్థం.
మిడుకు : (స. క్రి.) ప్రేలు.
మిత్తరకాసులు : (వి; బహు.) ఒకరకం చిన్న చేపలు
మిత్తి : (వి; అ. దే.) వడ్డీ.
మిత్తిదీయు : (అ. క్రి.) దిష్టిదీయు.
మిరం : (వి.) కారం; రూపాం. మిరెం.
మిరెం : (వి.) చూ:- మిరం.
మిద్రు : (వి.) ఎత్తు
'నీళ్ల మిద్రుకు ఎక్కువు; పొలం కొంచెం మిద్రుకుంది.'
మిలుగు : (అ. క్రి.) మిగులు (వ. వ్య.)
మి(శ్రి)శ్రీ : (వి; అ. దే.) పటికబెల్లం; ఖండశర్కర
మిసల్ : (వి; అ. దే.) ఫైలు.
మిసాల్ : (వి; అ. దే.) అసలు విషయం, తత్త్వం

మీ

మీంచి : మీకినుంచి.
మీదంగ : మీదినుండి, పైగా
మీదికెల్లి : మీదనుండి, మీదుగా, ''పనిచెయ్యాలె. మీదికెల్లి మాటలు పడాలె.''
మీదిమోట(ర్)రు : (వి.) విమానం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ము

ముంగల : ముందర, మొదట, ముందు, ఎదుట, రూపాం. ముంగాల.
'ఇంటి ముంగల ఎవ్వరు లేరు.'

ముంగాల : చూ :- ముంగల

ముంజాత : (అవ్య.) ముందుగా, మొదట

ముంతగూడు : (వి.) గోడలో గూడుగా అమర్చబడిన ముంత

ముందట : ముందర, మొదలు; చూ. ముంపట

ముందటికి : పూర్వం, వెనుకటికి

ముందపేడు : (వి.) 1. గతసంవత్సరం, 2. రాబోయే సంవత్సరం

ముందల : 1. ముందట, ఎదుట 2 మొదట,
'ఆయనముందల మాట్లాడడానికి అందరూ భయపడతారు.'
'సభల్లో ముందల మాట్లాడేవాళ్ళకు ఎక్కువ సమయముంటుంది.'

ముందుకు : వచ్చే సంవత్సరానికి

ముందుగాల : ముందుగా, మొదట
'ఆయన అందరికంటె ముందుగాల వచ్చినాడు.''

ము(ఖా)కాబిలా : (అ. దే.) సరి, సమానం, సాటి

ముకార్ : (వి.) చెప్పుకప్పుకూ, ఉంగుటానికి సడుమ ఉండే చర్మం

ముక్కులు : (వి; ని. బహు.) సన్నని నూకలు

ముక్త్యార్‌నామా : (వి; అ. దే.) Power of Attorny

ముగుదాడు : (వి.) గేదె మొదలైనజంతువుల ముక్కుల్లోంచి తీసి కట్టే తాడు

ముగ్గుగిరక : (వి.) ముగ్గువేసే గిరక

ముట్టీలు : (వి. బహు.) మెత్తటి మాంసం (కైమా)తో చేసిన నిలువ ఉండే ఒక వంటకం.

ముడికాల : (వి) చిన్నపైస. దమ్మిడీలో సగం విలువకల నాణెం.
'వాడు ముడికాలకు కూడా కొరగాడు.'

ముడిపించు : (ప్రే. క్రి.) చెప్పులను బాగు చేయించు.

ముడియు : (స. క్రి.) చెప్పులను బాగుచేయు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముత్తరా(శి)సి : 'ముదిరాజ్' కులం

ముత్తెమంత : కొంచెం, కొద్ది.
'మా ఇంట్లో బంగారం ముత్తెమంతకూడా లేదు.'

ముదనష్టపు : (విశ.) దౌర్భాగ్యపు ; ముదనష్టపోడు, ముదనష్టపుది మొ॥

ముదాం : (అవ్య; అ. దే.) నిరంతరం, ఎల్లప్పుడు < ముదామ్ (ఉ.)

ముద్ద(త్)తు : (వి; అ. దే.) గడువు, వ్యవధి < ముద్దత్ (ఉ.)

ముద్దపైస : (వి.)దాదాపు నలభై యాభై సంవత్సరాల క్రితం వాడుకలో ఉన్న పైస విలువకల నాణెం.

ముద్దసన్నలు : (వి; బహు.) ఒకరకం వడ్లు

ముద్దాడు : (ముద్దు + ఆడు; స. క్రి) ముద్దుపెట్టుకొను

ముద్దు : (వి.) సంతోషం, ఆనందం
'వాళ్ళబ్బాయిని చూస్తుంటె ఎంతో ముద్దనిపిస్తుంది.'

ముద్దుగ : (క్రి. విశ.) చక్కగా, ఆనందాన్ని కలిగించేట్లుగా
'ఆ పిల్లవాడు ఎంత ముద్దుగ మాట్లాడుతాడు ?

మునాఫా : (వి; అ. దే.) లాభం < మునాఫ (ఉ.)

మునిమాపు : (వి.) సంధ్యాకాలం.

మునుపు : పూర్వం.

ముబ్బేడ : (వి.) మూడుబేడలు, ఆరణాలు

ముమ్మారు : మాటిమాటికి, అనేకపర్యాయాలు.

మురిపెం : (వి.) 1. గర్వం. 2. ప్రేమ

ముర్కచూడు : (స. క్రి) వాసనచూడు < మూర్కొనిచూడు.

ములముల : (వి.) 1. శరీరమదం అనే అర్థంలోని అనుకరణపదం.
'ఒళ్లు ములముల అనిపిస్తుందా? నాలుగువేస్తే ములముల అంతా పోవాలె'

ములా(ఖ)కత్ : (వి; అ. దే.) పరిచయం, కలుసుకోవడం. < ములాఖాత్ (ఉ.)

ముల్లె : (వి.) 1. మూట 2. ధనంమూట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముల్లెపోవు : (అ. క్రి.) నష్టం కలుగు.
'నాకు ప్రమోషనొస్తే ఆయన తన ముల్లె పోయినట్లు బాధపడడమెందుకు ?
'ప్రభుత్వం డబ్బు ఇస్తుంటే ఆయన ముల్లేం పోయింది' !

ముసాఫిర్ : (వి; అ. దే.) యాత్రికుడు, ప్రయాణికుడు < ముసాఫిర్ (ఉ)

ముసాఫిర్‌ఖా(న)నా : (వి; అ. దే.) అతిథిగృహం, Guest House

ముస్తాదు : (వి.) గీతపనివాళ్లు చెట్టు ఎక్కేప్పుడు నడుముకు కట్టుకునే మోకు < ముస్తఇద్ (ఉ.)

మూ

మూర్షమానం : (వి.) కోపంతో కానీ, అనిష్టతతో కానీ మొగం ముడుచుకోవడం.
'సినిమాకు పంపలేదని పిల్లలు మూర్షమానం వేసినారు'.

మూలమలుపు : (వి.) తోవ మలిగే చోటు, turning point

మూలుగ : (వి.) ఎముకల్లో ఉండే మజ్జ; రూపాం. మూల్గ < మూలగ

మూలుగబొక్క : (వి.) మజ్జ ఉండే ఎముక; రూపాం. మూల్గబొక్క

మూల్గబొక్క : (వి.) చూ:- మూలుగబొక్క

మె

మెంతెంకూర : (వి.) మెంతికూర

మెకం : (వి.) చిరుతపులి

మెట్టుకు : (అవ్య.) మొత్తంమీద, అసలు అనే అర్థాల్లో వాడబడే పదం. వాక్యారంభంలోనే దీనికి ప్రయోగం. 'ఆయన అప్పుడప్పుడు ఇతరుల మాటలు వింటాడు. మెట్టుకు మంచివాడే.'

మెడకాయ : (వి.) మెడ.

మెడకోలం : (వి.) బంధనం

మెరతాడు : (వి.) కల్లుకుండ పడిపోకుండా ఉండడానికి చెట్టుకూ, బుంగకూ కట్టే తాడు.

మెత్త : (వి.) దిండు.

మెత్తమోర : (వి.) కల్లు బాగావచ్చే తాటి లేక ఈతచెట్టు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మెద : (వి.) పొలంలో కోసి అక్కడక్కడ చిన్నచిన్న కుప్పలుగా వేసిన వరిపంట.

మెదుగు : (అ. క్రి.) 1. నలుగు, బాగుగా దంగు.
'వడ్లు ఇంకా మెదగాలె.'
2. ఒక విషయం క్షుణ్ణమగు
'ఆయనకు వ్యాకరణం బాగా మెదిగింది.'

మెర : (వి.) తాటిగెలల పొట్ట

మెరమెర : (వి.) 1. ఈర్ష్య 2. చింత, బాధ అనే అర్థాల్లోని అనుకరణపదం.
1. 'కొందరికి ఇతరులపైన నిష్కారణమైన మెరమెర ఉంటుంది'
2. వానికెప్పుడూ ఉద్యోగాన్ని గురించిన మెరమెరే.

మెరిగ : (వి.) బియ్యంలో వచ్చే పొట్టు నీడని వడ్లగింజ; మెరక; రూపాం. మెరిగె

మెరిగె : (వి.) చూ:- మెరిగ.

మెరుగుసెక్క : (వి) ఆభరణాలకు మెరుగుపెట్టడానికి కంసాలులు ఉపయోగించే ఇసక

మెలికె : (వి.) మెలిక, మలక

మెలుపు : (వి.) ఒడుపు, చాతుర్యం, జాగరూకత
''తాల్మిపుణులోట యడఁకువ తగపు మెలపు
నెఱిదెలంగుసు బాటింపనేర్పు గలిగి' (భార. 4-2-3)
'రాజకీరములకు రసవంతముగఁబల్క
మెలపుదెలుపు కరణిఁబలుకఁ గఱచె' (కు.సం. 3-275)

మెల్తాం : (వి.) పరిచయం, స్నేహం ;
'ఆయనతో నీకు మెల్తాముందా?

మెల్లె : (వి.) ఈతకట్టెపై ఉండే నార.

మెసులు : (అ. క్రి.) మసలు, కదలు
'వాడు పెద్దలదగ్గర వినయంతో మెసులుతాడు'.
'వాడు మెసులకుండా నిద్రపోయినాడు'.

మెహన(త్)తు : (వి; అ. దే.) కష్టం, పరిశ్రమ;
'వ్యవసాయంలో చాలా మెహనతు చేయాల్సొంటుంది'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మెహర్బా(ని)నీ : (వి; అ. దే.) దయ, దయతోచేసే ఉపకారం, సహాయం.
రూపాం : మేర్బానీ మెహర్బానీ (ఉ.)
'నీ మెహర్బానీ నాకేం అక్కర లేదు'.

మే

మేర్బా(ని)నీ : (వి; అ. దే.) చూ : మేర్బానీ
మేల్క : (వి) నిద్రనుండి మేలుకోవడం, మెలకువ
'తెల్లవారినా మేల్క రాలేదు'.

మై

మైదం : (వి.) మైనం
మైదాకు : (వి. అ. దే.) గోరింటాకు; మెహ్నీ (ఉ.)
మైల : (వి.) సూతకం, ఆశౌచం, సుష్టి.
మైలపోలు : (వి.) పెండ్లిలో చాకలి బియ్యంతో రాసే ఒక తంతు,లగ్గపుపోలు
(వి.) శిక్ష, దండన, కొట్టడం 'వానికి మైలపోలు కావాలె. లేకపోతే వినడు'.
మైలపోలుతీయు : (అ. క్రి.) 1. లగ్గపుపోలుతీయు, 2. కొట్టు, దండించు, శిక్షించు.
'మైలపోలు తీస్తేకాని వాడు నిజం చెప్పడు.'
మైలసన్నలు : (వి; ని. బహు.) ఒకవిధమైన వడ్లు
మైసమ్మ : (వి.) ఒక గ్రామదేవత.
మైసాక్షి : (వి.) గుగ్గిలం.

మొ

-మొంటి : (ప్రత్య.) దష్నార్థం (లోతు అనే అర్థం)లో వచ్చే ప్రత్యయం;
రూపాం. మంటి < బంటి.
మొకాళ్ళమొంటి, నడుంమొంటి, రొమ్ముమొంటి మొ॥
మొకంగొట్టు : (అ. క్రి.) అతిగా తిన్నందువల్ల వెగటు పుట్టు, మొగంమొత్తు
రూపాం : మొగంగొట్టు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొకద్ద(మా)ము : (వి; అ. దే.) కోర్టులో జరిగే వ్యాజ్యం; రూపాం. మొఖద్దమా.
మొకర(ర్)రు : (వి; అ. దే.) నియమం, ఏర్పాటు < మొకర్రర్ (ఉ.)
మొకాన : దిక్కున, వైపు; రూపాం. మొగాన; అటుమొకాన, ఎటుమొకాన మొ॥
మొకాబిలా : (వి;అ.దే.) దృష్టాంతం, నిదర్శనం, సాటి; రూపాం:- మొఖాబిలా < ముఖాబిలా (ఉ.)
'దీని మొకాబిలా ఏది రాదు.'
మొఖంగాల : ఒకతిట్టు.
మొఖాబిలా : (వి.) చూ:- మొకాబిలా
మొగంగొట్టు : చూ:- మొకంగొట్టు.
మొగాన : చూ: మొకాన
మొగురం : (వి.) ఇంటిలోపల, వాసాలకు ఆధారంగా ఉండే చెక్క స్తంభాలు.
మొగురంగడ్డ : (వి.) రత్నపురిగడ్డ, చిలుగడదుంప, గెనుసుగడ్డ.
మొగులు : (వి.) మబ్బు.
'మొగులైంది, వానపడేట్లుగా ఉంది.'
మొటాటిరెడ్లు : (వి. బహు.) రెడ్డి కులజుల్లో ఒక తెగ × గుడాటి.
మొదలు : (వి.) ముందు, మొదట, రూపాం. మొదాలు.
మొదాలు : (వి.) చూ:- మొదలు
మొనపోకర : (వి.) పేర్లు మొ॥ చెక్కటానికి కంసాలులు ఉపయోగించే సాధనం
మొరం : (వి.) రాతిపలుకులతో కూడిన మట్టి
మొరగాలు : (వి.) కూర్చునేప్పుడు వంకరగా పెట్టుకున్న కాలు
'మొరగాళ్లు పెట్టుకొని కూర్చోకూడదు.'
మొరితె : (వి.) గోడ మొ॥ వాటిలో ఏర్పడే రంధ్రం.
మొల : (వి.) మేకు, చీల
"గటిగాన నాడచుల విటిగెడు నస్త్రముల్
దొలగు సంధులకిచ్చు మొలలుగాఁగ" (కు. సం. 11-692)
'ఇనకరముక్తమై యిలఁబడు నభమని, నలువదాఁచిన వెండిమొలలనంగ"
(శివ వి.)
'ఎఁచి మును నల్వమొనలను నినుపమొలలు' (అచ్చ. రా. 3-24)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొలకట్టు : (వి.) నడుము.

మొలికి : (వి.) పెన్సిలు మొ॥ వాటి ములికి

మొల్కపిట్ట : (వి.) ఒకరకం నీటి పక్షి

మొల్దారం : (మొల + దారం; వి.) మొలతాడు

మొల్లిగాడు : (వి.) నిందార్థంలో వాడబడే పదం.
'చిన్న మొల్లిగాడా! ఆయనకు తెలువదా ?
'మొల్లిగానికేంది చెప్పేది?'

మొస : (వి.) దమ్ము, అధికమైన శ్వాస.

మొసరోగం : (వి.) దమ్మురోగం.

మొసాంబ్రం : (వి;అ.దే.) చేదుగా ఉండే ఒక మందుదినుసు < ముసాంబర్ (ఉ.)

మో

మోంబత్తి : (వి; అ. దే.) కొవ్వువత్తి. < మోంబత్తీ (ఉ)
'మందుబుడ్లు బిరుసులోమ్మంబత్తు లొక్కొక్క' (తాలాంక. 2-89)

మోకా : (వి; అ. దే.) అవకాశం, సమయం; రూపాం. మోఖా < మౌఖా (ఉ) 'దేనికైనా మోకా రావాలె!'

మోకు : (వి.) గీతపనివాళ్లు తాటిచెట్టు ఎక్కేప్పుడు ఉపయోగించే సాధనం.

మోఖా : (వి; అ. దే,) చూ:-మోకా < మౌఖా (ఉ.)

మోటి : (వి.) ఇంటి మట్టిగోడలు తడువకుండా ఉండడానికి వాగపై పెట్టే రాయి, చెక్క మొ॥

మోటు : (వి.) వికారం, నామోషు.
'తమపని తాము చేసుకుంటే మోటేం కాదు.'

మోతాదు : (వి.) పరిమితి, limit
'ఏదైనా మోతాదుగ తినాలి.'

మోతుబరి : (విశ.) సంపన్నుడు, నలుగురిలో గౌరవం ఉన్నవాడు; నమ్మదగినవాడు; రూపాం. మోతెబరి; మోతెబారి < మాత్‌బర్ (మరా.) మోతబర్ (ఉ.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మోతె(బా)బరి : చూ:- మోతుబరి

మోత్మీన్ : (వి; అ. దే.) Superintendent

మోపగు : (అ. క్రి.) ఒడగూడు, కలిసివచ్చు.
'కష్టాలన్నీ ఒక్కసారి మోపైనాయి.'

మోపుచేయు : (స. క్రి.) సిద్ధంచేయు.

మోయేడు : (వి.) గతసంవత్సరానికి ముందు సంవత్సరం.

మో(రి)రీ : (వి; అ. దే.) మురుగునీళ్లు పోవడానికి కట్టిన కాలువ లేక తూము.

మోరు : (వి; అ. దే.) 1, ముద్ర, < ముహర్ (ఉ.) 2. (వి.) కల్లు

మోరుబొట్టు : (వి.) కల్లు, కల్లుబొట్టు; రూపాం. మోరువొట్టు.

మోరువొట్టు : (వి.) చూ:- కల్లుబొట్టు.

మోర్దోపు : (వి.) మోటుమనిషి.

మోసం(బి)బీ : (వి; అ. దే.) బత్తాయి < మోసంబీ (ఉ.)

మౌ

మౌజే : (వి; అ. దే.) నివాసం < మౌజే (ఉ.)

యా

యాజ్జేయు : (యాది + చేయు; స. క్రి.) జ్ఞాపకంచేయు; యాద్ (ఉ.)
'ఈ పద్యాలు యాజ్జెయి.'

యాట : (వి.) గొఱ్ఱె < ఏట.

యాటపిల్ల : (వి.) గొఱ్ఱెపిల్ల < ఏటపిల్ల.

యాడాది : (వి.) ఏడాది, సంవత్సరం.

యాది : (వి; అ. దే.) జ్ఞాపకం. < యాద్ (ఉ)
'ఆ పద్యం నాకు యాదిలేదు.'

యాదిపట్టుకొను : (స. క్రి.) జ్ఞాపకం ఉంచుకొను.

యాదిపెట్టుకొను : (స. క్రి.) జ్ఞాపకం ఉంచుకొను.

యారాలు : (వి.) తోడికోడలు < ఏరాలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యాష్ట : (వి.) విసుగు, శ్రమ, అలసట < వేసట.
'పని చేసి చేసి యాష్ట ఒస్తుంది.'

యాష్టకొచ్చు : (అ. క్రి.) విసుగు కలుగు, శ్రమ కలుగు.

యాసంగి : (వి.) వేసవి; వ్యవసాయానికి సంబంధించిన వ్యవహారంలోనే దీనికి ప్రయోగం; యాసంగి పంట మొ॥ < వేసంగి.

యాళ్ల : (వి.) సమయం < వేళ (సం.)
'వాడు యాళ్లకు రాడు' 'యాళ్ల ఔతుంది. వాడింకా రాలేదు.'

యాళ్లపాళ్ల : (వి.) వేళ అనే అర్థంలో వాడబడే జంటపదం; దీనికి నిందార్థంలోనే ప్రయోగం.

'యాళ్ళపాళ్ళ లేక భూపాళం పాడినాడట' (సామెత)

యా(ల్లా)ళ్లాడు : (అ. క్రి.) వ్రేలాడు.

యె

యెవుసం : (వి.) వ్యవసాయం

ర

రంకురాట్నం : (వి.) పెద్దరాట్నం ఆకారంలో ఉండే క్రీడాసాధనం. ఇందులో చుట్టూ కూర్చోవడానికి జోలెలు ఉంటాయి. రూపాం: రంకు ర్రాట్నం.

రంకుర్రాట్నం : (వి.) చూ:- రంకురాట్నం.

రంగం : వివాదం, గొడవ. (వి.) 'ఇంత చిన్నదానికి పెద్ద రంగం చేసినాడు.'

రంగులపండుగ : (వి.) హోళీపండుగ.

రంగ్రే(జొ)జోళ్లు : (వి.) ఒక జాతికి చెందినవాళ్లు, రంగులద్దేవాళ్లు,

రండ : (వి.) అప్రయోజకుడు, చేతకానివాడు.

రండపేరు : (వి.) చెడ్డపేరు.

రండమనిషి : (వి.) భర్తను కోల్పోయిన స్త్రీ, విధవ. చూ:- రండామె.

రండామె : (వి.) భర్తను కోల్పోయిన స్త్రీ, విధవ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రండిబాజి : (వి; అ. దే.) వ్యభిచారం

రంది : (వి.) చింత, యావ, మనోవ్యాధి. (రంధి = తత్పరత అని సూ. ని.) "వానికెప్పుడూ డబ్బురందే? "

రకం : (వి; అ. దే.) 1. భూమిపన్ను, 2. డబ్బు, < రఖమ్ (ఉ.)

రక్కెసచెట్టు : (వి.) ఒకరకం చెట్టు ; దీని మట్టలకు ఇరువైపులా ముండ్లు ఉంటాయి.

రక్తమండలం : (వి.) రక్తమయం

రజ్జ : (వి; అ. దే.) సెలవు < రజా (మరా.) బొంబాయి మొ॥ మహారాష్ట్ర ప్రాంతాలకు వెళ్లిన వాళ్లలోనే ఈ పదానికి వ్యవహారం.

రజాకార్లు: (వి;బహు.) ఒకరకమైన చేపలు; వీటికి కండ్లు తలమీద ఉంటాయి.

రట్టుగొట్టు : (స. క్రి.) కంఠస్థం చేయు; 'వాడు పద్యాలన్నీ రట్టుగొట్టినాడు'

రణం : (వి.) వ్రణం

రతల్ : (వి.)పౌను, నలభైతులాల తూకం; రంగులపొడి మొ॥వాటి తూకంలో ఈ పదానికి వాడుక.

రద్ది : (వి.) నింద
'లేనిపోని రద్ది నామీద మోపినారు.'

రప్పున : (క్రి. విణ.) వేగంగా అనే అర్థంలో వాడబడే అనుకరణ శబ్దం; రూపాం. రప్పుమని
'వాడు రప్పున పోయి వచ్చేసినాడు'

రప్పుమని : (క్రి. విణ.) చూ :- రప్పున

రఫ్నా(న)నా : (వి;అ.దే.) కంసాలులు సానపట్టడానికి ఉపయోగించే పనిముట్టు

రస్తా : (వి; అ. దే.) దారి, తోవ; రూపాం. రాస్తా

రహెన్ : (వి; అ. దే.) కుదువ, గిరివి. రూపాం. రైన్. < రహెన్ (ఉ.)

రా

రాంగ : (క్రి. విణ.) వస్తూ ఉండగా < రాగా

రాంగపోంగ : (క్రి. విణ.) వస్తూ పోతూ ఉండగా.
'రాంగపోంగ వాళ్ళకు మంచి పరిచయం ఏర్పడింది.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాంగరాంగ : (క్రి. విశ.) 1; మాటిమాటికీ వస్తూ ఉండగా 2. భవిష్యత్తులో
1. రాంగరాంగ వానికే తోవ తెలుస్తుంది.
2. రాంగరాంగ రాజకీయాలు ఇంకా ఎంత పాడై పోతాయో !

రాండి : (అ. క్రి.) వచ్చు ధాతువు లోట్ మ. పు; బహువచనరూపం, రండి. 'మీరు పొద్దుగాల రాండి.'

రాగోల : (వి.) ముండ్ల కంపను ఎత్తడానికి ఉపయోగించే రెండు పంగల కర్ర, పంగలకట్టె.

రాజబెట్టు : (స. క్రి.) పొయ్యి మొ॥ వాటిలో నిప్పువేసి మంటపెట్టు చూ:- రాజేయు ; 'పొయ్యి రాజబెట్టి పాలువేడి చెయ్యి.'

రాజేయు : (స. క్రి.) చూ:- రాజబెట్టు.

రాతం : (వి.) పాలు మొ॥ ప్రతినిత్యం వాడుకగా తీసుకోవడం.

రాతెండి : (వి.) అల్యూమినియం, లోహవిశేషం

రాత్ర : రాత్రిపూట

రాత్రింతల : రాత్రిపూట

రాత్రోరాత్రి : మరీ రాత్రి సమయంలో
'పోలీసులు రాత్రోరాత్రి వచ్చి అయన్ను పట్టుకపోయినారు'

రాదారి : రహదారి పన్ను, road tax

రాపి : (వి) చెప్పులు కుట్టేప్పుడు తోలును కోయడానికి ఉపయోగించే కత్తి

రా(స్త)స్తా : (వి; అ. దే.) తోవ, బాట్ < రస్తా (ఉ)

రి

రిగన్నపురుగు : (వి.) నీలంరంగులో ఉండే ఒక రకమైన పురుగు

రిల్లు : (స. క్రి.) తుంచు

రివా(జ్)జు : (వి; అ. దే.) పద్ధతి, రీతి < రివాజ్ (ఉ.)

రీ

రీల్‌దారం : (వి.) కుట్టుమిషన్‌కు ఉపయోగించే మిల్లుదారం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రు

రుకాయించు : (స. క్రి.) 1, అడ్డగించు, ఆపివేయు < రుకానా (ఉ)
2. (అ. క్రి.) ఆగిపోవు ; రూపాం రొకాయించు ;
1. 'మునిసిపాలిటీవాళ్లు ఇంటి పనిని రుకాయించినారు.'
2. 'పనివాళ్లు రాక పని రుకాయించింది'

రుజువగు : (అ. క్రి.) ఉద్యోగంలో చేరు, to report to duty < రుజూ (మరా) 'ఉద్యోగంలో రుజువై నాలుగు రోజులైంది.'

రుబా(బ్)బు : (వి; అ. దే.) గర్వం, అహంకారం, రూపాం. రువాబ్ (ఉ)
'వానికి రుబాబ్ ఎక్కువ.'

రుమా(ల్)లు : (వి.) తలపాగా < రుమాల్ (ఉ)
'సౌన్నాపట్టె రుమాలు గట్టె' (హం. విం. 1-75)

రువా(బ్)బు : (వి; అ. దే.) చూ:- రుబాబ్

రూ

రూపకం : (వి.) విధం, రీతి
'ఏ రూపకంగానైనా కీర్తి సంపాదించాలని కొందరి ఆశ.'

రె

రెండుజాములు : (వి.) మిట్టమధ్యాహ్నం

రెక్క[1] ; (వి.) చెయ్యి.
'ధనికులు బీదల రెక్కల కష్టాన్ని దోచుకుంటారు'

రెక్క[2] - (వి.) తలుపు, కిటికీ మొ॥ వాటిలో బిగించిన ఒక చెక్క; తలుపు రెక్క, కిటికీరెక్క మొ॥ 'గాలి బాగా వస్తుంది. ఒక తలుపు రెక్క మూసెయ్యి'.

రెక్కలకష్టం :- (వి.) చేతికష్టం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెట్ట: (వి.) భుజం.
'వాణ్ణి రెట్టబట్టుకొని గుంజుకొని వచ్చినారు.'
'చయ్యన రెట్టఁబట్టి పొమ్మని వెనుకకుఁబడఁద్రోసి' (వి. పు. 2-15)

రెబ్బ: (వి.) కోసిన ఈతకమ్మ

రెబ్బు: (వి.) ఈతకొమ్మల ఆకులను చాపలల్లడంకోసం తుంచు.

రే

రేక: (వి.) కల్లు తాగడానికి ఉపయోగించే తాటికమ్మల దొప్ప.

రేజర్‌పత్తి: (వి.) బ్లేడ్.

రేగ్గాడి: (వి.) కరిగించిన బంగారం మొ॥ వాటిని కడ్డీ ఆకారంలో మలచ డానికి ఉపయోగించే పనిముట్టు.

రేడింగ్‌మార: (వి.) చెప్పులు చేసేవాళ్లు ఉపయోగించే గూటం.

రేవణాలు: (వి; ని. బహు.) తప్పులు. దోషాలు.
'రేవణాలెన్నడం అందరికీ సులభం'

రేశం: (వి.) కోపం; దురభిమానం < రోషం. (సం)

రై

రైకె: (వి.) రవిక.

రైన్: (వి; అ. దే.) 1. కుదువ. 2. కౌలు

రొ

రొండి: (వి.) నడుము కుడి లేక ఎడమభాగం.
'డబ్బులు రొండికి చెక్కుకున్నాడు.'

రొకాయించు: (స. క్రి.) అడ్డగించు. ఆపివేయు < రుకానా (ఉ)
2. (అ. క్రి.) ఆగు; చూః- రుకాయించు.

రొట్టెపెంక: (వి.) రొట్టెలు చేసే పెనం; రూపాం:- రొట్టిలపెంక

రొట్టెలపెంక: (వి.) చూః- రొట్టెపెంక.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రొాట్టెపెంచు : (వి,) రొాట్టెలు చేసే పెనం

రో

రోకలిబండ : (వి.) రోకలి

-రోకు : (వి.) వైపు, పక్క, దిశ < రుఖ్ (ఉ)
దక్షిణంరోకు, కుడిరోకు, ఉత్తరంరోకు, అటురోకు మొ॥

రోకు : (వి.) పద్ధతి, విధానం.
రోకు తెలియనివాడు, రోకుకు రానివాడు మొ॥

రౌ

రౌటలు : (వి; బహు.) ఒకరకం పెద్ద చేపలు

రౌతు : (వి.) రాయి

ల

లం(గా)గ : (వి; అ. దే.) దుష్టుడు, నీచుడు, మోసగాడు;
'వాడు వట్టి లంగా' 'వాడు చేసేవన్ని లంగాపనులు.

లండు : (విణ.) చేతకానివాడు, సోమరి; చూ:- లండుబోతు

లండు(పో)బోతు : (వి.) సోమరి; చూ:- లండు.

-ల : (వి. ప్ర.) షష్ఠీ, సప్తమీ విభక్త్యర్థంలో వాడబడే ప్రత్యయం చూ:-లె
< లో; ఇంట్ల (ఇంట్లో) హోటల్ల (హోటల్లో) బాయిల (బావిలో),
కుండల (కుండలో), వాండ్లల్ల (వాళ్ళలో) మొ॥

లంద : (వి.) చెప్పులు కుట్టేవాళ్లు తోళ్లు నానవేసే గోలెం

లంబిడి(డీ)కే : (వి; అ. దే.) ఒక తిట్టు

లంబిడికొడుకు : (వి; అ. దే.) నీచుడు, నింద్యుడు.

లంగాయించి : (అ. క్రి; అ. దే.) మిక్కిలి, ఎక్కువగా, అదే పనిగా
'వాడు లగాయించి కొట్టినాడు.'

లగాయించు : (స. క్రి.) 1. మధ్యలో ఆగకుండా ఒక పనిని నిర్వర్తించు,
2. పరుగెత్తు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లగు : (వి.) ఉపాయం, ఎత్తు
'నీ లగులన్నీ నాకు తెలుసులే!'

లగ్గం : (వి) పెండ్లి < లగ్నం (సం.)

లగ్గంకోటు : (వి.) పురోహితుడు వేసిన లగ్నపత్రిక.

లగ్గసరి: (విణ.) వివాహసందర్భానికి సంబంధించిన; లగ్గసరిబట్టలు మొ॥

లట్కాయించు : (అ. క్రి; అ. దే.) వ్రేలాడు; బయటికి రాలేక కొట్టుకొను.

ల(డి)డీ : (వి) నూలుపెట్టెలోని నూలుకట్ట.

లతోకరు : (వి.) బైరూపులవాడు, పనికిరానివాడు; అప్రశస్తుడు; చూ:- లతోకరోడు (విణ.) అప్రశస్తమైన, పనికిరాని
'అంత లతోకరును చూడలేదు.'
'వాడన్నీ లతోకరుపనులు చేస్తుంటాడు.'

లతోకరోడు : (వి.) చూ:- లతోకరు

లత్త : (వి.) పాపం; చూ:- లత్తగొట్టు
'వానికి పేదల లత్త గొట్టింద.'

లప్పం : (వి.) చెక్కల్లోని రంధ్రాలు పూడ్చడానికి ఉపయోగించే పదార్థం.

లప్పలప్ప : (అవ్య.) వేగంగా తినడంలోని అనుకరణపదం. గ్రా. వ్య.

లప్పెడు : ఎక్కువ; తినడం, తాగడం అనే అర్థాల్లో నిందార్థంలో మాత్రమే దీనికి ప్రయోగం.
'వాడు లప్పెడు తింటాడు.'

లఫం(గ)గా : (వి; అ. దే.) దుష్టుడు; నీచుడు; రూపాం. లఫంగు < లఫంగా (ఉ)

లఫంగు : (వి; అ. దే.) చూ:- లఫంగా

లబలబ : (అవ్య.) ఏడ్వడంలోని అనుకరణవాచకం ; రూపాం : లబ్బలబ్బ
'వాడు లబలబ ఏడ్చినాడు.'

లబ్బలబ్బ : చూ:- లబలబ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లా

లాచారు : (వి; అ. దే.) 1. దివాలా, నష్టం
'వానికి వ్యాపారంలో లాచారొచ్చింది.'

లాడ్‌సాబ్ : (వి; అ. దే.) అధికారి, ప్రభువు < లార్డ్‌సాహెబ్

లాడు : (వి; అ. దే.) ప్రేమ, వాత్సల్యం < లాడ్ (ఉ)
'పిల్లలను మరీ లాడ్ చేయడం మంచిది కాదు.'

లా(త్)తు : (వి; అ. దే.) తన్ను < లాత్ (ఉ)

లా(త్)తుగొట్టు : (స. క్రి.) తన్ను.

లా(ప)ఫర్వా : (వి; అ. దే.) అశ్రద్ధ. < లాపర్వా (ఉ)

లాభం : (వి) దాన్యాదులను కొలిచేప్పుడు కానీ, డబ్బును లెక్కపెట్టేప్పుడు కానీ 'ఒకటి' అనడానికి బదులుగా వాడే పదం.

లాయక్ : (విణ.) యోగ్యుడు, తగినవాడు.

లాల : (వి.) నీరు; చంటిపాపలతో వ్యవహరించేప్పుడే దీనికి ప్రయోగం

లాలూ(చి)చీ : (వి; అ. దే.) అత్యాశ; లాలచీ (ఉ)

లావటోడు : (వి.) గట్టివాడు, ఘటికుడు.
'అంత లావటోణ్ని నేను చూడలేదు.'

లావు : (క్రి. విణ.) 1. ఎక్కువగా, గొప్పగా. (విణ.) 2. పెద్ద; దీనికి నిందార్థద్యోతనంలోనే ప్రయోగం.
1. 'ఏమో లావు మాట్లాడుతున్నవ్? నీ సంగతి చూస్తానుండు.'
2. 'అంత లావు మాట ఆయన అనొచ్చా!'

లాసిగ : (క్రి. విణ.) గట్టిగా, ఉచ్చైఃస్వరంతో; క్రి. విణ. రూపంలోనే దీనికి ప్రయోగం. 'ఆయనకు లాసిగ మాట్లాడితేనే వినబడుతుంది.'

లి

లిక్కి : (వి.) చిన్న కొడవలి.

లిఫా(ఫ)ఫా : (వి; అ. దే.) పోస్టుకవర్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లు

లుకాసాన్ : (వి; అ. దే.) నష్టం < నుకాసాన్ (ఉ.)

లుచ్చా : (వి; అ. దే.) నీచుడు, దుష్టుడు; < లుచ్చా (ఉ.)

లుచ్చా : (వి; అ. దే.) చూ:- లుచ్చా.

లుచ్చాగాడు : (వి; అ. దే.) నీచుడు, దుష్టుడు; రూపాం :- లుచ్చాగాడు,

లుచ్చాగాడు : (వి; అ. దే.) చూ:- లుచ్చాగాడు

లె

-లె[1] : వ్యతిరేకభూతార్థంలో ధాతువుపై చేరే అనుబంధ క్రియారూపం < లేదు చదువుకోలె, రాలె, తినలె, పోలె. మొ॥ రూపాం:- లే.

-లె[2] : (వి.ప్ర.) సప్తమీ విభక్త్యర్థంలో వచ్చే 'లో'కు రూపాంతరం. వ్యస్తంగా కాక ప్రకృతితో సంయుక్తమైనపుడే దీనికి ప్రయోగం. ఉదా:- బళ్లె (బడిలో) గుళ్లె (గుడిలో) ఊర్లె (ఊర్లో), దొడ్లె (దొడ్లో) మొ॥

-లెక్క : వలె, మాదిరిగా అనే అర్థాల్లో వాడబడే పదం.
'వాడు నాలెక్క చదువడు.'

లెక్కగట్టు : (స. క్రి.) లెక్కచేయు.

లెక్కపత్రం : (వి.) 1 నియమం, పద్ధతి.
'వాడు లెక్కపత్రం లేకుండా ఖర్చు చేస్తాడు.'
'వాని ఖర్చుకు లెక్క లేదు. పత్రం లేదు.'
2. లక్ష్యం, స్థాయి; ఈ అర్థంలో లెక్క, పత్రం అనేవి వ్యవహితంగా విడివిడి వాక్యాలలో ప్రయోగింపబడతాయి. 'నీ లెక్కెంత? పత్రమెంత?' నీ లెక్కేం? పత్రమేం?

లెక్కచారం : (వి.) పద్ధతి.
'దేనికైనా లెక్కాచారం ఉండాలె.'

లెవ్వు[1] : (క్రి. ప.) లేవు అనే అర్థంలో వాడబడే అమహత్కర్తృక ప్ర. పు; బ. వ. రూపం.

లెవ్వు[2] : (క్రి. ప.) లెమ్ము అనే అర్థంలో వాడబడే మ. పు; ఏ. వ. రూపం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లెస : (విశ.) ఎక్కువ, చాలా; రూపాం. లెస్స.
'ఆయన మంత్రిగా ఉండి డబ్బు లెస సంపాదించినాడు.'
'ఆయన మంత్రిగా ఉండి లెస డబ్బు సంపాదించినాడు.'

లెస్స : (విశ.) చూ:- లెస

లే

లే : ఔనా ! అట్లాగా! అనే అర్థాల్లో వాడబడే పదం
రామారావు :- హైదరాబాదులో జరిగిన మతకల్లోలాల్లో చాలామంది [చని పోయినారు.
సుబ్బారావు:- లే !

లేకి : (విశ.) నీచమైన; అసహ్యమైన; లేకోడు, లేకి పనులు మొ॥ గిcజలేరికొని బ్రతికెడివాడు, అప్రయోజకుడు అని శ. ర.

లేకితనం : (వి.) నీచగుణం.

లేకుంటె : లేకపోతే

లేపోతే : లేకపోతే, లేకుండినట్లైతే

లేబట్టు : పైకి ఎత్తు; పైకి లాగు; రూపాం : లేపట్టు
'ఈ పెట్టె లేబట్టి నెత్తిమీద పెట్టు.'

లేపట్టు : చూ:- లేబట్టు

లై

లైటుబుగ్గ : (వి) బల్బు

లైటుకొట్టు : (స. క్రి.) ఆడపిల్లలవైపు అసక్తితో లైట్ మార్నా (ఉ.)

లొ

లొంత : (వి.) గుంత; రూపాం:- లొంద

లొంద : (వి.) చూ:- లొంత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లొచ్చు : (వి.) నీరు ఎక్కువ కావడంవల్ల ఏర్పడే పలుచదనం < లొచ్చు

లొటపిట : (వి.) ఒంటె; రూపాం : లొటపెట

లొటపిటలఖర్చు : (వి.)శుభ సందర్భాల్లో Band కోసమయ్యే ఖర్చు

లొటపెట : (వి.) చూ:- లొటపిట

లొట్టగాడు : (వి.) వెధవ, పనికిరాని వాడు
'లొట్టగానికి చెప్పేదేంది ?'

లొట్టపీసు : (వి.) శూన్యం; నిందార్థంలోనే దీనికి ప్రయోగం.
'వానికేం తెలుసు లొట్టపీసు.'

లొట్టలు : (వి; బహు.) ఎండిన ఆముదపుచెట్ల కట్టెలు.

లొట్టి : (వి.) కల్లు పోసే చిన్న మట్టిముంత

లొడపెట్టు : (స. క్రి.) కుండ మొ॥ వాటిలోని ద్రవపదార్థాన్ని కలియబెట్టు

లొయ్య : (వి.) వానసీళ్ల కోసివేయడం వల్ల ఏర్పడిన నిట్రమైన గుంట.

లో

లోకాయగాడు : (వి.) ఎవడో ఒకడు, అనామకుడు.

లోగా : (క్రి. విశ.) ఇంతకుముందు, పూర్వం < లోగడ
'లోగా ఇచ్చింది తీసివేసి తక్కిన బాకీ ఎంతో చెప్పు.'

లోటా : (వి; అ. దే.) ఒక విధమైన చెంబు < లోటా (ఉ)

లోటు : (వి; అ. దే.) రూపాయల నోటు < నోట్ (అం.)

లోతక్కువ : తక్కిన, మిగిలిన; 'ఇప్పుడు నూరు రూపాయలిస్తున్నాను.
లోతక్కువ రూపాయలు నెల తరువాత ఇస్తాను.'

లోపట : లోపల

లోపు : (స. క్రి.) కుండ మొ॥ వాటిలోని ద్రవ పదార్థాన్ని ఇటునటు కలియ
బెట్టు రూపాం:- లోపెట్టు.

లోపెట్టు : (స. క్రి.) చూ:- లోపు.

లోలకులు : (వి; బహు.) ఆడపిల్లలు చెవికి ధరించే ఆభరణవిశేషం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ

వంక : (వి.) పక్షం.
'వాళ్లు పెళ్లిపిల్లవంక చుట్టాలు.'

వక్తు : (వి; అ. దే.) సమయం < వక్త్ (ఉ.)
'వాడు వక్తుకు ఎప్పుడు రాడు.'

వగల్‌దాన్ : (వి; అ. దే.) ఉమ్మివేసే పాత్ర. < ఉగల్‌దాన్

వగలు : (వి; ని. బహు.) నటన.

వజ(న్)ను : (వి; అ. దే.) బరువు < వజన్ (ఉ.)

వజ్రికి : (వి.) ఒకరకం పిట్ట; రూపాం:_ హుజూర్క

వట్టం : (వి.) నష్టం; తరుగు, చిల్లరమార్చునప్పుడు పెట్టు నష్టము అని శ. ర.
'ఆయనకు వ్యాపారంలో చాలా వట్టమొచ్చింది.'

వట్టిచాపలు : (వి; బహు.) ఎండు చేపలు × పచ్చిచేపలు

వట్టితునుకలు : (వి; బహు.) ఎండిన మాంసపు వరుగులు

వట్టిమిరపకాయలు : (వి; బహు.) ఎండుమిరపకాయలు

వడగాలి : (వి.) వడగాడ్పు; 'వడగాలిన్ మయి గందె' (చంద్రా. 2, ఆ.)

వడ్లపని : (వి.) వడ్రంగం

వడ్లపిట్ట : (వి.) ఒకరకం పక్షి

వడ్లోండ్లు : (వి.) వడ్రంగంపని చేసేవాళ్లు

వతన్‌దారు : (వి; అ. దే.) కౌలుదారు

-వతిగ : వలె, మాదిరిగా < వత్ (సం. ?) రూపాం వతిగె, వతుగ
'ఆయనవతిగ నేను చదువుకోలేదు.'

-వతిగె : చూ:_ వతిగ

వనగండ్లు : (వి: ని. బహు.) < వడగండ్లు

వరం : (వి.) పొలంలో మడిచుట్టూ మట్టితో వేసిన కట్ట.

వరకు : (వి; అ. దే.) బంగారం, వెండి మొ॥వాటి సన్నని రేకు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వరుసవాయి : (వి.) పద్ధతి, క్రమం అనే అర్థాల్లో వాడబడే జంటపదం
< వరుసవావి రూపాం:- వాయివరుస
వానికి వరుస లేదు, వాయి లేదు మాట్లాడడానికి.
మాట్లాడడానికి వరుసవాయి ఉండాలె.

వర్జిష్ : (వి; అ. దే.) వ్యాయామం.

వలపటు : కుడిభాగం; వలపటెద్దు మొ॥ ఈ పదానికి వ్యవసాయ సందర్భంలోనే వాడుక.

వల్ద్ : (అ.దే.) son of ; రామయ్య వల్ద్ పుల్లయ్య.

వశపడు : (అ. క్రి.) సాధ్యపడు: సాధ్యమగు; రూపాం. వశమగు
'విద్యార్థులనదుపులో పెట్టడం ఉపాధ్యాయులకు వశపడుతులేదు.'

వశమగు : (అ. క్రి.) చూ:- వశమగు
'ఈ రోజుల్లో విద్యార్థులను ఆదుపులో పెట్టడం వశమయ్యే పనికాదు.'

వసూ(ల్)లు : (వి.) అప్పును రాబట్టుకోవడం < వసూల్ (ఉ)
'ఆయన వసూలుకు పోయినాడు.'
'డబ్బు పూర్తిగా వసూలు కాలేదు.'

వసూ(ల్)లుపెట్టు : (స. క్రి.) అప్పు తీర్చడానికి ఇచ్చిన డబ్బును లెక్కలో వ్రాసుకొను.

వస్త్రగాయితం : (వి.) ఒక వస్తువును పొడిగా చేసి పలుచని గుడ్డలో పోసి సన్నని పొడి కిందికి పడేట్లు చేయడం.

వా

వాండ్లు : (వి; బహు,) వారు, వాళ్లు; 'వాడు'కు బ. వ. రూపం.

వాజిబ్ : (విణ; అ. దే.) న్యాయ్యమైన, సరియైన, తగిన. వాజిబ్ ధర, మాట మొ॥

వాటం : (విణ.) లావైన, బలువైన, దృఢమైన.
'ఆయన వాటంగా ఉన్నాడు.' 'దెబ్బ వాటంగానే పడింది'

వాడకట్టు : (వి.) వాడ, వీధి; 'బ్రాహ్మల వాడకట్టు, రెడ్ల వాడకట్టు, గౌండ్ల వాడకట్టు మొ॥ 'అడకట్టు' అని కూడా వ్యవహారం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వానగొట్టు : (వాన + కొట్టు; అ. క్రి.) వర్షం పడు, వాన పడు.
'ఈ రోజు బాగా వానగొట్టింది.'

వాపస్ : (అ. దే.) తిరిగి, వెనుకకు,
'డబ్బు వాపస్ తీసుకున్నాడు; వాపస్ పోయినాడు.'

వాయి : చిన్నవాళ్లను ప్రేమతో సంబోధించేప్పుడు వాడే పదం. < ఓయి (?)
'ఏం వాయి! బాగున్నావా?'

వాయి : (వి.) తినుబండారాలు చేసేప్పుడు కానీ, బియ్యం మొ॥ దంచేప్పుడు కానీ బాణలిలో, రోటిలో ఒక్కసారి పట్టగలిగింది.

వాయివరుస : (వి.) పద్ధతి, వరుస, క్రమం-అనే అర్థాల్లో వాడబడే జంట పదం < వావివరుస

వాయిదా : (వి.) అప్పు తీర్చే విషయంలో చేసే వాగ్దానం

వార : (వి.) భేదం, వ్యత్యాసం.
'ఆ పనికీ, ఈ పనికీ ఎంతో వార ఉంది.'

వాలాద్రి : (వి.) నదిమీద కానీ, కాలువమీద కానీ కట్టిన వంతెన; రూపాం. ఆలాద్రి.

వి

విడుదలకాగితం : (వి.) భార్యాభర్తలు విడిపోవడానికి (divorce) సంబంధించిన కాగితం.

వి(ధా)దాయకం : (వి.) రీతి, పద్ధతి, ప్రవృత్తి < విధాయకం (సం.)
'ఆయన విదాయకమున్న మనిషి కాదు.'

విస్తరంట : (వి.) విస్తరాకు; రూపాం :- విస్తారంట చూ:- అంట

విస్తారంట : (వి.) చూ:- విస్తరంట

వీ

వీసం : (వి.) 1. ఆరు గుంజెల ప్రమాణం. 2. రూపాయలో పదహారో భాగం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వె

వెనుకల : వెనుకాల × ముంగల.

వెనుకచిక్క : తరువాత, వెనుకసారి

వెయ్‌లు : (వి; బహు.) వేలు; వెయ్యికి బ. వ. రూపం.

వెలుగుదిడ్డి : (వి.) వెలుగుకోసం ఇండ్ల కప్పుపై అద్దం అమర్చిన భాగం

వెలుపు : (వి.) వెడల్పు. రూపాం. వెల్పు.

వెల్పు : (వి.) చూ:- వెలుపు.

వే

వేర్పాటు : (వి.) విడి, separate.
'వాళ్లు వేర్పాటుగనే ఉంటున్నారు. కలిసి ఉండడం లేదు.'

వై

వైపర్ : (వి.) మంగలి గడ్డంగీసిన సబ్బునురగను వేసే చిన్న రబ్బరు పాత్ర.

వైసు : (వి.) ప్రాయం, యౌవనం < వయస్సు (సం.)
'కన్నెదనంబును వెన్నుదన్ని వైసెన్నడు వచ్చునంచు' (తాలాంక. 4-169)

వొ

వొయినం : (వి.) పద్ధతి; పట్టింపు; నిందార్థంలోనే ప్రయోగం;
'ఆమెకు అన్నీ వొయినాలె. మొ॥

వొయ్యి : (వి.) పుస్తకం. < వహి (ఉ)

వో

వోకారం : (వి.) వాంతి.

వోలిగ : (అవ్య.) వలె. రూపాం :- వోలె
'నీవోలిగ ఎవరు కష్టపడతారు?'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ

శత : ఎక్కువగా. ఎన్నో విధాలుగా.
'హైదరాబాదులో ఇల్లు కొనమని శత పోరాడినాను. ఐనా వినలేదు.'

శతరింజి : (వి; అ. దే.) చతరింజి

శమధర్మం : (వి.) దయాదాక్షిణ్యాలు < క్షమాధర్మః (సం)
'వాడు శమధర్మం లేని మనిషి.'

శమ్లా : (వి; అ. దే.) తలపాగా, తలరుమాలు రూపాం. శెమ్లా.

శరం : (వి; అ. దే.) 1. సిగ్గు 2. అభిమానం
'ఎంత తిట్టినా వానికి శరం లేదు.'

శర : (వి.) బాధ, కష్టం. < చెర
'వాని శర నేను చూడలేకపోతున్నాను.'

శరణార్తి : (వి.) విందు భోజనాదుల్లో కులస్థులను భోజనం చేయవలసిందిగా చేసే ప్రార్థనారూప నమస్కారం < శరణార్థి (సం.)
'కులస్థులందరికీ శరణార్తి'

శరారత్ : (వి; అ. దే.) మొండితనం.

శరీక్ : (అ.దే.) చేరిన, ప్రవేశించిన, joined
'ఆయన హాస్పిటల్‌లో శరీకైనాడు.'

శా

శాగ : (వి.) చేవ, సత్తువ, గట్టిదనం; దీనికి కట్టెల విషయంలోనే వాడుక.
'శాగ ఉన్న కర్ర నాలుగు రోజులు నిలుస్తుంది.'

శాగబారు : (అ. క్రి.) చేవ కలిగి ఉండు; కట్టెల విషయంలోనే దీనికి ప్రయోగం.
'శాగబారిన కర్ర నాలుగు రోజులు ఆగుతుంది.'

శాణ : (విణ.) తెలివిగలవాడు. నిందార్థంలోనే దీనికి ప్రయోగం; జాణ (తె) శహాణా (మరా.)
'పెద్ద శాణ అనుకుంటున్నాడు వాడు.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాణతనం : (వి.) అతి తెలివి; నింద్యార్థంలోనే దీనికి ప్రయోగం.
'ఈ శాణతనం నా దగ్గర పనికిరాదు.'

శాన : (విణ) చాలా, ఎక్కువ.
'వాని దగ్గర శాన డబ్బుంది. వాని దగ్గర డబ్బు శాన ఉంది.'

శాని : (విణ.) సున్నితమైన పనితనంకల.

శాబ్ది : (వి.) ప్రతిజ్ఞ, శపథం (సం.)
'వాడు మా యింటికి రానని శాబ్ది పూనిండు.'

శాయి : (వి; అ. దే.) సిరా < సి ఆహీ (ఉ.)
'తనరు బ్రహ్మండమను పెద్ద దవతిలోన
శాయి నిండార(బోసిన చందమునను' (హంస. 1-14)

శాయిబుడ్డీ : (వి; అ. దే.) సిరాబుడ్డి.

శాస్త్రి : (వి.) పద్ధతి < శాస్త్రీ (మరా.)

శావంగులు : (వి; ని. బహు.) సేమియాలు

శి

శికాయ(త్)తు : (వి; అ. దే.) ఫిర్యాదు, Complaint

శిరస్తా : (వి; అ. దే.) పద్ధతి, ఆచారం.
'లేని శిరస్తా మీరు మొదలు పెట్టకండి,'

శివచింతకాయ : (వి.) సీమ చింతకాయ.

శివాంట : ఓం ప్రథమంగా; మొట్టమొదటిసారి; రూపాం. శివా అని
'శివాంట ఇవ్వాళే పని మొదలుపెట్టినాను. అన్నీ అడ్డంకులే.

శివాఅని : చూ:- శివాంట

శు

శురువు : (వి; అ. దే.) ప్రారంభం; శురూ (ఉ.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శె

శెన : (వి.) చేపకడుపులో ఉండే ఒక పదార్థం. ఇది గసాల ఆకారంలో ఉంటుంది. ఇదే చేపగుడ్డుగా మారుతుంది.

శెబ్రు : (వి.) చెడుపు < సెబ్బర, సెబ్రు.

శెమ్లా : (వి. అ. దే.) చూ:- శమ్లా.

శెర్వాకం : (వి.) చెడిపోవడం.
'పనంతా శెర్వాకం అయ్యింది.'

శెవ్వ : (అవ్య.) చెడుమాటనుగానీ, చెడుపనినిగానీ విన్నప్పుడు, చూచినప్పుడు కలిగే దుర్భరతను, అసహ్యతను తెలిపే పదం. రూపాం : శెవ్వశెవ్వ
'శెవ్వ! వాని అన్యాయాలను గురించి చెప్పకు.'
'శెవ్వ! వాడంతమాట అన్నాడా!'

శెవ్వశెవ్వ : (అవ్య.) చూ:- శెవ్వ.

శే

శేరీలు : (వి; బహు.) తలుపు చౌకోటులోని నిలువు కర్రలు.

శొ

శొండెలు : (వి; ని. బహు.) సెనగగుగ్గిళ్లు, సెనగ గుడాలు; రూపాం. సొండెలు.

శో

శోకంపెట్టు : (అ. క్రి.) గట్టిగా ఏడ్చు.

శోరువా : (వి; అ. దే.) మాంసపుకూర మొ॥ వాటిలోని రసం. రూపాం:- షోరువా.

శ్రీ

శ్రీమంతం : (వి.) ఐశ్వర్యం, సంపద.
'శ్రీమంతముందని గర్వపడగూడదు'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ష

షరారత్ : (వి; అ. దే.) చూ:- శరారత్

షరీక్ : (వి; అ. దే.) చూ:- శరీక్

షర్బత్ : (వి; అ. దే.) చల్లటి, తియ్యటి పానీయం.

షి

షికం : (వి.) పోరంబోకు భూమి

షో

షోకు : (వి; అ. దే.) Fashion, ఇష్టం < షౌఖ్ (ఉ.) రు పాం. సోకు
'వానికి షోకు లెక్కువైనాయి.'
'వానికి చదువు మీద షోకు లేదు.'

షోరువా : (వి; అ. దే.) చూ:- శోరువా.

స

సంకురాత్రి : (వి.) సంక్రాంతి.

సంగరొళ్లు : (వి; బహు.) చెప్పులు మొ॥ కుట్టే ఒక జాతికి చెందినవాళ్లు; రూపాం. సంగరోళ్లు

సంగరోళ్లు : (వి; బహు.) చూ:- సంగరొళ్లు.

సంచకారి : (వి) ఒక వస్తువు కొనుగోలు కోసం ముందుగా ఇచ్చే కొంతధనం; advance, బయానా > సంచకరము

సండా(స్)సు : (వి; అ. దే.) శౌచాలయం. < సండాస్ (మరా.)

సంతం : సొంతం.

సంత్రా : (వి;అ.దే.) కమలాపండు.

-సంది : (వి. ప్ర.) 'నుండి' అనే అర్థంలో సమయవాచకాలపై చేరే ప్రత్యయం; నిన్నటి సంది, అప్పటిసంది, రేపటిసంది, ఏడాది సంది మొ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సందుక : (వి; అ. దే.) ఇనుపపెట్టె < సందూఖ్ (ఉ)

సందున : మధ్యన; రూపాం: సందుల

'అందరి సందున నాకే ఈ బాధ వచ్చిపడింది.'

'మీ ఇద్దరిసందున ఎందుకీ కొట్లాట?'

సందుల : (సందు+ల) చూ:- సందున < సందులో

సందెనబడు : (అ. క్రి.) చేదతాడు గిరకనుండి తప్పి పక్కకు పడు.

సందెలబడు : (అ. క్రి.) సాయంకాలమగు < సంధ్యలోపడు,

'సందెలబడుతుంది. ఇంకా ఇంట్లో దీపం పెట్టలేదు'

సంబూరం : (వి.) సంతోషం, ప్రీతి < సంబరం.

సకినం : (వి.) శకునం; రూపాం. సకినెం.

సకినెం : (వి.) చూ:- సకినం.

సకినాలు : (వి; బహు.) బియ్యప్పిండితో చేసే ఒక తినుబండారం.

సకిలంముకిలం : (వి.) బాసినకట్టు; రూపాం: సకిలం మొకిలం, 'మొరగాళ్ల మీద కూర్చోవద్దు, సకిలంముకిలం పెట్టుకొని కూర్చోవాలె, కావ్యాల్లో దీనికి 'చకల్‌మొకులము' అనే రూపం కానవస్తుంది.

'కనులరమోడ్పు చేసియు చకల్ మొకులంబున గూరుచుండి''

(గౌరీ విలాసం; వే. రామభట్టు)

సకిలంమొకిలం : (వి.) చూ:- సకిలంముకిలం.

సక్తి : (వి; అ. దే.) ఒత్తిడి < సఖ్త్ (ఉ.) రూపాం. సక్తు.

డబ్బుకోసం అంత సక్తి చేస్తే ఎట్లా ?

సక్తు : (వి; అ. దే.) చూ:- సక్తి.

సగబెట్టు : (స. క్రి.) 1 సర్దు, అక్కరకు అందించు. 2. చిందర వందరచేయు

1. ఒక వంద రూపాయలు సగబెట్టు. ఇల్లు సగబెట్టుకొని వచ్చేసరికి ఆలస్యమైంది. 2. ఇల్లంతా సగబెట్టినాడు.

సగురం : (వి;) 1. క్షౌరం. 2. స్త్రీలు కొప్పులో ధరించే నవరం.

సగేయు : (స. క్రి.) సిద్ధంచేసి పెట్టు, సర్ది పెట్టు.

'వానికెప్పుడూ ఒకడు సగేస్తుండాలి.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సజా : (వి; అ. దే) శిక్ష < సజా (ఉ.)

సటసట : తొందరగా అనే అర్థంలోని అనుకరణపదం
'సటసట అనేస్తాడు. ఆలోచించడు.'

సట్టం : (వి.) వంశం; నిందార్థద్యోతనంలోనే దీనికి ప్రయోగం. చూ : సాలు
'వాండ్ల సట్టమే మంచిది కాదు.'

సట్టర్ : (వి.) ఒకవిధమైన మగ్గం.

సట్టా : (వి; అ. దే.) ఒక రకమైన వ్యాపారం.

సట్న : (క్రి. విశ.) తొందరగా, వెంటనే అనే అర్థాల్లో వాడబడే అనుకరణ పదం. < చటుక్కున.
'వాడు పని సట్న చేయనే చేయడు.'

సడ(క్)కు : (వి; అ. దే.) రోడ్డు; రూపాం. సడాక్.

సడా(క్)కు : (వి; అ. దే.) చూ:- సడక్

సడుగు : (వి.) నడుముభాగం.
'వాణ్ని సడుగు విరుగ దన్నినాడు.'

సడ్డకుడు : (వి.) తోడల్లుడు, షడ్డకుడు.

సతాయించు : (స. క్రి; అ. దే.) బాధించు, అవస్థపెట్టు < సతానా (ఉ.)
'ఆ ఆఫీసర్ ప్రతిదానికీ సతాయిస్తుంటాడు.'

సత్తెపూస : (వి.) సత్యం పలికేవాడు, నిజాయితీపరుడు అమాయకుడు; దీనికి నిందార్థంలోనే ప్రయోగం.
'ఏమో పెద్ద సత్తెపూస మాదిరిగా మాట్లాడుతున్నాడు.'

సదిరించు : (స. క్రి.) పెంకుటిల్లు కప్పును బాగు చేయించు < సర్దించు.
'ఇల్లు సదిరించడానికి వెయ్యి రూపాయలైంది.'

సదురు : (స. క్రి.) సర్దు

సద్దిబత్తెం : (వి.) ప్రయాణంలో తినడానికి తీసుకుపోయే చద్ది అన్నం

సద్దులపండుగ : (వి.) బతకమ్మపండుగ

సద్దులబతకమ్మ : (వి.) బతకమ్మపండుగ

సద్దులు : (వి.) బతకమ్మపండుగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సన(ద్)దు : (వి; అ. దే.) యోగ్యతాపత్రం, సర్టిఫికెట్టు

సనుగు : (వి.) ఒకనేతబట్ట; చీర లేక, దోతులచాపు

సన్నొంల : (వి.) చిన్నచిన్న చేపలు పట్టే వల.

సనుబాలు : (వి.) చనుబాలు, స్తన్యం

సప్ప : (వి.) కోసిన మేక, గొర్రె-వీటి వెనుకకాలి తొడభాగం. < చప్ప ; ముందటిసప్ప, వెనుకసప్ప మొ॥

సప్పసప్ప : (అవ్య.)కొట్టడం, నమలడం మొ॥ వాటి వేగానుకరణలో వాడే పదం. 'వాడు సప్పసప్ప నాలుగు కొట్టినాడు' 'వాడు సప్పసప్ప నమిలినాడు.'

సఫా : (స. క్రి; అ. దే.) అంతంచేయు పూర్తి, చేయు; చంపు

1. వాణ్ని రాత్రి సఫాచేసినారు (చంపినారు.)

2. వాడు డబ్బంతా సఫా చేసినాడు (పూర్తిగా ఖర్చుచేసినాడు.)

సబ(బ్)బు : (వి; అ. దే.) యోగ్యం.

సమందం : (వి.) పెండ్లి సంబంధం. < సంబంధం.

సమజ్అగు : (అ. క్రి.) అర్థమగు, బోధపడు

'పాఠం మంచిగ సమజౌతుందా?'

సమదానం : (వి.) 1. తృప్తి 2. సమాధానం. 3. అంగీకారం < సమాధానమ్ (సం.)

1. నీ మనస్సుకు ఇప్పుడు సమదానమైందా ?

2. దీనికి సమదానం చెప్పు.

3. ఇది నీకు సమదానమేనా? చెప్పు.

సముదాయించు : (స. క్రి.) ఓదార్చు

సమ్ఝాయించు : (ప్రే. క్రి; అ. దే.) అర్థమయ్యేట్లు చెప్పు < సమ్ఝానా (ఉ.)

'ఎన్నిసార్లు సమ్జాయించినా వానికర్థం కాదు.'

సమ్హాయించు : (స. క్రి; అ. దే.) సంబాళించు < సంభల్‌నాగు (ఉ.)

సరంబడు : (అ. క్రి;) గొంతు దగ్గరబడు, రూపాం. సరానడడు

సరద్దు : (వి.) సరిహద్దు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సరసర : (అవ్య.) వేగం, త్వర వీటి అనుకరణ వాచకశబ్దం. < చరచర
"సరసర నడువు."
'సరసర గౌని వచ్చి' (ద్వి. భాగ. 4 స్కం.)
'సరసర లింగావసరము సేయించ' (బ. పు. 2-335)

సరాయి : (వి; అ. దే.) విశ్రాంతిగృహం, అతిథిగృహం.

సరానబడు : (అ. క్రి.) చూ:- సరంబడు

సరాసుగా : (క్రి. విణ.) నేరుగా, చక్కగా; రూపాం. స్వరాసుగ
'ఎవరిని అడుగకుండా సరాసుగ లోపలికి వస్తాడు.'

సరింగ : (క్రి. విణ.) చక్కగా < సరిగా
'డబ్బు సరింగ లెక్కబెట్టు'

సరిచేయు : (అ. క్రి.) పడుగుకు గంజిపెట్టి నేతకు సిద్ధంచేయు

సరిపించు : (స. క్రి.) మొద్దుబారిన కత్తి, గొడ్డలి మొ॥ వాటిని పదునుపెట్టు.
'గొడ్డలి మొక్కవోయింది. సరిపించుకొని రా !

సరిబండ : (వి) పడుగుకు గంజిపెట్టే పెద్ద రాయి.

సర్కారి : (విణ; అ. దే.) ప్రభుత్వసంబంధమైన; సర్కారికొలువు, సర్కారి పనులు, సర్కారిమనిషి మొ॥

సర్కా(ర్)రు : (వి; అ. దే.) ప్రభుత్వం

స(ర్ది)ర్దీ : (వి; అ. దే.) జలుబు < సర్దీ (ఉ)

సర్వ : (వి.) చిన్నబిందె

సర్వపిండి : (వి.) ఒకానొక వంటకం.

సలుపు : 1. (అ. క్రి.) చీముతో, రక్తంతో నిండిన గడ్డ మొ॥ బాధపెట్టు
'పుండు సలుపుతుంది.'
2. (వి.) చీము, రక్తంతో నిండిన గడ్డ మొ॥ కలిగించే బాధ
'పుండు సలుపు భరింపరాకుండా ఉంది.'

సల్లు : (వి.) వానజల్లు < చల్లు

సల్లుగొట్టు : (అ. క్రి.) వానజల్లుకొట్టు. < చల్లుగొట్టు

సవసేరు : (వి.) సేరుంబావు.

సవనం : (వి.) కంసాలులు ఉపయోగించే చిమ్మట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సవా(ల్)లు : (వి; అ. దే.) ప్రశ్న < సవాల్ (ఉ.)

సవురపెట్టు : (ప్రే. క్రి.) సవరించు, సర్దు.

సను : (అ. క్రి.) ఆగుము అనే అర్థంలో వాడబడే **మ. పు**; ఏ. వ. రూపం; రూపాం: సైసు < సైచుము

స(స్త్ర స్తా : (విశ; అ. దే.) **అగ్గువ, తక్కువ** వెలగం, **cheap**

సహీ : (అ. వ్య.) 2, సరే, సరి.
'ఆయన 'సహీ' అంటె చాలు'

సహుల(త్)తు : (వి. అ. దే.) సౌకర్యం; రూపాం. **సౌలత్**

సా

సాంచా : (వి; అ. దే.) మరమగ్గం.

సాంతం : (క్రి. విశ.) **పూర్తి**గా, రూపాం: సాంతిం, సార్తిం.
'**పిల్లవాడు** సాంతం వినకుండా ఐనాడు.'

సాంతిం : (క్రి. విశ.) చూ:- సాంతం, సార్తిం.

సాకీన్ : (వి; అ. దే.) నివాసి < సాకీన్ (ఉ)
పేరు :- రామయ్య
సాకీన్ :- రామన్న **పేట**

సాకెర : (వి.) చాకలివాళ్ల బట్టలుదికే ప్రదేశం.

సాగదోలు : (స. క్రి.) ప్రయాణమై పోతూ **ఉన్న** బంధు**వు**లను కొంతదూరం వరకు వెంట వెళ్లి పంపించు; రూపాం :- సాగనం**పు**.

సాగనంపు : (స. క్రి.) చూ:- సాగదోలు.

సాతా(న)నా : (వి; అ. దే.) ఏడణాలు (సాత్ + **అనే; ఉర్దూ**)

సాత్కం : (వి) ప్రయోజనం < సార్థకం (సం)

సాదించు : (స. క్రి.) బాధించు < సాధించు

సాదు : (స. క్రి.) 1. పెంచు, పోషించు. సాకు
'నన్ను సాదకనున్నన్ (క్షత్ర, 2-270)
దినంబు ద్రోదిగ(గుమారుని సాదంగ (ప. **పు. 2-354**)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాదుకొను : (స. క్రి.) పెంచుకొను, సంతానం లేకపోవడం వల్ల ఇతరుల పిల్లలను దత్తతగా తీసుకొను.'
'రామయ్య సంతానం లేకపోవడంవల్ల ఆయన అన్న కొడుకును సాదు కుంటున్నాడు'.

సాదుబొట్టు : (వి.) తుమ్మకాయ మొ॥ వాటితో చేసిన నల్లటి తిలకం.

సానరాయి : (వి.) సాన

సానిపి : (వి.) కళ్లాపి, కలయంపి; రూపాం. సాన్పి

సాన్పి : (వి.) చూ:- సానిపి.

సాన్పికుండ : (వి.) ప్రతినిత్యం ఇంటిముందు చల్లే పేడనీళ్ల కుండ.

సాపించు : (స. క్రి.) తిట్టు < శపించు ; 'సాధారణంగా స్త్రీవాచకం కర్తృ పదంగా ఉన్నప్పుడే దీనికి ప్రయోగం.
'ఆమె అందరినీ సాపిస్తుంది.'

సాపెన : (వి.) తిట్టు, శపించడం
'ఆమె సాపెన ఊరికె పోదు.'

సాఫ్ : (విశ.) చక్కని, నిర్మలమైన, స్వచ్ఛమైన.

సాఫ్‌సీదా : (అ.దే.) ఉన్నదున్నట్లుగా; ఋజుమార్గంలో < సాఫ్‌సీదా (ఉ)
'అన్ని విషయాలు సాఫ్‌సీదా చెప్పు.' సాఫ్‌సీదామనిషి'

సాబ్ : (వి; అ. దే.) 1. గౌరవార్థంలో పేర్ల చివర వాడబడే గారు వంటి పదం. 2. గౌరవ పూర్వకంగా సంబోధించే పదం 3. అధికారి, యజమానుడు.
1. సుబ్బారావు సాబ్; తహసీల్దారు సాబ్ మొ॥
2. సాబ్! మీరు ఊరికి ఎప్పుడు పోతున్నారు?
3. సాబ్ ఊరినుండి ఎప్పుడొస్తాడు?

సాబూత్ : (వి; అ. దే.) నిరూపణ, సాక్ష్యం. < సాబీత్ (ఉ)

సార్ : (వి.) ఉపాధ్యాయుడు; తెలుగుసార్, లెక్కలసార్ మొ॥

సారి : (వి.) కుమ్మరిసారె

సారికె : (వి.) మరక

సార్ల : పర్యాయాలు < సార్లు; రెండుసార్ల, మూడుసార్ల మొ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాలానా : (అవ్య; అ. దే.) ప్రతి సంవత్సరం. రూపాం. సాలీనా
'సాలానా వెయ్యి రూపాయలు పన్ను కడుతున్నాం'

సాలీనా : (అవ్య; అ. దే.) చూ:- సాలానా

సాలు : (వి.) వంశక్రమం
వాండ్ల సాలే అంత.

సాలెం : (అవ్య.) పూర్తిగా; రూపాం. సాత్తిం, సాంతం
'కబ్బు సాలెం ఇవ్వలేదు.'

సాత్తిం : (అవ్య.) చూ:- సాలెం; సాత్తిం, సాంతిం
'వాడు సాత్తిం వినకుండా ఐనాడు.'

సావుకారి : (వి.) వ్యాపారి, సేటు. < షాహుకార్ (ఉర్దూ)

సాహిత్యం : (వి.) బ్రాహ్మణులకు భోజనంకోసం ఇచ్చే బియ్యం, పప్పు, కూరలు, నూనె, నెయ్యి మొ॥ పదార్థాలు.

10748

సి

సింగిణి : (వి.) ఇంద్రధనుస్సు, సింగిణి

సిం(దో)దొళ్లు : (వి; బహు,) చిందుభాగవతం ఆడే హరిజనులు.

సిగ్గుబిళ్ల : (వి.) చిన్న ఆడపిల్లలకు కటిభాగాన మొల్దారం తాడుకు అమర్చిన వెండిబిళ్ల.

సి(షి)డీ : (వి; అ. దే.) 1. నిచ్చెన. 2. మెట్టు < సిడీ (ఉ)

సిడుగు : (వి.) అల్లరివాడు, కొంటెవాడు.

సిడుగ్గున : (క్రి. విశ.) వెంటనే, తొందరగా, అనే అర్థాల్లోని అనుకరణపదం, చిటుక్కున.
'ఆయన సిడుగ్గున ఏదో మాట అంటాడు.'

సిడెం : (అవ్య.) కొద్దిసేపు.
'ఆయన సిడెం ఒక్కచోట కూర్చోడు'

సితం : (అవ్య.) ఎక్కువగా, విపరీతంగా
'ఈ సంవత్సరం మామిడిచెట్లు సితం కాసినాయి.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స(త్ప)త్ప్రాలపండు : (వి.) సీతాఫలం.

సిదారం : (వి.) 1. చెట్లు, తీగెలు మొ॥ గుబురుగా ఉండడం 2. చెత్త < చెదారం.

సిపాయికర్రలు : (వి; బహు.) బండిని ఆపినప్పుడు నొగల కింద ఉంచే కర్రలు; రూపాం. సిపాయిలు

సిపాయిలు : (వి; బహు.) చూ:- సిపాయికర్రలు.

సిఫారస్ : (వి; అ. దే.) కార్యం సఫలం కావడం కోసం చేసే పని, recommendation

సిబ్బి : (వి.) కుండల్లోని గంజి వార్చే జల్లి. దీన్ని తీగెలతో అల్లుతారు.

సిమిటి : (వి; అ. దే.) సిమెంటు

సిరఫ్ : (అవ్య; అ. దే.) కేవలం < సిర్ఫ్ (ఉ.)
'అన్ని సబ్జెక్టులు చదివినాను. సిరఫ్ ఇంగ్లీషు మిగిలింది.'

సిల్‌సిలా : (అవ్య; అ. దే.) వరుసగా, క్రమంగా
అందరి పేర్లు సిల్‌సిలా చదువు.

సిలక్ : (వి; అ. దే.) నిలువ

సివాయ : (క్రి. విశే.) తప్ప, తప్పించి, except
'డబ్బు సివాయ వానికి ఏదీ అక్కరలేదు.'

సివారు : (వి.) పొలిమేర

సీ

సీకు : (వి.) సలాక

సీగుడ్డు : (వి.) చెడిపోయిన గుడ్డు

సీటి : (వి.) whistle

సీటికొట్టు : (అ. క్రి.) whistle వేయు

సీదా : (అ దే.) 1. నేరుగా, చక్కగా 2. వక్రత లేని
1. సీదా వెళ్లు, సీదా మాట్లాడు మొ॥
2. వాడు చాలా సీదా మనిషి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

-సిరి : (అవ్య.) సారి. ఇది వెనుక శబ్దం మీద మాత్రమే చేరుతుంది. వెన్క సిరి (= చివరికి, తరువాత)

సిర్క : (వి.) చింపిన చిన్న గుడ్డముక్క

సిల : (వి.) మేకు < చీల.

సు

సుడి : (వి.) పశుగర్భం. < చూడి

'ఆవు సుడితోటి ఉంది.'

సుడితోటిఉండు : (అ. క్రి.) గర్భం ధరించు; జంతువుల విషయంలోనే దీనికి ప్రయోగం

'బఱ్ఱె సుడితోటి ఉంది'

సుత : (అవ్య.) 'కూడా' అనే అర్థంలో వాడబడే అవ్యయం < సుధా (మరా.) రూపాం. సుద్ద.

'నేను సుత చదువుకున్నాను.'

సుతారం : (వి.) నెమ్మది; 2. పట్టింపు

1. పని ఇంత సుతారంగ చేస్తే ఎట్లా?

2. ఆమె చాలా సుతారం మనిషి.

సుతారిపని : (వి.) మేస్త్రీపని, తాపీపని

సుతి : (వి.) ఒకరి అభిప్రాయాన్ని మరొకరు అర్థంచేసుకొని అన్యోన్యంగా ప్రవర్తించడం; < శ్రుతి

'సుతిలేని సంసారం చక్కగా సాగదు.'

'భార్యాభర్తలకు సుతి లేకపోతే కష్టం.'

సుతిలి : (వి; అ. దే.) పురికోసతాడు, రూపాం. సుతిలీ, సుత్లి, సుత్లీ < సుత్లీ (ఉ)

సుతిలీ : (వి; అ. దే.) చూ:- సుతిలి

సుతులాయించు : (అ. క్రి; అ. దే.) 1, తోచు 2. సర్దుకొను, సమకూర్చుకొను < సుధార్‌నా (ఉ.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. ఏం చేయాల్నో సుతులాయిస్తు లేదు.'

2. అన్నీ నేనే సుతులాయించుకోవాలె. సహాయం చేసేవాళ్లు ఒక్కరు లేరు.

సుత్లి : (వి; అ. దే.) చూ:- సుతిలి.

సుత్లీ : (వి; అ. దే.) చూ:- సుత్లీ.

సుదరాయించు : (స. క్రి; అ. దే.) సర్దుకొను, సరిచూచుకొను. < సుధార్నా.

సుదర్శనాలు : (వి; బహు.) కళ్లద్దాలు; మంచి చూపును ఇచ్చేవి అని శబ్దార్థం. సుదర్శన (సం.)

సుద్ద : (అవ్య.) 'కూడా' అనే అర్థంలో వాడబడే అవ్యయం చూ:- సుత

'నేను సుద్ద కవిత్వం రాస్తాను.'

సుద్ద : (వి.) మూత్రంలో కలిసివచ్చే తెల్లటి పదార్థం.

సుద్దపూస : (వి.) ఏమీ తెలియని అమాయకుడు; నిందార్థంలోనే దీనికి వాడుక

'ఆయన పెద్ద సుద్దపూస మాదిరిగ మాట్లాడుతున్నాడు.'

సుద్ది : (వి.) జోలి, సంబంధం.

'నా సుద్ది నీకెందుకు?'

సుద్దులు : (వి; బహు.) మంచి మాటలు. నిందార్థంలోనే దీనికి వాడుక.

'పెద్ద సుద్దులు చెప్పొచ్చినావు లే!'

సుపారి : (వి; అ. దే.) వక్కపొడి

సుబూతి : (వి; అ. దే.) సాక్ష్యం; రూపాం. సుబూతు, సుబూదు; సూబూతు < సుబూత్ (ఉ)

'దీనికి సుబూతి ఎవ్వరు'?

సుబూతు : (వి; అ. దే.) చూ:- సుబూతి

సుబూదు : (వి; అ. దే) చూ:- సుబూతి.

సురాయి : (వి; అ. దే.) కూజా; రూపాం : సురై

సురువు : (వి; అ. దే.) ప్రారంభం. < షురూ (ఉ)

'సినిమా ఇంకా సురువు కాలేదు.'

సురై : (వి; అ. దే.) చూ:- సురాయి.

సుష్టి : (వి.) సూతకం, మరణాశౌచం; రూపాం. సృష్టి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సు(స్తి) స్తీ : (వి; అ. దే.) అనారోగ్యం, జబ్బు; రూపాం. సుస్తు < సుస్తీ
(ఉ.) 'ఆయన సుస్తీతో ఉన్నాడు.'

సు(స్తి) స్తీచేయు : (అ. క్రి.) జబ్బుపడు; రూపాం. సుస్తీపడు
'ఆయనకు సుస్తీ చేసి నెల రోజులైంది.'

సుస్తు : (వి; అ. దే.) చూ:- సుస్తీ

సూ

సూరత్ : (వి; అ. దే.) దశ, స్థితి; < సూరత్ (ఉ)

సె

సెవ్వ : చూ:- శెవ్వ

సే

సేకడా : (వి.) వంద.
'సేకడాకు పది రూపాయలు మిత్తి.'

సేగా : (వి; అ. దే.) శాఖ, విభాగం, section
'ఆయన డబ్బులు వచ్చే సేగాలో ఉన్నాడు.'

సేగుబిళ్ల : (వి.) బిళ్ల ఆకారంలో ఉండే సేగుపూస.

సేగెదా(రు)ర్ : (వి; అ. దే.) ప్రభుత్వకార్యాలయంలో పనిచేసే గుమాస్తా

సేరీలు : (వి; బహు.) చూ:- శేరీలు.

సేవెలు : (వి; ని. బహు.) గోధుమపిండితో సన్నగా తాలికలు చేసి పాలు పోసి వండే ఒక భక్ష్యవిశేషం, సేమ్యాలు.
'దోసెలు వడలేసే పాసెములతోడ' (భీమ. 1-60)

సేవ్యం : (వి.) సేద్యం.

సై

సై : (అవ్య.) సరే, మంచిది; సిద్ధం < సహీ (ఉ)
'మీరు సై అనండి. నేవా పనిని నిమిషంలో చేస్తాను.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సై అంటె సై : పరస్పరం సంసిద్ధతను తెలుపుకోవడం.
'సై అంటే సై అనుకున్నారు.'

సైజేయు : (సై+చేయు; స. క్రి.) సరిచేయు, పూర్తిచేయు, సిద్ధంచేయు
'నువ్వు లెక్కలన్నీ సైజేసి తీసుకరా!'

సైర్ : (వి; అ. దే.) వాహ్యాళి.

సైచు : (స. క్రి.) సహించు.
'ఆయన నన్ను సైసడు.'

సైసూడు : (స. క్రి.) రుచిచూడు < చవిచూడు.
'పచ్చడిలో ఉప్పు, కారం సరిగా ఉందో సైసూచి చెప్పు'

సైసు : (అ. క్రి.) 'ఆగు' అనే అర్థంలో వాడబడే మ. పు; ఏ. వ. రూపం.
సైచుము > సైచు > సైసు. సహించు (సం.)

సొ

సొంటు : (వి.) సంబంధం.
'వానికి ఎవ్వరి సొంటు పనికిరాదు.'

సొండెలు : (వి; ని. బహు.) చూ:- కొండెలు,

సొంపు : (అ. క్రి.) తోచు; వ్యతిరేకార్థంలోనే దీనికి ప్రయోగం.
'వానికి జ్వరంతో ఎటు సొంపుతులేదు.'

సొట్ట(లు)పోవు : (అ. క్రి.) బిందె మొ॥ పాత్రలు కిందపడి చొట్ట(లు) పడు.

సొక్కం : (విణ.) దోషంలేని, కల్తీలేని, సొక్కం బంగారం మొ॥ <
చొక్కం

సొదల్‌సొదలుపోవు : (అ. క్రి.) ఆకలితో సొక్కి సోలిపడు.

సొమ్ములు : (వి; బహు.) నగలు, ఆభరణాలు.

సొరికె : (వి.) 1. బావులు మొ॥ వాటిలో దరిభాగాల్లో ఉండే గుహ వంటి
భాగం. 2. సొరికె.

సో

సోంచాయించు : (స. క్రి; అ. దే.) ఆలోచించు < సోంచ్‌నా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సోం(బే)ఖెరి : (వి) సోమరి

సోకిరం : (వి.) 1. శుభ్రత, 2. రీతి, పద్ధతి.

సోకు : (వి; అ. దే.) చూ:- షోకు

సోద్దెం : (వి.) ఆశ్చర్యం; రూపాం : సోద్యం, చోద్యం.

సోద్యం : (వి.) చూ:- సోద్దెం.

సోపతి : (వి; అ. దే.) స్నేహం < సొహబత్ (ఉ)
'చెడ్డవాళ్లతో సోపతి చేయగూడదు.'

సోపతిగాడు : (వి; అ. దే.) స్నేహితుడు

సోపతిదారు : (వి; అ. దే.) స్నేహితుడు; రూపాం. సోపద్దారు. చూ:- సోపతి

సోపద్దారు : (వి; అ. దే.) చూ:- సోపతిదారు.

సోయి : (వి) స్పృహ, స్మృతి.
'వాడు బాగా తాగి సోయి తప్పి పడిపోయినాడు.'
'సొలసి పరున్నవాడు తన సోయి యెఱుంగక' (క్షుత్ర. 3.29)

సోరుప్పు : (వి.) పాతగోడల కిందిభాగాల్లో ఊరే ఉప్పువంటి పదార్థం.

సోలుగు : (అ. క్రి.) సోలిపోవు.
'వాడు బాగా తాగి సోలుగుతున్నాడు.'

సోలుపూత : (క్రి. విశ.) ఒక వరుసలో, ఒక క్రమంలో
'మీరంతా సోలుపూత నిలబడండి.'

సోస : (వి.) స్పృహ తప్పడం. < శోష (సం)
'ఎండల తిరిగి సోసొచ్చి పడిపోయినాడు.'

సౌ

సౌట : (విశ.) చవుడుకు ఔపవిభక్తిక రూపం: సౌటనీరు మొ॥

సౌడు : (వి.) చవుడు.

సౌదా : (వి; అ. దే.) సామగ్రి, సరకులు.

సౌంరక్షణ : (వి.) సంరక్షణ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సౌరపెట్టుకొను : (స. క్రి.) సవరించుకొని, సర్దుకొను;
'ప్రస్తుతం డబ్బు కొద్దిగానే ఇస్తున్నాను. ఎట్లాగైనా దీన్ని సౌరపెట్టుకో.'
సౌల(త్)ు : (వి; అ. దే.) సౌకర్యం < సహూలత్ (ఉ)

స్తా

స్తాంబాళం : (వి.) ఇత్తడి మొ॥ వాటితో చేసిన పెద్ద వెడల్పుపాత్ర; రూపాం. తాంబా(ల)ళం.

స్థి

స్థితి : (వి.) ఐశ్వర్యం, సంపన్నత.
'ఆయన మంచి స్థితి ఉన్నవాడే.'
స్థితిపరుడు : (వి.) ధనవంతుడు, సంపన్నుడు

హ

హనుమాండ్లు : (వి.) ఆంజనేయస్వామి
హమామ్ఖా(న)నా : (వి.) స్నానాలగది.
హరాంకోరు : (వి; అ. దే.) దుష్టుడు.
హరాంకోరు వాజ ప్రక్కల ముచ్చు చేవాట్లమారి (హంస. 5-113)
హరాయించుకొను : (స. క్రి.) జీర్ణించుకొను.
హర్గిజ్ : (అవ్య; అ. దే.) బొత్తిగా, అసలే, సుతరాం. < హర్గిజ్ (ఉ.)
'పిల్లవాడు హర్గిస్ వింటులేదు.'

హా

హాజర్ : (వి; అ. దే.) ఉపస్థితుడు, present
హాజి(రి)రీ : (వి; అ. దే) ఉపస్థితి, attendence
'హాజిరి తీసుకొని విద్యార్థులను వదిలేసినారు.'
హాత్క(డి)డీ : (వి; అ. దే.) చేతులకు వేసే జేడీ
హాల్ : (వి; అ. దే.) పరిస్థితి, స్థితి < హాలత్ (ఉ)
'ఇప్పుడు వాండ్ల హాలతు బాగలేదు.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హి

హిమ్మ(త్)తు : (వి; అ. దే) శక్తి, సామర్థ్యం, ధైర్యం.

హు

హుకుం : (వి.) ఆజ్ఞ < హుకుమ్ (ఉ)

హుజుర్క : (వి.) ఒకరకం పక్షి

హై

హైరాన్ : (విశ.) దిగ్భ్రాంతుడు < హైరాన్ (ఉ)

'ఆ దృశ్యం చూచి అందరూ హైరానై పోయినారు.'

హైస(త్)తు : (వి; అ. దే.) స్థాయి, శక్తి

హో

హోష్ : (వి; అ. దే.) స్పృహ, స్మృతి

'వాడు బాగా తాగి హోష్ తప్పి పడిపోయినాడు.'

*

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుబంధం 1

అంతట్ల : అంతలో

అంతట్లకు : అంతలో, అంతలోకి

అందునుంచి : అందువల్ల, ఆ కారణంగా

అగ-ఇగ : ఎంతకూ, అసలే అనే అర్థాల్లో వాడబడే జంటపదం. చూ:- ఇగ
అగ-'అగ రాదు. ఇగ రాదు.

అగోరించు : (అ. క్రి.) ఉత్కంఠపడు, ఉత్కంఠతో ఎదురుచూచు.
'ఆయన ఉద్యోగం కోసం అగోరిస్తున్నాడు.'

అటావలిమొన్న : ఆవలిమొన్నకు ముందురోజు

అట్లగిట్ల : (అవ్య.) ఆ విధంగా; అనిష్టత, వ్యతిరేకత మొ॥ అర్థాలలోనే దీనికి వాడుక. ''అట్లగిట్ల మాట్లాడితే అసలే డబ్బు ఇవ్వను''.

అడుగక నుడుగక : అసలే అడుగకుండా అనే అర్థంలో వాడబడే జంటపదం
'పెద్దవాళ్ళను అడుగక నుడుగక ఇష్టమొచ్చినట్లు పని చేయగూడదు.'

అత్తెరి : (అవ్య.) ఆశ్చర్యాన్ని సూచించే పదం.

అత్యార :- (వి; అ. దే.) ఆయుధసామగ్రి.

అదెపాయె : 'ఏదో పోనీ, పోనీ లే అనే అర్థాల్లో వాడబడే పదబంధం.
'అదెపాయె అని ఉద్యోగమిస్తే వాడు నాకే సీల్ల లెస్తున్నాడు.'

-అన్ని : కొంచెం, కొద్దిగా, ఇంక మొ॥ పదాలపై పరిమాణార్థంలో చేర్చబడే పదం. కొంచెమన్ని, కొద్దిగన్ని, ఇంకన్ని, గ్లాసెడన్ని, చెంబెడన్ని మొ॥

అప్పటంతల : ఆ సమయంలో × ఇప్పటంతం
'అప్పటంతలైతే మంచి ఉద్యోగమే దొరికేది.'

అఫోసస : (అ. దే.) ఆశ్చర్యం; విచారం < అఫోస్ (ఉ.)

అయాళ్ల : (వి) ఆ రోజు < ఆవేళ

అర్మంకర్మం తెలియనివాడు : (వి.) అమాయకుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అలవాటు : వ్యభిచారానికి అలవాటుపడుట
'వాడు దానికి అలవాటు.' వాడు దానికి అలవాటైనాడు.'

అలాయిబలాయి : (వి.) ఒకరినొకరు కౌగిలించుకొని అభినందనలు అందించుకోవడం.

అలిమిబలిమి : (వి.) బలవంతం చేయటం అనే అర్థంలో వాడబడే పదం, forcing
'ఇందులో అలిమిలేదు బలిమిలేదు. నీ ఇష్టం ఉంటే చెయ్యి.'

అలిష్ట : (వి.) అలసట.

అల్ల : ప్రశ్నార్థకాలపై స్వార్థంలో చేరే రూపం; ఎవరిదల్ల ? రూపాం. ఉల్ల

అవాలత్ : (వి; అ. దే.) పూచీ

ఆ(క)ఖర్ : (అ. దే.) చివర; ఆఖర్కు, ఆఖర్న, ఆఖర్ మాట మొ॥

ఆఖరి : (విణ; అ. దే.) చివరి; ఆఖరిమాట మొ॥

ఆగబట్టు : (ప్రే. క్రి.) ఆపు.
'నేనొచ్చేవరకు వాణ్ని ఆగబట్టు.'
'ఆగబట్టలేక ఆ విషయం వానితో అనేసినాను.'

ఆయిందా : (అవ్య; అ. దే.) ఇకముందు, భవిష్యత్తులో
'ఆయిందా మళ్లీ ఈ చెడ్డపనులు చేయొద్దు'

ఆయిమన్న : (విణ.) మంచి, చక్కని, అనుకూలమైన
ఆయిమన్నోడు, ఆయిమన్న ఉద్యోగం మొ॥

ఆసర : (అవ్య.) దాదాపు, సుమారు.
'ఆ సభకు నూరుమందాసర వచ్చి ఉంటారు.'
'ఆ లైబ్రరీలో వెయ్యిపుస్తకాలాసర ఉంటాయి.'

ఇగ-అగ : ఎంతకూ, అసలే అనే అర్థాల్లో వాడబడే జంటపదం.
'వాడు ఇగరాడు. అగ రాడు.' చూ:- అగ-ఇగ

ఇడుపు : (వి.) ఇంటి ముందటి భాగం, ఇంటి ముందరి గోడల భాగం.
'ఇల్లుండగా ఇడుపున పెట్టుక తినవలెనా?'

ఇప్పంటతల : ఈ కాలంలో, ఈ మధ్య
'అప్పటంతల గనుక మంచి ఉద్యోగం దొరికింది. ఇప్పటంతలైతే చిన్న ఉద్యోగం కూడా దొరికేది కాదు.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇమాఖత్ : (వి; అ. దే.) గర్వం, పొగరు < హిమాఖత్ (ఉ.)

ఇమానం : (వి.) 1. ప్రమాణం. 2. కృతజ్ఞత, విశ్వాసం. < ఇమాన్ (ఉ.)

1. 'నిప్పు పట్టుకొని ఇమానం చేస్తా'

2. 'వానికెంత ఉపకారం చేసినా ఇమానం లేదు.'

ఇయ్యరమయ్యర : కొట్టడమనే అర్థంలో వాడబడే అనుకరణవాచకం.

'పోలీసు దొంగను ఇయ్యరమయ్యర కొట్టినాడు.'

ఇయ్యా(ళ)ల : (వి.) ఈ రోజు < ఈవేళ

ఇయ్యాళ్లేపు : ఈ మధ్య ; ఆజ్ కల్ (ఉర్దూ)

ఇసాబ్ : (వి; అ. దే.) లెక్క < హిసాబ్ (ఉ)

ఉడుకపోయు : (అ. క్రి.) ఉక్కపోయు, ఉబ్బరించు

ఉసికెదొంతులు : (వి; బహు.) ఒకరకం చేపలు

ఉల్ల : చూ:- అల్ల; ఇది ఎవరిదుల్ల ?

ఊగులాడు : (అ. క్రి.) ఊగులాడు.

ఎండేయు : (స. క్రి.) గుడ్డలను ఎండవేయు, ఆరవేయు

ఎట్టగాలం : (వి.) వర్షాలు లేక పంటలు పండని కరువుకాలం

ఐనోడు : (వి.) మంచివాడు, పద్ధతిగా నడుచుకునేవాడు

ఐనోడైతే వానికెప్పుడో ప్రమోషనొచ్చేది.

ఐనోడుకానోడు : (వి.) ప్రతివాడు; మంచివాడు చెడ్డవాడు

-ఓటి : పూరణార్థంలో చేరే రూపం.

రెండోటి (రెండవది) మూడోటి (మూడవది) నాలుగోటి (నాలుగవది) మొ॥

-ఓలిగె : (అవ్య.) 'వలె' అనే అర్థంలో వాడబడే అవ్యయం. ఆయనోలిగె, నావోలిగె, అందరోలిగె మొ॥

కంచె : (వి.) గడ్డిబీడు

కట్టుబడు : (అ. క్రి.) జ్వరం మొ॥ తగ్గు.

'ఆ మందుకు జ్వరం తొందరగా కట్టుబడింది.'

కదంత్రం : పర్యంతం

'ఈ రోజు ఈ పని పూర్తి కావాలె. అంత కదంత్రం ఊరుకునేది లేదు.''

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కతల్ : (వి; అ. దే.) హత్య < ఖత్ల్ (ఉ.)

కన్నంటుకొను : (అ. క్రి.) అప్పుడప్పుడే నిద్ర వచ్చు.
'కన్నంటుకుందో లేదో అప్పుడే వచ్చి లేపినారు.'

కన్న : (విశ.) మిక్కిలి, అనేకమైన, నానా; సాధారణంగా ఇది బాధలు, కష్టాలు మొ॥ పదాలకు చేరుతుంది. కన్నకష్టాలు, కన్నబాధలు మొ॥

కబ్జా : (వి; అ. దే.) అధీనం, స్వామ్యం; భూమి మొ॥ స్థిరమైన ఆస్తి సంబంధంగానే దీనికి ప్రయోగం. 'ఈ భూమి పదేళ్లనుండీ నా కబ్జాలో ఉంది.

కమ్జో(ర్)రు : బలహీనమైన, తగ్గుముఖం పట్టిన.

కమ్ము : (స. క్రి.) కోళ్లను బుట్టలో వేసి కప్పు లేదా కోళ్లపై బుట్టవేసి కప్పు.

కరాబ్ : (విశ. అ. దే.) చెడిపోయిన; రూపాం. ఖరాబ్ < ఖరాబ్ (ఉ.)
'పనంతా కరాబై పోయింది.' 'కరాబ్ పనులు చేయొద్దు.'

క(ర్న)ర్ణం : (వి.) గ్రామకరణం; క(ర్నా)ర్ణాలు బ. వ.

క(ర్ని)ర్ణికం : (వి.) గ్రామకరణికం; రూపాం. క(ర్నీ)ర్ణీకం

క(ర్నీ)ర్ణీకం : (వి.) చూ:- క(ర్ని)ర్ణికం

కసరు : (వి.) పేగుల్లో ఉండే ఆకుపచ్చని ద్రవపదార్థం.

కసిబిసి[1] : (వి.) తగవు.
'వాళ్లిద్దరికేదో కసిబిసి అయినట్లుగా ఉంది.'

కసిబిసి[2] : నలిగేట్లు నమలుట, దంచుట మొ॥వాటియందగు అనుకరణ వాచక పదం; కసిబిసి నమలుట, కసిబిసి దంచుట మొ॥

కసిబిసి అనుకొను : (అ. క్రి.) తగవులాడుకొను
'వాళ్లిద్దరు కసిబిసి అనుకొని మాట్లాడుకోవటం లేదు.'

కాదానె : కాదా? అవును కదా! అనే అర్థాల్లో ఆప్యాయంతో, ప్రేమతో ప్రశ్నించేప్పుడు వాడే పదం; రూపాం. కాదాయె

కాదాయె : చూ:- కాదానె !

కార్రవాయి : } (వి.) ఆఫీసుకు సంబంధించిన వ్యవహారాలలో చేసే
కార్వాయి : } ప్రయత్నం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

కిలాఫ్ : (అ. దే.) వ్యతిరేకం, విరుద్ధం. < ఖిలాఫ్

కిస్తు : (వి; అ. దే.) 1. వాయిదా, instalment, రూపాం : కిస్తీ

కూడది : కూడదు; తినగూడది. పోగూడది మొ॥

కూతేయు : (స. క్రి.) కూతవేయు, కూతపెట్టు

-కూరికి : చెంప, దవడ, వీపు మొ॥ వాటికి 'మీద' అనే అర్థంలో కొట్టడమనే క్రియాప్రయోగమున్నపుడు వాడబడే పదం.

ఖాం(కా)దాన్ : (వి. అ. దే.) వంశగౌరవం ; 'వాళ్లది మంచి (కా)ఖాందాన్ గల కుటుంబం.'

గక్కడ : అక్కడ; పదాదిలో గకారాగమం × గిక్కడ

గడీ : (వి; అ. దే.) దుర్గం, కోట < గఢ్ (మరా.) 'గడీపారావతానీకముల్' (క. సం. 7.111)

గడ్లవేయు : (స. క్రి.) కొద్దిక్షణాల్లో మరణిస్తాడనుకున్న వ్యక్తిని ఇంటిలో నుండి తీసి ఇంటిముందర పేర్చిన గడ్డిలో ఉంచు.

గ(నా)ణారం : (వి.) గడియారం; గ్రా. వ్య.

గ(ని)ణియారం : (వి.) గడియారం.

-గల : సంభావనార్థంలో నుజ్యంత క్రియలపై చేరే రూపం < కల; పోగల, తినగల, కొట్టగల, కోప్పడగల మొ॥ రూపాం. గాల

గలత్ : (విణ.) దుష్టమైన, చెడ్డ, తప్పైన

గవాయి : సాక్ష్యం

గల్తీ : (వి; అ. దే.) తప్పు, దోషం.

-గాల : చూ:- గల. 'పోగాల, తినగాల, కొట్టగాల' మొ॥

గిక్కడ : ఇక్కడ; పదాదిలో గకారాగమం × గక్కడ

గీన : (సర్వ.) ఈయన; పదాదిలో గకారాగమం ;

గీమె : (సర్వ.) ఈమె; పదాదిలో గకారాగమం;

గుంజులాడు : (స. క్రి.) స్త్రీని బలాత్కరించు.

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గుండెబగులు : (అ. క్రి.) బెంగపెట్టుకొను, చిన్నపిల్లల విషయంలోనే దీనికి ప్రయోగం.
'చిన్నపిల్లలు సన్నిహితులైన తల్లి, తండ్రి మొ॥ వారు దగ్గరలేకపోతే గుండెబగులుతారు.'

గుండురైకె : (వి.) మామూలు రవికె.

గుడుక : (అవ్య.) కూడా ; రూపాం. గూడ్క.
'ఆయన గుడుక మాతో వచ్చినాడు.'

గూడ్క : (అవ్య.) కూడా; చూ:- గుడుక

గేడి : (వి.) నిలువు; ఇటుకలు, రాళ్లు మొ॥ వాటి విషయంలోనే దీనికి ప్రయోగం. 'ఇటుకలను గేడీలో పెట్టి కట్టు.'

గైకత్తి : (వి.) చిన్నకొమ్మలు, కమ్మలు, ఆకులు కోయటానికి ఉపయోగించే పొడుగైన కట్టెకు కట్టిన కత్తి; గయి (వెదురు కట్టె) కి కట్టినకత్తి ; కమ్మ కత్తి.

గొటాలా : (వి; అ. దే.) 1. మోసం, 2. నష్టం.

గొద్దెలు : (వి.) ఎండిన మలపు ముద్దలు.

గోరంగాల : ఒక తిట్టు.
'వాని గోరంగాల, వాడు నాశనమౌతాడు.'

గోసిలోడు : (వి.) పనికిరానివాడు. 'గోసిలోనికి ఏంది చెప్పేది'?

గౌడిబఱ్ఱె : (వి.) మంచి జాతికి చెందిన గేదె

గౌరత : (వి.) గౌరవం; పూజ్యత

చల్ల(బొ)వొట్టు : (వి.) చల్ల, మజ్జిగ

చాల్జేయు : (స. క్రి; చాలు + చేయు) ఆపివేయు, ముగించు

చానా(ండ్లు)ళ్లు : (వి; బహు.) చాలా రోజులు < చాలానాళ్లు; రూపాం. చాన్నాండ్లు

చాన్నాండ్లు : (వి; బహు.) చాలా రోజులు. చూ:- చానాండ్లు

చాల్జేయు : (స. క్రి.) (చాల్ + చేయు; అ. దే.) ప్రారంభించు
'ఇంజన్ చాల్జేయలే, 'బళ్లు చాల్జేయలే'' మొ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెరువెనక : (చెరువు + వెనుక) చెరువు కింద.
'ఆయనకు చెరువెనుక రెండెకరాల పొలం ఉంది.'

-చేరు : వ్యాపారోన్ముఖత్వమనే అర్థంలో శత్రర్థకక్రియలపై చేరే అనుబంధ క్రియ; 'వాడు చదువుకోకుండా తిరుగుకుంటజేరినాడు.'

జంపు : (స. క్రి.) గట్టిగా కొట్టు
'వాణ్ని నాలుగు జంపితే నిజం చెపుతాడు.'

జర : (అ. దే.) కొంచెం; రూపాం. జర్ర; జర జరుగు; జరంత, జరన్ని మొ॥

జర్ర : (అ. దే.) చూ:- జర.

టక్కర్ : (వి; అ. దే.) బస్సులు మొ॥వాటివల్ల జరిగిన ప్రమాదం, accident

డొంక : (వి.) రెండు వైపులా కొండ ఉండి మధ్యలో బండ్లు పోవడానికి వీలుగా ఉండే దారి

తగ్దీ(ర్)రు : (వి; అ. దే.) అదృష్టం, భాగ్యం

తప్పిదారి : దారితప్పి, పొరపాటున.

తలకు పోసుకొను : (అ. క్రి.) తలంటుపోసుకొను.

తాంబా(శ)లం : (వి) స్తాంబాళం.

తాకటపెట్టు : 1, (అ. క్రి.) పేచీలు పెట్టు 2. స్పర్ధ కలిగించు (స. క్రి.) 3. కుదువ బెట్టు.
1. డబ్బు ఇవ్వమంటే తాకటపెడతావేంది ?
2. వాడు ఎప్పుడూ అందరికీ తాకటపెడుతుంటాడు.
3. భూమి తాకటపెట్టి డబ్బు తెచ్చినాడు.

తాకట్లు : (వి; బహు.) పేచీలు, చాడీలు
1. వాడు అందరికీ తాకట్లు పెడుతుంటాడు.
2. 'వాడు తాకట్లు చెప్పే మనిషి,

తాకట్లుపెట్టు : (ఆ. క్రి.) పేచీలుపెట్టు, స్పర్ధలుపెట్టు

-తాద : చోట, తావున, దగ్గర; చూ: తాన; ఓతాద, నీతాద, నాతాద మొ॥

-తాన : చోట, తావున, దగ్గర; చూ: తాద; ఓతాన, నీతాన, నాతాన మొ॥

తాపు : (ప్రే. క్రి.) తాగించు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తియ్ : నిశ్చయార్థంలో వాడబడే పదం; రూపాం. తియ్యి.
వాడే వస్తాడు తియ్ (వాడే వస్తాడు లే.), నీకు ఉద్యోగం దొరుకుతది తియ్ (నీకు ఉద్యోగం దొరుకుతుంది లే.) మొ॥

తియ్యి : చూ:- తియ్

తుకు(డా)డ : (వి; అ. దే.) ముక్క < తుక్‌డా (ఉ.)

తెర్లు : అస్తవ్యస్తం;'వాళ్ళ సంసారమంతా తెర్లై పోయింది.'

తెల్లందాంక : తెల్లవారేవరకు, రాత్రంతా

తైదలు : (వి; బహు.) రాగులు, ధాన్యవిశేషం

తొప్పెలకంకిరి : శూన్యం; (గ్రా. వ్య.)
'వాని దగ్గరేముంది. తొప్పెలకంకిరి.'

తోలినపని : (వి.) పంపిన పని; ఆజ్ఞాపించిన పని

థుత్తెరి : (అ. దే.) చీదరింపును తెలిపే పదం. రూపాం. థూత్తెరి. < థత్ తేరీ (ఉ.)

థూత్తెరి : (అ. దే.) చూ:- థుత్తెరి.

దగడు : (వి.) ఎండ వేడిమి

దనాయించి : తీవ్రంగా, మిక్కుటంగా; (దనాయించుకు క్త్వార్థక రూపం)
'పోలీసు దొంగను దనాయించి కొట్టినాడు.'

దబ్బున : (క్రి. విశ.) 1. తొందరగా. 2. ఒకవేళ, అనుకోకుండా
1. దబ్బున రా 2. దబ్బున మంత్రిగారే వచ్చినారనుకో !

దిగనాకు : (స. క్రి.) ఏమీ మిగులకుండా వ్యర్థంగా ఖర్చుచేయు
'ఆయన ఉన్న ఆస్తినంతా దిగనాకినాడు.'

దినాం : (వి.) ప్రతిదినం, ప్రతినిత్యం

దుర(రు)స్తు : (వి) ఇల్లు మొ॥బాగు చేయించడం, శరీర-అనారోగ్యాన్ని చక్క జేసుకోవడం < దురుస్త్ (ఉ.)
'మా ఇల్లు ఇంకా దురస్తు కాలే; మందులు వేసుకుంటున్నా ఇంకా శరీరం దురస్తు కాలే'.

దేహాత్ : (అ. దే.) గ్రామప్రాంతం

ధ(న్)నాధన్ : (అవ్య.) వెంటవెంట, ఆలస్యం లేకుండా < ధనాధన్ (ఉ.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నడిజాంరాత్రి : (వి.) మధ్యరాత్రి

నమ్మక్‌హరామ్ : (వి; అ. దే.) మోసగాడు. అవిశ్వసనీయుడు

నార్కెనపల్లి : (వి) నార్కెట్‌పల్లి (ఒక ఊరు)

ని : (క్రి. ప్ర.) ఉభయ ప్రార్థనార్థంలో చేరే ఉ. పు; బ. వ. ప్రత్యయం; వందుదాని (వండుదాము), పోదాని (పోదాము) తిందాని (తిందాము) మొ॥

నిరుప : (విశ.) మిరప; నిరుపకాయ, నిరుపపొడి, నిరుపొరుగు < మిరప

నిర్రనీలుగు : (అ. క్రి.) విర్రవీగు

నిష్టూరం : (వి.) అపవాదు, చెడ్డపేరు, నింద < నిష్ఠురం (సం) లేనిపోని నిష్టూరం నాకెందుకు ?

నిష్టూరమాడు : (అ. క్రి.) నిందాపూర్వకంగా, కోపపూర్వకంగా మాట్లాడు. రూపాం : నిష్టూరాలాడు.
'అడిగితె డబ్బివ్వలేదని నిష్టూరమాడిపోయినాడు.'

నిష్టూరాలాడు : (అ. క్రి.) చూ:- నిష్టూరమాడు.

నొదుట : నుదుట

పడగొట్టు : (స. క్రి.) సాధించు; నిందార్థంలోనే దీనికి ప్రయోగం.
'పెద్ద పడగొట్టినట్లు (పొడిచేసినట్లు) మాట్లాడుతున్నాడు.'

ప(రె)రేశాన్ : (వి; అ. దే.) 1, దిగ్భ్రమ, ఆశ్చర్యం. 2, చికాకు, చింత, ఇబ్బంది. రూపాం. పరేషాన్
1. ఆ వార్త విని అందరు పరేశానై పోయినారు.
2. ఆయన పరేశాన్లలో ఉన్నాడు.

ప(రె)రేషాన్ : (వి; అ. దే.) చూ:- ప(రె)రేశాన్

పలారం : (వి.) 1. దేవుని ప్రసాదం (కొబ్బరి మొ॥) 2. ఉపాహారం

పలుగజీరు : (స. క్రి.) చీల్చు, చీరు < పగులజీరు; వ. వ్య.

ప(స)సురం : (వి.) పశువు

పాతదిబోతది : పాతది అనే అర్థంలో వాడబడే జంటపదం.

పాయిదా : (వి; అ. దే.) ప్రయోజనం, లాభం < ఫాయిదా (ఉ)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాయె : (క్రి. ప.) **పోవు**ధాతువుకు భూతార్థక ప్ర. పు; ఏ. వ. రూపం.
"వాడప్పుడే పాయె, వాడెటు పాయె; వాడు పాయెనా? మొ॥

పెంక : (వి.) 1. రొట్టెలు చేసే పెనం, 2. పెంకు

పెంచు : (వి) రొట్టెలు చేసుకునే పెనం.

పోయిరి : (క్రి. ప.) పోవు ధాతువుకు భూతార్థక ప్ర. పు; మహద్బహువచన రూపం. 'వాళ్లప్పుడే పోయిరి; ఎటు బోయిరో చూడు' మొ॥

బట్టబాత : (వి.) శుభసందర్భాల్లో కానుకలుగా పెట్టే నూతన వస్త్రాలు

బమ్మెరపోవు : (అ. క్రి.) ఆశ్చర్యపడు.

బరాబరి : (అ. దే.) 1. తప్పక, అవశ్యం చూ:- బరాబర్ 2. సాటి, సమానం
1. బరాబరి ఆ పని నేను చేస్తా. 2. ఆయనకు బరాబరి ఎవరు లేరు.

బాలయ్య : (వి.) బాలుడు, చిన్నవాడు; నిందార్థంలోనే దీనికి ప్రయోగం.
"చిన్న బాలయ్యనా? ఇంత చిన్నపని చేయలేడా"?

బాలమ్మ : (వి.) బాలిక, నిందార్థంలోనే దీనికి ప్రయోగం. చూ:- బాలయ్య
'చిన్న బాలమ్మనా? ఇంత చిన్నపని చేయలేదా' ?

బీటు : (వి.) ధాన్యవ్యాపారం జరిగే స్థలం, ధాన్యపు మార్కెట్

బుద్ధిఅగు : (అ. క్రి.) ఇష్టమగు, కోరిక కలుగు; **దీనికి** నఞ్యంత క్రియలపైనే ప్రయోగం.
"తినబుద్ధి కావడంలేదు. పోబుద్ధి అవుతులేదు" మొ॥

బై : సంబోధనార్థంలో చేరే పదం ; ఖాన్ (ఉ.) ఏంబై, వస్తావు బై.

బైస్ : (వి; అ. దే.) వాగ్వివాదం < బైస్ (ఉ)
'నాతో బైస్ చేయకు'

బేగి : (క్రి. విణ.) తొందరగా < వేగ (సం.)

బోలెం : (వి) గోలెం

మంటి : మన్నుకు ఔపవిభక్తిక రూపం; మంటితో, మంట్లె, మంటిపెద్ద మొ॥

మతిబోవు : (అ. క్రి.) ఆలోచన కలుగు.
'నాకు వేరే తీరుగ మతిబోతుంది.'

మత్పరించు : (స. క్రి.) కనబడకుండా చేయు; మోసంచేయు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మస్తుజేయు : (స. క్రి; మస్తు+చేయు) ఆపివేయు

-మాట్ల : మారులు, పర్యాయాలు. < మాట్లు; చూ: సార్ల

'ఈ విషయం నీకు ఎన్నిమాట్ల చెప్పాలె!

మావొళ్ళు : నా భార్య

మీవొళ్ళ ; నీ భార్య

ముచ్చిరక్క : (వి.) పరస్పరం వ్రాసుకునే ఒప్పందపు పత్రం.

మైసాక్షి : (వి.) గుగ్గిలం, సాంబ్రాణి

మొకాలు : (వి.) మోకాలు

మొల్లెయ్య : (వి.) నిందార్థంలో వాడబడే పదం చూ:- మొల్లిగాడు.

మొల్లెమ్మ : (వి.) నిందార్థంలో వాడబడే పదం.

'చిన్న మొల్లెమ్మనా ! ఆమెకు తెలువొద్దు' !

'మొల్లెమ్మకేంది చెప్పేది'?

మోసం : (వి; అ. దే.) సమయం < మౌసం. (ఉ.)

రంగిన్ : (విశ.) రంగు కల, coloured, రంగిన్‌దారం, రంగిన్‌బట్టలు మొ॥

రాత్రీలి : రాత్రిపూట, రాత్రి సమయంలో

రామకుందనం : (వి.) కల్లులొట్టి

రూపుదప్పినోడు : (వి.) పనికిరానివాడు, రీతి తెలియనివాడు.

రేపటికాడ : భవిష్యత్తులో.

రేపటికాడ పరిస్థితులు ఎట్లుంటాయో?

రొట్టెపెంక : (వి.) రొట్టెలు చేసుకునే పెనం

రొట్టె(పెం)పేంచు : (వి.) రొట్టెలు చేసుకునే పెనం.

లగాయించి : తీవ్రంగా, ఎక్కువగా ; 'లగాయించు'కు క్త్వార్థకరూపం.

'ఏమో లగాయించి మాట్లాడుతున్నావ్?'

'వాన లగాయించి కొట్టింది.'

లూటిమాపు : (వి.) దోపిడి, మోసం

'వాళ్ల దుకాణంలో అంతా లూటిమాపే'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శే : అట్లాగా! అవునా! అనే అర్థంలో సంభాషణలో వాడబడే పదం.
రామయ్య:- పంజాబులో ఎంతో హత్యాకాండ జరుగుతుంది.
సుబ్బయ్య:- శే!

శేవశేనోడు : (వి.) అసమర్థుడు, అశక్తుడు.

శనా : (విణ.) చాలా; శనామంది మొ॥

శ(శె)రం : (వి; అ. దే.) సిగ్గు; చూ. సిగ్గుశరం

శామిల్ : (అ. దే.) చేరిన.

శెర్తు : (వి; అ. దే.) 1. పందెం. 2. మొండితనం రూపాం: షర్తు; షర్త్ (ఉ.)
1. నాతో శెర్తు కట్టి ఓడిపోయినాడు.
2. వాడు చాలా శెర్తు మనిషి.

షర్తు : (వి; అ. దే.) చూ: శెర్తు

సందాల : (వి.) సందెవేళ

సంపాదన : (వి.) సంపాదించడం, ఆదాయం

సఁవితి : (వి.) సవతి; రూపాం. సౌఁతి

సత్తెగురిగి : (వి.) సత్యఁ పలికేవాడు; నిందార్థంలోనే దీనికి ప్రయోగం.
చూ:- సత్తెపూస.

సజ్జ : (వి; అ. దే.) శిక్ష, punishment, సజా (ఉ.)

సద్దలు : (వి.) సజ్జధాన్యం.

సనుగు : (వి.) దోతులజోడా లేక చీర మొ॥

సరుపు : (వి.) చేతిదెబ్బ < చ్వరుపు.

సవసేరు : (వి.) సేరుఁబావు.

సాంతం : (క్రి.విణ.) పూర్తిగా, చివరివరకు (స + అంతమ్. సం;) రూపాం:- సాంతిం; 'ఆ పుస్తకం సాంతం చదివినాను.'

సాంతిం : (క్రి. విణ.) చూ:- సాంతం

సాది సంరక్షణజేయు : (స. క్రి.) పోషించు అనే అర్థంలో వాడబడే జంటపదం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సారెడు : వర్షపాతపు పరిమాణవిశేషాన్ని తెలిపే పదం.
'నిన్న రెండు సారెళ్ళ వర్షం పడింది.'

సార్ల : పర్యాయాలు, తడవలు. చూ:- మాట్ల
'ఎన్నిసార్ల చెప్పినా వాడు వినడంలేదు.'

సాలు : (వి.) 1. పోలిక; మేనమామసాలు మొ॥ < చాలు
2. వంశపద్ధతి ; 'వాళ్ల సాలే చెడ్డది',

సిగం : (వి.) సివం, దేవతావేశం.

సిగమూగు : (అ. క్రి.) దేవతావేశంతో నృత్యం చేయు.

సిగ్గుశ(శె)రం : (వి.) సిగ్గు అనే అర్థంలో వాడబడే జంటపదం < షరమ్ (ఉ.)

సిరఫ్ : (అవ్య; అ. దే.) మాత్రం, కేవలం ; దీనికి నామవాచకానికి ముందే ప్రయోగం. రూపాం:- సిర్ఫ్
'అందరూ వచ్చినారు. సిరఫ్ సుబ్బారావు రాలేదు.'

సిర్ఫ్ : (అవ్య; అ. దే.) చూ:- సిరఫ్

సిల్‌సిలా : (అవ్య.) క్రమంగా, ఒకదానివెనుక ఒకటి, వరుసగా

సిలక్ : (వి.) మిగులు, నిలువ.

సివాయ : (అవ్య; అ. దే.) తప్ప, కాక < సివాయ్
'ఆయన సివాయ ఇంత మంచి కథ ఇంకొకరు రాయలేరు'.

సొంగ : (వి.) 1, చొల్లు, 2. పొగతాగే గొట్టం < చొంగ

సొల్లు : (వి.) చొల్లు, చొంగ

సోపతిగాడు : (వి.) స్నేహితుడు; చూ : సోపతి.

సౌంతి : (వి.) సవతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుబంధం 2

"సాహిత్యంలో కొన్ని ప్రయోగాలు"

అంబేద	నా బోటి యంబేద లెల్లను	చిత్ర. 3-93
అగ్గువ	కోతి మాంస మగ్గువయయ్యె	రామా. 8.25
	'అగ్గువ యగును ధాన్యంబు మిగుల'-	రెట్టమతం 3-29
అచ్చుగట్టు	మాగాణిలో గట్టుకట్టినమెత్తగా దున్ని యచ్చుగట్టి	వైజ. వి. 1-85
అటిక	పసిండియటికల దొంతులు గావించి	రాజ.చ. 1-128
అబ్బ	అధిపు డబ్బ సొచ్చె	సిం. ద్వా. 4.270
ఇంగలము	చూపు టింగలమునన్వె త్రోచి	పారి. 3.37
	కపిలు నింగలపు జూపుసెకలఁ గలియు	పారి. 2-94
ఇనుకు	వార్ధు లినికెన్ నక్షత్రముల్ రాలె	మైరా. 3-91
ఈడ	తోడబుట్టుగు కన్న నీ వాగిఁదోడు నీడయి ప్రోవగా నీడనే కొదలేక యుండితి	యయా. 3-151
	ఈడాడఁజూచి	రం. రా.
ఉపాసము	వేలు నాకి యుపాసంబు గోలుపోయి	అన. రా. 2-3
ఉఱుకు	గళగతఘంట మ్రోయ నుఱుకం బిడుగుంబలెఁ దాని యుద్ధతిన్	ఆము. 3-19
ఉసుక	ఉసుక వంటకముగా నుడికింపవచ్చు.	హరిశ్చ. 2 భా.
ఎడపదడప	ఎడపదడపఁ దనూభవుండెచటనుండు	కాశీ. 4.85
ఎత్తుకపోవు	ఎత్తుకపోవగా నృపతి	భా. రా. III 1-30
	గరళం బెత్తుక గ్రోలగాఁదలచితే.	భా. రా. III 2-102
ఎదుఱొమ్ము	ఎదుఱొమ్ము కఠారమ్మున నదిశాలుపోటుగఁ గ్రుమ్మెద	సిం. ద్వా. 7-63

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎసల	వెస లలనామణి బంగరువెలల దొంతరలు డించి........	వి.వి. 2-152
ఏంది	కొమ్మకో నడునెత్తిఁ గొమ్మేంది యాచుట్టు జడలు చెంపల వ్రేలఁబడుట యేంది	రఘు.రా. 2-145
ఏటు	కాటకోటండు నాఁ గలదొక్కగొల్ల యేఁట పెంట్రిక తన కీశ్వరుడనుచు.	బ. పు. 2-417
ఏడ	ఏనేఢ నింద్రాదులేడ	మ. భార. 3-2-47
ఏతులఁబోవు	''ఏతులఁబోవుచున్ దిరుగు నిప్పటిమంత్రుల''	పాండు. 1-73
ఏరాలు	ఏరాలిపట్టి బిట్టెత్తి చెక్కిలి నొవ్వ(గఱచి వాడేడ్చిన	పాం. మా. 3-62
-కం	నాయకు నేల దున్నకము మాన్పగలేని యల రత్నగర్భా గంధానుషక్తి	అన. రా. 1-90
కంచము	చిలుము వాయంగఁదోమిన కంచమున్	శు. స. 2-452
కంటు	కంటు నా మీద నేల వాల్గంటి నీకు	అహ.సం. 3.93
కక్కు	సయించునె కక్కినకూడు క్రమ్మఱన్.	వై. వి. 2-100
కచేరి	జవనావతంసమగు హైదరుజంగు కచేరిజేరి	రంగ. 2-6
కటికివాడు	పసవుఁ గటికివాడు పట్టి చంపుకరణి.	భాగ. 10-84
కస్తి	వగచి కస్తిపడనివారు లేరు	సారంగ. 3-83;
	పనులకు నీ వింక కస్తిపడవచ్చు	సారంగ. 3-224
కాపెట్టుకొను	మందిరమున కాపెట్టుకొనియుండు మోహముకల్మిన్	హంస. 5-155
కాల్మడి	విడిచి కాల్మడి నిలుచుండి నడచి నడచి	మల్హణ. 3 ఆ.
కుతి	తన కుతిఁ దీర్చుక దుమ్ముదులుపుకొనుచుంజనియెన్	అన. రా. 2-28
కూరాడు	తేరులన్నియు గూరాటి తేరులుగను	మొ. రా. 5.174
గంటీలు	గిలుగుమట్టెలు గంటీలు జిలుగుఅవిక	హంస. 4-138

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గడి	రావుగారి గడీమీద రాచవారి పనుపునఁబరాసువారు	
	కోపంబుఁజేసి	రంగా. 2-122
గడ్డపాఱ	తచ్చులలచయము, గడ్డపాఱలకై వడిఁగానిపించి	
		క. పూ. 6-27
గడెగడెకు	*గడెగడెకింక* వెక్కసము జెందునఁగదె.	తాళాంక 3-134
గద(దు)రు	రక్తార్ద్రికరిశిరోముక్తాళి *గదురుకంపు*	చంద్ర. 5-121
	బల్ *గదురు* దొలంగ	పాండు. 2-56
గదువఁ	వెడలి *గద్దువ* మోవ పీడియంబులు చేసి	కవి. ర. 4.94
గాసం	దొర *గాసంబియ్య*	సత్య. సాం. 1-11
గెదుము	నిదురపోయెటి సింగమున్గెదిమినట్టు	తాళాంక. 4 255
	కాతెనుజోతులం *గెదిమి*	క్షత్ర. 2-20
	మృత్యువున్ *గెదుమంగాగల*	సీతావి. 1-103
గెఱ	*గెఱ* వ్రాసి మాయనంగీకరించినభంగి పసరంబు గట్టక	
	వచ్చువాని	భాగ. 1-516
గొర్లు	తొఱ్ఱటించి గొర్తలోఁడోడేలు సొచ్చినట్లీ గబ్బిలేళ్ళ నట్టిట్టు	
	సేయు	సారంగ. 1-91
గోరుగల్లు	గోళ్లను పుప్పించుకొను *గోరుగండ్లు*	పండి. 2.322 పుట
చావుదల	చావుతల నైన నించుక సత్యవాక్య	
	ముగ్గడింపర నీవన్న నూరకుండె	భోజ. 5.315
చిత్తర	పక్కె చిత్తర నీరు పాపెర	హం. విం. 4 187
చేటుగాలము	అతనికిఁజేయార్పవచ్చునే చేటుకాల మైనఁబ్రతిన వట్టి	
		భార. ద్రోణ. 4-291
జనుకు	ఎనుబోతు వానకు జనుకునా యింతైన	వేణు. 24
తంతెలు	పెట్టించి తంతెలు పెద్దగా లోన	సిద్ధే. చ. 130 పు.
	తనకట్టినట్టి తంతెల్ ఘన శితశతధార.	
		డశ. నం. చ. II. 116
తల	రాకతల నాకలి దీర్చెద	ఖా. రా. 5-50

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తలాకిలి — వీధి తలాకిలి పూలతోటలన్ — క్షేత్ర. 3.223

తాలు — ఇదె వత్తు తాలుమీ యింత తడవు — దశా. 2-365

తియ్యగూరలు — చేరుల తియ్యగూరలు బచ్చడులు — కాళ. 7 ఆ.

తూటు — కాముదిఁదన నీడఁ దూటు సూచిన — మ.భార. అను. 3.304

నాలుక తూటులుగాఁజేయకున్నె — మొ. రా. 5 ఆ.

తొలుచు — 'ఎలమి ఘుజియించు కంచముల్ తొలిచి చల్లు దిశల ఫల మెత్తు సురపతి దిక్కు మొదలు'

వాస్తుసార సంగ్రహలక్షణం

తోడెము — తోడెంబుతోడనె పొద్దుపుచ్చుకొనియెద

మిత్రభేదం. చి. సూ.

తోడెంపు నవ్వులఁదులకించు వెన్నెలల్ — సత్య.సాం.4.46

దవితి — బ్రహ్మాండమను పెద్ద దవతిలోన శాయి నిండారఁబోసిన చందమునను — హం. విం. 1-142

దిడ్డితోవ — లోపలి దిడ్డిత్రోవ చేస్ — యయా. 5-151

దూప — చాన నీకెమ్మోవి పానకం బానక తెరలెడుఃబలుదూప డీలుపోదు. — రసిక. 6-89

పజీతు — ఆటదానిఁ బజీతు సేయఁగవలయునె — ఆ. మా. 5-51

చెనఁటి చుట్టాలచేతఁబజీత వగదు — శుక. 2-127

పసరం — పసరము గొట్టినట్లు గొట్టె సదయుఁడై — మ. చ. 4.85

పాయి — కొడుకఁ బాయవి యక్కునఁబట్టి పాలిండ్ల నొత్తి

హరిశ్చ. 2 భా.

పారి — ఒక్కపరి వ్యాఘ్రమై వచ్చు నొక్కపారి దంష్ట్రియై తోచు.

ఉ.రా. 3-54

పెండ — పెండ యెత్తెడుసట్టె ముంపకిచ్చె — సిం. ద్వా. 1-92

పెండబుట్టిలోనఁ బండువెట్టి — ,, 1-92

పెండ్లము — అడ్డము చెప్పక కడపటి బిడ్డడు రాముండు సుతులఁ బెండ్లము నచటన్-భాగ. 9స్కం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెట్టు	ఈ పరిపెట్టఁబడ కరుగునే వీడనుచున్	వి. నా. 4-59
పెనిమిటి	పెనిమిటి యనక్షరాస్యుడు	రాజ. చ. 3-18
	పెనిమిటియు నీవు మచ్చికననగిపెనఁగి	రాజ. చ. 3-134
పెల్లలు	దిగ్భిత్తులన్ పెల్లల్ రాలెడు	భా. రా. 6-1022
బలగము	నాకుఁగలయట్టి బలంగము లెల్లఁబాసి.	కళా. 3-146
బాకి	తులసిపోగులు మొదలుగాఁ గలుగుపెట్టి	
	చిక్కుబాకీలు తొలుత నిశ్శేషపఱచె	నిరం. 2ఆ.
బాజారు	పంచాంగములు సెప్పి బాజారులోపల.	హంస. 2-152
	కూరగాయలకంచుఁగోరి తా బాజారుకును	హంస. 1-218
బిడ్డ	భూసతీతిలకంబుదుద్రదోవఁగళ్యపునకార్తిం బిడ్డ యై	
	పోవదే	ఆ.మా.5.47
	మాతాపితృవర్జితుఁడగు సీతనికేనెట్లు బిడ్డనిచ్చితి నకటా	
		కా. ఖం. 7.46
బిరబిర	బిరబిర గమకించు నెఱతనంబు	సత్య. సాం. 3-17
బుట్టి	శార్ఙ్గిగుణములు హృదయ సంపుటినించు క్రియవిరుల్ బుట్టిఁ	
	బెట్టి	పాం. మా. 2-17
బొండిగె :	దనుజుబొండుగ బిగియఁ గీలించి వ్రేలబడియెను	
		భాగ. 10-273.
	కొందరు బొండుగల్ వగులఁగ్రుద్దియు	అచ్చ. రామా. VI
బొక్క	ఒక్క బొక్కకు వాదడిచి	కేయూర. 2-91
	ఒక్క బొక్క నిజాస్యంబున	సిం. ద్వా. 1-270
మంచిది	మంచిది యటువలెఁజేసెద	దశా. 3.32
	నీవె తెల్పుము నా మంచిదటంచుఁ గీరనాథుండనియెన్	
		శుక. 2-536
మతలబు	పకడుఁగల కమ్మవిలుకాని హుకుమతీ మతలబు	(చాటువు)
మలుగు	'ఆ కృష్ణుడు నిజసౌమ్యాలోకనమున నా శిఖిని మలుగఁజేసె	
		భార; అను. 4 399

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మలుపు	'తన జయధ్వజ మారుతములు వైరి కిరీటిఖచితసన్మణి దీప కళికల మలుప నరస. 1-42
	అంత(బనిదీర్చి దీపంబు మలిపి శుక. 4.116
మా	మా నెఱజాణవు హంస. 2-152
మెలుపు	తాల్మిపుయిలోట యడ(కువ తగవు మెలవు, నెఱదెలంగును బాటింప నేర్పుగలిగి. భార. 4-2-3
	రాజకీరములకు రసవంతముగ(బల్కు మెలవు దెలుపు కరణి బలుక(గలచె కు. సం. 3-275
మొల	గటి గాన నొడళుల విఱిగెడు నస్త్రముల్ దొలగు సంధుల కిచ్చు మొలలుగా(గ. కు. సం. 11-125
	ఇనకరముక్తమై యిల(బడు నభమని, నలువదాచిన వెండి మొలలనంగ. శివ. వి.
	ఎంచి మునునల్వమొనలను నినుపమొలలు- అచ్చ.రా.3-24
మొంబత్తి	మందుబుడ్లు బిరుసుల్మొంబత్తు లొక్కొక్క-తాలాంక.2-89
వైసు	కన్నెదనంబును వెన్నుదన్ని వైసెన్నడు వచ్చునంచు తాలాంక. 4-169
శాయి	తనరు బ్రహ్మాండమను పెద్దదవతిలోన శాయి నిండార(బోసిన చందముననుు హం.విం. 1-142
సకిలంముకిలం	కనులరమోడ్పుచేసియు చకల్ మొకలంబున(గూరుచుండి వేములరామభట్టు గౌరీవిలాసం (అముద్రితం)
సరసర	సరసర లింగావసరము సేయించ బ. పు. 2-335
సాదు	దినంబు ద్రోదిగ(గుమారుని సాదగ ప. పు. 2-354
సోయి	సొలసి పరున్నవాడు తన సోయి యెఱుంగక. క్షత్ర. 3-29

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపయుక్తగ్రంథసూచి

తెలుగు జానపదగేయ గాథలు (1977) డా. నాయని కృష్ణకుమారి 8-3-898/2 నాగార్జుననగర్. హైదరాబాద్-500 873

తెలుగుజానపదగేయ సాహిత్యము (1978) బి. రామరాజు; జానపదవిజ్ఞాన ప్రచురణలు, 1-8-117/2; చీకటిపల్లి, హైదరాబాద్-500 020.

తెలుగుభాషాచరిత్ర (1974) సంపా. భద్రిరాజు కృష్ణమూర్తి; ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ; కళాభవన్, సైఫాబాద్; హైదరాబాద్-500004

తెలుగు మాండలికాలు

చిత్తూరు జిల్లా (1983) వరంగల్ జిల్లా (1977)
కరీంనగర్ జిల్లా (1971) కడపజిల్లా (1972)
సంపాదకుడు:- బూదరాజు రాధాకృష్ణ; తెలుగు అకాడెమీ, హైదరాబాద్.

తెలుగు సామెతలు (1974) సంపా: డా. దివాకర్ల వేంకటావధాని డా. పి. యశోదారెడ్డి, మరుపూరి కోదండరామరెడ్డి; ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ, హైదరాబాద్

తెలుగుపై ఉర్దూపారసీకముల ప్రభావము (1968) డా కే. గోపాలకృష్ణా రావు; ఆంధ్రసారస్వతపరిషత్తు; హైదరాబాద్.

నల్లగొండజిల్లా ఉయ్యాలపాటలు (1983) ప్రధాన సంపాదకులు, ఆచార్య బి. రామరాజు; సంపాదకులు. ఆచార్య నాయని కృష్ణకుమారి; తెలుగు శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్

బ్రౌణ్య తెలుగు-ఇంగ్లీషు నిఘంటువు (1966) సి.పి. బ్రౌన్; ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ; కళాభవన్, హైదరాబాద్ 4

భాషాచారిత్రక వ్యాసావళి (1972) ఆచార్య తూమాటి దొణప్ప; ఆంధ్ర సారస్వత పరిషత్తు, తిలక్‌రోడ్డు, హైదరాబాద్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాండలికపదకోశము (1970) కూర్పరి: శ్రీ మరుపూరు కోదండరామరెడ్డి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ, హైదరాబాద్

మాండలిక వృత్తిపదకోశాలు : వ్యవసాయం, చేనేత : సం: డా. భద్రిరాజు, కృష్ణమూర్తి; వాస్తు : డా. బి. రాధాకృష్ణ; కమ్మరం : సంపా: డా జి. యన్. రెడ్డి; ఆం. ప్ర. సాహిత్య అకాడెమీ, హైదరాబాద్

మా ఊరి ముచ్చట్లు (1973) డా. పి. యశోదారెడ్డి; సుధర్మా పబ్లికేషన్స్; 3-4-574 నారాయణగూడ, హైదరాబాద్-500 029

మావూరు మాట్లాడింది (1980) డా. సి. నారాయణరెడ్డి; మనస్వినీ ప్రచురణలు, హైదరాబాద్

మెకంజీ తెలుగుసంకలనాల్లో ఉరుదూ, మరాఠీ, ఒరియా పదాలు (1981) విశాఖపట్నం-530 003

వ్యావహారిక భాషా వ్యాకరణం (1958) డా. వడ్లమూడి గోపాలకృష్ణయ్య; అద్దేపల్లి అండ్ కో, రాజమహేంద్రవరం

శబ్దరత్నాకరం (1958) బహుజనపల్లి సీతారామాచార్యులు, ది మద్రాస్ స్కూల్ బుక్ అండ్ లిటరేచర్ సొసైటీ, మద్రాస్

శ్రీకాకుళం ప్రజల భాష (1975) వి.సి. బాలకృష్ణశర్మ; ప్రపంచ తెలుగు మహాసభల జిల్లాస్థాయి సంఘం, శ్రీకాకుళం

సూర్యరాయాంధ్ర నిఘంటువు (1979-1982) ఆం. ప్ర. సాహిత్య అకాడెమీ; హైదరాబాద్

ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు (1984) డా. పి. ఎస్. సుబ్రహ్మణ్యం. ఆం. ప్ర. సాహిత్య అకాడెమీ, హైదరాబాదు

చిల్లర దేవుళ్లు : దాశరథి రంగాచార్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంకేతసూచి

అచ్చ.రా. / అచ్చ.రామా.	అచ్చతెలుగు రామాయణం
అన.రా.	అనర్ఘరాఘవం
అహ. సం.	అహల్యాసంక్రందనం
ఆ.మా. / ఆము.	ఆముక్తమాల్యద
ఉ.హ.	ఉత్తరహరివంశం
ఉ.రా.	ఉత్తరరామాయణం
కళా. / క.పూ.	కళాపూర్ణోదయం
కవి.ర.	కవికర్ణరసాయనం
కాళ.	కాళహస్తిమాహాత్మ్యం
కాశీ. / కా.ఖం.	కాశీఖండం
కు.సం.	కుమారసంభవం
కేయూర.	కేయూరబాహుచరిత్ర
క్షత్ర.	క్షత్రబంధూపాఖ్యానం
చంద్ర.	చంద్రభానుచరిత్ర
చిత్ర.	చిత్రభారతం
జై.భా.	జైమినిభారతం
తాలాంక.	తాలాంకనందినీ పరిణయం
దశ.నం.చ	దశరథ రాజనందన చరిత్ర
దశా.	దశావతార చరిత్ర
ద్వి. భా.	ద్విపదభాగవతం
నరస.	నరసభూపాలీయం
నాసి.	నాసికేతోపాఖ్యానం
నిరం.	నిరంకుశోపాఖ్యానం
పండి.	పండితారాధ్యచరిత్ర
ప. పు.	పద్మపురాణం
పర.వి.	పరమయోగివిలాసం
పాండు.	పాండురంగ మాహాత్మ్యం
పారి.	పారిజాతాపహరణం
బ. పు.	బసవపురాణం
భా.రా.	భాస్కరరామాయణం
భాగ.	భాగవతం
భార.	మహాభారతం
భీమ.	భీమఖండం
భోజ.	భోజరాజీయం
మల్హణ.	మల్హణచరిత్ర
మాం.వృ.ప.కో.	మాండలిక వృత్తి పదకోశం
ము.వి.	ముకుందవిలాసం
మైరా.	మైరావణచరిత్ర
మొ.రా.	మొల్లరామాయణం
య.చ. / యయా.	యయాతిచరిత్ర
రం.రా.	రంగనాథరామాయణం
రంగ.	రంగరాట్చరిత్రం
రసిక.	రసికజనమనోభిరామం
రఘు.రా.	రఘునాథరామాయణం
రాజ.చ.	రాజశేఖరచరిత్ర
రామా.	రామాభ్యుదయం
వి.వి. / విజయ.	విజయవిలాసం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వి.పు.	విష్ణుపురాణం	సిం.ద్వా.	సింహాసనద్వాత్రింశిక
వేణు.	వేణుగోపాలశతకం	సిద్ధే.చ.	సిద్ధేశ్వరచరిత్ర
వై.జ.వి.	వైజయంతీ విలాసం	సీతావి.	సీతావిజయం
శ.ర.	శబ్ద రత్నాకరం	సు.శ.	సుమతిశతకం
శు. స. / శుక.	శుకసప్తశతి	సూ.ని.	సూర్యరాయాంధ్ర నిఘంటువు
శ్రీరం.మా.	శ్రీరంగమాహాత్మ్యం	హం.వి. / హంస.	హంసవింశతి
సత్య.సాం.	సత్యభామాసాంత్వనం		
సారంగ.	సారంగధరచరిత్ర	హరిశ్చ.	హరిశ్చంద్రోపాఖ్యానం

* * *

07480

అ క్రి.	అకర్మక క్రియ	త.	తమిళం
అ. దే.	అన్యదేశ్యం	ని. బహు.	నిత్య బహువచనం
అవ్య.	అవ్యయం	ప్ర.పు.	ప్రథమ పురుష
ఆం.	ఆంగ్లం	ప్రా.	ప్రాకృతం
ఉ.	ఉర్దూ	ప్రే. క్రి.	ప్రేరణ క్రియ
ఉ.పు.	ఉత్తరపురుష	బహు.	బహువచనం
ఏ. వ.	ఏకవచనం	బ్రౌ.	బ్రౌణ్యం
ఔప.	ఔపవిభక్తికం	మ. పు.	మధ్యమపురుష
క. / కన్న.	కన్నడం	మరా.	మరాఠీ
		రూపాం.	రూపాంతరం
కృ. ప్ర.	కృత్ప్రత్యయం	వి.	విశేష్యం
క్రి. ప.	క్రియాపదం	విశ.	విశేషణం
క్రి. వి. / క్రి. విణ.	క్రియా విశేషణం	వి.ప్ర.	విభక్తిప్రత్యయం
		సం.	సంస్కృతం
గ్రా.ప్ర.	గ్రామ్య ప్రయోగం	స. క్రి.	సకర్మక క్రియ
చి.సూ.	చిన్నయసూరి		

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

GURUKUL KANGRI LIBRARY

Accession
Class on
Cat on
Tag etc.
Checked
Any Other

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

For warded free of cost and with the compliments of the Department of Education, Government of India New Delhi.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గ్రంథకర్త ఇతరరచనలు

ముద్రితాలు :

1. లఘుసిద్ధాంతకౌముది
   (సంజ్ఞా, సంధి, కృదంత ప్రకరణాలకు తెలుగు అనువాదం)

2. సంకేత పదకోశము

3. వ్యాకరణ పదకోశము
   (డా. బి. పురుషోత్తంగారితో)

4. అలబ్ధకావ్య పద్యముక్తావళి

5. ముకుందవిలాసము
   (సంపాదకత్వం)

6. సంస్కృతసూక్తిముక్తావళి

అముద్రితాలు :

1. పాణినీయ-అష్టాధ్యాయి
   (1, 2 అధ్యాయాలకు తెలుగు అనువాదం)

2. భాస్కర రామాయణము-విమర్శాత్మక పరిశీలనము

3. తెలుగుకవుల సంస్కృతానుకరణలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar